Pubilshed from Tirupathi

PRGI NO : APTEL/25/A2316

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily


www.prajabhoomi.com




తిరుపతి TIRUPATHI | సంపుటి : 01 Vol.No : 01 | సంచిక : 81 Issue No :81 | ఆదివారం Sunday | నవంబర్ 30, 2025 30 November 2025 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana

# కాసుల కార్యదర్శిపై చర్యలు తీసుకోండి





» చెయ్యి తడిపితేనే చేతికి పత్రాలు » స్థానికంగా బలంగా వినిపిస్తున్నా వాదన » తిరుచానూరు పంచాయతీ కార్యదర్శి బరితెగింపు

ప్రజాభూమిప్రతినిధి - తిరుచానూరు

పంచాయతీ కార్యదర్శి అంటే ఆ పంచాయతీ పరిధిలోని గ్రామ ప్రజల సమస్యలకు జవాబు దారి తనంతో నిత్యం అందుబాటులో ఉండాలి. కాని తిరుపతి జిల్లా తిరుచానూరు పంచాయతి కార్యదర్శి అందుకు పూర్తిగా భిన్నంగా వ్యవహరిస్తూ నిరుపేద ప్రజలను అందిన కాడికి దోచేసి అవినీతికి కేరాఫ్ అడ్రస్ గా మారాడు అని ఈ కాసుల కార్యదర్శి అని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రజలు ప్రభుత్వం నుండి పొందే ఏ పత్రాలైనా చెయ్యి తడిపితేనే చేతికి అందిస్తాడు అని ,ఈ అవినీతి దందా నడుపుతూ లక్షలు పోగేసుకుంటున్న ఈ పంచాయతీ కార్యదర్శి ఏ మారుమూల ప్రాంతంలో పని చేస్తున్న వ్యక్తి కాదు. సాక్షాత్తు శ్రీవెంకటేశ్వర స్వామి వారి సతీమణి శ్రీపద్మావతి అమ్మవారు కొలువై ఉన్న అలిమేలు మంగాపురంలో తన పంచాయతీ కార్యాలయాన్ని అడ్డగా మార్చుకుని కాసులిస్తేనే కమిట్మెంట్ అంటూ పెత్తనం చెలాయిస్తూ పేద ప్రజలను దోచుకు తింటున్నాడు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉండేలా ప్రతి నిత్యం వీధులలో పర్యటిస్తూ తగిన చర్యలు చేపట్టడం ముఖ్య విధి, ప్రభుత్వ నిబంధనల ప్రకారం అదే పంచాయతీలో నివాసం ఉంటేనే వివిధ రకాల ధృవీకరణ పత్రాలు అనుమతులుగా మంజూరు చేయడం జరుగుతుంది.

ముఖ్యంగా ఇళ్ళు, అపార్ట్మెంట్లు తదితర నిర్మాణం, పన్నులు, అప్రూల్, కరెంట్, నీటి కనక్షన్ తదితర విటి కోసం ప్రజలు వస్తుంటారు. విటి వలన పంచాయతీకి ఆదాయం కూడా పెరుగుతుంది. కానీ ఆ పంచాయతీలో మాత్రం వీటన్నిటికి విరుద్ధంగా వింతగా కార్యదర్శి విధులు నిర్వహించడం జరుగుతోందని బాధితులు వాపోతున్నారు.

2 లో



## గంటకు 7కి.మీ వేగంతో దూసుకొస్తున్న దిత్వా తుపాను..

ప్రజాభూమి ప్రతినిధి,విశాఖపట్నం: దిత్వా తుపాను నైరుతి బంగాళాఖాతం, శ్రీలంక తీరాన్ని వెంబడి కొనసాగుతోందని.. ప్రస్తుతం పుదుచ్చేరికి 300 కి.మీ, చెన్నైకి 400 కి.మీ దూరంలో కేంద్రీకృతమై ఉందనివిపత్తుల ప్రతిస్పందన సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. గడిచిన 6 గంటలుగా 7 కి.మీ వేగంతో కదులుతున్నట్లు తెలిపారు.

⏭ వివరాలు 2లో..



## సిఎస్ విజయానంద్ పదవీ కాలం మరో 3 నెలలు పొడిగి పొడిగింపు

» కేంద్ర ప్రభుత్వం ఆమోదం

అమరావతి ప్రజా భూమి ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ పదవీ కాలాన్ని మరో మూడు మాసాలు అనగా 2026 ఫిబ్రవరి 28 వరకూ పొడిగించేందుకు కేంద్రం ప్రభుత్వం ఆమోదం తెలిపింది.


2 పేజిలో..

## రెవెన్యూ వ్యవస్థపై సిఎం తీవ్ర అసంతృప్తి

తక్షణమే ప్రక్షాళన చేయాలని వ్యాఖ్య

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : రాష్ట్రంలో రెవెన్యూ వ్యవస్థ పనితీరుపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిసింది. మంత్రివర్గ భేటీ అనం తరం ఆయన సహచర మంత్రులతో అంతరంగికంగా సమావేశమై పలు అంశాలపై చర్చించారు. రెవెన్యూ వ్యవస్థ చాలా సమస్యాత్మకంగా మారి ందని, దానిని తక్షణమే ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందని ఆయన వ్యాఖ్యానించినట్లు సమాచారం. వస్తున్న ఫిర్యాదులను కూడా గట్టిగా పరిశీలించాలని ఆయన సూచించారు. సాదా బైనామాల గడువును పొడిగించే అంశంపై కూడా చర్చ జరిగి ంది.

- మిగతా 2లో..





## ఉత్తర్వులను డిసెంబర్16కి వాయిదా వేసిన ఢిల్లీ కోర్టు

ప్రజాభూమి ప్రతినిధి, న్యూఢిల్లీ : నేషనల్ హెరాల్డ్ కేసులో ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ (ఇడి) దాఖలుచేసిన ఛార్జిషీట్ను శనివారం ఢిల్లీ కోర్టు పరిగణనలోకి తీసుకుని, దీనిపై తదుపరి ఉత్తర్వులను వాయిదా వేసింది. ప్రత్యేక న్యాయమూర్తి విశాల్ గోగే ఈ కేసులో తదుపరి ఉత్తర్వులను డిసెంబర్ 16 వరకు వాయిదా వేశారు.

2 పేజీలో..

## రాష్ట్ర మాతృ ఆరోగ్య సంరక్షణ విధానం అత్యుత్తమం!

» 'పోర్చగల్' వేదికగా ఇతర దేశాలకు వివరించాలని కూటమి ప్రభుత్వానికి 'నెదర్లాండ్' సంస్థ ఆహ్వానం » ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండియన్ వెల్లడి

» అభినందించిన మంత్రి సత్యకుమార్ యాదవ్

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి : మాతృత్వ ఆరోగ్య సంరక్షణ విధానం అమల్లో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖకు అంతర్జాతీయ గుర్తింపు లభించింది. ముఖ్యంగా.. గర్భిణులకు సహజ ప్రసవాలు జరిగేలా చేసేందుకు అనుసరించాల్సిన పద్ధతులపై వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేకంగా చేపట్టిన 'మిడ్ వైఫరీ' శిక్షణ కార్యక్రమాన్ని అత్యుత్తమ విధానం కింద 'ఇంటర్నేషనల్ కాన్ఫడరేషన్ ఆఫ్ మిడ్ వైవ్స్' ఎంపికచేసింది.

2 పేజిలో..






## అధికారులంతా అలర్ట్‌గా ఉండాలి...

» దిత్వా తుఫాను నేపథ్యంలో విపత్తుల నిర్వహణ సంస్థ కార్యాలయంలహెూం మంత్రి అనిత సమీక్ష

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి : నైరుతి బంగాళాఖాతంలో దిత్వా తుఫాను నేపథ్యంలో విపత్తుల నిర్వహణ సంస్థ కార్యాలయంలో హెూం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత శనివారం సమీక్ష నిర్వహించారు. తుఫాను తీవ్రతను బట్టి ఎప్పటికప్పుడు అంచనా వేసి ప్రభావిత జిల్లాలను అలర్ట్ చేయాలని అధికారులను ఆదేశించారు.సహాయక చర్యలకు ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలను పంపించాలన్నారు.

- మిగతా 2లో..



## ఇది పేదల ప్రభుత్వం

రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర

2 లో



## ఘోర ప్రమాదం

ఐదుగురు మృతి

ప్రజాభూమి ప్రతినిధి, ఎమ్మిగనూరు (కర్నూలు) : కర్నూలు జిల్లాలో శనివారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది.

2 లో

## రాజధాని రైతుల సమస్యలు పరిష్కరిస్తాం



### త్రిసభ్య కమిటీ

ప్రజాభూమి ప్రతినిధి, తుళ్లూరు (గుంటూరు) : రాజధాని రైతులు లేవనెత్తుతున్న సమస్యలన్నీటినీ పరిష్కరిస్తామని కేంద్ర గ్రామీణా భివఅద్ధి, కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్ర శేఖర్ హామీ ఇచ్చారు. రాజధాని రైతుల సమస్యల పరిష్కారం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నియమించిన త్రిసభ్య కమిటీ అమరావతిలోని రాయపూడి సి ఆర్ డి ఎ కార్యాలయంలో శనివారం సమీక్షా సమావేశం నిర్వహించింది. ఈ సమావేశంలో త్రిసభ్య కమిటీ సభ్యులైన పెమ్మసాని చంద్ర శేఖర్, పురపాలక, పట్టణాభివఅద్ధి శాఖ మంత్రి పి.నారాయణ, ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ తోపాటు సి ఆర్ డి ఎ కమిషనర్ కె కన్నబాబు, ఎడిసి చైర్ పర్సన్ డి లక్ష్మీ పార్థ సారధి, గుంటూరు జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ శ్రీ వాత్సవ, రైతులు పాల్గన్నారు.

- మిగతా 2లో..



# సంపాదకీయం

## రాజకీయ పార్టీల
# నిబద్ధతకు పరీక్ష !

రాజకీయాల్లో సంకల్ప బలం ముఖ్యం. తమతో పాటు బడుగుబలహీన వర్గాలను ముందుకు తీసుకుని వెళ్దామన్న ప్రయత్నం చేయాలి. ఎంతసేపు వారే పల్లకి మోయాలన్న ఫ్యూడల్ భావాలను వీడాలి. పల్లకి ఎక్కే అవకాశం వారికి కూడా కల్పించాలి. వారినీ సానబెట్టి రాటదేలేలా చేయాలి. స్థానిక ఎన్నికల్లో 42 శాతం బిసి రిజర్వేషన్ల అభ్యర్థనను హైకోర్టు తిరస్కరించింది. ఇదే అదనుగా కాంగ్రెసేతర పార్టీలు కాంగ్రెస్‌ను తిట్టిపోస్తూ రాజకీయంగా లబ్దిపొందాలని చూస్తున్నాయి. నిజానికి రాజకీయంగా లబ్ది పొందాలంటే ఆయా వర్గాల్లో పట్టును సాధించాలి. అందుకు పార్టీ పరంగా ఆయా వర్గాలను ముందుకు తీసుకుని వెళ్లాలి. హైకోర్టు తీర్పు తరవాత గత్యంతరం లేని పరిస్థితు ల్లో ప్రభుత్వం పాతపద్ధతిలోనే స్థానిక ఎన్నికలకు సిద్దం అయ్యింది. ఇది ఆహ్వానించదగ్గ విషయం. రిజర్వేషన్లు ఉంటేనే బిసిలను, ఎస్సీ,ఎస్టీలను ఆదరించడం కాదు...లేకున్నా వారికి రాజకీయంగా ప్రవేశం కల్పించాలి. ఇప్పడు రాజకీయ పార్టీలు అదేపనిగా పాత వ్యవహారాలను తవ్వుతూ పోకుండా తమ పార్టీ పరంగా బిసిలు, ఎస్సీలు, ఎస్టీలను రాజకీయింగా పైకి తీసుకుని వచ్చే ప్రయత్నాలు చేయాలి. ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ పెట్టగానే ఎందరో ఎస్సీలు, ఎస్టీలు, బిసిలకు టిక్కెట్లు ఇచ్చి రాజకీయంగా వారికి అండగా నిలిచారు. అనామకులు ఎందరో రాజకీయంగా తెరపైకి ‌చ్చారు. గుంటూరులో కాంగ్రెస్ దిగ్గజం ఆచార్య ఎన్జి రంగా లాంటి వారు అనామకుడి చేతిలో ఓటమి చెందారు. అలా ఆనాడు ఎన్టీఆర్ సృష్టించిన ప్రభంజనంలో మహామహులు ఓటమి చెందారు. కొత్త తరం రాజకీయాల్లోకి వచ్చింది. అలా రాజకీయాల్లోకి వచ్చి నిలదొక్కుకున్న వారు నిలదొక్కుకున్నారు. ఆ తరవాత అదే ఒరవడి సాగింది. ఇది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో బడుగు, బలహీనవర్గాల రాజకీయ ప్రవేశాలకు నాంది పలికింది. కుల ప్రాతిపదికను మొదటి కమిషన్ రిజర్వేషన్లను వ్యతిరేకిస్తే, కులాన్ని ఒక సూచికగా తీసుకోవాలని ఉన్నత న్యాయస్థానం మండల్ కమిషన్ తీర్పులో స్పష్టం చేసింది. 1992లో ఇందిరా సహాని కేసులో సుప్రీంకోర్టు మొత్తం రిజర్వేషన్లు 50శాతానికి మించకూడదని ఇచ్చిన తీర్పు ఫలితంగా తమిళనాడు సహా ఎన్నో రాష్ట్రాల్లో ప్రతిష్టంభన ఏర్పడింది. చివరికి ఇందిరా సహాని కేసు కూడా పరీక్ష ఎదుర్కొనక తప్పలేదు. తమిళనాడు 69శాతం రిజర్వేషన్లు కల్పించినప్పటికీ సుప్రీంకోర్టు విధించిన పరిధి వల్ల సందిగ్ధత ఏర్పడింది. దీంతో అసెంబ్లీలో ప్రత్యేక చట్టాన్ని తీసుకొచ్చి, 69శాతం రిజర్వేషన్లు అమలు అయ్యేట్టు, సుప్రీంకోర్టు విధించిన 50శాతం పరిధి నుండి రక్షణ పొందడానికి రాజ్యాంగం 9వ షెడ్యూల్లో చేర్చేట్టుగా అప్పటి ముఖ్యమంత్రి జయలలిత పావులు కదిపారు. అయితే ఇదంతా అసెంబ్లీ, పార్లమెంట్ వ్యవహారాల్లో పోరాడాల్సిన అంశం. అప్పటి వరకు ఈ వర్గాలను దూరం చేసుకోవడం తగదు. నిజానికి ఈ వర్గాలను దగ్గరకు చేసుకునేందుకు ఇదో మహత్తర అవకాశంగా రాజకీయ పార్టీలు భావించాలి. సర్పంచ్ పదవి అన్నది ఎవరైనా రాజకీయంగా ఎదగడానికి పరమపద సోపానం లాంటిది. యువతను రాజకీయాల్లో ఆహ్వానిం చేందుకు, గ్రామాలను అభివృద్దిలో నిలిపేందుకు ఇదో మంచి అవకాశం. అధికార కాంగ్రెస్ సహా అన్ని పార్టీలు సర్పంచ్ ఎన్నికల్లో వివిధ కులవర్గాలకు చెందిన సమర్థులైన యువతను నిలపాలి. చదువున్న వారికి ప్రాధాన్యం ఇవ్వాలి. నిజాయితీ రాజకీయాలను ప్రోత్సహించాలి. అందుకు రిజర్వేషన్లు లేనిచోట్ల ఎస్సీ,ఎస్టీ, బిసి వర్గాలను నిలబెట్టాలి. వారంతా రాజకీయంగా ఎదగడానికి అవకాశం వస్తుంది.దీంతో రాజకీయాల్లో కొత్తనీరు రావడానికి ప్రాతిపదిక వస్తుంది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు తెలంగాణ ప్రభుత్వం పాత రిజర్వేషన్లతోనే పంచాయతీ ఎన్నికలను నిర్వహించక తప్పడం లేదు. మరొకవైపు శాసనసభలో చేసిన తీర్మానాలకు కట్టుబడి, 42 శాతం బీసీ రిజర్వేషన్ల అమలుకు రక్షణ కల్పించేలా 9వ షెడ్యూల్‌ను

ఆశ్రయించాలనే ఉద్యమం కొనసాగుతోంది. ఈ విషయంలో ప్రచారం వేగంగా మారుమూల ప్రాంతాల ప్రజలకు కూడా చేరింది. గ్రామాల్లో కూడా ఇప్పడిప్పడే యువత రాజకీయాల వైపు మొగ్గుచూపుతోంది. ఎంతకాలం వృద్ద జంబుకాలే పార్టీల్లో వేలాడకుండా కొత్తతరాన్ని ఆహ్వానించాలి. సమాజంలో అట్టడుగుస్థాయి వర్గాలను వెతికి పట్టుకుని, వారిని రాజకీయాల్లో ముందుకు తీసుకుని రావాలి. ఎంతకాలం వారిని కేవలం కార్యకర్తలుగానే ఉపయోగించకునే దౌర్భాగ్యం నుంచి బయటపడి నవతరం నాయకత్వం అవతరించే దిశగా నేడు పార్టీలు అడుగులు వేయాలి. పార్టీపరంగా వారికి అండదండలు కల్పించాలి. సవాళ్లను ఎదుర్కోవడానికి నిరంతర అవగాహన కల్పించాలి. వారిని రాజకీయాల్లో రాటుదేలేలా చేయాలి. విద్యార్థి ఉద్యమాలతో రాటుదేలిన వారిని ముందుకు దింపాలి. ఇందుకు పార్టీపరంగా సమైక్య పోరాటం అనివార్యంగా గుర్తించాలి. తెలంగాణ శాసనసభలో చేసిన ఏకగ్రీవ తీర్మాణాలకు అనుగుణంగా అన్ని రాజకీయ పార్టీలు 42శాతం రిజర్వేషన్లకు ఆమోదం తెలిపాయి. అదే స్ఫూర్తితో బీసీ సభ్యులను ఇప్పడు గెలిపించుకోవాలి. పంచాయతీ ఎన్నికలలో సర్పంచ్ ఎన్నికకు పార్టీ గుర్తు ఉండదన్న నెపంతో వీరిని పక్కన పెట్టాలని చూస్తే అసెంబ్లీ తీర్మానాలకు విలువ ఉండదు. అందువల్ల అన్ని పార్టీలు ఈ విషయంలో తీవ్రంగా ఆలోచన చేసి, రిజర్వేషన్లు లేనిచోట్ల వివిధ వర్గాల అభ్యర్థులను నిలబెట్టి ముందుకు నడిపించాలి. రాజకీయాలలో ప్రతి ఒక్కరూ ఓటు వేసే విధంగా మనకు సమానత్వం ఉంది. కానీ సామాజిక, ఆర్థిక జీవితంలో మనకు అసమానతలు అనేకం ఉన్నాయి. ప్రధానంగా రాజకీయాల్లో పదవుల పందేరంలో ఇప్పటికీ అంగ్రవర్గాలదే పైచేయిగా ఉంటోంది. మనం ఈ వైరుధ్యాన్ని వీలైనంత త్వరగా తొలగించాలి. లేకుంటే అసమానతలు ఎదుర్కొంటున్న వారిలో ఆవేశం కట్టలు తెంచుకుంటే, అజమాయిషీ చెలాయిస్తున్న వారు అడుసులో కూరుకు పోతారు. ఎంతో కష్టపడి నిర్మించిన రాజకీయ ప్రజాస్వామ్య నిర్మాణాన్ని బలోపేతం చేయాలంటే అసమానతలు అన్నవి తొలగించుకుంటూ పోవాలి. అందుకు రిజర్వేషన్లే ప్రాతిపదిక కానవసరం లేదు. రాజకీయ సంకల్పం ఉంటే ఇది సాధ్యం అవుతుంది. ఉన్నత వర్గాల వారికి చట్టసభల్లో స్థానాలు తగ్గించి, బీసీ వర్గాలకు స్థానాలు పెంచడం వల్ల సామాజిక సామరస్యత వస్తుంది. ఇప్పడు రిజర్వేషన్ల కోసం కొట్లాడుతున్న బీసీ నాయకులను ఎన్నికలలో గెలిపించిన చరిత్రను లిఖించినవారు అవుతారు.

## కాసుల కార్యదర్శి పై
# చర్యలు తీసుకోండి

మొదటి పేజీ తరువాయి

జిల్లా మొత్తం పరిపాలన సాగించే తిరుపతి కలెక్టరేట్ కు కూత వేటు దూరంలో సాక్షాతూ శ్రీవారి దేవేరి శ్రీపద్మావతి అమ్మవారు కొలువైన తిరుచానూరు. కార్యదర్శి కావడం విశేషం. ఈ కార్యదర్శి ప్రజలు ఏ పని మీద వచ్చినా ఏదో ఒక వంక చెబుతూ కార్యాలయానికి పదే పదే తిప్పుకుని ముప్పు తిప్పలు పెడుతూ సరైనా పత్రాలు ఉన్నా ధ్రువ పత్రాలు, అధికారుల కోసం ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తూ చేయి తడపనిదే పెన్ను కదలదనే విషయం అర్థం అయ్యేలా ప్రవర్తిస్తూ కాసుల కార్యదర్శి, అని ప్రజలు, అధికార పార్టీ నాయకులు సైతం అసహనం వ్యక్తం చేస్తున్నారు. గత కొద్ది



రోజులుగా ప్రజలను అక్రమ వసూళ్లు మితిమీరిపోయిందని తాజాగా ఓ బేకరి యజమాని వద్ద రూ. 8 వేలు, ఇంకొకరి దగ్గర ఓ అధికార పార్టీ నేత చెప్పినా కూడా వదలకుండా పీడించి మరీ రూ.10 వేలు తనే స్వయంగా వసూలు చేయడం తిరుచానూరులో ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. ఈ విషయం పై అధికారులను సైతం మాటలతో చాకచక్యంగా బురిడీ కొట్టిస్తూ ఉండడం చాలా కాలంగా పంచాయతీ కార్యాలయంలో కోడై కూస్తోంది. ఇప్పటికైనా జిల్లా పంచాయతీ శాక ఉన్నత అధికారిణి ఈ కార్యదర్శి పై తగిన చర్యలు తీసుకోకుంటే పంచాయతీలోని ప్రజలంతా కలిసి పంచాయతీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని బాహాటంగా చెబుతున్నారు. ఈ కాసుల కార్యదర్శి పై ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూద్దాం..!

# ఇది పేదల ప్రభుత్వం..
## మంత్రి కొల్లు రవీంద్ర



**ప్రజాభూమి ప్రతినిధి, మచిలీపట్నం** :రాష్ట్ర ప్రభుత్వం పేదల పక్షపాతి ప్రభుత్వం అని, మచిలీపట్నం నియోజకవర్గంలో సామాన్య ప్రజల వైద్య ఖర్చులకోసం పెద్ద ఎత్తున సీఎం ఆర్ ఎఫ్ కింద 5 కోట్ల రూపాయల ఆర్థిక సహాయం అందించామని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. శనివారం ఉదయం మంత్రి మచిలీపట్నం నగరంలోని బృందావన్ థియేటర్ వద్దగల తన క్యాంపు కార్యాలయంలో ప్రజా దర్బార్- ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. అనంతరం 26 మంది పేద ప్రజలకు 15.63 లక్షల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ పేద ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలను అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడూ ముందంజలో ఉంటుందన్నారు.ఎన్టీఆర్ వైద్య సేవలో కవర్ కానటువంటి వైద్య ఖర్చులకు సంబంధించి పెద్ద ఎత్తున సామాన్య ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి( సీఎంఆర్ఎఫ్) ఆర్థిక సహాయం అందిస్తున్నామన్నారు.మచిలీపట్నం నియోజకవర్గంలో ఇప్పటివరకు 455 మంది లబ్ధిదారులకు 5 కోట్ల రూపాయల మేరకు ఇప్పటివరకు ఆర్థిక సహాయం అందజేశామన్నారు. ఈ ఒక్కరోజే 26 మందికి లబ్ధిదారులకు 15.63 లక్షల రూపాయలు సీఎంఆర్ చెక్కులను బ్యాంకు చెక్కులను అందజేశామన్నారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు అన్ని విధాలా కృషి చేస్తున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్ పివి ఫణి కుమార్, రాష్ట్ర ఆక్వా కల్చర్ అభివృద్ధి సంస్థ డైరెక్టర్ లంకె నారాయణ ప్రసాద్, మచిలీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుంచే నాని, అర్బన్ బ్యాంకు చైర్మన్ దిలీప్ కుమార్, కార్పొరేటర్లు అనిత, సమత కీర్తి, మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గోపు సత్యనారాయణ, చిన్నాపురం సర్పంచ్ కాగిత గోపాలరావు, మున్సిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, స్థానిక నాయకులు సోడిశెట్టి బాలాజీ, వెంకటస్వామి, ఇలియాస్ భాష, సుబ్రహ్మణ్యం, తదితర అనధికారులు పాల్గొన్నారు.

# అధికారులంతా అలర్ట్‌గా ఉండాలి...

రేపు, ఎల్లుండి ప్రకాశం, నెల్లూరు, శ్రీసత్యసాయి, కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్ష సూచన ఉందని హోంమంత్రికి అధికారులు వివరించారు. దీంతో ఆయా జిల్లాల కలెక్టర్లతో అనిత ఫోన్లో మాట్లాడారు. ముందస్తు జాగ్రత్త చర్యలు పటిష్టంగా అమలు చేయాలని ఆదేశించారు. ఎటువంటి ప్రాణ నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. తుఫాను సమాచారాన్ని ఎప్పటికప్పుడు కిందిస్థాయి అధికారులకు, ప్రజలకు తెలియజేయాలని తెలిపారు. క్షేత్రస్థాయిలో అధికార యంత్రాంగం అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కంట్రోల్ రూమ్‌లను 24/7 కొనసాగించాలని




ఆదేశించారు. విపత్తుల సంస్థ కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్లు 112, 1070, 18004250101 సంప్రందించాలని తెలిపారు. శిథిలావస్థలో ఉన్న ఇళ్ళల్లో ఉండే వారిని గుర్తించి ముందుగానే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశాలు జారీ చేశారు.అవసరమైతే ప్రజలను సహాయక శిబిరాలకు తరలించడానికి సిద్ధంగా ఉండాలన్నారు. విరిగిన చెట్లు తొలగించడం , విద్యుత్తు అంతరాయం జరిగితే పునరుద్ధరణ పనులు వెంటనే జరిగేలా ఏర్పాటు చేయాలని తెలిపారు. భారీ వర్షాలు కురుస్తున్నపుడు వీలైనంత వరకు ప్రజలు ఇంట్లోనే సురక్షితంగా ఉండాలని హోంమంత్రి సూచనలు చేశారు. రైతులు వ్యవసాయ పనుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. బలమైన ఈదురుగాలుల వీచేప్పుడు చెట్లు, హోర్డింగ్స్ వద్ద ఉండవద్దని ప్రజలు హోంమంత్రి అనిత కీలక సూచనలు చేశారు.

## రాష్ట్ర మాతృ ఆరోగ్య సంరక్షణ
# విధానం అత్యుత్తమం!

ఈ మేరకు వచ్చే ఏడాది జూన్ 14 నుంచి 18వ తేదీ మధ్య పోర్చుగల్ దేశం లిస్బాన్ (Lisbon) నగరంలో జరిగే కార్యశాలలో వివరించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖను ఆహ్వానించినట్లు రాష్ట్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండియన్ శనివారం ఓ ప్రకటన తెలిపారు. మాతృ ఆరోగ్య సంరక్షణ, ఇతర కేటగిరిల్లో అనుసరిస్తున్న ఉత్తమ విధానాల (బెస్ట్ ప్రాక్టీస్) వివరాలు పంపాలని నెదర్లాండ్ కేంద్రంగా ఉన్న ఇంటర్నేషనల్ కాన్ఫడరేషన్ ఆఫ్ మిడ్వైవ్ దరఖాస్తులను ఆహ్వానించింది. ఈ క్రమంలో మూడు నెలల కిందట రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మిడ్వైఫరీ శిక్షణ కార్యక్రమం, దాని ఫలితాలపై ఇంటర్నేషనల్ సంస్థకు పంపింది. ఇలా ప్రపంచ వ్యాప్తంగా వచ్చిన 6,188 వివరాలు పరిశీలించింది. వాటిని పరిశీలించిన ఇంటర్నేషనల్ కాన్ఫడరేషన్ ఆఫ్ మిడ్వైవ్ స్ సంస్థ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ చేబట్టిన మిడ్వైవ్స్ శిక్షణ కార్యక్రమం, ఫలితాలను పరిగణనలోనికి తీసుకుని అత్యుత్తమ విధానంగా ఎంపికచేసింది. రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ యూనిసెఫ్, ఫెర్నాండెజ్ ఫౌండేషన్తో కలిసి సహజ ప్రసవాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఎంపికచేసిన నర్సులకు ప్రత్యేకంగా మిడ్ వైఫరీ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. ఇందుకోసం పలు కేంద్రాలను నిర్వహిస్తుంది. తొలి బ్యాచ్ శిక్షణ ముగిసింది. ప్రస్తుతం కొంతమంది శిక్షణలో ఉన్నారు. ముఖ్యంగా.. ప్రసవ సమయ తేదీకి ముందు గర్భిణులు చేయాల్సిన వ్యాయామాలు, వారికి ఎలా తెలియచేయాలి? ప్రసవ సమయంలో ఏమీ చేయాలి? ఎటువంటి పద్ధతులు అనుసరించాలి, ఇతర విధానాల గురించి శిక్షణ కార్యక్రమంలో స్టాఫ్ నర్సులకు నిపుణులు వివరిస్తున్నారు. వీటివల్ల సహజ ప్రసవాలు పెరిగాయని వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండియన్ తెలిపారు.

శిక్షణ పొందిన నర్సులు పనిచేసే ఆసుపత్రుల్లో జరిగిన ప్రసవాలు, అనుసరించిన పద్ధతులు పరిశీలించగా సహజమైనవి పెరగడమే కాకుండా.. ఇతర అంశాల్లో మెరుగైన ఫలితాలు కనిపించాయని చెప్పారు వీటిని విశ్లేషించిన నెదర్లాండ్ సంస్థ అత్యుత్తమైన విధానం కింద ఎంపికచేసిందని వెల్లడించారు. అధికారుల చొరవను వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అభినందించారు.

## రాజధాని రైతుల సమస్యలు
# పరిష్కరిస్తాం

ఈ సమావేశంలో కేంద్ర మంత్రి పెమ్మసాని మాట్లాడుతూ – సిఎం ఆదేశాల మేరకు రైతుల సమస్యలపై త్రిసభ్య కమిటీ రెండున్నర గంటలపాటు సమీక్ష జరిపిందన్నారు. 1280 రైతుల రిటర్నబుల్ ప్లాట్లలో వీధిపోట్లు, శూల, రోడ్డు పోట్లు సమస్యలు ఉన్నాయని, అయితే వీరిలో 998 మంది ఎలాంటి ఇబ్బంది లేకుండా రిజిస్ట్రేషన్ లు చేసుకున్నారని చెప్పారు. కేవలం 156 మంది రైతులకు సంబంధించిన సమస్యలు ఉన్నాయని, వాస్తు ప్రకారం




లాటరీ పద్దతిలో వారికి వేరే చోట ప్లాట్లు కేటాయిస్తామన్నారు. రిజిస్ట్రేషన్ చేయించుకున్నవారికి, చేయించుకున్నవారికి తిరిగి ప్రభుత్వం ఖర్చుతో రిజిస్ట్రేషన్ చేసుకునే వీలు కల్పిస్తామని చెప్పారు. నిబంధనలకు విరుద్ధంగా 10 సెంట్లకు మించి గ్రామ కంఠాలను కేటాయిస్తే వాటిని ప్రభుత్వం వెనక్కి తీసుకుంటుందని చెప్పారు. అలా చేయని పక్షంలో సమస్య పరిష్కారం కాదన్నారు. ప్రత్యేకంగా కొంతమంది అధికారులను నియమించి గ్రామ కంఠాల సర్వేను పగడ్బందీగా నిర్వహిస్తామన్నారు. లంక భూముల రిజిస్ట్రేషన్ కు చర్యలు తీసుకున్నామని, అసైన్డ్ భూముల అంశాన్ని ప్రత్యేకంగా కేబినెట్ లో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. ల్యాండ్ పూలింగ్ లో 2,492 ఎకరాల భూములను రైతులు ఇవ్వలేదని, వీటిలో 45 కోర్టు కేసులు ఉండగా, 17 కేసులు విత్ డ్రా అయ్యాయని, 28 కేసులు మాత్రమే ఉన్నాయని పెమ్మసాని చెప్పారు. డిసెంబర్ 10 నాటికి భూసేకరణ నోటిఫికేషన్ ఇచ్చి నిబంధనల ప్రకారం భూములు తీసుకుంటామన్నారు. ల్యాండ్ పూలింగ్ లో భూములు ఇచ్చేందుకు రైతులు ముందుకు వస్తే స్వాగతిస్తామన్నారు. ల్యాండ్ పూలింగ్ లో ఇవ్వని రైతుల భూముల్లో రిటర్నబుల్ ప్లాట్లు కేటాయించడం జరిగిందని, ఆ భూములను భూ సేకరణ ద్వారా తీసుకోవడానికి సమయం పడుతుందన్నారు. కొద్ది విస్తీర్ణం కలిగిన 3 -4 సెంట్లు ప్లాట్లకు ప్రత్యామ్నాయంగా వేరే చోట ప్లాట్లు ఇస్తామని, పెద్ద రైతులైతే సమస్య పరిష్కారానికి మూడు, నాలుగు నెలలు ఓపిక పట్టాలన్నారు. తొందరగా కావాలంటే పెద్ద ప్లాట్లను ముక్కలుగా విభజించి పక్క గ్రామాల్లో, లేదంటే ఇంకో గ్రామంలో ప్రత్యామ్నాయ ప్లాట్లు కేటాయిస్తామన్నారు. 400, 220 కెవి విద్యుత్ లైన్ ఏర్పాటు గురించి చెబుతూ, 400 కెవి విద్యుత్ లైన్ లు రైతుల పొలాల్లో వస్తున్నాయని, ఈ అంశం కోర్టులో ఉందన్నారు. హెల్త్, పెన్షన్ కార్డులలో మార్పులు, మంజూరు, తదితర సమస్యలను ఇంటింటికీ తిరిగి నెలరోజుల్లో పరిష్కరించాలని సి ఆర్ డి ఎ అధికారులకు చెప్పడం జరిగిందన్నారు.

# ఘోర ప్రమాదం

ఎమ్మిగనూరు మండలం కోటేకల్ మలుపు వద్ద ఫార్చూనర్, మారుతి స్విఫ్ట్ డిజైర్ కార్లు ఢీకొట్టుకున్నాయి. స్విఫ్ట్ కారులో ఉన్న ఐదుగురు మృతి చెందగా ఫార్చూనర్ లోని ఇద్దరికి గాయాలయ్యాయి. మృతుల్లో ముగ్గురు పెద్దలు, ఇద్దరు చిన్నారులున్నారు. గాయపడినవారిని ఆదోని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. ఫార్చూనర్ కారు ఆదోని కి వెళుతుండగా వేగంగా వచ్చిన స్విఫ్ట్ కారు బలంగా ఢీకొట్టింది. మృతులంతా ఒకే కుటుంబానికి చెందినవారు. వారిలో భార్య, భర్త, ఇద్దరు పిల్లలు, తండ్రి ఉన్నారు. కాగా డ్రైవర్, మరో మహిళ గాయాలతో



బయటపడ్డారు. ప్రస్తుతం వీరు ఆదోని ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. కోలార్ జిల్లా బంగారు పేట నుండి మంత్రాలయానికి వెళుతుండగా ప్రమాదం జరిగింది. బాలుడి మృతదేహం మాత్రమే బయటకు పడగా మిగిలిన నలుగురి మృతదేహాలు కారు లోనే చిక్కుకుపోయాయి. పెద్దల ఒడిలోనే ప్రాణాలు కోల్పోయిన చిన్నారి దృశ్యాలు కంటతడిపెట్టిస్తున్నాయి. మృతులు కర్నాటకలోని కొలర్ జిల్లా చిక్క హొసహల్లి వాసులు. మరణించినవారు వెంకటేశప్ప (76), సతీష్ కుమార్ (34), భార్య మీనాక్షి (32), బణీత్ గౌడ (5), రిత్విక్ (4) గా పోలీసులు గుర్తించారు. సంఘటనా స్థలాన్ని ఎమ్మెల్యే డాక్టర్ బివి.జయనాగేశ్వర రెడ్డి, డీఐజీ కోయ ప్రవీణ్ జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, సబ్ కలెక్టర్ కొండయ్య, ఏఎస్పీ హుస్సేన్, పీరా డి.ఎస్.పి భార్గవి పరిశీలించారు. మృతదేహాలను ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



## గంటకు 7కి.మీ వేగంతో దూసుకొస్తున్న దిత్వా
# తుపాను..

ఆదివారం తెల్లవారుజామున తీవ్రవాయుగుండంగా తమిళనాడు, పుదుచ్చేరి, దక్షిణ కోస్తాంధ్ర తీరాలకు చేరుకునే అవకాశం ఉందన్నారు. దీని ప్రభావంతో ఇవాళ చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని.. ప్రకాశం, నెల్లూరు, కడప, అన్నమయ్య జిల్లాల్లో అక్కడక్కడా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. మంగళవారం వరకు మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని, ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ చేశారు.

## సిఎస్ విజయానంద్ పదవీ కాలం మరో 3 నెలలు పొడిగించేందుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం.




వాస్తవానికి ఈనెల 30న సిఎస్ విజయానంద్ పదవీ విరమణ చేయాల్సి ఉండగా రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు ఆయన పదవీ కాలాన్ని మరో మూడు మాసాలు అనగా డిశంబరు 1నుండి 2026 ఫిబ్రవరి 28వ తేదీ వరకు పొడిగిస్తూ కేంద్ర డిపార్టుమెంట్ ఆఫ్ పెర్సనల్ అండ్ ట్రెనింగ్ (డిఓపిటి) ఈమేరకు పొడిగింపు ఉత్తర్వులు జారీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేసింది.

## ఉత్తర్వులను డిసెంబర్ 16కి వాయిదా వేసిన ఢిల్లీ కోర్టు



కాంగ్రెస్ పార్టీ ఛైర్‌పర్సన్ సోనియాగాంధీలతోపాటు, ఆ పార్టీ సీనియర్ నేతలు మోతీలాల్ వోరా, ఆస్కార్ ఫెర్నాండెజ్, సుమన్ దూబే, శ్యామ్ పిట్రోడా, యంగ్ ఇండియన్ అనే ప్రైవేటు కంపెనీపై ఇడి మనీలాండరింగ్ ఆరోపణలు చేసింది. నేషనల్ హెరాల్డ్ వార్తాపత్రికను ప్రచురించే అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ (ఎజెఎల్)కు చెందిన సుమారు రెండు వేల కోట్ల ఆస్తులను వీరు అక్రమంగా సంపాదించుకున్నారని ఇడి ఆరోపించింది. యంగ్ ఇండియన్ కంపెనీలో గాంధీ కుటుంబం 76 శాతం వాటాలను కలిగి ఉందని, ఆ సంస్థ 90 కోట్ల రుణానికి బదులుగా ఎజెఎల్ కంపెనీ ఆస్తులను మోసపూరితంగా ఆక్రమించిందని ఇడి ఆరోపించింది. ఈ ఛార్జిషీట్‌లో సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, శ్యామ్‌పిట్రోడా, దుబే, సునీల్ భండారి, యంగ్ ఇండియన్, డోటెక్స్ మర్చండైజ్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ పేర్లు ఉన్నాయి.

## రెవెన్యూ వ్యవస్థపై సిఎం తీవ్ర అసంతృప్తి



రాజధాని నిర్మాణంలో రెండో దశ భూసమీకరణపై కూడా చర్చ సాగినట్లు సమాచారం. ముందుగా మంత్రి నాదెండ్ల మనోహర్ స్పందిస్తూ భూ సమీకరణకు రైతుల నుంచి అభ్యంతరాలు వస్తున్నాయా అని ప్రశ్నించారు. దీనిపై చంద్రబాబు స్పందిస్తూ తొలుత రైతుల నుంచి అభ్యంతరాలు రాగా అధికారులు సక్రమంగా డీల్ చేయలేకపోయారని చెప్పారు. తరువాత తాను స్వ యంగా రైతులతో మాట్లాడానని, దీంతో వారు అంగీకరించారని చెప్పారు. బ్యాంకుల శంకుస్థావనకు సంబంధించిన వివరాలను కూడా ఆయన మంత్రులతో పంచుకున్నారు. రాష్ట్రాభివృద్ధికి కేంద్రం నుంచి, ప్రత్యేకంగా నిర్మలా సీతారామన్ నుంచి అనేక హామీలు లభించాయని చంద్రబాబు మంత్రులకు వివరించారు.

# తలస్సేమియా వ్యాధిగ్రస్తులకు అమ్మలాంటి సంస్థ రెడ్‌క్రాస్

- పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్న సంస్థ ఇది

జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

- రెడ్‌క్రాస్ సేవలను విస్తృతం చేసేందుకు సమష్టి కృషి

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ: తలస్సేమియా వ్యాధిగ్రస్తులకు అమ్మలాంటి సంస్థ రెడ్‌క్రాస్ అని.. ఈ సంస్థ పేదల జీవితాల్లో వెలుగులు నింపుతోందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ (ఎన్‌టీఆర్ జిల్లా) ఆధ్వర్యంలో శనివారం విజయవాడ, గాంధీనగర్‌లోని రోటరీ రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంకులో తలస్సేమియా వ్యాధిగ్రస్తులకు రక్తమార్పిడి కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, ఐఆర్‌సీఎస్ ఎన్‌టీఆర్ జిల్లా ఛైర్మన్ డా. సమరం తదితరులతో కలిసి ప్రారంభించారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ఇదో మంచి కార్యక్రమమని.. తలస్సేమియా వ్యాధిగ్రస్తులకు రెడ్‌క్రాస్ నిస్వార్థంగా సేవలంది స్తుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో తలస్సేమియా వ్యాధిగ్రస్తులు దాదాపు రెండు వేల నుంచి మూడు వేల వరకు ఉన్నట్లు పేర్కొన్నారు. తలస్సేమియా వ్యాధిగ్రస్తులకు ఉన్నతమైన ఆరోగ్య జీవితాన్ని అందించేందుకు రెడ్‌క్రాస్ కృషిచేస్తోందన్నారు. బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంటేషన్ సేవలను కూడా అందించేందుకు సంస్థ కృషిచేస్తోందని తెలిపారు. రెడ్‌క్రాస్ బృందంతో పాటు వైద్య నిపుణులు చూపుతున్న చొరవ వెలకట్టలేనిదని.. గౌరవ రాష్ట్ర గవర్నర్ దార్శనికతకు అనుగుణంగా సమష్టి కృషితో రెడ్‌క్రాస్ సేవలను విస్తృతం చేసేందుకు కృషిచేస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. రెడ్‌క్రాస్ జిల్లా శాఖ బ్లడ్ బ్యాంకు అందిస్తున్న సేవలతో పాటు ఈ బ్లడ్ బ్యాంకు సేవల విస్తృతి గురించి డా. సమరం వివరించారు. తలస్సేమియా వ్యాధిగ్రస్తులకు రక్తమార్పిడితో పాటు బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంటేషన్ గురించి కూడా వైద్య నిపుణులు వివరించారు. కార్యక్రమంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ (ఎన్‌టీఆర్ జిల్లా) వైస్ ఛైర్మన్ డా. వి.జోషి, కార్యదర్శి ఇ.చిట్టిబాబు, మెడికల్ ఆఫీసర్ డా. మదన్, హెమటాలజిస్టు (హెచ్‌సీజీ) హాస్పిటల్ డా. అమర్‌నాథ్, ఎంసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.







## ఉద్యోగుల హక్కుల సాధనే ఏపి ఎన్ జి జి ఓ ప్రధాన లక్ష్యం

### ఉద్యోగుల డిమాండ్ల పరిష్కారంలో రాజీలేని పోరాటం
### ఎన్‌జివో సంఘనేతలు డి.ఎస్.ఎన్.రెడ్డి పి. రమేష్

జగ్గయ్యపేట, ప్రజాభూమి ప్రతినిధి

ఉద్యోగుల హక్కుల సాదనే ఏపి ఎన్‌జిజివో సంఘం ప్రధాన లక్ష్యమని, ఉద్యోగ డిమాండ్ల పరిష్కారంలో రాజీలేని పోరాటాన్ని కొనసాగిస్తామని ఏపీ ఎన్జీవో అసోసియేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డి.సత్యనారాయణ రెడ్డి పి.రమేష్ లు తెలిపారు.జగ్గయపేట ఎన్జీఓ హోమ్ లో ఏపిఎన్‌జిజివో అసోసి యేషన్ జగ్గయ్యపేట యూనిట్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరైన జిల్లా అధ్యక్షులు డి.సత్యనారా యణ రెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు ఎ. విద్యాసాగర్ ప్రభుత్వంతో జరిపిన చర్చలు ఫలితం గా గత ఆరు సంవత్సరాల్లో ఎన్నడు లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ సంఘాల నేతలను పిలిపించి సమస్యలు పరిష్కరిస్తామని హామి ఇచ్చి ఒక విడత కరువు భత్యం మంజూరు చేయడంజరిగిం దని, దీనితో పాటు 60 రోజుల్లో హెల్త్ కార్డు సేవలను ఉద్యోగులకు అందే విధంగా చర్యలు తీసుకుంటామని, ఇతర రాష్ట్రాల్లో అమలు చేస్తున్న విధంగా హెల్త్ కార్డులను ఇన్సూరెన్స్ పరిధిలోకి తీసుకురావడానికి సాధ్య సాధ్యాలను పరిశీలిస్తామని ప్రకటించడం హెల్త్ కార్డుల అమలుపై ఉన్న సమస్యలు పరిష్కారానికి దోహదపడుతాయని అన్నారు. డిఏ మంజూ రుకు సంబంధించిన జీవో విడుదలలో ఏర్పడిన ఇబ్బందులు, గందరగోళాన్ని ఉద్యోగుల మనోభావాలను ముఖ్యమంత్రి మరియు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్ళి 24 గంటలలో జివోను సవరించిన ఘనత ఎన్జీఓ సంఘానిదే అని అన్నారు సవరించిన ఉత్తర్వుల ప్రకారం ఉద్యోగులు, సిపిఎస్ ఉద్యో గులు మరియు పెన్షనర్లకు ఒకే షెడ్యూలు లో మూడు విడ తలుగా డీఎ బకాయిలు విడుదల చేయటం ఉద్యోగులకు, ఉపా ధ్యాయులకు మరియు పెన్షనర్లకు స్వాంతన కలిగించినట్లై యిందన్నారు.2018 జూలైలో మూడు డిఏ అరియర్స్ బిల్లు, 2019 జనవరిలో మూడు డిఏ అరియర్స్ బిల్లులు ట్రెజరీకి సమర్పించిన ఇంతవరకు చెల్లింపులు లేవని 2019 జూలైలో డిఏ అరియర్స్ బిల్లులు సమర్పించే అవకాశం ఇవ్వలేదన్నారు. 2020 నుండి 2023 వరకు డిఏ అరియర్స్ బిల్లులు అనగా 11 డిఏ అరియర్స్ బిల్లులు పెండిగ్‌లో పెట్టి అప్పటి ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు దయనీయ పరిస్థితి కల్పించింద న్నారు. ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ ఉద్యోగులకు తల్లి లాంటిదని, గత 74 సంవత్సరాలుగా ఉద్యోగులకు సేవలు అందిస్తున్న ఏపీ ఎన్జీవో సంఘాన్ని మరింత బలోపేతం చేయడానికి మరింత చురుకైన పాత్ర పోషించడానికి నాయకు లందరు కృషి చేయాలని కోరారు. జిల్లా కార్యదర్శి పి .రమేష్ మాట్లాడుతూ సభ్యత్వమనేది ఉద్యోగికి సంఘానికి మధ్య వారధి లాంటిదని నాయకత్వా నికి ఉత్తేజం నిపుతుందన్నారు. పిఆర్సి కమిటీ, బకాయిల చెల్లింపు, కాంట్రాక్టు ఉద్యోగుల రెగ్యులరైజేషన్, గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులు మోషన్ ఇంక్రిమెంట్స్, 60 నుంచి 62 సంవత్సరాల ప్రభుత్వ రంగ సంస్థల గురుకుల పాఠశాలల పదవీ విరమణ పెంపు వంటి డిమాండ్లను సాధించేందుకు ఏపీ ఎన్జీవో సంఘం పూర్తి స్థాయిలో ప్రయత్నాలు కొనసాగిస్తుంద న్నారు.ఎన్‌జిజివో అసోసియేషన్ జగ్గయపేట తాలూకా యూనిట్ అధ్యక్షులుగా ఆరెపల్లి కుమార్ సహాధ్యక్షులుగా బి.వెంకట్రావు ఉపాధ్యక్షులుగా ఎం.విజయ వర్ధన్ బి.పుల్లా రావు పి.ధనుంజయ్ కార్యదర్శి గా టి.బాబూరావు సంయుక్త కార్యదర్శిలు గా ఎం.వామన నాయక్ కె.అశ్విని ప్రసాద్ ఎస్ కె మహబూబ్ సుభాని మహిళా సంయుక్త కార్యదర్శి గా బి.ఉషా రాణి కోశాధికారి గా వి.శివ కోటేశ్వరరావు ఏకగ్రీవం గా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి రామకృష్ణ సహాయ ఎన్నికల అధికారి నజీరుద్దీన్ లు ప్రకటించారు . సమావేశంలో ఏపిఎన్‌జివో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సహా అధ్యక్షులు వేమూరి ప్రసాద్, ఉపాధ్యక్షులు ఎం.రాజుబాబు ఆర్ శ్రీనివాస రావు కంచికచర్ల యూనిట్ అధ్యక్షులు కె.శివారెడ్డి వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.





## వైకాపా నాయకుడు శ్రీరంజన్ రెడ్డిని పరామర్శించిన మాజీ మార్కెట్ యార్డు చైర్మన్

ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల పట్టణంలోని ప్రశాంత్ నగర్ కాలనీకి చెందిన వైకాపా నాయకుడు శ్రీరంజన్ రెడ్డి ఇటీవల కాలంలో కాలు విరిగి ఆసుపత్రిలో చికిత్స చేయిం చుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న శ్రీరంజన్ రెడ్డిని శనివారం మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి దేరంగు ల చంద్రమౌళి, వైకాపా నాయకులు రంగాపురం మధుసూదన్ రెడ్డి, శ్రీరాములు, కనకా, సంపత్, లు ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకొని అధైర్యపడవద్దని పార్టీ అండగా ఉంటుందని ఆయనకు భరోసా ఇచ్చారు. బాగా విశ్రాంతి తీసుకొని తొందరగా కోలుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ క్రైమ్, శక్తి యాప్ పై విద్యార్థులకు అవగాహన : సీఐ టి.నరసింహులు



ప్రజాభూమి, వేంపల్లె

స్థానిక పట్టణంలోని ఉషాకిరణ్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సైబర్ క్రైమ్, డిజిటల్ అరెస్ట్, బాల్య వివాహాలు, మహిళా, రోడ్డు బద్రత, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, శక్తి యాప్ వినియోగం పై సీఐ టి.నరసింహులు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. శనివారం జిలా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు పలు అంశాలపై అవగాహన కల్పించి, ప్రభుత్వం రూపొందించిన పలు టోల్ ఫ్రీ నెంబర్ ల ప్రాముఖ్యత గురించి వివరించారు. అలాగే శక్తి యాప్ ద్వారా ఆపద సమయంలో రక్షణ పొందవచ్చని సూచించారు. మహిళల బద్రత, రక్షణకు ప్రభుత్వం ఈ యాప్ ని రూపొందించినట్లు తెలిపారు. చిన్న వయ స్సులో జరిగే బాల్య వివాహాల వల్ల కలిగే దుష్ప్రభావాలను వివరిం చారు. పోలిస్ విభాగం తరుపున మహిళలకు ఎల్లవేళలా రక్షణ అందించేందుకు సిద్ధంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠ శాల కరస్పాండెంట్ బిఎస్. రమణా రెడ్డి, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భార్య కాపురానికి రాలేదని మనస్థాపంతో ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

ప్రజాభూమి,పులివెందుల



భార్య కాపురానికి రాలేదని మన స్థాపంతో నూర్ భాష (36)అనే వ్యక్తి ఇంట్లో ఉరి వేసుకుని మృతి చెందిన సంఘటన పులివెందులలో చోటు చేసుకుం ది.పోలీసుల కథనం మేరకు పులి వెందుల పట్టణం ఇస్లాం పురంకు చెందిన నూర్ బాషా కు 9 సంవత్స రాల క్రితం అనంత పురం జిల్లా కు చెందిన మాబితో వివాహమైంది. నూర్ ఒక గ్యాస్ కంపెనీలో పని చేస్తూ కుటుంబాన్ని పోషించుకునేవాడు. అయితే నూర్ భాషా మద్యానికి అలవాటు పడి సంసారా న్ని పట్టించుకోకపోవ డంతో నాలుగు సంవత్సరాల క్రితం భార్య తన ఇద్దరు పిల్లలతో పుట్టిం టికి వెళ్ళిపోయింది. అప్పటినుంచి నూర్ భాషా తన తల్లి ఖాదర్ బి ఇద్దరు ఉండేవారు అయితే ఖాదర్ బి తమ బంధువుల ఇంటికి వెళ్లడం తో ఇంట్లో ఎవరూ లేని సమయంలో తన భార్య పిల్లలు తనను వదిలి వెళ్లారని మనస్థాపంతో నూర్ భాషా తన తల్లికి వీడియో కాల్ చేసి ఆత్మహత్య చేసుకుం టానని చెప్పి ఫోన్ కట్ చేశాడు. తల్లి భయంతో నూరు స్నేహితునికి విషయం తెలియజేసి ఇంటి దగ్గరికి వెళ్లాలని కోరగా ఇంటికి దగ్గరికి వెళ్లి చూడగా నూర్ బాషా అప్పటికే ఉరివేసుకొని మృతి చెందిన సమాచారం అందించారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని నూర్ భాషా మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఖాదర్ బి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ మధుసూదన్ వర్మ తెలిపారు.



## ప్రశ్నాపత్రం విడుదల

### ఎన్ఎంఎంఎస్ పరీక్ష కోసం ఆన్‌లైన్ ప్రశ్నాపత్రాన్ని ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డి చేతుల మీదుగా విడుదల

ప్రజాభూమి పులివెందుల

నేషనల్ మీన్స్–మెరిట్ స్కాలర్‌షిప్ (ఎన్ఎంఎం ఎస్) పరీక్ష కోసం స్కూల్ అసిస్టెంట్స్ అసోసియే షన్, ఫిజికల్ సైన్స్ ఫోరం సంయుక్తంగా రూపొందిం చిన ఆన్‌లైన్ ప్రశ్నాపత్రాన్ని ఈరోజు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామ గోపాల్ రెడ్డి అధికారికంగా విడుదల చేశారు. ఈ ప్రశ్నాపత్రం 30వ తేదీ ఉదయం 10 గంటలకు విద్యార్థులు, ప్రజలు అందరూ ఉప యోగించుకునేలా ఆన్‌లైన్‌లో అందుబాటులోకి రానుంది.ఈ ప్రశ్నాపత్రాన్ని ఆన్‌లైన్‌లో పొందుపర చి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావడం లో కీలక పాత్ర పోషించిన ఫిజికల్ సైన్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు బి. మహేశ్వర్ రెడ్డి కి ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రశ్నాపత్రం రూపకల్పనలో కృషి చేసిన ప్రతి ఒక్కరి సేవలను ఆయన ప్రశంసించా రు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యులు, ఫిజిక ల్ సైన్స్ ఉపాధ్యాయులు, ఎంఈఓలు పాల్గొన్నారు.





## సిరి వరం ఎస్సీ కాలనీలో పౌర హక్కుల దినోత్సవం

ప్రజాభూమి, లేపాక్షి:

మండల పరిధిలోని సిరివరం ఎస్సీ కాలనీలో శనివారం పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా తహసిల్దార్ సౌజన్య లక్ష్మి మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీల సంక్షేమం కోసం రాజ్యాం గం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవా లన్నారు. ఎక్కడైనా ఎస్సీ, ఎస్టీల పట్ల దాడులు, అంటరానితనం వంటివి ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కు లతో పాటు బాధ్యతలను కూడా తెలుసుకొని సమాజంలో మెలగాలన్నారు. స్థానికంగా ఏమైనా సమస్యలు ఉంటే తర్వాత పూర్వకంగా ఫిర్యాదు చేస్తే వాటిని పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఏఎస్ఐ నారాయణస్వామి మాట్లాడుతూ, పోలీసు శాఖాపరంగా తీసుకునే చర్యల గురించి వివరించారు. సమావేశంలో ఎంపీడీవో నరసింహ మూర్తి, ఎం ఆర్ ఐ ప్రమీలమ్మ, వీఆర్వో సాయిప్రసాద్, సర్పంచ్ నేత్రావతి, తదితరులు పాల్గొన్నారు.

## డిసిసి అధ్యక్ష పదవికి లేపాక్షి వాసి దరఖాస్తు



ప్రజా భూమి, లేపాక్షి : శ్రీ సత్య సాయి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవికి లేపాక్షి కి చెందిన పఠాన్ సద్రుద్దీన్ ఖాన్ శనివారం ఏఐసీసీ పరిశీలకులు అజయ్ సింగ్, పిసిసి అబ్జర్వర్ తులసి రెడ్డిలకు దరఖాస్తును అందజేశారు. ఈ సందర్భంగా సద్రుద్దీన్ మాట్లాడుతూ, 2014 సంవత్సరం నుండి కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పని చేస్తున్నానన్నారు. పార్టీలో చేరినప్పటి నుండి లేపాక్షి పట్టణ కాంగ్రెస్ అధ్యక్ష పదవి నిర్వహిస్తున్నానన్నారు. తన తోటి వారు మరో పార్టీలోకి వెళదామని ఒత్తిళ్లు తెచ్చినా కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతూ పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తున్నా నన్నారు. మరో ఉన్నత పదవిని తనకు కల్పిస్తే నిరంతరం పార్టీ అభివృద్ధికి పాటుపడతానని సద్రుద్దీన్ పేర్కొన్నారు.



## నిశ్వార్ధ సేవకు నిలువుటద్దం సీనియర్ జర్నలిస్టు వై.నాగేశ్వర్రావు

-విశాఖలో బెస్ట్ జర్నలిస్టుగా సత్కరించిన న్యూహోప్ ఫౌండేషన్

(విశాఖపట్నం, ప్రజాభూమి ప్రతినిధి)

సమాజ సేవకు నిలువుటద్దం.. పరోపకార సేవకు ప్రతిరూపం.. చేస్తున్నది జర్నలిజం.. నా అనేవారు లేని వారికి తోడుండంలో అతనిది తొలి స్థానం..దైవబలానికి సేవాభావం తోడై నాల్గవ మూలస్థంబంగా తనవంతు సహకారం..దానిని గుర్తించిన న్యూ హోప్ ఫౌండేషన్ బెస్ట్ జర్నలిస్టు అవార్డుతో సత్కారం..విశాఖలో న్యూ హోప్ ఫౌండేషన్ 10వ వార్షికోత్సవ వేడుకలు నగరంలోని పబ్లిక్ లైబ్రెరీలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సమాజంలో విశేషంగా సేవలందిస్తున్న వారిని గుర్తించి వారిని చక్కగా సత్కరించారు. వైఎస్సార్సీపీ ఉత్తర నియోజకవర్గ నాయకులు కెకె.రాజు, న్యూ హోప్ ఫౌండేషన్ చైర్మన్ డా.ఎం.నాగ మల్లీశ్వరి, ప్రముఖ ఎముకల వైద్య నిపుణులు వీరగంధం కోటేశ్వరప్రసాద్, సమాజ సేవకులు సురేందర్ రెడ్డి, బీసీ జేఏసీ ఉత్తరాంధ్ర కోఆర్డినేటర్ నర్తు నరేంద్ర యాదవ్ లు సంయుక్తంగా పబ్లిక్ బ్యూరో చీఫ్ వై.నాగేశ్వర్రావుని ఘనంగా సత్కరించారు, ఈ సందర్భంగా విశాఖలోని సహచర జర్నలిస్టులు ఆయనకు హృదయ పూర్వక అభినందనలు తెలియజే సారు, ఇలాంటి సత్కారాలు, గౌరవాలు మరెన్నో అందుకోవాలని మీ నిశ్వార్ధ సేవలు మరింత విస్తరిం చాలని సన్మానకర్తలు కోరుకున్నారు.

## శ్రీగురుదామ్ ధర్మక్షేత్రంలో సద్గురు శివానందమూర్తి జన్మతిథి వేడుకలు

విశ్రాంత పోలీస్ ఉన్నతాధికారి గోపాల్ రెడ్డి దంపతులకు సన్మానం




జగ్గయ్యపేట,ప్రజాభూమి ప్రతినిధి

జగ్గయ్యపేట మండలం బలుసుపాడు శ్రీగురుధామ్ ధర్మక్షేత్రంలో శనివారం సద్గురు శ్రీ శివానంద మూర్తి భగవానుల జన్మదిన వేడుకలను వైభవంగా నిర్వహించారు. తాత్వికులు గెంటేల వెంకటరమణ , వసంతలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలోసద్గురు మూర్తి విగ్రహానికి అభిషేకాలు, అన్నాభిషేకం, బిల్వార్చన, పుష్పార్చన, హారతులు తదితర కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు.విశ్రాంత పోలీస్ ఉన్నతాధికారి గోపాల్ రెడ్డి దంపతులకు సన్మానం కార్యక్రమంలో భాగంగా విశ్రాంత పోలీసు ఉన్నతాధికారి గోపాల్ రెడ్డి దంపతులను వెంకటరమణ దంపతులు, ఆనంద్ శంకర్ దంపతులు ఆత్మీయ సత్కారం చేశారు. 81 ఏళ్ల వయసులోనూ భద్రత" అనే పోలీస్ వెల్ఫేర్ సంస్థ కు ప్రాతినిధ్యం వహిస్తూ వేలాదిమంది పోలీసు కుటుంబాలకు సంక్షేమాన్ని ఆరోగ్యాన్ని అందించడంలో వారు చూపుతున్న చొరవను కొనియాడారు. పోలీస్ అధికారిగా నిజాయితీకి మారుపేరుగా ఉంటూనే సద్గురుమూర్తి అనుచరులుగా వారు చేపట్టిన అనేక సేవా సాంస్కృతిక కార్యక్రమాలను సభకు పరిచ యం చేశారు. భారతీయత ఉట్టిపడే గోపాల్ రెడ్డి వంటి ఉత్తమ పౌరులను సద్గురు జన్మదిన రోజు సత్క రించుకో వడం ఎంతో ఆనందంగా ఉందనితాత్వికలు గెంటేల వెంకటరమణ అనుగ్రహ భాషన చేశారు. అనంతరం సద్గురుమూర్తికి పల్లకి సేవ తదితర సంప్రదాయ కార్యక్రమాలను నిర్వహించారు . కార్యక్రమంలో సమీప గ్రామీణ ప్రజలతో పాటు హైదరాబాద్, వరంగల్ తెలంగాణ లోని పలు పట్టణాలు, విజయవాడ తదితర ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. .ఈ సందర్భంగా సన్మాన గ్రహీత గోపాల్ రెడ్డి మాట్లాడుతూ సద్గురు మూర్తి చూపిన ఆధ్యాత్మిక సేవా కార్య క్రమాలను తనదైన ముద్రతో కొనసాగి స్తున్న వెంకట రమణ దంపతులు భారతీయతకు వారసులుగా నిలుస్తున్నారని అన్నారు.



## ఆషికాష్ కంపెనీ తయారు చేసే స్లీప్ వెల్ బ్రాండ్ అగరు బత్తులు వాడరాదు




### పురుగుమందు అవశేషాలు ఉన్నట్లు ల్యాబ్ ద్వారా నిర్ధారణ దుకాణాలు, సూపర్ మార్కెట్ ను తనిఖీ చేసిన పులివెందుల వ్యవసాయ శాఖ ఏడి ప్రభాకర్ రెడ్డి

ప్రజాభూమి,పులివెందుల టౌన్

ఆషికాష్ కంపెనీ తయారు చేసే స్లీప్ వెల్ బ్రాండ్ అగరు బత్తులు వాడరాదని, వాటిలో పురుగుమం దు అవశేషాలు ఉన్నట్లు ల్యాబ్ ద్వారా నిర్ధారణ అయ్యిందని పులివెందుల వ్యవసాయ శాఖ ఏడి ప్రభాకర్ రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని పలు సూపర్ మార్కెట్లను పులివెందుల డివిజన్ వ్యవసాయ శాఖ ఏడి ప్రభాకర్ రెడ్డి,పులివెందుల మండల వ్యవసాయ అధికారి చెన్నారెడ్డి ఆధ్వర్యం లో ఆకస్మి కంగా తనిఖీలు నిర్వహించారు.ఈ సంద ర్భంగా ఆశిష్ కంపెనీ స్లీప్ వెల్ అగరుబత్తులు లేనట్లుగా నిర్ధారుచుకున్నారు. అనంతరం వ్యవసా య శాఖ ఏడి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఆషికాష్ కంపెనీ స్లీప్ వెల్ అగరు బత్తులలో ప్రాణాంతకమైన మేపర్ ఫ్లూత్రిన్ అనే పురుగు ముందు అవశేషాలు ఉన్నట్లుగా ల్యాబ్ ద్వారా నిర్ధారణ అయిందని, కావున ప్రజానీకం ఈ కంపెనీకి సంబంధించిన అగరు బత్తులను (లావెండర్ ఆహ్లాదకరమైన ధూపం కర్రలు) వాడరాదని తద్వారా శ్వాస కోస వ్యాధులు వచ్చే అవకాశం ఉందని,చివరిగా ప్రాణా నికి ముప్పు వాటిల్లుతుందని కావున ప్రజలు దీని బారిన పడకూ డదని ఆయన ప్రజలకు తెలియజే శారు .అదేవిధంగా సూపర్ మార్కెట్ దుకాణదా రులకు ఇటువంటి అగరు బత్తులను అమ్మరాదని, అమ్మినట్లయితే క్రిమి సంహారక చట్టం ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని దుకాణా లు, సూపర్ మార్కెట్ యజమానులను హెచ్చరించారు.

## సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆశీస్సులు అందరిపై ఉండాలి

శాసనసభ్యులు బాలరాజు



ప్రజాభూమి ప్రతినిధి – జీలుగుమిల్లి

శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆశీస్సులు నియోజకవర్గంలోని ప్రజలందరిపై ఉండాలని మొక్కుకున్నాను. జీలుగుమిల్లి మండలం మొలలంపల్లి గ్రామంలోని శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామిని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు దర్శించుకున్నారు. అనంతరం దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ ప్రజల సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధి కోసం దేవుని ఆశీస్సులు అందించాలని ఎమ్మెల్యే ప్రార్థించారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకి ఘనస్వాగతం పలికి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలోని మండలాల్లోని కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్వదేశీ వస్తువులను వినియోగిస్తానని ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని ప్రారంభించిన శాసనసభ్యులు బాలరాజు



ప్రజా భూమి ప్రతినిధి – జీలుగుమిల్లి

భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన 'స్వదేశీ వస్తువులనే వినియోగిస్తానని – నా ప్రతిజ్ఞ' కార్యక్రమాన్ని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు స్థానిక బిజెపి నాయకులతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ, స్వదేశీ ఉత్పత్తుల వినియోగం దేశీయ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే దిశగా కీలకమని, ప్రతి పౌరుడు స్వదేశీ వస్తువులను ప్రోత్సహించే బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బొరగం వెంకటలక్ష్మి, కరిబెండి నాగరాజు, కొండపల్లి ప్రసాద్, గుజ్జు ప్రసాద్, బిజెపి మండల అధ్యక్షుడు గుడ్ల రాంబాబు, బాలువీరంకి, కక్కిరల మురళి, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

పారిజాత గిరి ప్రదక్షిణ కంకణ ధరణతో

## కాలినడకన కొండపైకి వచ్చిన ట్రస్ట్ బోర్డు చైర్మన్

ప్రజాభూమి ప్రతినిధి–జంగారెడ్డిగూడెం

గోకుల తిరుమల పారిజాత గిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం జంగారెడ్డిగూడెం ఉత్తరం వైపు ఏడుకొండల లో ఆరు కొండపై పారిజాత వృక్షాల్లో వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి ప్రీతికరమైన రోజు శనివారం కావడంతో ఈరోజు వేకువ జామున నాలుగు గంటల ముప్పై నిమిషాలకు సుప్రభాత సేవ తోమాల సేవ ఆరాధన తీర్థ ప్రసాద గోష్టి అనంతరం భక్తులకి స్వామివారు విశేషమైన అలంకరణలో దర్శనం కల్పించారు ఈరోజు ఉదయం అరు గంటలకి గిరిప్రదక్షిణ కంకణ దారంతో భక్తులతో పాటు ఆలయ టెస్ట్ బోర్డ్ చైర్మన్ అండ్ సభ్యులు కాలినడకన కొండపైకి చేరుకుని ప్రత్యేక దర్శనం ఏర్పాట్లు అష్టోత్తర పూజలు జరిపించుకొని శ్రీ స్వామి వారికి మొక్కుబడుళ్ళు చెల్లించుకున్నారు ఈరోజు చింతూరు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చంద్రశేఖర్ తెలుగుదేశం రాష్ట్ర అధికార ప్రతినిధి దాసరి శ్యాం సుందర్ శేషు కి ఆలయం మర్యాదలతో ఆలయ కార్య నిర్వహణ అధికారి కలగల శ్రీనివాసు ప్రత్యేక దర్శనం ఏర్పాట్లు పూజ ఏర్పాట్లు చేసి శ్రీ స్వామి వారి



శేష వస్త్రాలు స్వామివారి ప్రసాదాలతో సన్మానించారు జబర్దస్త్ నటుడు అప్పారావు శ్రీ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపించుకున్నారు ఆలయ చైర్మన్ అల్లూరి రామకృష్ణ కన్నా కృష్ణ కొప్పుల నాగ సురేంద్ర ముప్పిడి భాను విష్ణు ఆరేపల్లి నాని దివ్య ప్రసన్న వీరికి ఈరోజు అన్నదాతలు ఒకటి ఆర్ డి వి రవి గోపాల్ ఆర్టీవో రెండు మేదూరి వెంకట సుబ్రహ్మణ్యంలు జంగారెడ్డిగూడెం వీరికి అర్చకులు రవికుమార్ఆచార్యులు ఋషి కేష్ కుమార్ రాఘవ ఆచార్యులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి శ్రీ స్వామివారి శేషా వస్త్రాలు శ్రీ స్వామివారి ప్రసాదాలతో వేద ఆశీస్సులతో సన్మానించారు కొయ్యలగూడెం చెందిన భక్తురాలు శ్రీ స్వామివారికి వెయ్యి 116 లో గోవింద నామాలతో కాగితాల పూలమాల కట్టి స్వామివారికి సమర్పించుకున్నారు రాజమండ్రి కి చెందిన చేబోలు అన్నసూయ ఓ భక్తురాలు వీణానాదం చేసిన్నారు ఈరోజు ఆలయానికి ఆదాయం పూజ టికెట్లు ద్వారా ప్రసాదాల ద్వారా విరాళాల ద్వారా సుమారుగా ఎనబై వేల రూపాయలు వచ్చినట్లు ఆలయ కార్యానివాహణాధికారి కలగర శ్రీనివాసు తెలియజేసినారు

## 2016 దివ్యాంగుల హక్కుల చట్టంపై అవగాహన సదస్సు

ప్రజా భూమి ప్రతినిధి – ఏలూరు

ఏలూరు దొండపాడు నందు గల ఉమా ఎడ్యుకేషన్, టెక్నికల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న జిల్లా దివ్యాంగుల పునరావాస కేంద్రం వారు శనివారం నాడు ఎం.ఈ.ఓ. ఆఫీస్ ఏలూరు నందు జరుగుతున్న టీచ్ టూల్ ట్రైనింగ్ ప్రోగ్రాంలో "2016 దివ్యాంగుల హక్కుల చట్టం" పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ఎడ్యుకేషనల్ ఆఫీసర్లు అల్లూరి రవి ప్రకాష్ మరియు వి.అరుణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమలో జిల్లా దివ్యాంగుల పునరావాస కేంద్రం సిబ్బంది మాట్లాడాతు "వైకల్య నివారణ కొరకు ముందుగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు వైకల్యం ముందుగా గుర్తించడం, వైకల్యం వచ్చిన తర్వాత దానిని ఏ విదంగా ఎదురుకోవాలి అనే విషయాలను తెలుపుతూ "దగ్గరి రక్త సంబంధీకులతో వివాహం జరపవద్దు అని , అలాగే 18 సంవత్సరాల



లోపు బాల్య వివాహాలు , గర్భధారణ వద్దు" అని తెలియచేసారు."2016 దివ్యాంగుల హక్కుల చట్టం ప్రకారం దివ్యాంగులు 21 రకాలుగా గుర్తించడం జరిగిందని, ప్రభుత్వం దివ్యాంగులకు అందించే హక్కులను" వివరించారు. అనంతరం సంస్థ కో ఆర్డినేటర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ "దివ్యాంగులకు ప్రభుత్వం ప్రత్యేక హక్కులను కల్పించిందని, వాటిని తెలుసుకుని సద్వినియోగం చేసుకోవాలని, డి.డి.ఆర్.సి.కేంద్రం ద్వార క్యాంపు లు నిర్వహించి దివ్యాంగుల గుర్తింపునకు సర్వేలు చేయటం మరియు జిల్లా దివ్యాంగుల పునరావాస కేంద్రం నందు ఫిజియోథెరపీ , ఆడియోలాజి, సైకలాజి సేవలు ఉచితంగా అందిస్తామని" తెలియచేసారు. మరింత సమాచారం కొరకు 08812 – 249297,7386565469 నెంబర్ కి సంప్రదించాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ పి. కమలహాసన్,ఎం.వహీదా బేగం,హెడ్ మాస్టర్ లు పాల్గొన్నారు.

## లక్కవరం లో విజయకేత పుస్తకాల పంపిణీ

పాల్గొన్న జడ్పిటిసి పోల్నాటి బాబ్జి కూటమి నాయకులు



ప్రజాభూమి ప్రతినిధి–జంగారెడ్డిగూడెం

జంగారెడ్డిగూడెం మండలం లక్కవరం లో జడ్పీ హైస్కూల్లో చదువుతున్న 10వ తరగతి విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంపుకు లక్ష్యంగా రూపొందించిన విజయకేత పుస్తకాల పంపిణీ కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది ఈ కార్యక్రమంలో జంగారెడ్డిగూడెం జడ్పిటిసి పోల్నాటి బాబ్జి మండల టిడిపి అధ్యక్షుడు కుక్కల మాధవరావు లక్కవరం గ్రామంలోని కూటమి నాయకులతో కలిసి పాల్గొని విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ తో పాటు ఉపాధ్యాయులు టిడిపి జనసేన బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## 24 గంటల్లో బాలుడి ఆచూకీ కనుగొన్న జంగారెడ్డిగూడెం పోలీసులు



ప్రజాభూమి ప్రతినిధి–జంగారెడ్డిగూడెం

జంగారెడ్డిగూడెంలో ఓ బాలుడు మిస్ అయ్యాడని కుటుంబ సభ్యుల నుంచి వచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు ఫిర్యాదు ఇచ్చిన 24 గంటల్లోనే బాలుడు ఆచూకీ కనుగొని తండ్రికి అప్పగించారు ఎస్పై ప్రసాదు వివరాలు ప్రకారం తమ కుమారుడు కనిపించడం లేదని విజయరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు బాలుడు కోసం గాలింపు చర్యలు చేపట్టమన్నారు స్థానికంగా ఉన్న ఒక ఆశ్రమం దగ్గర బాలుడిని గుర్తించామని పోలీసులు పేర్కొన్నారు.

## భూ వివాదాలలో పోలీసుల జోక్యం నిలువరించాలి.

ప్రజా భూమి ప్రతినిధి – బుట్టాయగూడెం

భూ వివాదాలలో పోలీసుల జోక్యం నిలువరించాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి తెల్లం రామకృష్ణ డిమాండ్ చేశారు. భూ సమస్యలపై పోలీసుల జోక్యం నిలువరించాలని కోరుతూ స్థానిక మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట శనివారం ధర్నా నిర్వహించి తహసిల్దార్ చలపతిరావుకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ మండలంలోని అమ్మపాలెం, గుంజవరం చీమలవారిగూడెం గ్రామాలలో ఎల్ టీ ఆర్, 1/70చట్ట భూములలో సర్వే నెంబర్ 32 లో 11:46 సెంట్లు భూమిపై స్థానిక ఆదివాసులు,గిరిజనేతరుల మధ్య భూ వివాదం



ఉందన్నారు. ఈ భూ సమస్యలపై స్థానిక పోలీస్ సిబ్బంది గ్రామాలలోని ముఖ్యులతో ఫోన్లో, వ్యక్తిగతంగా మాట్లాడుతూ ఇబ్బంది పెడుతున్నారని ఆరోపించారు. పోలీస్ స్టేషన్ కు రమ్మని, రికార్డులు చూపాలని పోలీసులు అడగడం సరైంది కాదన్నారు. పోలీసులు సివిల్ భూ తగాదాల్లో జోక్యం చేసుకొని ఆదివాసీలను భయభ్రాంతులకు గురి చేసి, గిరిజన చట్టాలను కాలరాస్తున్నారని అన్నారు. పోలీసులు రికార్డులు చూస్తామని అనడం, తహసీల్దార్ విధులు కూడా వాళ్లే చేసేలా ప్రస్తుతం ఇక్కడ ఉందని ఎద్దేవా చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో భూ వివాదాలు వచ్చినప్పుడు తహసీల్దార్ ఇరుపక్షాల రికార్డులు పరిశీలించాల్సి ఉండగా, అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. భూ వివాదాలలో పోలీసులజోక్యం నిలువరించాలని, రెవిన్యూ అధికారులు బాధ్యతగా పనిచేయాలని లేని పక్షంలో మరిన్ని ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తామా ముత్యాలమ్మ, పోలోజు నాగేశ్వరావు, వెట్టి వీరయ్య, కారం ముత్యాలరావు, పి గంగరాజు, అన్నిక వెంకటస్వామి, పూనెం దుర్గారావు, మిర్తివాడ రామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులను క్రీడా రంగం వైపు ప్రోత్సహించాలి

–ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి కె. రాములు నాయక్.



ప్రజా భూమి ప్రతినిధి –బుట్టాయగూడెం

ఉపాధ్యాయులు క్రీడల్లో పాల్గొంటూ, విద్యార్థులకు స్ఫూర్తిగా నిలవాలని, విద్యార్థులను క్రీడారంగం వైపు ప్రోత్సహించాలని కోట రామచంద్రపురం సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి కె. రాములు నాయక్ అన్నారు. మండలంలోని కోట రామచంద్రపురం ఐటిడిఎ గ్రౌండ్స్ లో మండల స్థాయిలో నిర్వహించబడుతున్న ఉపాధ్యాయుల ఎంపిక క్రీడా పోటీలు (క్రికెట్)లను శనివారం పి ఓ రాములు నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగాపి ఓ రాములు నాయక్ మాట్లాడుతూ ఈనెల 29 30 తేదీలలో 30 తేదీలలో మండల స్థాయి ఉపాధ్యాయుల క్రికెట్ ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. క్రీడలు ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల్లో జట్టు భావన, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు క్రీడల్లో పాల్గొని ఆరోగ్యాన్ని కాపాడుకోవడంతో పాటు విద్యార్థులను క్రీడల వైపు ప్రోత్సహించాలని సూచించారు. ఈ క్రీడా కార్యక్రమంల్లో డి వై ఈ ఓ ఆర్. ప్రసన్న కుమార్, ఎ ఎమ్ ఓ శిరమయ్య, బుట్టాయగూడెం మండల విద్యాశాఖ అధికారి–2 నరేంద్ర రాయ్, ఉపాధ్యాయులుఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. తదితరులు పాల్గొన్నారు.

## హాట్ హాట్‌గా జంగారెడ్డిగూడెం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం



ప్రజాభూమి ప్రతినిధి–జంగారెడ్డిగూడెం

గతంలో మున్సిపల్ సాధారణ సమావేశం లో నాలుగో వార్డుకు కేటాయించిన నిధులను తొలగించారని ఆవేదన వ్యక్తం చేసి నాలుగో వార్డ్ కౌన్సిలర్ వలవల తాతాజీ మున్సిపల్ సమావేశంలో నేలపై కూర్చుని నిరసన చైర్ పర్సన్ బత్తిన నాగలక్ష్మి అనుమతితో మరియు కౌన్సిలర్లు సహకారంతో నాలుగో వార్డులో డ్రైన్ కు నిధులు కేటాయించారు అదేవిధంగా మున్సిపాలిటీలో కాంట్రాక్టు బిల్లులు చెల్లించడానికి నిధులు 8 ఎనిమిది కోట్ల ఏభై లక్షల రూపాయలు వెంటనే విడుదల చేయాలని నిరసనగా ప్లకార్డులు పట్టుకుని మున్సిపల్ సమావేశానికి కౌన్సిల్ అందరూ విచ్చేశారు మున్సిపల్ వైస్ చైర్మన్ ముప్పడి వీరాంజనేయులు మాట్లాడుతూ కాంట్రాక్టు బిల్లులు చెల్లిస్తే పనులు మొదలుపెట్టడం జరుగుతుందని ఇది కాకుండా కూటమి ప్రభుత్వం కావాలని ఆపేసారు అని ఇలా అయితే పట్టణంలో అభివృద్ధి ఎలా సాగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

## పేరుకే ....'పోలవరం' జిల్లా

ప్రజాభూమి ప్రతినిధి–బుట్టాయగూడెం

పేరుకే పోలవరం జిల్లా అని, రంపచోడవరం కేంద్రంగా పోలవరం జిల్లాపై ఆదివాసీ కొండ రెడ్ల సంఘం జాతీయ సలహాదారుడు నడపాల సోమరాజు వ్యాఖ్యానించారు. జిల్లాల మార్పులు, చేర్పులపై బుట్టాయగూడెంలో శనివారం విలేకరులతో ఆదివాసీ కొండరెడ్ల సంఘం(పి.వి.టి.జి) జాతీయశనివారం విలేకరులతో సలహాదారుడు నడపాల సోమరాజు మాట్లాడుతూ ఈ ప్రత్యేక జిల్లాల మార్పులు, చేర్పులపై జనాల్లో తీవ్ర ఆందోళన సాగుతోందని, ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీకి ప్రస్తుతం ఇచ్చిన నోటిఫికేషన్ కు ఏమాత్రం పొంతన లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయన్నారు. జిల్లాల మార్పులు, చేర్పులకు సంబంధించి ప్రభుత్వం గురువారం ప్రాథమిక నోటిఫికేషన్ విడుదల చేసిందని, అభ్యంతరాలు,సూచనల స్వీకరణకు 30 రోజులు గడువిచ్చిందని, ఏలూరు జిల్లాలో ఉన్న ఆదివాసీ మండలాలను ప్రత్యేక జిల్లా చేస్తానని గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలు గెజిట్లో లేకపోవడంతో నిరసనల జ్వాలలు రేగుతున్నాయి. తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల్లోని ఏజెన్సీ ప్రాంతాలను కలిపి పోలవరం జిల్లాగా ఏర్పాటు చేస్తామని ఎన్నికల్లో సిఎం చంద్రబాబు హామీ ఇచ్చారని,ప్రభుత్వం విడుదల చేసిన నోటిఫికేషన్లో రంపచోడవరం జిల్లా కేంద్రంగా పోలవరం జిల్లాను ఏర్పాటు



చేస్తున్నట్లు పేర్కొనడం చాలా విడ్డూరంగా ఉందని అన్నారు. దీనిపై వ్యతిరేకతలు వ్యక్తమవుతున్నాయాని,కొత్తగా ఏర్పాటు చేస్తున్న పోలవరం జిల్లాలో పోలవరం నియోజకవర్గ ప్రస్తావనగాని,ఆదివాసీ ప్రాంతాల చేర్పునకు సంబంధించిన ఊసుగాని ఏమీ లేకుండాపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో ఆదివాసీ ప్రాంతాలతో ఏర్పాటు చేస్తున్న పోలవరం జిల్లాలో పోలవరం లేకపోవడం ఏమిటనే ప్రశ్న అందరినీ తొలిచేస్తోందని, జిల్లాలోని పోలవరం నియోజకవర్గాన్ని పోలవరం జిల్లాలో కలపాలనే డిమాండ్ పెద్దఎత్తున వినిపిస్తోందని, ఆదివాసీ ప్రాంతాలతో ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్న జిల్లాలో ఆదివాసీలు ఉంటే కొంతమేర న్యాయం జరిగే అవకాశం ఉంటుందనే అభిప్రాయం వ్యక్తమవుతోందన్నారు. పోలవరం ప్రాజెక్టుతో కుక్కునూరు, వేలేరుపాడు మండలాలు పూర్తిగా ముంపునకు గురవుతున్నాయని, అక్కడి ఆదివాసీ కుటుంబాలను జీలుగుమిల్లి,బుట్టాయగూడెం, పోలవరం మండలాల్లో నిర్వాసిత కాలనీలు ఏర్పాటు చేసి తరలించారన్నారు. అంతే కాకుండా వి.ఆర్ పురం మండలం నుండి కొన్ని నిర్వాసితుల గ్రామాలు బుట్టాయిగూడెం వచ్చాయని, వారికి భూమికి భూమి కూడా ఆయా ప్రాంతాల్లోనే ఇచ్చారని అన్నారు. నిర్వాసితులు తమ సమస్యలు పరిష్కారం కాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారని తెలిపారు. పోలవరం జిల్లాలో కలిపితే నిర్వాసితుల సమస్యలపై అధికారులు త్వరితగతిన స్పందించే అవకాశం ఉంటుందని, పోలవరం నియోజకవర్గాన్ని మొత్తం పోలవరం జిల్లాలో కలపాలనే డిమాండ్ ఒకవైపు, ఆదివాసీ ప్రాంతాలైనా నూతన పోలవరం జిల్లాలో కలపాలనే మరో చర్చ సాగుతోంది. దీనిపై కలెక్టర్లకు తమ అభ్యంతరాలను తెలిపేందుకు పలు ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీలు సైతం సిద్ధమవుతున్నాయని, అభ్యంతరాలు స్వీకరించిన తర్వాత ఫైనల్ గెజిట్లో మార్పులు, చేర్పులపై ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకుంటుందో వేచిచూడాలని అన్నారు.

## నిశ్వార్ధ సేవకు నిలువుటద్దం సీనియర్ జర్నలిస్టు వై.నాగేశ్వర్రావు

–విశాఖలో బెస్ట్ జర్నలిస్టుగా సత్కరించిన న్యూహోప్ ఫౌండేషన్.



ప్రజాభూమి ప్రతినిధి–విశాఖపట్నం

సమాజ సేవకు నిలువుటద్దం.. పరోపకార సేవకు ప్రతిరూపం.. చేస్తున్నది జర్నలిజం.. నా అనేవారు లేని వారికి తోడుండంలో అతనిది తొలి స్థానం..దైవబలానికి సేవాభావం తోడై నాల్గవ మూలస్థంబంగా తనవంతు సహకారం..దానిని గుర్తించిన న్యూ హోప్ ఫౌండేషన్ బెస్ట్ జర్నలిస్టు అవార్డుతో సత్కారం.విశాఖలో న్యూ హోప్ ఫౌండేషన్ 10వ వార్షికోత్సవ వేడుకలు నగరంలోని పబ్లిక్ లైబ్రెరీలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సమాజంలో విశేషంగా సేవలందిస్తున్న వారిని గుర్తించి వారిని చక్కగా సత్కరించారు. వైఎస్సార్సీపీ ఉత్తర నియోజకవర్గ నాయకులు కెకె.రాజు, న్యూ హోప్ ఫౌండేషన్ చైర్మన్ డా.ఎం.నాగ మల్లీశ్వరి, ప్రముఖ ఎముకల వైద్య నిపుణులు వీరగంధం కోటేశ్వరప్రసాద్, సమాజ సేవకులు సురేందర్ రెడ్డి, బీసీ జేఏసీ ఉత్తరాంధ్ర కోఆర్డినేటర్ నర్తు నరేంద్ర యాదవ్ లు సంయుక్తంగా పబ్లిక్ బ్యూరో చీఫ్ వై.నాగేశ్వర్రావుని ఘనంగా సత్కరించారు, ఈ సందర్భంగా విశాఖలోని సహచర జర్నలిస్టులు ఆయనకు హృదయ పూర్వక అభినందనలు తెలియజేసారు, ఇలాంటి సత్కారాలు, గౌరవాలు మరెన్నో అందుకోవాలని మీ నిశ్వార్థ సేవలు మరింత విస్తరించాలని సన్మానకర్తలు కోరుకున్నారు.

ప్రజాభూమి

కాకినాడ, తూర్పుగోదావరి 5

ఆదివారం 30, నవంబర్ 2025

# మెగా టీచర్ పేరెంట్ మీటింగ్ చక్కటి వేదిక

## కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్

ప్రజాభూమి ప్రతినిధి–అమలాపురం

విద్యార్థినీ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం కలిసి పనిచేసే ఉత్తమ అవకాశాన్ని మెగా పేరేంటి టీచర్ మీటింగ్ చక్కటి వేదికని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ 5 వ తేదీ శుక్రవారం మెగా పేరేంటి టీచర్ మీట్ 3.0 షెడ్యూల్ ప్రకారం ప్రతిష్టాత్మకంగా నిర్వహించి జిల్లా వ్యాప్తంగా విజయవంతం గావించాలన్నారు. తల్లి దండ్రులతో మమేకం కావాలని ఎఫ్ఎల్ఎన్, ఆపార్ ఐడి నమోదు తప్పనిసరన్నారు. పదో తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించి జిల్లాను రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలపాలని సూచించారు.ప్రతి విద్యార్థి తల్లి దండ్రులు హాజరయ్యే విధంగా ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు కృషి చేసి చక్కగా నిర్వహించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి హాజయ్యే పెద్దలకు విద్యార్థులచే మర్యాద పూర్వకంగా స్వాగతం పలకాలని అనవసరంగా హంగా మాలు నిర్వహించకుండా షెడ్యూల్ను నూటికి నూరు శాతం అనుకరించాలన్నారు. మన సంస్కృతి, సాంప్రదాయాలతో పాఠశాలలను అలంకరణ చేయడం, శుభ్రతను పాటించడం, త్రాగునీటి వసతి, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం వంటి మౌళిక సదుపాయాల కల్పన విషయంలో ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు. విద్యార్థులు ఎఫ్ఎ,ఎస్ఎ పరీక్షలలో సాధించిన మార్కులు, పాఠశాలకు హాజరు శాతం, విద్యార్థుల నడవడిక వంటి విషయాలను పిడియం సమావేశం లో తల్లిదండ్రులతో మమేకమై చర్చించాలని మార్గ నిర్దేశం చేశారు. ఇకపోతే ఎఫ్ఎల్ఎన్, ఆపార్ ఐడి నమోదు. విషయంలో ఎలాంటి ఉదాశీనత వద్దని, ఆయా విషయాల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే శాఖాపరంగా చర్యలు ఉంటాయన్నారు. త్వరలో జరిగే 10వ తరగతి పరీక్షలను దృష్టిలో ఉంచుకొని వంద రోజుల ప్రణాళికను గురుతర బాధ్యతగా అమలు పరచాలన్నారు.రాబోవు కాలంలో అపార్ పైనే విద్యార్థుల భవిష్యత్ ఉంటుందన్నారు. అందువల్ల ఎస్ఎల్ఎన్, అపార్ ఐడి విషయాలలో ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. విద్యార్థుల చదువు ప్రగతి వ్యక్తిగత అభివృద్ధి తదితర అంశాలపై క్షుణ్ణంగా చర్చించాలన్నారు



విద్యార్థుల తరగతి వారి ప్రగతి రిపోర్టులు తల్లిదండ్రులతో పంచుకోవాలన్నారు బలాలు, బలహీనతలు గుర్తించి రాబోయే పరీక్షలకు ప్రత్యేక ప్రణాళికలు రచిం చాలన్నారు వ్యక్తిత్వ అభివృద్ధి క్రమశిక్షణ విధానాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాల న్నారు డిజిటల్ లెర్నింగ్ టెక్నికల్ వినియోగం క్లాస్ రూమ్ లావాదేవీలు ఆన్లైన్ అసెస్మెంట్లు ఏఐ ఆధారిత విద్యాసాధనాల వినియోగం టాలెంట్ డెవలప్మెంట్ క్రీడలు కళలు సాంస్కృతిక కార్యక్రమాలపై ఆసక్తిని ప్రతిభను గుర్తించి ఆ దిశగా ప్రోత్సహించాలన్నారు. పిల్లల మానసిక ఆరోగ్యం భద్రతా ప్రమాణాలు సంక్షే మ కార్యక్రమాలుపై తల్లిదం డ్రులకు సూచనలు చేయాలన్నారు. తల్లిదండ్రుల భాగ స్వామ్యం విద్యార్థుల విజయానికి అత్యంత కీలకమ న్నారు మెగా పేటీఎం ద్వారా విద్యార్థుల భవి ష్యత్తు కోసం పనిచేసే ఉత్తమ అవకాశాన్ని అందించాలన్నారు. విద్యార్థుల భవిష్యత్తును శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని చర్చలు నిర్వహించాలన్నారు. షెడ్యూల్ ప్రకారం 5 వ తేదీ శుక్రవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12:45 నిమిషాల వరకు మెగా పేరెంటు సమావేశం ఉంటుందన్నారు విద్యా ర్థులు తల్లిదండ్రులు పూర్వపు విద్యార్థులు హాజరవుతారన్నారు. మొదటి 80 నిమిషాలు ఎఫ్ఎల్ఎం అసెస్మెంట్ బుక్లెట్ పై సమీక్ష ఉం టుందన్నారు గ్రంథాలయ పుస్తకాలను ప్రదర్శిస్తారన్నారు. తదుపరి 10 నిమిషాలు పాఠశాలకు ప్రభుత్వ పరంగా ఒనగూరిన సదుపాయాలపై అభివృద్ధి అంశాలపై సమీక్షి స్తారన్నారు. అదే విధంగా స్కూల్ మేనేజ్మెంట్ కమిటీలు తల్లిదండ్రులు టీచర్లు విద్యార్థినీ విద్యా ర్థుల భవిష్యత్తు గురించి విస్తృతంగా చర్చిస్తారన్నారు. అనంతరం డొక్కా సీతమ్మ మధ్యాహ్నం బడి భోజన పథకం ద్వారా సహ పంక్తి భోజనం నిర్వహించాలని ఆయన ప్రకటనలో తెలిపారు.

## బడుగువానిలంక దుర్గమ్మ తీర్థ మహోత్సవం ఘనమైన ఏర్పాట్లు



ప్రజా భూమిప్రతినిధి–కొత్తపేట

ఆలమూరు – ఆలమూరు మండలం బడుగువానిలంక పంట పొలాల్లో వేంచేసి ఉన్న విజయ దుర్గమ్మ వారి తీర్థ మహోత్సవం ఆదివారం ఎంతో వైభవంగా జరగనుంది. లంక రైతుల ఆరాధ్య దైవంగా ఈ అమ్మ వారిని కొలుస్తారు. ఈ లంక భూముల్లో సాగయ్యే పూల, కూరగాయ, వాణిజ్య పంటలకు ఈ అమ్మవారు అండగా ఉంటారని రైతుల నమ్మకం, అందుకునే ఈ లంకల్లో భూములున్న ఆలమూరు మండలంతో పాటు కడియం, ఆత్రేయపురం, రావులపాలెం మండలాలకు చెందిన రైతులు పెద్ద ఎత్తున కుటుంబ సభ్యులతో ఇక్కడికి తరలివచ్చి అమ్మవారికి మొక్కుబడులు తీర్చుకుంటారు. అలాగే పలు సాంస్కృతి కార్యక్రమా లను ఏర్పాటు చేశారు. ఈ ఉత్సవాలలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ఆలమూరు ఎస్సై నరేష్ ఆధ్వర్యంలో గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు.

## ప్రధానోపాధ్యాయులు మరియు విద్యార్థినులను సత్కరించిన విద్యా కమిటీ

ప్రజాభూమి ప్రతినిధి–అమలాపురం

అంబేద్కర్ కోనసీమ జిల్లా జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల వన్నె చింతలపూడి/ సమనస నందు ఇటీవల పాఠశాల నుండి బోపాల్ వెళ్లి 52వ జాతీయ బాలల విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన పాఠశాల విద్యార్థినులకు పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ ఎలిపే ముత్యాలబాబు అధ్యక్షతన అభినందన సభ జరిగింది. ఈ సందర్భంగా వన్నెచింత లపూడి ఎంపీటీసీ సభ్యులు పరమట నాగమణి విష్ణుప్రసాద్ దంపతులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. నాగ సత్యానారాయణ ని, విద్యార్థినులు భవ్యశ్రీ జ్యోత్స్న, శశివదనలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఫస్ట్ అసిస్టెంట్ అడబాల శ్రీనివాసరావు, టి. ఎన్.వి.సుబ్రహ్మణ్యం బడుగు సత్యనారాయణ ఎస్.రాజేశ్వరి, డి.సీతార త్నం, ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ఆక్రమనలను నిరోధిస్తూ 22 ఏ భూముల పునః సర్వే

## ఆర్డీవో కె. మాధవి

ప్రజాభూమి ప్రతినిధి–అమలాపురం

గ్రామాలలోప్రతిపాదిత 22 ఏ భూముల పునఃసర్వే కార్యక్రమం క్షేత్రస్థాయిలో నిర్వహిస్తూ ఆక్రమ ణలను నిరోధిస్తూ నిజమైన హక్కుదారులకు హక్కుల సంక్రమింపచేయడం జరుగుతోందని ఆర్డిఓ కే.మాధవి తెలిపారు. శనివారం స్థానిక మండల పరిధిలోని ఏ.వేమవరంలో రెవెన్యూ సర్వే విభాగాలు సంయుక్తంగా ప్రతిపాదిత 22 ఏ భూములను క్షేత్రస్థాయిలో పునః సర్వే నిర్వహించడం జరుగు తుందన్నారు. ఈ యొక్క సర్వేను ఆమె క్షేత్రస్థాయిలో పరిశీలించి సర్వే బృందానికి తగు సూచనలు చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ సర్వేలో వివిధ మండలాలు, గ్రామాలు కావలసిన జాగ్రత్తతో పరిశీలన చేసి, భూముల స్థితిగతులను ధ్రువీకరిస్తూ సమగ్ర నివేదికలు రూపొందిం చడం జరుగుతుందన్నారు. 22 ఏ జాబితాలో ఉన్న భూములపై నిషేధాలను



తొలగించి, భూమి యజమానులకు పూర్తి హక్కులు కల్పించేందుకు ఈ చర్యలు తీసుకోవడంతో పాటుగా అక్రమ దారులను గుర్తించి తగిన చర్యలు చేపడతామని ఆమె చెప్పారు బృందాలను నియమించి, ప్రధానంగా గ్రామ సభలతో కలిసి గ్రామ స్థాయిలో భూముల సవివర పరిశీలన జరుపుతున్నామని తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వం సూచించిన మార్గదర్శకాల ప్రకారం, భూము ల రికార్డులను సరిగ్గా పరిశీలించి, పక్కా సర్వే చేయడం జరుగుతోంది. ఈ పునఃసర్వే విధానం ద్వారా పేదలకు, నిజమైన భూమి యజమా నులకు మధ్య న్యాయం సాధించే మార్గాలను అన్వేషించడం జరుగుతుందన్నారు.భూముల సర్వేలో పోకడ, పారదర్శకతకు ప్రాధాన్యమిస్తూ గ్రామ వర్గాల వ్యవస్థాపకులతో క్షుణ్ణంగా సమీక్షించి సమన్వయం చేస్తూ,సర్వేను పూర్తిచేయాలని రెవెన్యూ శాఖ స్పష్టం చేసిందన్నారు. ఈ చర్యలు పల్లెల అభివృద్ధికి, వ్యవసాయ శ్రామికుల సంక్షోభ నివారణకు దోహదం జరిగేం దుకు దోహదపడతాయని ఆమె వెల్లడించారు. ఈ సర్వేలో సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ సహాయ సంచాలకులు కే ప్రభాకర్ తాసిల్దార్ దివాకర్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్పీ రాహుల్ మీనా ఆధ్వర్యంలో నెలవారీ నేర సమీక్షా సమావేశం

ప్రజాభూమి ప్రతినిధి–అమలాపురం

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ రాహుల్ మీనా శనివారం జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశం (మంత్లీ క్రైమ్ రివ్యూ మీటింగ్) నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా పరిధిలో నమోదైన మరియు పెండింగ్‌లో ఉన్న వివిధ రకాల కేసులపై సమగ్ర సమీక్ష జరిగింది. ప్రజల ఫిర్యాదుల పరిష్కారం: పెండింగ్‌లో ఉన్న ప్రజల ఫిర్యాదుల పిటిషన్లను తక్షణమే పరిష్కరించి, బాధితులకు సత్వర న్యాయం అందించాలని ఆదేశించారు.నమోదైన తీవ్రమైన కేసులపై దర్యాప్తు పురోగతిని సమీక్షించి, నేరస్తులకు త్వరగా శిక్ష పడేలా పటిష్టమైన ఆధారాలను సేకరించాలని సూచించారు. ఇండియన్ పీనల్ కోడ్ (ఐపీసీ) స్థానంలో వచ్చిన భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) కింద నమోదైన అన్ని UI కేసులను, ముఖ్యంగా 194 బీఎన్ఎస్ఎస్ సెక్షన్ కేసులను వేగవంతంగా దర్యాప్తు చేయాలని ఆదేశించారు. అదృశ్యమైన వ్యక్తుల కేసులను అత్యంత ప్రాధాన్యతతో పరిశోధించాలని, ముఖ్యంగా గ్రేవ్ ఫోక్స్ UI కేసుల పరిష్కారానికి ప్రత్యేక బృందాలను ఏర్పాటు



చేయాలని సూచించారు.

ప్రమాదకరమైన రోడ్డు ప్రమాదాలపై సమగ్ర విశ్లేషణ చేసి, ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు మార్గనిర్దేశం చేశారు. రాబోయే లోక్ అదాలత్‌లలో లక్ష్యాలను చేరుకోవడానికి వీలుగా కేసుల గుర్తింపు, కౌన్సిలింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ రాహుల్ మీనా మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించడం తమ ప్రధాన లక్ష్యమన్నారు. "కేసుల దర్యాప్తులో జాప్యం ఉండకూడదు. ప్రత్యేకించి మహిళలు, చిన్నారులకు సంబంధించిన కేసుల్లో త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేసి, ఛార్జిషీట్‌లను దాఖలు చేయాలి. ప్రతి అధికారి తమ పరిధిలో శాంతిభద్రతలను కాపాడటంలో రాజీ పడకూడదు," అని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ ఏ వి ఆర్ పి బి ప్రసాద్, అమలాపురం డి.ఎస్. పి. టి.ఎస్. ఆర్. కె. ప్రసాద్ , కొత్తపేట డి. ఎస్. పి. ఎస్. మురళి కృష్ణ , రామచంద్రపురం డి.ఎస్. పి. రఘువీర్ ,మరియు ఏ ఆర్ డి. ఎస్. పి. సుబ్బరాజు మరియు డి సి ఆర్ బి సీ ఐ మురళి కృష్ణ మరియు ఎస్ బి సీఐ పుల్లారావు , మరియు ఏ ఆర్ ఆర్ ఐ కోటేశ్వరరావు మరియు జిల్లా లోని సర్కిల్ ఇన్స్పెక్టర్లు, సబ్ ఇన్స్పెక్టర్లు మరియు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# యువతకు ఉపాధి, ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నాం

- యువత నైపుణ్యాలు, కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపుపై దృష్టి పెట్టాలి.
- జాబ్ మేళాలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.

ప్రజా భూమిప్రతినిధి–కొత్తపేట

కొత్తపేట – రాష్ట్రంలోని యువతకు మెరుగైన ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు స్పష్టం చేశారు. శనివారం కొత్తపేట కాపు కళ్యాణ మండపంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాను ఎమ్మెల్యే బండారు సత్యానంద రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో యువతను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఏడాది లక్షలాది మంది యువత తమ చదువులు పూర్తి చేసుకుని బయటకు వస్తున్నారని, వారందరికీ ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత అందరి మీద ఉందన్నారు. అందుకే ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప



ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలో ఎన్డీఏ ప్రభుత్వం వికసి త భారత్ 2047 అనే కార్యక్రమంతో ముందు కు వెళుతుందన్నారు. యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించి యువత వ్యక్తిగ తంగా తమ కాళ్ళపై తాము నిలబడేలా ఎమ్ఎస్ఎమ్ఈ పరిశ్రమల ఏర్పాటు, ఉపాధి కల్పించే జాబ్ మేళాలు, వనరులు, అవకాశా లపై దృష్టి పెట్టి యువతీ యువకులకు భవి ష్యత్తు అందించడానికి సోపానాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అందులో భాగమే ఈ జాబ్ మేళాలని, గత ఏడాది సంజీవ్ పుట్టిన రోజు సందర్భంగా సైతం జాబ్ మేళా నిర్వ హించినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబా బు సైతం చదువుకున్న యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఇలాంటి జాబ్ మేళాలతో పాటు రాష్ట్రానికి వివిధ పరిశ్రమలు వచ్చేందు కు కృషి చేస్తున్నారన్నారు. ఏ రాష్ట్రానికి ఇవ్వనటువంటి సహకారం కేంద్ర ప్రభుత్వం మన రాష్ట్రానికి అందిస్తుందని తెలిపారు. నిన్నటి రోజున అమరావతిలో ఒకే చోట అన్ని కేంద్ర బ్యాంకులు, బీమా సంస్థల కార్యాలయాల నిర్మాణానికి శంకుస్థాపన జరగడమే నిదర్శనమన్నారు. రాష్ట్రంలో పరిశ్రమలస్థాపన, ఉపాధి కల్పన, అభివృద్ధికి ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందన్నారు. ఈ అవకాశాన్ని చదువుకున్న యువతీ, యువకులు సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. యువత నైపుణ్యాలను, కమ్యూనికేషన్ ను పెంపొందించుకోవాలని, అలా చేస్తే ఎక్కడకు వెళ్లినా రాణించగలుగుతారని దిశా నిర్దేశం చేశారు. అనంతరం జాబ్ మేళాలో ఎంపికైన యువతీ, యువకులకు అపాయింట్మెంట్ ఆర్డర్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, కంఠంశెట్టి శ్రీనివాస్, పాలూరి సత్యానందం, ధరణాల రామకృష్ణ, జక్కంపూడి బాలాజీ, కముజు గంగాధర్, నల్ల రమణ, కొప్పిశెట్టి ప్రసాద్, కముజు శ్రీన కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మోడరన్ ఎస్.ఎస్.సి బిట్ బ్యాంక్ విడుదల చేసిన ఆర్డీఓ అఖిల



ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం

మోడరన్ విద్యాసంస్థలు ప్రతీ సంవత్సరం టెన్త్ విద్యార్థులకు ఉచితంగా అందజేస్తున్న ఎస్.ఎస్.సి. బిట్ బ్యాంక్ బుక్స్ ని శుక్రవారం రామచంద్రపురం ఆర్డీఓ డి. అఖిల విడుదల చేసారు. ఈ సందర్భంగా మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి. వి రావు తొలికాపీని కొత్తపేట ఆర్డీఓ పి.శ్రీకర్ కి అందజేసారు. అనంతరం జి. వి. రావు మాట్లాడుతూ టెన్త్ పబ్లిక్ పరీక్షలల్లో అత్యుత్తమ మార్కుల సాధనకు, ఉత్తీర్ణత శాతాన్ని మెరుగుపరచడానికి ఈ బుక్స్ ఉపయోగ పడతాయని పేర్కొన్నారు. ప్రతి విద్యా సంవత్సరం సుమారు 2000 పుస్తకాలను ఉచితంగా టెన్త్ క్లాస్ విద్యార్థులకు అందజేస్తున్నామన్నారు. అనంతరం ఆర్డీవో డి. అఖిల మాట్లాడుతూ టెన్త్ క్లాస్ విద్యార్థులకు ఉపకరించేలా ఈ పుస్తకాన్ని ఉచితంగా అందజేస్తున్న జి. వి. రావు అభినందనీయులని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మోడరన్ జి.ఆర్. సి.జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ సి. హెచ్. రాజేష్ పాల్గొన్నారు.ం

## మహా సంస్థాన్‌లో శ్రీపాద శ్రీ వల్లభుల దివ్య శ్రీ దత్త జయంతి సపోహ మహోత్సవం



ప్రజాభూమి ప్రతినిధి–పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో స్థానిక శ్రీపాదప శ్రీ వల్లభ జన్మస్థానం ప్రాచుర్యం పొందిన శ్రీపాద వల్లభుడు మహా సంస్థాన్ లో శ్రీ దత్త జయంతి మహోత్సవాలు శనివారం రెండవ రోజు ఆత్మ వీధిలో దత్తాత్రేయ స్వామి స్వామివారికి రెండవ రోజు లక్ష బిల్లచ్చిన పూజ జరిగింది.గ్రామోత్సవం వైభవంగా జరిగింది. శ్రీపాద శ్రీ వల్లభ మహిమ దివ్య పాదపద్మములకు మహోన్నతు పూర్వక క్షేత్రదు రుద్రాభిషేకం శ్రీ సూక్ష్మ సూక్ష్మతో సహస్రనామ చరణ మంగళ హారతి మంత్రపుష్పం వేద పారాయణం మూలమంత్రం అనస్థానం జానపద గురు చరిత్ర శ్రీపాద శ్రీ వల్లభ మహా స్థానంలో అధిక సంఖ్యలో మహారాష్ట్ర స్థానిక భక్తులు పాల్గొన్నారు . ఆలయ ఈవో సౌజన్య ప్రభాకర్ మాట్లాడుతూ భక్తులకి ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేసాము అన్నారు ఈ కార్యక్రమంలో. ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణకారుల నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారంరానికి విచ్చేసిన టిడిపి సీనియర్ నాయకులు కొండేపూడి ప్రకాష్




ప్రజా భూమి ప్రతినిధి–పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో స్థానిక శ్రీ సూర్యరాయ విద్యా గ్రంథాలయంలో స్వర్ణకారుల వృత్తిదారుల సంఘం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం అంగరంగ వైభవంగా జరిగింది. టిడిపి నాయకులు స్వర్ణకారుల వృత్తిదారులకు సంఘం అధ్యక్షులుగా వరద సత్తిబాబు. ఉపాధ్యక్షులు నొక్కుల రాజు. ప్రధాన కార్యదర్శి మాదారపు సంతోష్. కోశాధికారి వాప్రోలు జయకృష్ణ. ఉప కార్యదర్శి ఎండి భాష స్వర్ణకారుల సంఘం సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ప్రమాణ స్వీకారం అనంతరం స్వర్ణకారుల సంఘం అధ్యక్షులు వరద సత్తిబాబు మాట్లాడుతూ స్థానిక గోల్డ్ మార్కెట్ లో స్వర్ణకారుల సంఘానికి అధ్యక్షులు రావడం చాలా ఆనందదాయకంగా ఉంది అలాగే గోల్ మార్కెట్లో పనిచేస్తున్న స్వర్ణకారుల సంఘం రంగానికి పాటుపడతారని ఏ కష్టం వచ్చినా ముందుంటానని ఆపదలో ఆదుకుంటారని అన్నారు సీనియర్ టిడిపి నాయకులు మరియు శ్రీ కుక్కుటేశ్వర స్వామి మాజీ ఆలయ చైర్మన్ కొండెపుడు సూర్యప్రకాష్ మాట్లాడుతూ స్వర్ణకారుల సంఘం అధ్యక్షులు వరద సత్తిబాబు శుభాకాంక్షలు. మంచి అధ్యక్షుని ఎన్నుకున్నందుకు అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఏ ఇబ్బంది వచ్చినా సరే నేను అంటూ నీకు వెన్నంటే ఉంటానని స్వర్ణకారుల సంఘంకి ఎప్పుడు కూడా ఏ కష్టం వచ్చినా మాజీ ఎమ్మెల్యే వర్మ అలాగే నేను మా టిడిపి నాయకులు ఏప్పుడు కూడా సంఘానికి ఏ కష్టం వచ్చినా మేము ఉంటామని తెలియజేశారు స్వర్ణకారుల సంఘం అధ్యక్షులు వరద సత్తిబాబుకి మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ వర్మ నూతన అధ్యక్షులు కి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో స్వర్ణకారులు మరియు టిడిపి నాయకులు టౌన్ ప్రెసిడెంట్ బొజ్జ సతీష్ టౌన్ సెక్రటరీ కొరకు శ్రీను అడ్డూరి శీను శివ రాజు కేతవరం కృష్ణ బంగారు బాబు మసకపల్లి రాజా సంఘ అధ్యక్షులు కి శుభాకాంక్షలు తెలియజేశారు.

## రంపచోడవరంకు ఆదివాసి జిల్లా పేరు పెట్టాలని డిమాండ్ చేసిన గొల్లపల్లి శివ బాబు

వై. కా.పా రాష్ట్ర యువజన నాయకుడు



ప్రజాభూమి ప్రతినిధి–ఎటపాక

మండలంలో రెండు రోజుల క్రితం కూటమి ప్రభుత్వం రంపచోడవరంజిల్లా ప్రకటించిన క్రమంలో పలువురు వైకాపా నాయకులు హర్షం వ్యక్తం చేశారు కాని నాటి వై.కా.పా ప్రభుత్వ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదివాసీల అంతా ఒక ప్రత్యేక జిల్లా గా ఉండాలని పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు జిల్లా అని జిల్లాలు విభజన చేసినప్పుడు ప్రత్యేకమైన జిల్లాలుగా ఏర్పాటు చేయడం జరిగింది కాబట్టి ఆదివాసీల ఆత్మగౌరవం ఆదివాసీల కోసం పోరాడినటువంటి పోరాట యోధులు వారి యొక్క చరిత్ర సంస్కృతిని అనుసరించి పోలవరం జిల్లా అని కాకుండా ఆదివాసి జిల్లా అని పేరు పెట్టాలని గొల్లపల్లి శివ బాబు కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.


## గుంతకల్లులో ఘనంగా మాజీ ఎమ్మెల్యే వైవిఆర్ జన్మదిన వేడుకలు



ప్రజాభూమి ప్రతినిధి గుంతకల్లు: గుంతకల్లు వైసిపి మాజీ ఎమ్మెల్యే వై. వెంకట్రామిరెడ్డి జన్మదిన వేడుకలను వైసిపి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే అల్లుడు, వైసీపీ యువనేత సి.బి. మంజునాథ్ రెడ్డి, స్థానిక మున్సిపల్ చైర్ పర్సన్ ఎన్. భవాని లో పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేశారు. అలాగే అనుబంధం విభాగాల నాయకులు, కార్యకర్తలు స్థానిక ప్రభుత్వాసుపత్రిలో రోగులకు బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు నియోజకవర్గం మాజీ మున్సిపల్ చైర్మన్ జింకల రామాంజినేయులు, పాటిల్ జయరామిరెడ్డి (నెలగొండ), రైతు విభాగం(వైసీపీ అనుబంధం) గుంతకల్లు నియోజకవర్గం అధ్యక్షుడు ఆర్. బాబురావు,వైస్సార్సీపీ పట్టణ,మండల అధ్యక్షులు ఎం .డి.ఆర్.ఖలీల్, యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు అబ్దుల్ భాషిత్, మున్సిపల్ కౌన్సిలర్లు,నాయకులు,కార్యకర్తలు, వైవీర్ అభిమానులు పాల్గొన్నారు.

## కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజుతో.. గుమ్మనూరు నారాయణ భేటీ

### - వెనుకబడిన ఆలూరు నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని వినతి



ప్రజాభూమి ప్రతినిధి, ఆలూరు: కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజుతో ఆలూరు మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ గుమ్మనూరు నారాయణ భేటీ అయ్యారు. ఈ మేరకు శనివారం ఆయన నియోజకవర్గ బిజెపి నాయకులతో కలసి కర్నూలులో ఎంపీ బస్తిపాటి నాగరాజును కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలోనే అత్యంత వెనుకబడిన ఆలూరు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. అలాగే నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలను గుమ్మనూరు నారాయణ ఎంపీ దృష్టికి తెచ్చారు. ఆలూరు నియోజకవర్గ పరిధిలోని ఆస్పరి మండలం లో తాగునీటి సమస్య గురించి వివరించారు. నగర డోన రిజర్వాయర్, వేదవతి ప్రాజెక్టు అంశాలను ప్రస్తావించారు. పలు గ్రామాల్లోని రోడ్ల దుస్థితి గురించి ఎంపీ దృష్టికి తెచ్చారు. ఆలూరు నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో రైతులు సాగుచేసిన పంటలకు జింకల బెడద అధికంగా ఉందన్నారు. నియోజకవర్గంలోని బెల్లంకొండ ఆంజనేయ స్వామి గుడి వద్ద కళ్యాణ మండపం గురించి చెప్పారు. గుమ్మనూరు గ్రామంలో గతంలో పలు రైళ్లు ఆగేవన్నారు. ప్రస్తుతం వాటిని తిరిగి నిలుపుదల చేయాలని గుంతకల్లు రైల్వే డిఆర్ ఎంకు వినతిపత్రం కూడా ఇచ్చామన్నారు. చిప్పగిరి మండలం, నంచర్ల (మల్లప్ప గేట్) గ్రామంలో రైలు నిలుపుదల, ఆలూరు మండలం మొలగవల్లి రైల్వే స్టేషన్ అభివృద్ధి గురించి ఎంపీతో చర్చించారు. కార్యక్రమంలో గుమ్మనూరు నారాయణ వెంట చిప్పగిరి వైస్ ఎంపీపీ నరసింహులు, గుమ్మనూరు శ్రీధర్ తదితర బిజెపి నాయకులు ఉన్నారు.

## నవజాత శిశువు మృతిపై జిల్లా వైద్యాధికారిణి విచారణ



ప్రజాభూమి, హిందూపురం టౌన్

తల్లి, బిడ్డ ఆరోగ్యం అత్యంత ప్రాధాన్యమని, తల్లి గర్భవతిగా ఉన్నప్పుడే తల్లి బిడ్డ ఆరోగ్యం, ప్రసవం, గురించి అవగాహన కల్పించాల్సిన అవసరముందని జిల్లా వైద్యాధికారిణి డాక్టర్ ఫైరోజా బేగం పేర్కొన్నారు. పెనుకొండ డివిజన్ ఉప వైద్యధికారిణి డాక్టర్ మంజువాణితో కలిసి ఇటీవల స్థానిక జిల్లా ప్రభుత్వాసుపత్రిలో శిశువు మృతిపై శనివారం విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె ఆసుపత్రిలో చేరినప్పటి నుంచి బిడ్డ మరణించే వరకు జరిగిన పరిణామాల గురించి భాదిత మహిళ దివ్యశ్రీతో అన్ని విషయాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎస్ ఎన్ సి యు విభాగం, చిన్న పిల్లల విభాగం లోని వైద్యులతోనూ బిడ్డ ఆరోగ్య పరిస్థితి గురించి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వైద్యులు డాక్టర్ కీర్తి, డాక్టర్ శివకుమార్, ఇంచార్జి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ బాబాబుడేన్, డాక్టర్ కేసికే నాయక్‌తో సమావేశమై శిశువు మృతిపై సమీక్ష జరిపారు. పునరుత్పత్తి, శిశు ఆరోగ్యం గురించి, బిడ్డకు తల్లిపాలు తాపే విధానాల గురించి తల్లులకు అవగాహన కలిగించే అవసరముందని సిబ్బందికి సూచిస్తూ డైస్ కేంద్రాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎం ఓ నాయక్, వైద్యాధికారి డాక్టర్ విజయకుమార్ తోపాటు వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో ఏసీబీ దాడి

### -పట్టుబడ్డ మున్సిపల్ రెవెన్యూ ఇన్స్ పెక్టర్

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణం ఖాళీ స్థలం పన్ను తగ్గించడానికి లంచం తీసుకుంటున్న మున్సిపల్ రెవెన్యూ ఇన్స్ పెక్టర్ రామాంజనేయులును పట్టణంలోని ముద్దిరెడ్డిపల్లికి చెందిన రవికుమార్ ఏసీబీ అధికారులకు శనివారం పట్టించారు. రవికుమార్ ఇంటి నిర్మాణానికి దరఖాస్తు చేసుకోవడానికి వెళితే ఖాళీ స్థలం పన్ను మొదట చెల్లించాలని అధికారులు సూచించారు. పన్ను చెల్లింపు కోసం ఆయన మున్సిపల్ రెవెన్యూ విభాగాన్ని సంప్రదించారు. పన్నుతో పాటు రూ. 7వేలు లంచం ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు. లంచం ఇవ్వడానికి ఇష్టం లేని రవికుమార్ ఏసీబీ అధికారులకు ఫోన్ చేసి ఫిర్యాదు చేశారు. ఏసీబీ అధికారుల సూచన మేరకు శనివారం మున్సిపల్ ఆర్ ఐ రామాంజనేయులు కు లంచం ఇవ్వడానికి కార్యాలయానికి వెళ్ళాడు. కార్యాలయం బయట లంచం తీసుకుంటుండగా అక్కడే ఉన్న ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా రామాంజనేయులును పట్టుకున్నారు . అక్కడినుంచి మున్సిపల్ కార్యాలయంలో తీసుకెళ్లి రెవెన్యూ విభాగంలో తనిఖీలు నిర్వహించారు. పలు దస్త్రాలను పరిశీలించారు. అనంతరం అరెస్టు చేస్తున్నట్లు ప్రకటించారు. కేసు నమోదు చేసి కోర్టులో ప్రవేశ పెట్టేందుకు కర్నూలు తరలించారు.



## తెగని 'నెలగొండ' పంచాయితీ

- వైసిపి మద్దతుదారు అన్న ఒకే ఒక్క కారణంగా నిధులు ఆపేసారని సర్పం చ పాటిల్ భాగ్యమ్మ ఆరోపణ
- చేసిన పనులకు బిల్లులు చెల్లించని కారణంగా ఇటీవల జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో నేలపై బైఠాయించి నిరసన తెలిపిన వైనం
- తనపై చూపుతున్న వివక్షను వివరిస్తూ ఈనెల 10 వ తేదీన గ్రీవెన్స్ లో జిల్లా కలెక్టరు కు ఫిర్యాదు
- ఐదు రోజుల్లో సమస్యను పరిష్కరించాలన్న జిల్లా కలెక్టర్ ఆదేశాలు భేఖాతరు



ప్రజాభూమి ప్రతినిధి, గుంతకల్లు: అధికారుల అలసత్వం, ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యం కారణంగా మండల పరిధిలోని నెలకొండ గ్రామపంచాయతీ అభివృద్ధికి నోచుకోలేకపోతోంది. గత ఐదేళ్ల కాలంలో తాను గ్రామ అభివృద్ధికి ఎంతో కృషి చేశానని... అయితే ప్రస్తుతం ఏడాదిన్నర కాలంలో ఆ కృషి 'బూడిదలో పోసిన పన్నీరు చందంగా' మారిందని ఆ గ్రామ సర్పంచ్ పాటిల్ భాగ్యమ్మ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాను వైసిపి మద్దతుదారు అన్న ఒకే ఒక కారణంగా తన పంచాయతీకి అధికారులు ఏడాదిన్నర కాలంగా నిధుల మంజూరును నిలిపివేయడమే కాకుండా.. గతంలో తాను అప్పుచేసి గ్రామ అభివృద్ధి కోసం ఖర్చుపెట్టిన లక్షలాది రూపాయల బిల్లులను మంజూరు చేయాలని కోరుతున్నప్పటికీ ఫలితం లేకుండా పోతోందన్నారు. గ్రామంలో పారిశుద్ధ్యం పూర్తిగా పడకేసిందన్నారు. ఏ వీధిలో చూసినా మురుగునీరు ఏరులై పారుతోందన్నారు. దీంతో ట్యాంకుల నుంచి వచ్చే నీరు కలుషితమై ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారని ఆమె ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో ఐదేళ్లపాటు తన పంచాయతీ అభివృద్ధి పథంలో దూసుకుపోయిందన్నారు. ఏడాదిన్నర క్రితం రాష్ట్రంలో ప్రభుత్వం మార్పిడి జరగడంతో తన గ్రామపంచాయతీకి దుస్థితి దాపురించిందన్నారు. అధికారులు తనపై కక్షగట్టి ఈ ఏడాదిన్నర కాలంలో ఒక్క నయా పైసా నిధులు కూడా విడుదల చేసిన పాపాన పోలేదని ఆమె ఆరోపిస్తున్నారు. నీళ్ల ట్యాంకుల్లో పాచి పేరుకుపోయి తాగునీరు సైతం కలుషితంగా మారిపోయిందన్నారు. ట్యాంకుల





చుట్టూ పాచి పట్టి, పిచ్చి మొక్కలు పెరిగిపోయి నీటి కోసం వెళ్లిన వారు జారిపడే పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రజలు తరచూ రోగాల బారిన పడి ఆసుపత్రుల చుట్టూ తిరుగుతున్నారు. గ్రామంలో నెలకొన్న ఈ దుస్థితి, ప్రజలు పడుతున్న బాధలు చూసి తన గుండె తరుక్కు పోతోందన్నారు. గ్రామంలోని అవసరాల దృష్టిలో ఉంచుకొని వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శితో కలసి సమావేశం నిర్వహించి గ్రామంలో 18 రకాల పనులను గుర్తించి వాటిని ఆమోదిస్తూ బిల్లులు మంజూరు చేయాలని అధికారులను కోరుతూ వచ్చా నన్నారు. వాటికి కూడా అధికారులు మొండి చేయి చూపడంతో ఇటీవల జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో అధికారుల తీరును నిరసిస్తూ ఆమె నేలపై బైఠాయించారు కూడా. అప్పుడు కూడా సంబంధిత అధికారులు దాటవేత ధోరణితో వ్యవహరించి సర్ది చెప్పారే కానీ సమస్య పరిష్కారానికి ఇప్పటివరకు చొరవ చూపలేదన్నారు. చేసేది లేక ఈనెల 10వ తేదీన జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన గ్రీవెన్స్ లో కలెక్టర్ ఆనంద్ కు ఫిర్యాదు చేశానన్నారు. ఇందుకు స్పందించిన కలెక్టర్ పక్కనే ఉన్న డిపిఓ ను పిలిచి ఐదు రోజుల్లోగా సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాలతో రంగంలోకి దిగిన జిల్లా పంచాయతీ అధికారి నాగరాజు నాయుడు సర్పం చ భాగ్యమ్మతో పాటు ప్రస్తుతం, గతంలో పనిచేసిన ఇద్దరు పంచాయతీ కార్యదర్శులను తన కార్యాలయానికి పిలిపించుకొని విచారించారు. గతంలో గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులు, వాటికి మంజూరైన నిధులు, వాటి వివరాలు గురించి ఆరా తీశారు. ఆ తరువాత పురోగతి లేదు.

**కలెక్టర్ ఆదేశాలు భేఖాతరు:**

మండలంలోని నెలగొండ గ్రామపంచాయతీ కి సంబంధించి ఐదు రోజుల్లోగా సమస్యను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించినప్పటికీ స్థానికంగా ఉన్న మండల పరిషత్ కార్యాలయ అధికారుల్లో మాత్రం ఇంతవర కూడా చలనం లేదు. పొంతన లేని సమాధానాలు చెబుతూ కాలయాపన చేస్తున్నారు తప్ప సమస్య పరిష్కారానికి చొరవ చూపడం లేదు.

**జిల్లా కలెక్టర్ ఆదేశాలే పట్టించుకోరా?**

స్వయంగా జిల్లా కలెక్టర్ తమ గ్రామపంచాయతీ సమస్యను పరిష్కరించాలని ఆదేశించినప్పటికీ స్థానికంగా ఉన్న మండల పరిషత్ అధికారులు ఉలుకూ పలుకూ లేకుండా ఉండడం పట్ల సర్పంచ్ పాటిల్ భాగ్యమ్మ విచార వ్యక్తం చేస్తున్నారు. స్వయంగా జిల్లా కలెక్టర్ స్థాయి అధికారే ఐదు రోజుల్లోగా సమస్యను పరిష్కరించాలని ఆదేశించినప్పటికీ ఆయన ఆదేశాలను స్థానిక మండల పరిషత్ అధికారులు తుంగలో తొక్కారని.. ఇక ప్రజా సమస్యలను ఎలా పరిష్కరిస్తారని ఆమె ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తన ఒక్క గ్రామపంచాయతీ పరిస్థితి ఎలా ఉంటే.. మండలంలో మిగిలిన ఇతర పంచాయతీల పరిస్థితి ఎలా ఉంటుందో ఇట్టే అర్థమవుతోందని ఆమె 'ప్రజా భూమి' ప్రతినిధితో కన్నీటి పర్యంతమయ్యారు.

**నెలగొండ గ్రామపంచాయతీ సమస్య పరిష్కారానికి చొరవ చూపుతాం:**

నెలగొండ గ్రామపంచాయతీ సమస్య పరిష్కారానికి చొరవ చూపుతానని ఇటీవలే నూతనంగా నియమితులై,బాధ్యతలు చేపట్టిన ఎంపీడీఓ యు. దేవదాసు పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన 'ప్రజాభూమి' ప్రతినిధితో మాట్లాడారు. తాను ఇటీవలే కొత్తగా బాధ్యతలు చేపట్టానన్నారు. నెలగొండ గ్రామపంచాయతీని సందర్శించి.. ఆ తర్వాత కిందిస్థాయి అధికారులు, సిబ్బందితో విచారించి సత్వర సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## తెదేపా కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించిన పరిటాల శ్రీరామ్

- సీసీ రోడ్లు, డ్రైనేజి కాలువలు, వీధిలైట్లు కావాలనిఅర్జీలు అందించిన ప్రజలు
- అధికంగా కరెంటు సమస్యలపై ఫిర్యాదు చేసిన ప్రజలు

ప్రజాభూమి, ధర్మవరం

ధర్మవరం పట్టణం ఎర్రగుంట సర్కిల్ లో గల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ధర్మవరం నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయం వద్దకు పెద్ద ఎత్తున వినతులు అందించడానికి ప్రజలు హాజరయ్యారు. ముఖ్యంగా ధర్మవరం పట్టణంలో గల 40 వార్డులలో సిసి రోడ్లు, సిసి డ్రైన్లు నిర్మించాలని వార్డు ప్రజలు పరిటాల శ్రీరామ్ గారికి వినతులు అందజేశారు. అదేవిధంగా పట్టణంలో చెత్త సేకరణ జరగడంలేదని చెత్త సేకరణ చేసే ఆటోలు, ట్రాక్టర్లు చెత్త కలెక్షన్ కు తిరగడం లేదని మురికి కాలువలను 15 రోజులకు ఒకసారి కూడా శుభ్రపరచడం లేదని పరిటాల శ్రీరామ్ దృష్టికి పట్టణ వార్డులలో గల ప్రజలు ఫిర్యాదు చేశారు. అదేవిధంగా పట్టణంలో లో-వోల్టేజ్ సమస్య అధికంగా ఉందని విద్యుత్ హెచ్చుతగ్గులతో పలు వార్డులలో కరెంటు గృహోపకరణాలు కాలిపోతున్నాయని పరిటాల శ్రీరామ్ దృష్టికి ప్రజలు తీసుకొచ్చారు. పట్టణంలో గల వార్డులలో ఇనుప కరెంటు స్తంభాలు అధికంగా ఉన్నాయని వర్షం వచ్చినప్పుడు ఇనుప స్తంభాలకు కరెంటు షాక్ వస్తుందని తక్షణమే ఇనుప పోల్స్ స్థానంలో సిమెంట్ పోల్స్ వేయాలని ప్రజలు పరిటాల శ్రీరామ్ కు విన్నవించారు. ధర్మవరం పట్టణంలో గల పలు వార్డులలో నివాస గృహాలపై కరెంటు వైర్లు ఉన్నాయని వాటిని సరిచేయాలని వార్డు ప్రజలు కోరారు. ప్రజా దర్బార్ కు హాజరైన ఎలక్ట్రిసిటీ ఏ.డి, ఏ.ఇ లతో మాట్లాడిన పరిటాల శ్రీరామ్ కరెంటు సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను కోరారు. అన్ని సమస్యలపై అర్జీలు తీసుకున్న పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ సమస్యలన్నింటినీ అధికారుల దృష్టికి తీసుకువెళ్లడం జరుగుతుందని, వాటిని పరిష్కరించే విధంగా కృషి చేస్తామని అదేవిధంగా ఈ సమస్యల అన్నింటిని వార్డు నాయకులకు తెలియజేసి అధికారులను వెంబడి తీసుకుని వెళ్లి సమస్యలను పరిష్కరించే విధంగా ముందుకు వెళ్తామని పరిటాల శ్రీరామ్ ఫిర్యాదులు అందజేసిన ప్రజలందరికీ తెలియజేశారు. ప్రజా దర్బార్ కార్యక్రమానికి ఎలక్ట్రిసిటీ ఏడి మరియు ఏఈ లతోపాటు తెదేపా ముఖ్య నాయకులు హాజరయ్యారు.





## పామిడిలో 'ప్రజా దర్బార్'

### - ప్రజల నుండి అర్జీలు స్వీకరించిన గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



ప్రజాభూమి ప్రతినిధి, గుంతకల్లు(పామిడి): గుంతకల్లు నియోజకవర్గం, పామిడి పట్టణ పంచాయతీ కార్యాలయంలో శనివారం గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజల నుండి పలు విజ్ఞప్తులను స్వీకరించారు. ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని పామిడి పట్టణం లో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహిం చామన్నారు. వివిధ సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజలనుండి అందిన విజ్ఞప్తులకు సంబంధించి వాటి సత్వర పరిష్కారానికి కృషి చేయాలని ఆయన సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తనయుడు,పామిడి, గుత్తి మండలాల టిడిపి ఇంచార్జి గుమ్మనూరు ఈశ్వర్,పామిడి పట్టణ, మండల కూటమి నాయకులు, కార్యకర్తలు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## కొట్నూరులో పౌర హక్కుల దినోత్సవం



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం మున్సిపల్ పరిధిలోని కొట్నూరులో శనివారం పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహసిల్దార్ మైనుద్దీన్ మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీల సంక్షేమం కోసం రాజ్యాంగం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎక్కడైనా ఎస్సీ, ఎస్టీల పట్ల దాడులు, అంటరానితనం వంటివి ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులతో పాటు బాధ్యతలను కూడా తెలుసుకొని సమాజంలో మెలగాలన్నారు. స్థానికంగా ఏమైనా సమస్యలు ఉంటే తర్వాత పూర్వకంగా ఫిర్యాదు చేస్తే వాటిని పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఏఎస్ఐ ఓబులేసు పోలీసు శాఖాపరంగా తీసుకునే చర్యల గురించి వివరించారు. ఈ సమావేశంలో వీఆర్వోలు మురళీకృష్ణ, శశాంక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయినులకు త్రోబాల్ పోటీలు



ప్రజాభూమి ప్రతినిధి, గుంతకల్లు: గుంతకల్లు పట్టణంలోని ఎస్ జె పి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం ఉపాధ్యాయినులకు త్రో బాల్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో మంచి ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయినులను డివిజన్ స్థాయికి మండల టీంను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి -1 మస్తాన్రావు, విద్యాధికారి -2 సుబ్బరాయుడు, ఎస్ జె పి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్. మురళీకృష్ణ, మండల ఎస్ జి ఎఫ్ కో- ఆర్డినేటరు సత్యనారాయణ, ఉపాధ్యాయ సంఘం నాయకులు, ఫిజికల్ డైరెక్టర్లు, పిఈటిలు పాల్గొన్నారు.

## నైపుణ్యం ద్వారానే ఉద్యోగ అవకాశాలు



ప్రజాభూమి ప్రతినిధి, గుంతకల్లు: నైపుణ్యం ద్వారానే ఉద్యోగ అవకాశాలు వస్తాయని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఈ మేరకు పట్టణంలోని శ్రీ శంకరానందగిరి స్వామి డిగ్రీ కళాశాలలో ప్రముఖ బహుళ జాతి కంపెనీ ఇన్ఫోసిస్ ఫౌండేషన్, ఐ.సీ.టీ అకాడమీ వారి సంయుక్త ఆధ్వర్యంలో డిగ్రీ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు నిర్వహించిన 15 రోజుల నైపుణ్య శిక్షణా తరగతులు శనివారం ముగిశాయి. ఇన్ఫోసిస్ ఫౌండేషన్ తన సామాజిక బాధ్యత కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఉద్యోగాలకు అవసరమైన నైపుణ్యాన్ని అందించేందుకు కళాశాలలో ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శిక్షణ ముగింపు కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ బహుళ జాతి కంపెనీలో మంచి ఉద్యోగాలు సాధించాలంటే ప్రతిభతో పాటు నైపుణ్యానికి సంబంధించిన అంశాలపై పరిజ్ఞానం ఉండాలని సూచించారు. విద్యార్థులు చదువు పూర్తవగానే ఉద్యోగం సాధించాలనే లక్ష్యంతో ముందుకు సాగాలని ఆయన కోరారు. మెరుగైన నైపుణ్యం సాధించాలంటే విద్యార్థులకు తగిన శిక్షణ అవసరమన్నారు. నైపుణ్యం పెంపుదలతోనే యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. ప్రస్తుత జాబ్ మార్కెట్ కు అవసరమైన నైపుణ్యాన్ని అందుపుచ్చుకోవడం వల్లనే ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచానికి కావలసింది మంచి స్కిల్ ఉన్న యువత అని.. కావున నైపుణ్యం పెంపుతోనే ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. ఇన్ఫోసిస్ ఫౌండేషన్ శిక్షకులు డాక్టర్ బోధిసత్వకుందూ మాట్లాడుతూ విద్యార్థులు నైపుణ్యాన్ని ప్రదర్శిస్తే మెరుగైన ఉద్యోగ అవకాశాలు సాధించవచ్చునన్నారు .సాఫ్ట్ స్కిల్స్ , కమ్యూనికేషన్ స్కిల్స్ మీద పట్టు సాధిస్తే బహుళ జాతి కంపెనీలో సులభంగా ఉద్యోగం సంపాదించవచ్చునున్నారు. విద్యార్థుల భవిష్యత్తు అభివృద్ధికి ఇలాంటి నైపుణ్యాన్ని అందించే శిక్షణ కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఐ.సీ.టి అకాడమీ నోడల్ ఆఫీసర్ కురుపాటి రాకేష్, మెంటర్స్ డాక్టర్ శ్రావణి, మైమూన్ అధ్యాపకులు బసెట్టి క్రిష్టయ్య, డాక్టర్.నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీకృష్ణ దేవాలయం నిర్మిస్తున్న కలియుగ మరో కుచేలుడు

## గుడి నిర్మాణం, పూర్తి అయ్యేవరకు తలనీలాలు తీయనన్న రామ్మోహన్ - పట్టు వదలని పేదవాడి సంకల్పం

ప్రజాభూమి, పులివెందుల

ద్వాపరయుగంలో శ్రీకృష్ణుడికితన బాల్య స్నేహితు డు కుచేలుడు, అటుకులు ప్రేమ,భక్తితో ఇచ్చాడని మనకు విధితమే. ఈనాడు ఈ కలియుగంలో కడప జిల్లా పులివెందుల నియోజకవర్గం లింగాల మండలం' రామట్లపల్లి గ్రామానికి చెందిన నిరుపేద రైతు మేకల రామమోహన్ అభినవ కుచే లుడు గా అభివర్ణించడంలో ఎలాంటి అతిశయోక్తి లేదనుట లో సందేహం వలదు. వివరాల్లోకి వెళ్లితే, రామట్ల పల్లి గ్రామ సమీపంలో నూతనంగా శ్రీకృష్ణ దేవాల యం కోటి యాభై లక్షల' రూపాయలతో నిర్మాణం జరుగుతోంది.



**వట్టువదలని పేదరైతు సంకల్పం**

రెక్కాడితే గాని డొక్కాడని ఈపేద రైతును,ఏ సమ యంలో శ్రీకృష్ణ భగవానుడు ఆజ్ఞాపించాడో గాని ఈ అభినవ కుచేలుడు దేవాలయ నిర్మాణాన్ని 2018 నవంబర్ 18, వతేది మేకల రామ్మోహన్ ప్రారంభిం చాడు. నిద్రాహారాలు,మాని చేతిలో చిల్లిగవ్వ లేకున్నా శ్రీకృష్ణుని మీద భారం వేసి ధృడ సంకల్పం తో అడుగు ముందుకు వేశాడు. ఆలయ నిర్మాణం పూర్తి అయ్యేవరకు తలనీలాలు తీయని దీక్షపూని భగవంతుని ఆశీస్సులతో,దాతల సహకారం తోహొహొప్రస్తుతానికి ఆలయం 80శాతం పనులు, పూర్తి చేశాడు. ఇందులో పాడా (పులివెందుల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ) నుం చి 55 లక్షల రూపా యలు నిధులు మంజూరు చేయించి భక్తులకోసం 4 వసతి రూములు నిర్మించారు . కాంక్రీటువాల్, మట్టి పూడిక పనులు చేశారు. అలాగే దేవాదయశాఖ వారు 21 లక్షల, రూపాయలు మంజూరు చేయడం జరిగింది. ఈ నిధులతో దేవాలయం చుట్టూ, ప్రధాన ఆలయం,ఇటుకతో కాంపౌండ్ గోడ నిర్మించడం జరుగుతోంది. తమిళనాడులోని మహాబలిపురం



నుంచి మూల విరాట్ శ్రీకృష్ణుని గ్రహాన్ని లక్షా 30 వేల రూపాయల తో తయారు చేయించి తీసుకువచ్చారు. ఆలయం లోపలి పైకప్పు భాగంలో రాశి ఫలాల బొమ్మలు, ఆలయ ప్రాంగ ణంలోనే శ్రీ మహా గణపతి ఆలయం కూడా నిర్మించారు. ఆలయం ముందు భాగంలో చూడ చక్కని గోమాతలు, లేగదూడలు చూపరు లను ఆకట్టుకునే విధంగా రూపొందించారు. ప్రస్తు తం గుడి నిర్మాణం పూర్తి కావాల్సి ఉండడంతో అంత వరకు గ్రామంలోని ఒక ప్రదేశంలో నవధాన్యా లతో శ్రీకృష్ణ విగ్రహాన్ని ,శ్రీ మహాగణపతి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఆలయ నిర్మాణం పూర్తయిన వెంటనే వివిధరకాల పూజలు, అభిషేకాలు, అర్చ కులతో నిర్వహించి శ్రీకృష్ణుని మూలవిరాట్ విగ్రహానికి ప్రాణప్రతిష్ట చేస్తారు. ప్రస్తుతం మిగిలి



ఉన్న పనులు పూర్తికావడానికి ఇంకా 60 లక్షలు రూపాయల అవసరమవుతాయి,దాతలు ఎవరైనా ముందుకు వచ్చి తమ వంతు సహకారం అందిస్తే త్వరలోనే కృష్ణాలయాన్ని ప్రారంభించేందుకు మార్గం సుగమవుతుందిని ఆయన అన్నారు.

**దాతల సహకారం మరువలేనిది**

శ్రీకృష్ణ దేవాలయాన్ని నిర్మించుటకు తమ వంతుగా దాతలు చేసిన సహాయం ఎప్పటికీ మరువలేనిది. దేవాలయం నిర్మాణంలో తమ వంతు సహాయ సహకారాలు అందించాలనేహొహొభక్తులు 9704321 311నెంబర్ కు ఫోన్ చేసి తమవంతు సహాయ సహకారాలు అందించి శ్రీకృష్ణుడి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు.

# పులివెందుల మున్సిపాలిటీకి ఒక్క రూపాయి నిధులు ఇవ్వని ముఖ్యమంత్రి చంద్రబాబు

- పులివెందుల మున్సిపాలిటీకి కోట్ల రూపాయలు ఇచ్చిన ఘనత మాజీ ముఖ్యమంత్రి ది
- సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి
- వీధిలైట్లు, యూజీడీ, మంచి నీటి సమస్యలు లేకుండా చూడాలి
- జగనన్న కాలనీకి సంబంధించి 9 కోట్ల 58 లక్షలు మున్సిపల్ అకౌంట్ లో ఉన్నాయి
- పులివెందుల మున్సిపాలిటీకి రెండున్నర కోట్ల రూపాయలు ఎంపీల నిధులు
- మున్సిపల్ చైర్మెన్ వల్లెపు వరప్రసాద్




ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల మున్సిపాలిటీకి చంద్రబాబు నాయు డు ఒక్క రూపాయి కూడా నిధులు విడుదల చేయలేదని, పులివెందుల మున్సిపాలిటీకి కోట్ల రూపాయలు నిధులు విడుదల చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిదని, మున్సిపాలిటీలోని సామాన్యప్రజలపై భారం లేకుండా చూడాలని, పన్నులను పెంచి ఇబ్బందులకు గురిచేయ వద్దని, మున్సిపాలిటీకి సకాలంలో పన్నులు చెల్లించాలని, మున్సిపల్ చైర్మెన్ వల్లెపు వరప్ర సాద్ పేర్కొన్నారు. శనివారంస్థానిక మున్సిప ల్ కౌన్సిల్ హాల్ లోమున్సిపల్ కమీషనర్ రాముడు అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం నిర్వంచారు. ఈ సమావేశానికి మున్సిపల్ చైర్మెన్ వరప్రసాద్ తో పాటు మున్సిపల్ వైకాపా ఇన్చార్జ్ వైయస్ మనో హర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మెన్ హాఫిజ్, కౌన్సిల ర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్ ఐ ఎజెండా చదివి వినిపించారు. అనంతరం మున్సిపల్ చైర్మెన్ మాట్లాడుతూ మున్సిపాలిటీ ఆధాయం పెరిగే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయా లన్నారు. సకాలం లో ఇంటిపన్నులు, నీటి పనులు, ఇతర పన్నులను చెల్లించే విధంగ చూడాలన్నా రు. సామాన్య ప్ర జలపై భారంలేకుం



డా చూడాలన్నారు. అమాంతంగా ఇన్నుపన్నులు 33శాతం జీఎస్టీ తగ్గిస్తామని చెప్పి పెంచితే ఇబ్బందులు పడుతారన్నారు. వార్డుల్లో నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిం చా లన్నారు. మున్సిపల్ అధికారులు వార్డుల్లో సమస్యలు ఉంటే ఆవార్డులోని కౌన్సిలర్ కు తెలియజేయలన్నారు. యూజీడీ సమస్యలు లేకుండా చూడాలన్నారు. పగిలిపోయిన యు జి డి మూతలను ఏర్పాటు చేయాలన్నారు. వీధిలైట్ల నిర్వహణ చేపట్టాలన్నారు. మంచినీటి సమస్య తలెత్తకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. పులివెందుల పట్టణంలో మూడు రోడ్లు కమిటీ భవనానికి సంబంధించి మాజీ ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, ఎంపీ వైయస్ అవి%ఎ%నాష్ రెడ్డి ల చొరువతో పులివెందుల మున్సి పాలిటీకి ఎంపీల నిధుల కింద రెండున్నర కోట్ల రూపాయలు ప్రత్యేక నిధులు మంజూరు కావడం జరిగిందన్నారు. గతంలో రెండుసార్లు మున్సిపాలి టికి అవార్డులు రావడం జరిగిందన్నారు. జగనన్న కాలనీ కి సంబంధించిన లబ్ధిదారులు కట్టిన 35 వేల రూపాయలు డబ్బులు మున్సిపాలిటీలోనే ఉన్నాయని ఎవరు అపోహ పడవద్దని ఆయన అన్నారు. లబ్ధిదారులు కట్టిన డబ్బులు మున్సిపాలి టీలో 9 కోట్ల 58 లక్షల రూపాయలు మున్సిపల్ అకౌంట్ లో ఉన్నాయన్నారు. ఈసారి కూడా మున్సి పాలిటికి అవార్డు వచ్చే విధంగా ప్రతి ఒక్కరూ కష్ట పడి పనిచేయాలన్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మూలిమహేశ్వర్ రెడ్డి బ్రాహ్మణపల్లె గ్రామంలో స్మశానం వెళ్లే రహదారిలో నాలుగు కరెంటు స్తంభా లు రోడ్డులో అడ్డంగా ఉన్నాయని వాటిని తొలగించి పక్కకు వేయాలని కోరారు. హౌసింగ్ లో గత ప్రభుత్వంలో ఎనిమిది వేల ఇండ్లు లబ్ధిదారులకు ఇచ్చారని చెప్పడం జరిగిందని కానీ ఇప్పుడు హౌసింగ్ అధికారులు 6000 మాత్రమే శాంక్షన్ అయ్యా అనడం ఏమిటని, మిగతా ఇల్లు ఎక్కడికి వెళ్లాయని ప్రశ్నించారు. వెంటనే చైర్మన్ వరప్రసాద్ సంబంధిత అధికారికి సిఫారసు చేసి వెంటనే కరెంటు స్తంభాలు పక్కకు మార్చాలని తెలిపారు. హౌసింగ్ అధికారి మాట్లాడుతూ 8000 ఇల్లు శాంక్షన్ కావడం వాస్తవమేనని, అందులో మరణిం చిన వారివి ఊర్లో లేని వారివి, గతంలో ఇండ్లు తీసుకున్న వారివి ఫోను మిగిలి న వారికి ఇండ్లు ఇవ్వడం జరిగిందన్నారు. కో ఆప్షన్ నెంబర్ దాసరి చంద్రమౌళి పులివెందుల పట్టణంలో గత ప్రభుత్వం లో ఏర్పాటుచేసిన బస్సు షెల్టర్లలో కరెంటు లేక ప్రయాణికులు చాలా ఇబ్బందులకు గురవుతున్నా రని, గతంలో వెలుగుతున్న లైట్లు ఇప్పుడు ఎందుకు వెలగడం లేదని ఆయన అధికారులను ప్రశ్నించారు. వెంటనే చైర్మన్ స్పందిస్తూ ఆర్టీసీ అధి కారులతో మాట్లాడి లైట్లు వెళ్లకుండా పోవడానికి కారణాలు తెలుసుకొని త్వరితగతిన సమస్యను పరిష్కరింప చేస్తామన్నారు. ఇంకా వార్డులలో ఏవైనా సమస్యలు నెలకొని ఉంటే వెంటనే కౌన్సి లర్లు దృష్టికి తీసుకొస్తే, వారు అధికారుల దృష్టికి తీసుకువెళ్లి మీ సమస్యల పరిష్కరింప చేస్తారన్నా రు. అధికారులు కౌన్సిలర్లకు సహకరించా లన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

## ఒంటిమిట్ట-సిద్దవటం మండలాల రెవెన్యూ మార్పుపై ఆగ్రహం: తహసీల్దార్‌కు వినతిపత్రం

ప్రజా భూమి ఒంటిమిట్ట:



ఒంటిమిట్ట మరియు సిద్ధవటం మండలాలను కడప రెవెన్యూ డివిజన్ నుండి రాజంపేట రెవెన్యూ డివిజన్‌కి మార్చేందుకు ప్రభుత్వం విడుదల చేసిన ప్రాథమిక గెజిట్ నోటిఫికేషన్ స్థానిక ప్రజల్లో తీవ్ర ఆందోళనకు దారితీసింది ఈ నేపథ్యంలో ఒంటిమిట్ట మండలంలో శనివారం టీడీపీ సీనియర్ నేత ఎస్. గఫార్ రహిమాన్, మాజీ ఎంపీటీసీ వి. నరసింహులు, గ్రామ కమిటీ కోఆర్డినేటర్ యం. రవిశంకర్, గ్రామ కమిటీ కార్యదర్శి బి. గోవిందు, ఎస్సీ సెల్ సభ్యుడు యం. పెద్ద సుబ్బయ్య, గ్రామ ప్రజలతో కలిసి తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు తరువాత వారు మాట్లాడుతూ, ఒంటిమిట్ట మరియు సిద్ధవటం మండలాలు కడప డివిజన్‌లోనే కొనసాగాలి అని డిమాండ్ చేశారు. కడప 25 కి.మీ దూరంలో ఉండగా, 70 కి.మీ దూరంలోని రాయచోటికి వెళ్లాల్సి రావడం ప్రజల్లో తీవ్ర అసంతృప్తికు కారణమవుతోందని పేర్కొన్నారు ఇంతకుముందు ప్రభుత్వం రాజంపేటను జిల్లా చేస్తామంటూ అన్యాయం చేసినపటికీ, ఇప్పుడు ఈ రెండు మండలాలను కడప డివిజన్ నుండి దూరం చేసి రాజంపేట డివిజన్‌కు జతచేయడం ప్రజల్లో మరింత ఆగ్రహాన్ని రేకెత్తిస్తున్నదని నాయకులు విమర్శించారు కూటమి ప్రభుత్వం ప్రజల ఇబ్బందులు, భావోద్వేగాలను గౌరవిస్తూ పార్టీలకు అతీతంగా ఒంటిమిట్ట, సిద్ధవటం మండలాలను తిరిగి కడప డివిజన్‌లో కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## పర్యావరణ పరిరక్షణలో ట్రిపుల్ ఐటీ విద్యార్థులు

ప్రజాభూమి, వేంపల్లె



మండలంలోని ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీ ఆర్కే వ్యాలీ క్యాంపస్‌కు చెందిన ఎన్ఎస్ఎస్ యూనిట్-4 ఆధ్వర్యంలో గండి క్షేత్రంలో నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం తొలి రోజు సేవా కార్యక్ర మాలు విజయవంతంగా ప్రారంభమ య్యాయి. ప్రోగ్రామ్ ఆఫీసర్ కోటేశ్వరి మార్గదర్శకత్వంలో విద్యార్థులు పాపాగ్ని నది పరిశుభ్రతలో చురుకుగా పాల్గొని సేవా స్ఫూర్తిని ప్రదర్శించారు. విద్యార్థులు నదిలో పేరుకుపోయిన వ్యర్థ వస్త్రాలు, పాలిథిన్ కవర్లు, ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్త మొదలైన వాటిని శ్రమదానం ద్వారా సేకరించి నది పరిసరాలను శుభ్రం చేశారు. పర్యావరణ పరిరక్షణకు తమ వంతు సహకారం అందిస్తూ స్థానికులకు కూడా అవగాహన కల్పించారు. అంతేకాక, గ్రామ ప్రజలతో కలిసి విద్య ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడంతో గ్రామస్తుల్లో చైతన్యం పెంపొందింది. ఈ సేవా కార్యక్రమాన్ని ఆలయ అధికారులు, గ్రామ పెద్దలు అభినందించారు. విద్యార్థులు చూపిన సేవా భావం, పర్యావరణ పరిరక్షణపై చూపుతున్న చైతన్యం ప్రశంసనీయం అని వారు పేర్కొన్నారు.

## శ్రీ పద్మావతి సమేత వెంకటరమణుని కళ్యాణం కమనీయము

### గోవింద నామస్మరణతో మార్మోగిన ఆలయ ప్రాంగణం

### భక్తులకు అన్న ప్రసాదం



ప్రజాభూమి,పులివెందుల

పట్టణంలోని శ్రీ పద్మావతి సమేత కళ్యాణ వెంకట రమణ స్వామి దేవస్థానంలో వెంకటేశ్వర స్వామి మాల ధరించిన భక్తుల ఆధర్వంలో శనివారం ప్రధమ వార్షికోత్సవ శ్రీ గోవింద కళ్యాణోత్సవాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు వరదా చార్యులు స్వామివారికి పంచామృత అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక అలంకరణతో సహస్రనామార్చన అష్టోత్తర శతనామావళి తదితర పూజా కార్యక్ర మాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం శ్రీ దేవి భూదేవి సమేత వెంకటరమణ ఉత్సవమూర్తులకు కళ్యాణోత్సవాన్ని కన్నుల పండుగగా నిర్వహించా రు. ఈ కళ్యాణ మహోత్సవానికి వేలాదిమంది భక్తులు హాజరై ఆ గోవిందుని కళ్యాణోత్సవాన్ని తిలకించారు. గోవింద నామస్మరణతో ఆలయ ప్రాంగణమంతా మార్మోగిపోయింది. అనంతరం భక్తులు స్వామివారికి కాయ కర్పూరం సమర్పించి తీర్థ ప్రసాదాలు అందుకున్నారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం స్వామివారి ఉత్సవ విగ్రహాలతో గ్రామో త్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు.



### కళ్యాణోత్సవంలో పాల్గొన్న ప్రముఖులు

శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవానికి వెంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్- పులివెందుల మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ డా వరప్రసాద్, పులివెందుల పట్టణ వైకాపా కన్వీనర్ హాల్ గంగా ధర్ రెడ్డిలు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీవారి కళ్యాణం తిలకించారు. ముందుగా ఆలయ కమిటీ సభ్యులు వారిని ఆహ్వానించి దుశాలవాతో ఘనంగా సత్కరించారు.

## సిద్ధవటం మండలాన్ని అన్నమయ్య జిల్లాలో విలీనం చేసే గెజిట్ నోటిఫికేషన్పై పై

### స్థానికంగా తీవ్ర అభ్యంతరాలు ఈనేపథ్యంలో రౌండ్ టేబుల్ సమావేశం



ప్రజా భూమి ఒంటిమిట్ట: సిద్ధవటం మండలంలోని బంగారుపేట గంగాభవాని ఆలయ సమీపంలో జరిగిన ఈ సమావేశంలో మండల విభజన వ్యతిరేకంగా ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు జేఏసీ (సమాఖ్య చర్యా సమితి)ను ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా శనివారం నాడు జేఏసీ చైర్మన్: అమర్నాథ్ శర్మ ఉపాధ్యక్షుడు: నాయబ్ రసూల్ ప్రధాన కార్యదర్శి సాయి సురేష్ కార్యదర్శి: డాక్టర్ లక్ష్మీనారాయణ కార్యవర్గ సభ్యులు: శ్రీరామదాసు వెంకట్, దేరంగుల శ్రీకాంత్, జింక శ్రీనివాసులు, ఉప్పల రామకృష్ణ, రవిశంకర్, సామల సుబ్రహ్మణ్యం, పుత్త సుధీర్ జేఏసీ అభిప్రాయం ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ అమర్నాథ్ శర్మ మాట్లాడుతూ,సిద్ధవటం మండలాన్ని అన్నమయ్య జిల్లాలో విలీనం చేయడం ప్రజలకు తీవ్ర ఆవేదన కలిగించిందని పేర్కొన్నారు. రాజంపేటను జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేసి సిద్ధవటాన్ని రాజంపేట జిల్లాలో విలీనం చేస్తే ఎవరికీ ఇబ్బంది లేదని తెలిపారు. కడప జిల్లాలో ఉన్న సిద్ధవటం మండలాన్ని 85 కిలోమీటర్ల దూరంలోని రాయచోటికి అనుబంధంగా చేర్చడం ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలిగిస్తోందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని మరోసారి పునర్విచారించాలని డిమాండ్ చేశారు. సోమవారం నుండి జేఏసీ ఆధ్వర్యంలో ఉద్యమాలు ప్రారంభం కానున్నట్లు, ప్రజలు పెద్ద ఎత్తున సహకరించాలని నాయకులు కోరారు ఈ కార్యక్రమంలో జేఏసీ సభ్యులు మరియు స్థానికులంతా పాల్గొన్నారు.

## పాఠశాల తరగతి గదుల్లోనే లైబ్రరీలు ఏర్పాటు: డీఈవో శంషుద్దీన్



ప్రజాభూమి ఒంటిమిట్ట:

సిద్ధవటం,మండల కేంద్రంలోని జిల్లా పరిషత్



ఉన్నత పాఠశాలలో శనివారం తనిఖీ చేపట్టిన జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈవో) శంషుద్దీన్ పాఠశాలలో విద్యార్థుల నైపుణ్యాభివృద్ధి కోసం కొత్త కార్యక్రమాలను అమలు చేయనున్నట్లు వెల్లడించారు డీఈవో మాట్లాడుతూ, ప్రాథమిక స్థాయి నుండి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులు ఏ రకమైన పుస్తకాలను చదవాలనుకుంటున్నారో వారిని అడిగి తెలుసుకొని,ఆ పుస్తకాలను సమగ్ర శిక్ష అభియాన్ ద్వారా మంజూరు చేయించే చర్యలు ప్రారంభించినట్లు తెలిపారు. ఎంపిక చేసిన పుస్తకాల ఆధారంగా వారానికి రెండు రోజులు తరగతి గదుల్లోనే లైబ్రరీ తరగతులు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు జిల్లాలో ఐదు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి పలు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల అభిరుచులను సేకరిస్తున్నట్లు చెప్పారు. త్వరలో అన్ని పాఠశాలలో లైబ్రరీ వ్యవస్థ అమలు కానుందని తెలిపారు తనిఖీ సందర్భంగా విద్యార్థులకు అందిస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలిస్తూ, వారికి అందుతున్న ఆహారం పై అభిప్రాయాలు సేకరించారు. పిడి ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న చంద్రావతి విధులలో నిర్లక్ష్యం ప్రదర్శించిన విషయంపై విచారణ చేసి తగిన చర్యలు తీసుకుంటామని డీఈవో వివరించారు ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## పురుషోత్తమరావుకు 6000 రూపాయలు చెక్కును అందజేసిన మానవతా సభ్యులు



ప్రజాభూమి పులివెందుల టౌన్

పులివెందుల నియోజకవర్గం సింహాద్రిపు రానికి చెందిన బసవరాజు పురుషోత్తమ రావుకు పులివెం దుల మానవత స్వచ్ఛంద సేవా సంస్థ 6,000 రూ పాయలను ఆర్థిక సాయం గా శనివారం మానవతా చైర్మన్ డివి కొండారెడ్డి, సభ్యులు ఆయన నివాసా నికి వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా కొండారెడ్డి మాట్లాడుతూ వయోవృద్ధుడు అయిన పురుషోత్త మరావు ఆయన కుటుంబ సభ్యుల ఆర్థిక పరిస్థి తిని గమనించి మానవత సాయము అందజేయ డం జరిగిందన్నారు. పురుషోత్తం రావు కుటుంబ సభ్యులు మానవతా సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞత లు తెలియజేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలోకన్వీనర్ బి వి కృష్ణారెడ్డి ,అధ్యక్షులు జి చంద్రశేఖర్ రెడ్డి ,కార్యదర్శి యంవి .శేషయ్య, గౌరవ కుటుంబ సభ్యులు సోమశేఖర రెడ్డి , సూర్య చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 13 న హిందూ సమ్మేళనం కార్యక్రమం

- ప్రతి హిందువు హాజరై సభను విజయవంతం చేయాలి
- హిందూ సమ్మేళనం నిర్వాహక సమితి సభ్యులు



ప్రజాభూమి, చక్రాయపేట

డిసెంబర్ 13వ తేదీన వేంపల్లె పట్టణంలోని మధు రెడ్డి కల్యాణ మండపంలో హిందూ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించనున్నట్లు వేంపల్లె హిందూ సమ్మేళనం నిర్వాహక సమితి సభ్యులు తెలిపారు. ఈ మేరకు వారు రాయలసీమ జిల్లాల లోనే ప్రసిద్ధి చెందిన గండిక్షేత్రం లోని శ్రీ వీరాంజనేయ స్వామి పాదాల చెంత హిందూ సమ్మేళనం కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సభ్యులు మాట్లాడుతూ డిసెంబర్ 13వ తేదీన మధు రెడ్డి కల్యాణ మండపంలో ఉదయం 8 :30 గంటల నుంచి పూజా కార్యక్రమము, సాంస్కృతిక కార్యక్రమము ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రసంగించుటకు ముఖ్య అతిథులుగా పీఠాధిపతులైన తురియానంద సరస్వతి స్వామి, స్వరూపానంద గిరి స్వామి, ముఖ్య వక్తగా లక్ష్మణ్ జీ హాజరై ప్రసంగిస్తారని తెలిపారు. మద్యాహ్నం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. పరమ పవిత్రమైన హిందూ సమ్మేళనం కార్యక్రమంలో ప్రతి ఒక్క హిందువు పాల్గొని మన సనాతన సంస్కృతిని పరిరక్షించాలని కోరారు.

ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 8

ఆదివారం 30 నవంబర్ 2025

# దిత్వా తుఫాన్ హెచ్చరిక నేపథ్యంలో చంద్రగిరి నియోజకవర్గ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: ఎమ్మెల్యే

## -నియోజకవర్గ ప్రభుత్వ యంత్రాంగం 24/7 ప్రజలకు అందుబాటులో ఉండాలి..



ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:
దిత్వా తుఫాన్ ప్రభావంతో తిరుపతి జిల్లాలో నవంబర్ 29, 30 మరియు డిసెంబర్ 1వ తేదీలలో గాలులతో కూడిన భారీ నుండి అతిభారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్న నేపథ్యంలో చంద్రగిరి నియోజకవర్గ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే పులివర్తి నాని తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని చిన్నగొట్టిగల్లు పర్యటనలో ఉన్న ఎమ్మెల్యే నియోజకవర్గంలోని రెవెన్యూ ఇతర ఉన్నతాధికారులను ప్రజలందరికీ అందుబాటులో ఉండాలని కోరారు. లోతట్టు ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలను ముందస్తుగా సురక్షిత ప్రాంతాలకు తరలించే ఏర్పాట్లు సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. అవసరమైతే తాత్కాలిక పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి అక్కడ తాగునీరు, ఆహారం, వైద్య సౌకర్యాలు అందుబాటులో ఉంచాలని తెలిపారు. దిత్వా తుఫాన్ ప్రభావం తీవ్రంగా ఉండే అవకాశం ఉన్నందున చెరువులు, వాగులు ప్రక్కన ఉన్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. తీరప్రాంత గ్రామాల్లో పోలీస్, రెవెన్యూ, ఫిషరీస్ శాఖల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని ఆదేశించారు. ప్రజల ప్రాణభద్రత దృష్ట్యా నియోజకవర్గంలోని జలపాతాలు, వాగులు, నదీ ప్రాంతాలు, ప్రమాదకర పర్యాటక ప్రాంతాలను తాత్కాలికంగా మూసివేయాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.విద్యుత్ శాఖ అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని కోరారు.

# చంద్రగిరి పత్తి గుట్ట సమీపంలో ఉన్న చెరువు కట్ట స్వల్పంగా లీకేజ్ చెరువు కట్టపై తక్షణ మరమ్మతు చర్యలు..!





ప్రజాభూమి ప్రతినిధి, చంద్రగిరి:
దిత్వా' తుపాను ప్రభావంతో శనివారం నుంచి మూడు రోజులపాటు బలమైన ఈదురు గాలులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ముందస్తు రక్షణ చర్యలు చేపట్టారు. అభివృద్ధే లక్ష్యంగా, ప్రజల క్షేమమే తన ధ్యేయంగా నిరంతరం శ్రమించే ఎమ్మెల్యే నాని, తాజా వాతావరణ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు.

**ప్రజలు అందరికీ నా విజ్ఞప్తి ఒక్కటే:** దయచేసి వాతావరణ హెచ్చరికలను దృష్టిలో ఉంచుకుని అప్రమత్తంగా ఉండండి. అనవసర ప్రయాణాలు మానుకుని, తగిన జాగ్రత్తలు తీసుకుని సురక్షితంగా ఉండండి. చంద్రగిరి పత్తి గుట్ట చెరువు కట్ట స్వల్పంగా లీకేజ్ ముప్పు అంచనా చెరువు కట్టపై తక్షణ మరమ్మత్తు చర్యలు..తుపాను కారణంగా భారీ వర్షాలు కురిస్తే చెరువుకు నీరు చేరే అవకాశాలు ఉన్నాయి. ప్రస్తుతం పత్తి గుట్ట సమీపంలో ఉన్న చెరువు కట్ట స్వల్పంగా లీకేజ్ అవుతోంది. ఒకవేళ వరద నీటితో చెరువు కట్ట తెగితే, సమీపంలో ఉన్న భారతీయ నగర్, ద్వారకా నగర్, ప్రశాంతి నగర్ వంటి నివాస ప్రాంతాలపైకి నీరు చేరి భారీ నష్టం కలిగే ప్రమాదం ఉంది. ఈ పరిస్థితిని ముందుగానే అంచనా వేసిన ఎమ్మెల్యే నాని తక్షణమే అప్రమత్తమయ్యారు. స్థానిక పార్టీ నాయకుడికి చెరువును శుభ్రపరిచి, ఇంజనీర్ సహాయంతో లీకేజీని పసిగట్టి కట్టను పటిష్టం చేయాలని సూచించారు. ఈ మేరకు ఎమ్మెల్యే ఆదేశాల మేరకు అధికారులు, స్థానిక నాయకులతో కలిసి సమీప చెరువు వద్ద పనులు ప్రారంభించి, కట్టను పటిష్టం చేయడం, పరిసరాలను శుభ్రపరచడం వంటి నివారణ చర్యలు చేపట్టారు.

# చిత్తూరు జిల్లా సెక్రెటరీగా రాజ దొరై నియామకం




ప్రజాభూమి ప్రతినిధి - నగరి
తిరుపతి జిల్లా హ్యూమన్ రైట్స్ సెక్రెటరీ పి. మునిశేఖర్ ఆధ్వర్యంలో హ్యూమన్ రైట్స్ కమిషనర్ డాక్టర్ గోపి చేతుల మీదుగా చిత్తూరు జిల్లా సెక్రెటరీగా రాజ దొరైని నియమించారు. ఈ సమావేశంలో హ్యూమన్ రైట్స్ కమిషనర్ గోపి, కమిటీ మెంబర్స్ పాల్గొన్నారు.

# బుచ్చినాయుడుకండ్రిగ తడ ప్రధాన రహదారి దుస్థితి ప్రమాదకరం


**- పూడ్చని కాలువలు ప్రజలకు ప్రాణహానికే ఆదమరచారా అంతే సంగతి**




ప్రజాభూమిప్రతినిధి - బుచ్చినాయుడుఖండ్రిగ
తిరుపతి జిల్లా బి.ఎన్.కండ్రిగ మండలంలో శ్రీకాళహస్తి-తడ ప్రధాన రహదారి ఉంది. తడ నుండి శ్రీకాళహస్తికి వెళ్ళే వాహన దారులు, మండల వివిధ గ్రామాల ప్రజలు శ్రీకాళహస్తికి వెళ్లాలన్న ఇటు తడికి వెళ్లాలని ఈ రహదారి దిక్కు. అలాంటి రహదారికి ఇరువైపులా బుచ్చినాయుడు కండ్రిగ మండలం నుండి వరదయ్యపాలెం మండలం వరకు ఎడమ కుడివైపులా వేసిన గ్యాస్ పైప్‌లైన్, వాటర్ పైప్‌లైన్, బిఎస్ఎన్ఎల్ కేబుల్ లైన్, పనుల కోసం త్రవ్విన కాలువలను సంబంధిత కాంట్రాక్టర్ సరిగా పూడ్చకపోవడంతో ఈ మార్గం ప్రమాదాల బాట పట్టింది. రహదారి అంతటా ఏర్పడిన ఆగాధ గుంతలు, అసమతుల్య ఉపరితలం వాహనదారులను తీవ్రమైన ప్రమాదాలకు గురి చేస్తోంది. రోజూ ఈ రహదారిపై ప్రయాణిస్తున్న భారీ వాహనాలు, అలాగే శ్రీసిటీకి వెళ్లే కార్మికుల బస్సులు, ద్విచక్ర వాహనాలు నియంత్రణ కోల్పోయే పరిస్థితులు నెలకొంటున్నాయి. ఇప్పటికే పలువురు స్వల్ప, తీవ్ర గాయాలతో బయటపడిన ఘటనలు స్థానికులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. స్థానిక ప్రజలు, ఉద్యోగులు పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ సమస్య పరిష్కార దిశగా చర్యలు కనిపించకపోవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. రహదారిని త్వరగతిన సరిచేసి, పూడని కాలువలను త్వరగతిన మూసివేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రజా రవాణా, ఉద్యోగుల రాకపోకలు, వాహనాల రక్షణ దృష్ట్యా ఆర్ అండ్ బి అధికారులు చర్యలు తీసుకోవాలని వాహన చోదకులు కోరుతున్నారు.

# కాసుల కార్యదర్శి పై చర్యలు తీసుకోండి

## చెయ్యి తడిపితేనే చేతికి పత్రాలు • తిరుచానూరు పంచాయతీ కార్యదర్శి బరితెగింపు



ప్రజాభూమి ప్రతినిధి - తిరుచానూరు
తిరుపతి జిల్లా తిరుచానూరు పంచాయతీ కార్యదర్శి అంటే ఆ పంచాయతీ పరిధిలోని గ్రామ ప్రజల సమస్యలకు జవాబు దారి తనంతో నిత్యం అందుబాటులో ఉండాలి. అందుకు ఈ కాసుల కార్యదర్శి పూర్తిగా భిన్నంగా వ్యవహరిస్తూ నిరుపేద ప్రజలను అందిన కాడికి దోచేసి అవినీతికి కేరాఫ్ అడ్రస్ గా మారాడు. ప్రజలు ప్రభుత్వం నుండి పొందే ఏ పత్రాలైనా చెయ్యి తడిపితేనే చేతికి అందిస్తాడు. ఈ అవినీతి దందా నడుపుతూ లక్షలు పోగేసుకుంటున్న ఈ పంచాయతీ కార్యదర్శి ఏ మారుమూల ప్రాంతంలో పని చేస్తున్న వ్యక్తి కాదు. సాక్షాత్తు శ్రీవెంకటేశ్వర స్వామి వారి సతీమణి శ్రీపద్మావతి అమ్మవారు కొలువై ఉన్న అలిమేలు మంగాపురంలో తన పంచాయతీ కార్యాలయాన్ని అడ్డగా మార్చుకుని కాసులిస్తేనే కమిట్మెంట్ అంటూ పెత్తనం చెలాయిస్తూ పేద ప్రజలను దోచుకు తింటున్నాడు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉండేలా ప్రతి నిత్యం వీధులలో పర్యటిస్తూ తగిన చర్యలు చేపట్టడం ముఖ్య విధి, ప్రభుత్వ నిబంధనల ప్రకారం అదే పంచాయతీలో నివాసం ఉంటేనే వివిధ రకాల ధృవీకరణ పత్రాలు అనుమతులుగా మంజూరు చేయడం జరుగుతుంది. ముఖ్యంగా ఇళ్ళు, అపార్ట్మెంట్లు తదితర నిర్మాణం, పన్నులు, అప్రూవల్, కరెంట్, నీటి కనక్షన్ తదితర విటి కోసం ప్రజలు వస్తుంటారు. విటి వలన పంచాయతీకి ఆదాయం కూడా పెరుగుతుంది. కానీ ఆ పంచాయతీలో మాత్రం వీటన్నిటికి విరుద్ధంగా..వింతగా కార్యదర్శి విధులు నిర్వహించడం జరుగుతోందని బాధితులు వాపోతున్నారు. జిల్లా మొత్తం పరిపాలన సాగించే తిరుపతి కలెక్టరేట్ కు కూత వేటు దూరంలో సాక్షాతూ శ్రీవారి దేవేరి శ్రీపద్మావతి అమ్మవారు కొలువైన తిరుచానూరు. కార్యదర్శి కావడం విశేషం. ఈ కార్యదర్శి ప్రజలు ఏ పని మీద వచ్చినా ఏదో ఒక వంక చెబుతూ..కార్యాలయానికి పదే పదే తిప్పుకుని ముప్పు తిప్పలు పెడుతూ..సరైనా పత్రాలు ఉన్నా ధ్రువ పత్రాలు, అధికారుల కోసం ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తూ..చేయి తడపనిదే పెన్ను కదలదనే విషయం అర్థం అయ్యేలా ప్రవర్తిస్తూ..కాసుల కార్యదర్శి, అని ప్రజలు, అధికార పార్టీ నాయకులు సైతం అసహనం వ్యక్తం చేస్తున్నారు. గత కొద్ది రోజులుగా ప్రజలను అక్రమ వసూళ్లు మితిమీరిపోయిందని తాజాగా ఓ బేకరి యజమాని వద్ద రూ. 8 వేలు, ఇంకొకరి దగ్గర ఓ అధికార పార్టీ నేత చెప్పినా కూడా వదలకుండా పీడించి మరీ రూ.10 వేలు తనే స్వయంగా వసూలు చేయడం తిరుచానూరులో ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. ఈ విషయం పై అధికారులను సైతం మాటలతో చాకచక్యంగా బురిడీ కొట్టిస్తూ ఉండడం చాలా కాలంగా పంచాయతీ కార్యాలయంలో కోడై కూస్తోంది. ఇప్పటికైనా జిల్లా పంచాయతీ అధికారిణి ఈ కార్యదర్శి పై తగిన చర్యలు తీసుకోకుంటే పంచాయతీలోని ప్రజలంతా కలిసి పంచాయతీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని బాహాటంగా చెబుతున్నారు. ఈ కాసుల కార్యదర్శి పై ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూద్దాం..!



# శ్రీసిటీ శ్రీప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో ముగిసిన భాగవత సప్తాహ మహోత్సవం

## -ముఖ్య అతిథిగా పాల్గొన్న శ్రీసిటీ ఎం.డి.రవిసన్నారెడ్డి



ప్రజాభూమి ప్రతినిధి - వరదయ్యపాలెం
తిరుపతి జిల్లా వరదయ్యపాలెం మండలం శ్రీసిటీ శ్రీప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో చేపట్టిన భాగవత సప్తాహ మహోత్సవం శనివారం దిగ్విజయంగా ముగిసింది. శ్రీసిటీ - శ్రీవాణి సౌజన్యంతో భాగవత భక్త సమాజ బృందం ఈ నెల 23న ఆలయ ఆవరణలో భాగవత సప్తాహ కార్యక్రమం ప్రారంభించారు. 25 మంది బృంద సభ్యులు వారం రోజుల పాటు ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6:30 గంటల వరకు అత్యంత భక్తి శ్రద్దలతో 12 స్కంధాలతో కూడిన 335 అధ్యాయాలు, 18 వేల భాగవత శ్లోకాలను పఠనం గావించి శనివారం మధ్యాహ్నం ప్రత్యేక పూజలతో కార్యక్రమం పూర్తి చేశారు. ఆధ్యాత్మిక జ్ఞాన సముపార్జన చేసే క్రమంలో భాగవత వైశిష్ట్యాన్ని వివరిస్తూ రాష్ట్రమంతటా ప్రతి నెలా భక్తులు కోరిన చోట ఈ భాగవత భక్త సమాజ బృందం వారు భాగవత సప్తాహన్ని నిర్వహిస్తున్నారు. ఇప్పటి వరకు 421 సప్తాహాలు పూర్తి చేయగా శ్రీసిటీలో 422వ కార్యక్రమం నిర్వహించినట్లు బృంద సభ్యులు తెలిపారు. పచ్చదనం నిండిన చల్లని ఆహ్లాదకర వాతావరణంలో శ్రీసిటీ ఆలయంలో వారం రోజుల భాగవత సప్తాహం తమకు ఎంతో హాయిని ఇచ్చిందని వారు పేర్కొన్నారు. అన్ని వసతులు సమకూర్చి తమకు ఈ అవకాశం కల్పించిన శ్రీసిటీ యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. చివరి రోజు కార్యక్రమంలో పాల్గొని భాగవత భక్త సమాజ బృందానికి కృతజ్ఞతలు తెలిపిన డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, వరుసగా మూడవ ఏడాది శ్రీసిటీలో శ్రీమద్భాగవత సప్తాహం చేయడం సంతోషంగా ఉందన్నారు. ఇది ఈ ప్రాంతానికి అత్యంత ప్రయోజనకరమైన ఒక యజ్ఞం లాంటిదని వ్యాఖ్యానించారు. మొత్తం బృందం యొక్క దైవిక ప్రయత్నాన్ని ఆయన అభినందించారు. భాగవత భక్త సమాజ సభ్యులను శాలువాలతో సత్కరించి, స్వామి వారి తీర్థ, అన్న ప్రసాదాలను అందచేశారు. పరిసర గ్రామాల ప్రజలు భాగవత సప్తాహం మరియు శ్రీవేంకటేశ్వర స్వామి వారి ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. శ్రీసిటీ ప్రతినిధులు పి.ఎస్.బి.శాస్త్రి, పల్లేటి బాలాజీ ఏర్పాట్లను పర్యవేక్షించారు...

# శ్రీవిద్యా నికేతన్ ఇంటర్నేషనల్ స్కూల్ లో ఘనంగా సృజనాత్మక వేడుక..!







ప్రజా భూమి ప్రతినిధి ,చంద్రగిరి:
శ్రీ విద్యా నికేతన్ఇంటర్నేషనల్ పాఠశాలలో శనివారం నిర్వహించిన వార్షిక ఎగ్జిబిషన్ (సైన్, టెకాలజీ, ఇంజినీర్షంగ్, ఆర్ట్స్ మరియు మ్యాథమెటిక్స్, సోషల్, తెలుగు, హందీ, సంస్కృతం,ఎన్ఎస్ఎస్, క్రీడలు రోబోటిక్స్, డాన్స్ ) సందర్శకులను ఆకట్టుకుంటూ విజయవంతంగా ప్రారంభమైంది. విద్యార్థులు రూపొందించిన అద్భుతమైన ప్రాజెక్టులు, వినూత్న ఆలోచనలు, శాస్త్రీయ ప్రయోగాలు , సృజనాత్మక కళానిర్మాణాలు ప్రతి ఒక్కరి ప్రశంసనాలు పొందాయి. ఈ ప్రదర్శనలో సైన్ మోడల్, రోబోటిక్స్ ప్రాజెక్టులు,టెక్నాలజీ ఆధారిత నమూనాలు, ఇంజనీరింగ్ డిజైన్లు, ఆర్ట్ ఇన్నొవేషన్లు, గణిత సూత్రాలు, విలువలతోకూడిన ప్రయోగాలు వంటి విభిన్న రంగాల ప్రతిభను విద్యారులుప్రదర్శించారు. చిన్నారులు నుండి ఉన్నత తరగతుల వరకుప్రతి విద్యార్థి తమ హ్యాండ్స్ ఆన్ లెర్నింగ్ అనుభవాలనుసందర్శకులతో పంచుకున్నారు. పాఠశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ మన విద్యార్థుల్లోని సృజనాత్మకతను అన్వేషణ భావననుసమస్య పరిష్కార నైపుణ్యాలను ప్రోత్సహించడమే సిస్టం ఎగ్జిబిషన్ లక్ష్యం.ఈరోజు వారి ప్రతిభను సమాజం ముందు తీసుకురావడం మాకెంతో గర్వకారణం అని తెలిపారు.సందర్శకుల రాకతో పిల్లలు మరింత ఉత్సాహంతో,ధైర్యంతోతమ ప్రదర్శనలు కొనసాగించారు.తల్లితండ్రులు తమ పిల్లల నైపుణ్యాలను ప్రత్యక్షంగా చూసి ఆనందం వ్యక్తం చేశారు.కార్యక్రమం విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడమే కాకుండా భవిష్యత్తు ఆవిష్కరణలనుతీర్చిదిద్దడంలో ఒక ముఖ్యమైన అడుగుగా నిలిచింది.శ్రీ విద్యానికేతన్ ఇంటర్నేషనల్ స్కూల్ యాజమాన్యం ఎగ్జిబిషన్ ను విజయవంతం చేసిన విద్యార్థులు,ఉపాధ్యాయులు,తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# జిల్లాలో ఎస్సీ, ఎస్టీల సమస్యలను తక్షణమే పరిష్కారించాలి

- ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను ఎప్పటికప్పుడు త్వరితగతిన పరిష్కరించాలి
- ఎస్సీ, ఎస్టీల సమస్యలపై మూడవ త్రైమాసిక జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం
- జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్







ప్రజాభూమి ప్రతినిధి -తిరుపతి కలెక్టరేట్:
జిల్లాలో ఎస్సీ, ఎస్టీల కు సంబంధించిన సమస్యల పట్ల స్వయంగా తనిఖీ చేసి తక్షణమే పరిష్కారం చూపుతూ నిరంతర పర్యవేక్షణ ఉండాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ చైర్‌పర్సన్ డా. ఎస్. వెంకటేశ్వర్ అధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ గారి అధ్యక్షతన జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశానికి చిత్తూరు పార్లమెంటు సభ్యులు కమిటీ చైర్మన్ దగ్గు మళ్ల ప్రసాద్ రావు , ఎస్పీ సుబ్బరాయుడు, డిఆర్ఓ నరసింహులు, సత్యవేడు మరియు సూళ్లూరుపేట ఎమ్మెల్యేలు ఆదిమూలం, నెలవల విజయశ్రీ, ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ చక్రవర్తిలతో కలిసి సమావేశం జరిగింది. చిత్తూరు పార్లమెంటు సభ్యులు మాట్లాడుతూ ప్రధానంగా దీర్ఘకాలిక సమస్యకు తక్షణమే పరిష్కార మార్గాలను చూపడంతో పాటు, అధికారులు చిత్తశుద్ధితో తమ కర్తవ్యాన్ని నిర్వర్తించి, పేదలకు అండగా ఉండాలని తెలిపారు. అధికారులు అంకిత భావంతో పని చేసి, ప్రభుత్వ లక్ష్యాలను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని అధికారులకు సూచనలు తెలిపారు. జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో ప్రవేశపెట్టి సమీక్షించిన ప్రతి అంశానికి త్వరితగతిన పరిష్కార మార్గాలను చూపాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఎస్సీ ఎస్టీలకు సంబంధించిన కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కారం చూపేలా న్యాయం చేయాలని తెలిపారు. ప్రధానమంత్రి ఆవాస యోజన పథకం ద్వారా ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు గృహాలు మంజూరు పై ప్రత్యేక దృష్టి పెట్టి వారికి గృహాలను మంజూరు చేయాలని హౌసింగ్ డిపార్ట్మెంట్ వారినీ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గత సమీక్షా సమావేశంలో తీసుకున్న నిర్ణయాలపై ఆయా శాఖల సమాధానాలను పరిశీలించిన అనంతరం, జాప్యం జరిగిన అంశాలపై తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న అట్రాసిటీ కేసులు త్వరితంగా పరిష్కారమయ్యేలా కృషి చేయాలని కోరారు.డీవీఎంసీ లో ప్రస్తావించే ప్రతి అంశానికి అధికారులు పరిష్కారం చూపాల్సిన భాధ్యత ఉందని, సివిల్ రైట్స్ డే ప్రతి నెలా జరిపి ఎస్సీ/ఎస్టీ సమస్యలకు పరిష్కారం చూపాలను చెప్పారు. ఎస్సీ, ఎస్టీ వర్గాల ఇళ్లకు సంబంధించి పట్టాలు మంజూరు, భూ సమస్యలు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భవనం నిర్మాణం వంటి సమస్యలపై కమిటీ సభ్యులు విన్నవించుకోగా జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. అంబేద్కర్ భవనం నిర్మాణం కోసం స్థలం కేటాయింపు విషయంలో పనులను పూర్తి చేయాలని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ ల ప్రత్యేక గ్రీవెన్స్ త్వరలో కలెక్టరేట్లో ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. గత సమావేశంలో కమిటీ సభ్యులు గుర్తింపు కార్డుల కోసం ఎన్నవించుకోగ ఈ సమావేశంలో వారికి గుర్తింపు కార్డులను జిల్లా కలెక్టర్ అందజేశారు. ప్రధానమంత్రి ఆవాస యోజన పథకం ద్వారా లబ్ధిదారులకు గృహాలు మంజూరు సంబంధించిన స్థలాన్ని గుర్తించడం, మంజూరు చేయడం వంటి పనులపై ప్రత్యేక దృష్టి పెట్టి వారికి గృహాలను మంజూరు చేయాలని హౌసింగ్ డిపార్ట్మెంట్ వారి నీ ఆదేశించారు. ఎస్పీ మాట్లాడుతూ..జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ఎస్సీ, ఎస్టీల సమస్యల పై పరిష్కార దిశగా కృషి చేయాలి అని తెలిపారు. ఎస్సీ ఎస్టీల అట్రాసిటీ తదితర కేసులను జాప్యం లేకుండా సంబంధిత అధికారులు సీరియస్‌గా తీసుకొని పరిష్కరించేలా చూడాలని తెలిపారు. జిల్లాలోని మండల స్థాయి, జిల్లా స్థాయిలో లాండ్ ఆర్డర్ పాటిస్తూ కేసుల విషయంలో ఎలాంటి జాప్యం లేకుండా చూడాలని శాఖవారిని ఆదేశించారు. కమిటీ సభ్యులు అట్రాసిటీ కేసులకు సంబంధించి ఎస్పికి విన్నవించుకోక వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టి సంబంధిత బాధితులకు న్యాయం చేస్తానని తెలిపారు. సత్యవేడు ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సత్యవేడు నియోజకవర్గం లోని పలు ఎస్సీ, ఎస్టీ లకు సంబంధించిన సమస్యలపై వివరిస్తూ.. త్వరితగతన సమస్యల పరిష్కారానికి సంబంధిత డివిజన్ స్థాయి, జిల్లా స్థాయి అధికారులు దృష్టి పెట్టాలని తెలిపారు. సూళ్లూరుపేట ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తమ నియోజకవర్గంలోని ఎస్సీ, ఎస్టీ చెందిన భూములు, ఇళ్ల పట్టాలు వంటి సమస్యలపై వివరిస్తూ అందరికీ న్యాయం జరిగేలా పరిష్కారం చూపాలని తెలిపారు. ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ చక్రవర్తి మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ కు సంబంధించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవన నిర్మాణం కోసం స్థల సేకరణ కు పనులను పూర్తి చేయాలని అన్నారు. ప్రధానమంత్రి ఆవాస యోజన కింద గృహాల మంజూరు విషయాలలో గృహ నిర్మాణ శాఖ వారు అర్హతను పట్టి మంజూరు చేయాలని తెలిపారు. సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ కమిటీ సభ్యుల దగ్గర నుంచి అర్జీలను స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రవి మనోహరాచారి, డీఎస్పీలు, తిరుపతి, శ్రీకాళహస్తి, సూళ్లూరుపేట ఆర్డీఓ లు రామ్మోహన్ , భాను ప్రకాష్ రెడ్డి, కిరణ్మయి, జిల్లా సాంఘిక సంక్షేమ మరియు సాధికార అధికారి విక్రమ్ కుమార్ రెడ్డి, డ్వామా పిడి శ్రీనివాస ప్రసాద్, డీవీఎంసి సభ్యులు, జిల్లా అధికారులు, సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కోటలో ఘనంగా ఆర్.వి రమణయ్య ప్రథమ వర్ధంతి

- భావితరాల అంబేద్కరిస్టులకు స్ఫూర్తి - ఆర్.వి రమణయ్య విగ్రహ ప్రతిష్ట
- అంబేద్కరిస్టులు, దళిత నాయకులు, - తండోప తండాలుగా తరలివచ్చిన ఆర్.వి అభిమానులు, అంబేద్కరిస్టులు
- భారీ వర్షాన్ని సైతం లెక్క చేయకుండా ఆశాంతం కార్యక్రమంలో పాల్గొన్న అభిమానులు









ప్రజాభూమి ప్రతినిధి – కోట

తిరుపతి జిల్లా కోట పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ సిద్ధాంతాల ప్రచారకర్త, అంబేద్కరిస్ట్, తీర ప్రాంత దళిత ఉద్యమ నేత ఆర్.వి రమణయ్య ప్రథమ వర్ధంతి. ఆర్.వి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శనివారం కోట ఆర్టీసీ బస్టాండ్ వద్దనున్న అంబేద్కర్ విగ్రహం వద్ద భారీ ఏర్పాటులు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో దళిత నేతలు, అంబేద్కరిస్ట్ లు, ఆర్.వి అభిమానులు వందలాది మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మొదట దళిత నేతలు ఆర్.వి రమణయ్య చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ప్రాంగణమంతా జై భీమ్ జై అంబేద్కర్ నినాదాలతో మార్మోగింది. అనంతరం అంబేద్కర్ కాంస్య విగ్రహానికి దళిత నేతలు, ఆర్.వి ఫౌండేషన్ అధ్యక్షులు ఎంబెటి.వెంకట కృష్ణయ్య భారీ గజమాల వేశారు. పలువురు దళిత నేతలు ప్రసంగించారు .ఈ సందర్భంగా దళిత నేతలు మాట్లాడుతూ..ఉమ్మడి నెల్లూరు జిల్లాలో ముఖ్యంగా గూడూరు నియోజకవర్గం తీర ప్రాంత గ్రామాల్లో తొలి దశ దళిత ఉద్యమానికి దన్నుగా నిలిచిన ఆర్.వి రమణయ్య మన మధ్య లేకపోవడం బాధాకరమన్నారు. అంబేద్కర్ సిద్ధాంతాలు భుజానికి ఎత్తుకొని జీవితాంతం త్యాగాలు, పోరాటాలతో ఆర్.వి బతికారు అన్నారు. ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్న ఉద్యోగం కంటే దళిత ఉద్యమే ముఖ్యమని తలిచి దళితుల పట్ల నిలిచి వారి కోసం ఎన్నో పోరాటాలు చేశారన్నారు. భూస్వాముల చెర నుంచి భూములను విడిపించి దళితులకు భుక్తి కల్పించారన్నారు. ఆర్.వి రమణయ్య ఉద్యమాలకు పోరాటాలకు ప్రతి రూపమని అన్నారు. నడక మార్గం ద్వారా సైకిల్లో తీర ప్రాంత గ్రామాల్లో పర్యటించి అంబేద్కర్ చరిత్రను అంబేద్కర్ సిద్ధాంతాలను ప్రచారం చేశారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ అంబేద్కర్ ఇజం వైపు ఆకర్షితులు అయ్యేలా ప్రేరేపించి దళితుల హక్కులను తెలియజేశారు అన్నారు. ఏడిపిఎస్, బ్రాస్, అంబేద్కర్ ఆశయ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులుగా చేశారన్నారు. అనంతరం ఆర్.వి రమణయ్య శిష్యులు, కోట వాకాడు చిట్టమూరు మండలాల జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు మీజురు.మల్లీ మాట్లాడుతూ..భూస్వాములు మీద పోరాటం చేసిన మొట్ట మొదటి దళిత నేత ఆర్.వి అన్నారు. అంబేద్కర్ ఆశయాలనుపునికి పుచ్చుకొని వాటిని ఆచరణలో పెట్టిన మొట్ట మొదటి వ్యక్తి ఆర్.వి రమణయ్య అని పేర్కొన్నారు. ఆర్.వి లాంటి మహోన్నత వ్యక్తి మన మధ్య పుట్టడం మనం చేసుకున్న అదృష్టం అన్నారు. విశ్వనాధ్ అగ్రహారం గ్రామంలో జన్మించి పిన్న వయసులోనే లీడర్ గా ఆర్.వి ఎదిగారన్నారు. తను చేస్తున్న టీచర్ ఉద్యోగంతో సంతృప్తి పడక తనలాగే దళితులందరూ కూడా ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఉద్దేశంతో అంబేద్కర్ జీవిత చరిత్ర అవపాన పోసి సైకిల్ పై ఊరు ఊరు తిరిగి అంబేద్కర్ సిద్ధాంతాలను తెలియపరుస్తూ దళితులను చైతన్యపరిచారన్నారు. తీర ప్రాంత దళితుల దేవుడు ఆర్.వి అని పేర్కొన్నారు. తీర ప్రాంత గ్రామాల్లోని దళితుల్లో అంబేద్కర్ గురించి చైతన్యం చేయడంతో నాటి సంపనాల్లో దడ పుట్టింది అన్నారు. గూడూరు డివిజన్లోని తీర ప్రాంతాల్లో యువతకు అంబేద్కర్ జీవిత చరిత్ర పై అవగాహన కలిగించే వారిని ఉత్తేజిత పరితలు చేసి కొంత మంది నేడు ఆయన పై దుష్ప్రచారం చేయడం తగదు అన్నారు. ఆర్.వి రమణ పై తప్పుడు ప్రచారాలు చేస్తే దళిత సమాజం వారిని సహించదన్నారు. దళిత ఉద్యమాన్ని ఉధృతంగా నడుపుతున్న రోజుల్లో ఆర్.వి రమణయ్యకు ఎన్నో అవకాశాలు వచ్చాయని కానీ ఆయనకు దళితుల పై ప్రేమ తప్ప వేరేది కనిపించలేదు అన్నారు. 14 గ్రామాలకు చెందిన పెన్నాక చెరువును దళితులకు దక్కే విధంగా చేసిన ఘనత ఆర్.వి దన్నారు. అనంతరం ఆర్.వి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎంపీటీ వెంకటకృష్ణ మాట్లాడుతూ..వర్షాన్ని సైతం లెక్క చేయకుండా ఆయన ప్రథమ వర్ధంతికి దళితులు తండోప తండాలుగా రావడం ఆయన సేవ నిరతకి ఆయన దళితుల అభ్యున్నతికి చేసిన కృషి అన్నారు. ఆయన ఆశయాలను కొనసాగించాలని ఆయన ఉద్యమ స్ఫూర్తి నేటి యువతకు ప్రేరణ కావాలని ఆయన అభిమానులు అంబేద్కర్ లిస్టుల యొక్క కోరిక మేరకే ఆర్.వి ఫౌండేషన్ స్థాపించడం జరిగిందన్నారు. ఆర్మీ ఫౌండేషన్ ద్వారా ఆయన ఆశయ సాధనకు కృషి చేస్తామని ఈ సందర్భంగా ఆర్.వి ఫౌండేషన్ చైర్మన్ ఎంబెటి వెంకటకృష్ణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ సర్వే అండ్ రికార్డ్స్ బందెల.సురేంద్రబాబు, ప్రముఖ లాయర్ జిఆర్ అంబేద్కర్, పెర్నాటి.వెంకటేశ్వర్లు రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి, య.సుధాకర్ బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి, ఎంఈఓ మస్తానయ్య, ఏంబేటి.జయ రాజు, బహుజన గాయకులు వి.సి.కె పార్టీ నెల్లూరు జిల్లా అధ్యక్షులు, మీజురు మల్లికార్జున్, ఆర్.వి ఫౌండేషన్ సభ్యులు నెల్లిపూడి.మురళి, తిరగటూరు శ్రీనివాసులు, పూరే.కిరణ్ కుమార్, ఇంగిలాల్.శ్రీనివాసులు, ఆర్.కోటి, చిరంజీవి, మస్తానయ్య, అవినాష్, ఆర్.వి అభిమానులు పాముల.సురేంద్ర, బహుజన నాయకులు తదితరులు పాల్గొన్నారు...

# గత వైసిపి ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్రంలోని అన్ని రంగాలను సర్వ నాశనం చేసింది : ఎమ్మెల్యే

### కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమం కోరే ప్రభుత్వం

### ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూడా ఓ రైతు బిడ్డే.. రైతుల కష్టాలు ఆయనకు తెలుసు

### ముఖ్యమంత్రి ముందు చూపు పాలనతోనే రాష్ట్రం అభివృద్ధి వైపు పరుగులుపెడుతుంది









ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి – తురక అమరనాథ్ – తిరుపతి

ఈ ప్రాంతంలో హంద్రీనీవా కాలువ ద్వారా చెరువులను అనుసంధానం చేస్తూ రైతులకు సాగు నీరు అందించడానికి ప్రయత్నిస్తా ఎమ్మెల్యే పులివర్తి నాని. కూటమి ప్రభుత్వం ప్రతి రైతు కళ్ళల్లో సంతోషం వారి కుటుంబంలో ఆనందం కోసం పని చేస్తుంది. తిరుపతి జిల్లా చంద్రగిరి మండలంలోని రామిరెడ్డిపల్లి పంచాయతీలోని రైతుల ఇండ్ల వద్దకే వెళ్లి అన్నదాత సుఖీభవ పథకం గూర్చి వివరించిన ఎమ్మెల్యే. ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ..పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి రైతుకు ఈ పథకం అందేలా చూస్తున్నాం. మండలంలోని 4504 మంది రైతులకు సుమారు 2 కోట్ల 25 లక్షల రూపాయలు పంచాయతీలో 378 మందికి 26 లక్షల 46 వేల రూపాయలు లబ్ధిపొందినట్లు రైతులకు వివరించారు. మీ పంచాయతీలో ఐటి కంపెనీలను తీసుకురావడానికి ప్రయత్నిస్తా..అని అన్నారు. ప్రతి నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలనే కూటమి ప్రభుత్వ లక్ష్యం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సౌజన్యంతో రైతులకు వీలైనన్ని సౌకర్యాలు కల్పిస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు...

# కూటమి పాలనలో మహిళలకు రక్షణ కరువు

### వైసీపీ నాయకుడు జయకుమార్ కూటమి ప్రభుత్వం పై ఆగ్రహం



ప్రజాభూమి ప్రతినిధి – తడ

మహిళా మరియు బాల సంక్షేమ శాఖ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి.సంధ్యారాణి పీఏ సతీష్ మహిళా ఉద్యోగిని లైంగికంగా వేధించిన ఘటన రాష్ట్రంలో మహిళల భద్రత ఏ స్థాయికి పడిపోయిందో స్పష్టంగా చూపిస్తోందని ఉమ్మడి నెల్లూరు జిల్లా ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు బోలింగాలపాడు.జయకుమార్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం, సూళ్లూరుపేట నియోజకవర్గంలోని తడలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.. రాష్ట్రంలో మహిళా భద్రత శూన్య స్థాయికి చేరిపోయిందని ప్రభుత్వ నిర్లక్ష్యమే ఇందుకు ప్రధాన కారణమని పేర్కొన్నారు. ఇటీవలి కాలంలో లైంగిక వేధింపుల పెరుగుదలను తీవ్రంగా ఖండించిన ఆయన, మంత్రి సంధ్యారాణి పీఏ సతీష్ మహిళా ఉద్యోగిని పక్కకు రావాలని బెదిరించి అసభ్యకరమైన మెసేజ్‌లు పంపడం దారుణమని వెంటనే ఆయనను అరెస్టు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఒక మహిళకు అన్యాయం జరుగుతుంటే ఆమెను రక్షించాల్సిన మహిళా సంక్షేమ శాఖ మంత్రి సంధ్యారాణి మౌనం పాటించడం బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని విమర్శించారు. టీడీపీ కూటమి పాలనలో మహిళలు, చిన్నారులు అఘాయిత్యాలకు గురవుతున్నా హోం శాఖ పూర్తిగా చేతులు ఎత్తేసిందని పోలీసు వ్యవస్థ అట్టడుగు స్థాయికి పడిపోయిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అనకాపల్లి నుంచి మన్యం వరకు చోటు చేసుకుంటున్న ఘటనలు, ప్రభుత్వం మహిళల భద్రత పై పూర్తిగా విఫలమైందని పేర్కొన్నారు. గత వైయస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం దిశ యాప్, దిశ పోలీస్ స్టేషన్లతో మహిళలకు రక్షణ కల్పించగా ప్రస్తుత ప్రభుత్వ హయాంలో అవన్నీ అటకెక్కి మహిళా భద్రత పతనమైందని అన్నారు. మహిళల పై అకృత్యాలు చేసే వ్యక్తులను కాపాడే పాలన కొనసాగితే రాష్ట్రంలో చట్ట వ్యవస్థ పూర్తిగా కుప్పకూలిపోతుందని హెచ్చరించారు, ఈ ఘటనలో మహిళా ఉద్యోగికి న్యాయం చేయడమే కాక మంత్రి సంధ్యారాణి పీఏ సతీష్‌ను వెంటనే అరెస్టు చేయాలని లేకపోతే ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని స్పష్టం చేశారు...

# స్త్రీ పురుష అడ్డంకులను అధిగమించాలి

ప్రజా భూమి ప్రతినిధి నారాయణవనం

స్త్రీ పురుష అడ్డంకులను అధిగమించేందుకు ప్రతి ఒక్కరి ఆలోచన లో మార్పు రావాలని ఏపిఎమ్ టి. ధనంజయ రెడ్డి తెలిపారు.తిరుపతిలోని డి ఆర్ డిఏ కార్యాలయంలో శనివారం మహిళకు ఎఫ్ ఈ ఓ పటిష్టత,పుస్తకనిర్వహన, జెండర్ కార్యక్రమం పై శిక్షణ మరియు అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సమావేశంలో పిడి డిఆర్డిఏ టి వి. శోభన్ బాబు రైతుల అభివృద్ధి, మహిళల చైతన్యం పై జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిరంతరం జరగాలని తెలిపారు.ప్రభుత్వం జండర్ అదారిత వివక్షతకు వ్యతిరేకంగా మొదటి వారం 5 వ రోజు ప్రత్యేకంగా సమాజం లో ఉన్న స్త్రీ పురుష అడ్డంకులను అధిగమించిజీవనోపాధిలో బాగా పనిచేసిన సమాఖ్యలు, మహిళలను గుర్తించుటకు మరియు మహిళల జీవనోపాధిని బలపరచడంలో సమాఖ్యలు ఎలా కీలకంగా వ్యవహరిస్తున్నాయో అర్థం చేసుకోవడానికి సమాఖ్య లను ప్రోత్సహించుతూ బాగాపని చేస్తున్న మహిళలచే నిర్వహించబడుతున్న సంస్థల సందర్శనలు ప్రదర్శించడం . పుస్తకాలు అవశ్యకతను స్వయం సహాయక సంఘ సభ్యులందరికీ అవగాహన కల్పించరు. అనంతరం మానవహారం చేపట్టిన నినాదాలు చేస్తూ ప్రజలందరికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో ఎపి డి ప్రభావతి, డిపిఎం లు, ఏ పి ఎం లు, సి సి లు అన్ని మండలాల లీడర్లు పాల్గొన్నారు.



## ఉంజల్ సేవలో భక్తులను కనువిందు చేసిన కళ్యాణ వెంకన్న



ప్రజాభూమి ప్రతినిధి నారాయణ వనం

మండల కేంద్రమైన నారాయణవనంలో వెలసిన ప్రముఖ ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రం టిటిడి ఆలయమైన శ్రీ పద్మావతి సమేత కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం శ్రీదేవి భూదేవి సమేత కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారికి ఘనంగా ఉంజల సేవ నిర్వహించారు. ఉదయం6 గంటలకు సుప్రభాత సేవతో స్వామి అమ్మవార్లను మేల్కొల్పి, నిత్య పూజా కార్యక్రమాల అనంతరం10 గంటలకు స్వామి అమ్మవార్లకు పాలు పెరుగు నెయ్యి కొబ్బరి నీళ్లు సుగంధ ద్రవ్యాలతో అభిషేకం చేశారు. తర్వాత వివిధ పుష్పాలతో సు మనోహరంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు.సాయంత్రం శ్రీదేవి భూదేవి సమేత కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారిని వివిధ రకాల పుష్పాలతో సు మనోహరంగా అలంకరించి తిరుచ్చి వాహనంపై అధిరోహించి ఆలయ ప్రాంగణంలో ఊరేగించి ఉంజల సేవ వేడుకగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారి నాగరాజు, అర్జిత్ ఇన్స్పెక్టర్ భరత్, ఆలయ అర్చకులుశ్రీధర్ భట్టాచార్యులు, శ్రీనివాస భట్టాచార్యులు, ఆలయ సిబ్బంది, వాహన మోతగాళ్లు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికులకు జీతాలు సకాలంలో చెల్లించాలి



ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్:

జిల్లాలో కాంట్రాక్టు పద్ధతిన పనిచేసే పారిశుధ్య కార్మికులకు జీతాలు సకాలంలో చెల్లించేలా చూడాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్లు తెలిపారు. శనివారం స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు పారిశుద్ధ కార్మికుల సంక్షేమంపై సమావేశం జరిగింది. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని పారిశుద్ధ కార్మికుల జీతాలను సకాలంలో చెల్లించాలని తెలిపారు. వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని, సెలవు రోజులలో జీతాలలో కోత లేకుండా చూడాలని అన్నారు. కోత పెట్టడం వలన వారి జీవన ఆధారము కష్టమవుతుందని తెలిపారు. పారిశుద్ధ కార్మికుల పిల్లలకు స్కాలర్షిప్ మంజూరయ్యేలా చూడాలని అన్నారు. ఆరోగ్య శాఖ అధికారులు మరియు మున్సిపల్ శాఖ వారు పారిశుధ్య కార్మికుల ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు.

## రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ ఆఫ్ ఇండియా యోగాసనా పోటీలలో సత్తా చాటిన దీపిక



ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి – తిరుపతి

69వ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ యోగాసన స్పోర్ట్స్ చాంపియన్షిప్ పంగలూరు మండలం బాపట్లలో అండర్14 అండర్ 17 అండర్ 19 బాల బాలికల యోగాసన పోటీలు ఘనంగా జరిగాయి. తిరుపతి జిల్లా లోని మారుమూల ప్రాంతమైన కోటకాడపల్లి ఎర్రవారి పాలెం మండలంకి చెందిన బత్తి.దీపిక ప్రస్తుతం తిరుపతి అనిల్ అద్వైత జూనియర్ కాలేజ్ లో



ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నది అండర్ 19 బాలికల విభాగంలో ట్రెడిషనల్ యోగాసన లో రెండవ స్థానంలో నిలిచి కాంస్య పతకం మెడల్ అదేవిధంగా ఆర్టిస్ట్ యోగాసనా సింగిల్ మ్యూజికల్ విభాగంలో రెండవ స్థానంలో నిలిచి కాంస్య పథకం కైవసం చేసుకున్నారు. దీని పట్ల తల్లితండ్రులు బత్తి.శ్రీరాములు లక్ష్మి దేవి సంతోషం వ్యక్తం చేశారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా స్కూల్ గేమ్ సెక్రటరీలు, అధ్యక్షులు, ప్రత్యేకంగా అభినందించారు. దీపిక మాట్లాడుతూ..తనకు ఎంతో సంతోషంగా ఉందని యోగాలో గత మూడు సంవత్సరాలుగా వివిధ రాష్ట్ర స్థాయి మరియు జాతీయ స్థాయిలో యోగాసనా స్పోర్ట్స్ చాంపియన్షిప్ లలో పాల్గొంటున్నాని దీనికి కారణం మా తల్లిదండ్రుల ప్రోత్సాహం అని, తన యోగ మాస్టర్ సుబ్రహ్మణ్యంకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. యోగా ద్వారా మానసిక ఒత్తిడి శారీరక దృఢత్వం యోగాలో గెలుపొందిన సర్టిఫికెట్లు కాంపిటీటివ్ ఎంట్రన్స్ ఎగ్జామ్స్ లో ఉద్యోగ అవకాశాలలో మూడు శాతం స్పోర్ట్స్ కోట రిజర్వేషన్ ఉపయోగపడతాయని చెప్పారు...

## సహపంక్తి భోజనాలను ఉపాధ్యాయులు అలవర్చుకోవాలి



ఎం ఎస్ ఎం ఈ డైరెక్టర్ చినబాబు

విద్యార్థులతో కలిసి ఉపాధ్యాయులు సహ పంక్తి భోజనం చేయాలని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధి బోర్డ్ డైరెక్టర్ చినబాబు సూచించారు. శనివారం రామచంద్రాపురం మండలం కమ్మపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం



రుచి చూశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి భోజనం చేస్తేతమ కుటుంబసభ్యులతో కలిసి భోజనంచేస్తున్నామన్న భావన విద్యార్థుల్లో కలుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖా మంత్రి విద్యార్థులకు ఆహార విషయంలో ఎటువంటి లోటు లేకుండా చేస్తున్నారని, దీనిని ఉపాధ్యాయులు గ్రహించి విద్యార్థులతో మమేకం కావలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అనంతరం విద్యార్థులకు భోజనాన్ని వడ్డించారు. కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి హేమాంబరరావు, వనమాలి, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు సభాపతి,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా పేట బాలాజీ రెడ్డి జన్మదిన వేడుకలు



ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్

తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి మాజీ మున్సిపల్ చైర్మన్ పేటరాధారెడ్డి అన్న పేట రంగారెడ్డి కుమారుడు, టిడిపి నాయకులు పేట బాలాజీ రెడ్డి 44వ జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు రాజకీయ నాయకులు ఆత్మీయులు పేట బాలాజీ రెడ్డికి పూలమాలవేసి శాలవాలు కప్పి జన్మదిన శుభాకాంక్షలు చెప్పారు. అలాగే బాలాజీ రెడ్డి చేతులుమీదుగా కేక్ కట్ చేసి మంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డివారి గురువారెడ్డి,రాష్ట్ర వన్నె కుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్లు మిన్నల్ రవి,చిన్నారెడ్డి,మురగయ్య, రాష్ట్ర గిరిజన సంక్షేమ సంఘం డైరెక్టర్ సుబ్బయ్య, డాక్టర్ ఉమేష్ రావు, ఎమ్మెస్ రెడ్డి, కామేష్ యాదవ్, సోయండి ఈశ్వర్ రెడ్డి, ముని రాజా యాదవ్, చెన్ను రాఘవులు, మునెయ్యిరెడ్డి, డి.వి నారాయణ, ఆర్ టిసి రామ చంద్రయ్య,నెమళ్లూరు బుజ్జి, భాస్కర్ ముదిరాజ్, దొరై రాజ్ రెడ్డి, మునిరాజా, శివారెడ్డి, వజ్రం కిషోర్, శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# స్విమ్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో పాలియేటివ్ కేర్ అభివృద్ధి పై సమీక్షా సమావేశం

ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి – తురక.అమరనాథ్ – తిరుపతి




పాలియేటివ్ కేర్ వింగ్ అభివృద్ధి పై స్విమ్స్ డైరెక్టర్ కార్యాలయం నందు ఒ సమీక్షా సమావేశంలో స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డా.ఆర్.వి.కుమార్ తో పాటు మెడికల్ సూపరింటెండెంట్ డా.రామ్, నెఫ్రాలజీ సీనియర్ ప్రొఫెసర్ డా.శివకుమార్, సర్జికల్ ఆంకాలజీ విభాగాధిపతి డా.నరేంద్ర, పాలియేటివ్ కేర్ వింగ్ ఇన్‌చార్జ్ మరియు రేడియేషన్ ఆంకాలజీ ప్రొఫెసర్ డా.ప్రాణబంధు దాస్, అనస్థీషియా విభాగాధిపతి డా.అలోక్, సమంత్ రే, కమ్యూనిటీ మెడిసిన్ విభాగాధిపతి డా.నాగరాజ్, అనస్థీషియా ప్రొఫెసర్ డా.జానకీ సుభద్ర పాల్గొని చర్చించినట్లు స్విమ్స్ మెడికల్ సూపరిటెండెంట్ డా.రామ్ తెలియజేశారు. ఈ సందర్భంగా స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డా.ఆర్.వి.కుమార్ మాట్లాడుతూ..ప్రస్తుతం వున్న ఆంకాలజీ పాలియేటివ్ కేర్ తో పాటు న్యూరో పాలియేషన్ నెఫ్రోపాలియేషన్, కార్డియోపాలియేషన్ సేవలను కూడా అందిస్తున్నామన్నారు. జీవితాన్ని పరిమితం చేసే కొన్ని వ్యాధులకు జీవితాంతం సంరక్షణ సేవలు అందిస్తున్నామని వెల్లడిరచారు. క్యాన్సర్ ముదిరి రోగికి చికిత్స నయంకాదన్న నిర్ధారణ అయినపుడు క్యాన్సర్ నొప్పులతో బాధపడుతున్న రోగికి ఉపశమనం కలిగించటానికి పాలియేటివ్ కేర్ దోహదం చేస్తుందన్నారు. పాలియేటివ్ మెడిసిన్‌లో రోగికి క్యాన్సర్ నొప్పి నుండి ఉపశమనం కలిగించడంతో పాటు జీవన ప్రమాణాలను పెంపొందించుటకు వీలుందన్నారు. క్యాన్సర్ రోగులకు అందించే పాలియేటివ్ మెడిసిన్ వల్ల రోగి బంధువులకు కూడా కొంత ఉపశమనం దొరుకుతుందన్నారు. పాలియేటివ్ మెడిసిన్ అవసరం అనివార్యమైనప్పుడు రోగికి చిత్తశుద్ధితో పాటు, ఆత్మస్థైర్యం కూడా అవసరమని తెలిపారు. త్వరలో రోగుల సౌకర్యార్థం గ్రామీణ ప్రాంతాల వారికి కూడా అందుబాటులోకి టెలి కన్సల్‌టేషన్ సౌకర్యాన్ని ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. పాలియేటివ్ కేర్ వింగ్ ఇన్‌చార్జ్ మరియు రేడియేషన్ ఆంకాలజీ ప్రొఫెసర్ డా.ప్రాణబంధు దాస్ మాట్లాడుతూ..స్విమ్స్ శ్రీపద్మావతి హాస్పిటల్ నందు పెయిన్ మరియు పాలియేటివ్ కేర్ వింగ్ భవనంలో దాదాపు 3 సంవత్సరాలుగా పెయిన్ అండ్ ఇతర పాలియేటివ్ కేర్ సేవలను అందిస్తోందని ప్రస్తుతం ఈ సేవలు అవుట్ పేషంట్, ఇన్ పేషంట్ సేవలు మరియు డే కేర్ సేవలు వంటి మూడు విధానాలలో అందించబడుతున్నాయి. ఇప్పుడు పాలియేటివ్ కేర్ వింగ్ ఓ.పి. సేవలను సోమవారం నుండి శనివారం వరకు ఉదయం 8 గంటలకు నుండి సాయంత్రం 4 గంటల వరకు పొడిగిస్తున్నామని తెలియజేశారు. పాలియేటివ్ కేర్ అనేది ఒక ఇంటర్ డిసిప్లినరీ విధానం. ఇది రోగులు మరియు వారి కుటుంబాలకు శారీరక లక్షణాలను మాత్రమే కాకుండా అనారోగ్యం వల్ల కలిగే మానసిక, సామాజిక మరియు ఆధ్యాత్మిక ఒత్తిడులను కూడా పరిష్కరించవచ్చునని పెయిన్ అండ్ పాలియేటివ్ కేర్ నందు రేడియేషియన్ ఆంకాలజీ, అనస్థీషియాలజీ, నెఫ్రాలజీ, ఇంటర్‌వెన్షనల్ రేడియాలజీ ఐ.ఆర్ కమ్యూనిటీ మెడిసిన్, న్యూరాలజీ, కార్డియాలజీ ఇతర విభాగాల ఆధ్వర్యంలో సేవలు అందిస్తామని తెలిపారు...

## స్త్రీ పురుష అడ్డంకులను అధిగమించాలి

ప్రజా భూమి ప్రతినిధి
నారాయణవనం



స్త్రీ పురుష అడ్డంకులను అధిగమించేందుకు ప్రతి ఒక్కరి ఆలోచన లో మార్పు రావాలని ఏపిఎమ్ టి. ధనంజయ రెడ్డి తెలిపారు.తిరుపతిలోని డి ఆర్ డిఏ కార్యాలయంలో శనివారం మహిళకు ఎఫ్ ఈ ఓ పటిష్టత,పుస్తకనిర్వహన, జెండర్ కార్యక్రమం పై శిక్షణ మరియు అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సమావేశంలో పిడి డిఆర్డిఏ టి వి. శోభన్ బాబు రైతుల అభివృద్ధి, మహిళల చైతన్యం పై జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిరంతరం జరగాలని తెలిపారు.ప్రభుత్వం జండర్ అదారిత వివక్షతకు వ్యతిరేకంగా మొదటి వారం 5 వ రోజు ప్రత్యేకంగా సమాజం లో ఉన్న స్త్రీ పురుష అడ్డంకులను అధిగమించిజీవనోపాధిలో బాగా పనిచేసిన సమాఖ్యలు, మహిళలను గుర్తించుటకు మరియు మహిళల జీవనోపాధిని బలపరచడంలో సమాఖ్యలు ఎలా కీలకంగా వ్యవహరిస్తున్నాయో అర్థం చేసుకోవడానికి సమాఖ్యలను ప్రోత్సహించుతూ బాగాపని చేస్తున్న మహిళలచే నిర్వహించబడుతున్న సంస్థల సందర్శనలు ప్రదర్శించడం . పుస్తకాలు అవశ్యకతను స్వయం సహాయక సంఘ సభ్యులందరికీ అవగాహన కల్పించరు. అనంతరం మానవహారం చేపట్టిన నినాదాలు చేస్తూ ప్రజలందరికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో ఎపి డి ప్రభావతి, డిపిఎం లు, ఏ పి ఎం లు, సి సి లు అన్ని మండలాల లీడర్లు పాల్గొన్నారు.

## శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో పోటెత్తిన భక్తులు

ప్రజా భూమి ప్రతినిధి, రామచంద్రపురం



తమిళ కార్తీక మాసం శనివారం కావడంతో అప్పలాయగుంట లోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి దర్శనానికి భక్తుల పోటెత్తారు. భక్తులు అధిక సంఖ్యలో రావడంతో ఆలయ ప్రాంగణం గోవింద నామ స్మరణతో మారుమ్రోగింది. తిరుమల తిరుపతి దేవస్థానం అనుబంధం ఆలయం అప్పలాయగుంట లోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వర



స్వామి వారి దర్శనానికి తమిళ కార్తీక మాసం శనివారం కావడంతో ఉదయం నుంచి భక్తులు పోటెత్తారు. తమిళ కార్తీక మాసం కావడంతో తమిళనాడు రాష్ట్రం నుంచి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులు అధిక సంఖ్యలో రావడంతో భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆలయ నిర్వహకులు ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక క్యూలైన్లను ఏర్పాటు చేసి స్వామివారి దర్శనానికి భక్తులను అనుమతించారు. ఆలయ ప్రాంగణంలో మహిళా భక్తులు పిండి దీపాలను వెలిగించి మొక్కలు చెల్లించుకున్నారు. పలువురు భక్తులు ఆలయ ప్రాంగణంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు.

## తుఫాన్ ప్రభావంతో భారీ వర్షాలు కురిసే అవకాశం

**ప్రజలు జాగ్రత్తగా ఉండాలి. మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడు**

ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్



శ్రీలంక సమీపంలో ఏర్పడిన అల్ప పీడనం క్రమంగా వాయు గుండం గా మారే అవకాశం ఉందని ఫలితంగా తుఫాన్ వల్ల భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికకు జారీ చేసిందని మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడు తెలిపారు. తిరుపతి, శ్రీకాళహస్తి నియోజకవర్గాతో పాటు రాయలసీమ జిల్లాల్లో సైక్లోన్ ప్రభావం కారణంగా భారీ గాలులు, వర్షాలు కురిసే అవకాశమున్నది. దయచేసి ప్రజలు అత్యంత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అవసరం లేని పక్షంలో ఇంటి బయటకు వెళ్లకుండా ఉండాలని, పాత గృహాలు, పూరి ఇళ్లలో నివసిస్తున్న వారు సమీపంలోని ప్రభుత్వం ఏర్పాటు చేసిన శరణాలయాలకు మార్చుకోవాలని విద్యుత్ తంతులు, చెట్లు, నీటితో నిండిన ప్రదేశాలకు దూరంగా ఉండాలని పిల్లలు, వృద్ధులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయ కూలీలు, పశుగ్రాసం కోసం బయటకు వెళ్లే వారు జాగ్రత్తలు పాటించాలని తెలియజేశారు...

## దిత్వా తుఫాను ప్రభావం ఉన్నందున నియోజకవర్గంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**అధికారులు ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలి**

**లోతట్టు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలి**

**గూడూరు శాసన సభ్యులు పాశిం సునీల్ కుమార్**

ప్రజాభూమి ప్రతినిధి – గూడూరు టౌన్



తిరుపతి జిల్లా గూడూరు తెలుగుదేశం పార్టీ ఆఫీస్ నందు గూడూరు శాసన సభ్యులు పాశిం సునీల్ కుమార్ మాట్లాడుతూ..దిత్వా తుఫాను ప్రభావం వచ్చే మూడు రోజులలో ఎక్కువ ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిందని దీని వలన మన ప్రాంతంలో భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున లోతట్టు ప్రాంతాలలో ఉన్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేలా అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రజలకు ఎక్కడైనా వర్షాల వలన ఇబ్బందులు కలిగిన స్థానిక నాయకులు అందుబాటులో ఉండి వారికి సహాయం అందించాలని అన్నారు. తాత్కాలిక పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి త్రాగు నీరు, ఆహారం, వైద్య సౌకర్యాలు అందుబాటులో ఉంచేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు...

## చెవిరెడ్డి.మధుసూదన్ రెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్సీ పర్వతాల చంద్రశేఖర్ రెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి రూరల్



తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిరెడ్డి. మధుసూదన్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి



తన ప్రగాఢ సానుభూతి తెలియజేసిన ఎమ్మెల్సీ పర్వత చంద్రశేఖర్ రెడ్డి వారి తో పాటు శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి ఉన్నారు. ఈ కార్యక్రమంలో సుబ్బారెడ్డి, ఢిల్లీ బాబు, బుల్లెట్ జయశ్యామ్ రాయల్, శేఖర్ రెడ్డి తదితరులు ఉన్నారు...

# రిక్రూట్‌మెంట్ టెస్ట్ 2025 నిర్వహణకు ఏర్పాట్లు

**కంబైన్డ్ రిక్రూట్‌మెంట్ టెస్ట్, 2025 పరీక్షలు, ఉ. 09:30 గంటల నుంచి ఉ. 11:30 గంటల వరకు పరీక్షలు**

**– జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులు**

ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్:




నవంబర్ 30న జరగనున్న యూపిఎస్ సి – ఈపిఎఫ్ఓ లో ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫీసర్/అకౌంట్స్ ఆఫీసర్ మరియు అసిస్టెంట్ ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్ పోస్టులకు కంబైన్డ్ రిక్రూట్‌మెంట్ టెస్ట్, 2025 పరీక్షల నిర్వహణ కు పగడ్బందీగా ఏర్పాట్లు చేయడమైనదని జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులు తెలియజేసారు. జిల్లాలో మొత్తము 6 పరీక్ష కేంద్రాలలో 2727 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని తెలిపారు. యూపిఎస్ సి – ఈపిఎఫ్ఓ లో ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫీసర్/అకౌంట్స్ ఆఫీసర్ మరియు అసిస్టెంట్ ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్ పోస్టులకు కంబైన్డ్ రిక్రూట్‌మెంట్ టెస్ట్, 2025 పరీక్షల నిర్వహణకు సంబంధించిన అసిస్టెంట్ కో–ఆర్డినేటింగ్ ఆఫీసర్లు, లైసన్ అధికారులు మరియు సంబందిత ఆదికారులతో శనివారం మధ్యాహ్నము కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు సమీక్ష సమావేసము నిర్వహించారు. యూపిఎస్ సి – ఈపిఎఫ్ఓ లో ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫీసర్/అకౌంట్స్ ఆఫీసర్, అసిస్టెంట్ ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్ పోస్టులకు కంబైన్డ్ రిక్రూట్‌మెంట్ టెస్ట్, 2025 పరీక్షలు, ఉ. 09:30 గంటల నుంచి ఉ. 11:30 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని తెలిపారు. ప్రతి ఒక్క అభ్యర్ధి తప్పని సరిగా గుర్తింపు కార్డు తెచ్చుకోవాలని లేనిచో పరీక్ష కేంద్రానికి అనుమతించబోమని సూచించారు. పరీక్షా కేంద్రాలలోకి మొబైల్ ఫోన్, ఎలక్ట్రానిక్ పరికరాలు, ఎలక్ట్రానిక్ వాచ్ లు, వైర్లెస్ హెడ్ సెట్స్, తదితర ఎలక్ట్రానిక్ వస్తువులు అనుమతి ఉండదని, పరీక్షా కేంద్రాల వద్ద పోలిస్ బందోబస్తు ఏర్పాటు, ఆర్టిసి బస్సు సౌకర్యం, విద్యుత్ అంతరాయం లేకుండా సంబందిత శాఖల అధికారులు చూడాలని, త్రాగు నీరు, టాయిలెట్స్ సక్రమంగా ఉండాలని, అభ్యర్థుల సౌకర్యార్థం సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునే విధంగా ఆర్టిసి వారు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. పరీక్షా కేంద్రముల వివరాలు ఎస్ జి ఎస్ ఆర్ట్స్ కాలేజ్, (వింగ్–‘ ఏ'), లక్ష్మీపురం సర్కిల్ దగ్గర, తిరుచానూరు రోడ్, తిరుపతి, ఎస్ జి ఎస్ ఆర్ట్స్ కాలేజ్, (వింగ్–‘ బి '), లక్ష్మీపురం సర్కిల్ దగ్గర, తిరుచానూరు రోడ్, తిరుపతి. శ్రీ పద్మావతి మహిళా జూనియర్ కళాశాల, (వింగ్–‘ ఏ'), శ్రీ పద్మావతి గెస్ట్ హౌస్ దగ్గర, ఎస్ పి డబ్లు డిగ్రీ కళాశాల పక్కన, తిరుపతి. శ్రీ పద్మావతి మహిళా జూనియర్ కళాశాల, (వింగ్–‘ బి '), శ్రీ పద్మావతి గెస్ట్ హౌస్ దగ్గర, ఎస్ పి డబ్లు డిగ్రీ కళాశాల పక్కన, తిరుపతి. శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ %ఽ% పి.జి. కళాశాల, (వింగ్–‘ ఏ'), ఎస్ వి కి ఎదురుగా విశ్వవిద్యాలయం, శ్రీ పద్మావతి గెస్ట్ హౌస్ దగ్గర, తిరుపతి. శ్రీ పద్మావతి బాలికల ఉన్నత పాఠశాల, టిటిడి, వెస్ట్ చర్చి రోడ్డు, బాలాజీ కాలనీ, తిరుపతి. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులు, యూపిఎస్ సి, న్యూఢిల్లీ నుండి శ్రీ ఎన్.డి. వర్మ, డైరెక్టర్, శ్రీ అర్జున్ కుమార్ మీనా, అడిషనల్ కమిషనీర్, సంబందిత అధికారులు పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు అధికారులు సమన్వయంతో పనిచేయాలి

- జాతీయ రహదారుల కూడలిలో ధాబాలు, రెస్టారెంట్లలో అన్ని చోట్ల సి సి కెమెరాలు, పటిష్టమైన సెక్యూరిటీ ఏర్పాటు చేయాలి
- గంజాయి, మత్తుపదార్థాల వాడకం వలన కలిగే అనర్థాల పై పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు అవగాహన కల్పించాలి - మద్యం సేవించి వాహనం నడిపితే కఠిన చర్యలుజిల్లా కలెక్టర్ డా. ఎస్.వెంకటేశ్వర్ ,
- డ్రగ్స్ వినియోగం పై సమాచారం అందించుటకు టోల్ ఫ్రీ నెంబర్ 1972
- వాహనాదారులు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి- ఎస్ పి ఎల్ సుబ్బరాయుడు

ప్రజాభూమి ప్రతినిధి –తిరుపతి కలెక్టరేట్:




జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్.వెంకటేశ్వర్ పేర్కొన్నారు. శనివారం స్థానిక కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాస్థాయి రోడ్ సేఫ్టీ కమిటీ సమీక్షా సమావేశాన్ని జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పి ఎల్.సుబ్బరాయుడు, మున్సిపల్ కమిషనర్ మరియు జిల్లా ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ ఎన్. మౌర్య, ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘు వాన్సీ, అడిషనల్ ఎస్పీ రవిమనోహరాచారి, తిరుపతి, చెన్నై, నెల్లూరు నేషనల్ హైవే పిడి లు వెంకటేశ్వర్లు, రవీంద్ర రావు, కొండయ్య చౌదరిలు, జిల్లా రవాణాశాఖ కమిషనర్ మురలీమోహన్, ఆర్ అండ్ బి ఎస్ఇ రాజా నాయక్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రమాదాలలో మరణాల సంఖ్య తగ్గించలన్నారు. అలాగే మద్యం సేవించి వాహనాలను నడిపే వారి మీద కేసు నమోదు చేసి జైలు శిక్ష పడేట్టుచెయ్యాలన్నారు. ప్రమాదములు తరచుగా జరిగే ప్రదేశాలను ఒక కమిటీ ద్వారా గుర్తించి తగు చర్యలు తీసుకోవలని సూచించారు. గత సమావేశంలో సూచించిన విషయాలపై కార్యాచరణ గురించి చర్చించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని, మద్యం సేవించి వాహనాన్ని నడిపే వారి పై పోలీస్ మరియు రవాణా శాఖ సమన్వయముతో స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని సూచించారు. అలాగే హెల్మెట్ లేకుండా డ్రైవింగ్ చేస్తే మోటార్ సైకిల్ వారికి చట్టాల గురించి విద్యార్థులకు తెలియ చేయాలి. స్కూల్ పిల్లల తల్లిదండ్రుల చేత సమావేశం నిర్వహించి రోడ్డు భద్రత పై తగు జాగ్రత్తలు తీసుకునేలా స్కూల్ యజమాన్యంకు తెలియజేయాలన్నారు. గంజాయి మరియు మత్తుపదార్థాల వాడకం వలన ఎదుర్కోవలసిన చట్టపరమైన శిక్షలు, మానసిక శారీరక ఇబ్బందుల పై కళాశాలలు, డిగ్రీ కళాశాలలు, విశ్వ విద్యాలయాల విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. సంబంధిత శాఖలు అందరు సమిష్టిగా కృషి చేసి రహదారి ప్రమాదలు తగ్గించాలన్నారు. హెల్మెట్ పై వాహనదారులకు అవగాహన కోసం ప్రత్యేక డ్రైవ్‌ను నిర్వహించాలని, జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలలో ప్రధాన కూడలిలో అవగాహన ఫ్లెక్సీలను ప్రదర్శించాలన్నారు. జిల్లా ఎస్పి మాట్లాడుతూ జిల్లాలో ప్రధానంగా 42 బ్లాక్ స్పాట్లు గుర్తించడం జరిగిందని, బ్లాక్ స్పాట్ ల వద్ద ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఇంజినీరింగ్, ఎడ్యుకేషన్, ఎన్ఫోర్స్మెంట్, నేషనల్ హైవే, ఎమర్జెన్సీ డిపార్ట్మెంట్ల సమన్వయంతో ప్రమాదాల అరికట్టుటకు అవకాశం ఉందన్నారు. హైవే మొబైల్ వాహనాల ద్వారా ఎప్పటికప్పుడు తరచూ ప్రమాదాలు సంభవించే ప్రదేశాలను గుర్తించాలన్నారు. జాతీయ రహదారుల కూడలిలో మరియు ధాబాలు మరియు రెస్టారెంట్లలో అన్ని చోట్ల %జజ% కెమెరాలు ఉండే విధంగా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. తిరుపతి– మదనపల్లి, రేణిగుంట %–% నాయుడు పేట హైవేలలో డంబుల్ స్టిక్స్, సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. జాతీయ రహదారిపై స్పీడ్ లిమిట్ ఇండికేటర్లు ఏర్పాటు చేయాలని నేషనల్ హై వే అధికారులకు సూచించారు. మద్యం తాగి వాహనాలు నడపరాదని, అలా చేసిన వారి వాహనాలను సీజ్ చేసి జరిమానా విధించాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించే విధంగా వాహనాదారులకు అవగాహన కార్యక్రమాలు కల్పించాలన్నారు. కూడళ్ళ వద్ద ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు సిగ్నల్ లను ఏర్పాటు చేయాలన్నారు. రోడ్డు ప్రమాదానికి గురిన వారికి అత్యవసర చికిత్స నిమిత్తం ట్రామా కేర్ సెంటర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. పిల్లలు మత్తుపదార్థాలకు బానిస కాకుండా చూసుకోవలసిన భాధ్యత తల్లిదండ్రుల పై ఉంటుందన్నారు. సమావేశానంతరం గంజాయి నివారణ, అసాంఘీక కార్యక్రలాపాలు, మహిళల పై వేదింపుల పై ఈగల్ పోస్టర్ లను కలెక్టర్, ఎస్పి, ఇంచార్జ జాయింట్ కలెక్టర్, ట్రైనీ కలెక్టర్ లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి, సూళ్లూరుపేట ఆర్ డి ఓ లు రామ్ మోహన్, కిరణ్మయి, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు, డిఎస్పి లు, నేషనల్ హైవే అధికారులు, డిఎం అండ్ హెచ్ ఓ బాలకృష్ణ నాయక్, ఎన్ హెచ్ ఏ అధికారి భరత్, డి ఎం హెచ్ ఓ బాలకృష్ణ నాయక్, మున్సిపల్ కమిషనర్లు, ఆర్టిసి ఆర్ఎం జగదీష్, పంచాయతీ రాజ్ అధికారులు, జిల్లా స్థాయి క్లయిమ్ సెటిల్మెంట్ కమిటీ మరియు రోడ్ సేఫ్టీ కమిటీ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 50 మంది పేద మహిళలకు రగ్గుల పంపిణీ

ప్రజాభూమి ప్రతినిధి – కోట



తిరుపతి జిల్లా కోట మండల కేంద్రంగా నడపబడుతున్న శ్రీషిరిడీ సాయి అక్షయ సేవా సమితి ఆధ్వర్యంలో ప్రవాస భారతీయులు అల్లం.సాయిరాం నరేష్, సాయి వాణి, వేదాంష్, శ్రేయాన్ష్ ల ఆర్థిక సౌజన్యంతో వాకాడు మండలం బాలిరెడ్డిపాళెం గ్రామంలోని శ్రీపట్టాభి రామాలయంలో 50 మంది నిరుపేద మహిళలకు 20వేల రూపాయలు విలువ చేసే రగ్గులను ఆలయ ధర్మకర్త, మాజీ సొసైటీ చైర్మన్ కొడవలూరు దామోదర్ రెడ్డి, శ్రీషిరిడీ సాయి అక్షయ సేవా సమితి చైర్మన్ అల్లం రమణయ్య చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దామోదరరెడ్డి మాట్లాడుతూ.. ప్రవాస భారతీయులైన సాయిరాం నరేష్, సాయివాణిల



వివాహ వార్షికోత్సవ వేడుకలను చిన్న కుగ్రామంలోని పేద మహిళలకు చలికి ఎంతగానో ఉపయోగపడే రగ్గులను పంపిణీ చేయడం వారి దాతృత్వానికి నిదర్శనం అన్నారు. వారి దంపతులకు శుభాశీస్సులను, అభినందనలు తెలియజేశారు. విశ్రాంత ఉపాధ్యాయులు ఆవుల సుబ్బయ్య మాట్లాడుతూ.. జన్మించిన ప్రతి ఒక్కరు జన్మను సార్ధకం చేసుకోలేరని విదేశాలలో ఉంటున్నప్పటికీ స్వదేశం పై మమకారంతో పేదల పట్ల ఆర్తితో ఇటువంటి సత్కార్యం చేయడం ద్వారా జన్మను సార్ధకం చేసుకోవడం చాలా సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు దీవి అనంతబాబు, శ్రీషిరిడీ సాయి అక్షయ సేవా సమితి సభ్యులు పన్నగ.సాయి, వెంపలూరు.బాబురావు తదితరులు పాల్గొన్నారు...

ప్రజాభూమి

తిరుపతి, చిత్తూరు 11

ఆదివారం 30 నవంబర్ 2025

# ద్విత్వా తుఫాను ప్రభావం - రైతులకు తగు సూచనలు

## - డాక్టర్ ఎం.గోవిందరాజ భాస్కర్

ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్



ద్విత్వా తుఫాను సాధారణ తుఫాన్ల మాదిరిగా సముద్రం నుండి కాకుండా భూభాగం వైపు నుండి వస్తుండటం ప్రత్యేకత. ఇది ఇప్పటికే శ్రీలంకలో భారీ విధ్వంసం సృష్టించి ప్రస్తుతం చెన్నై ప్రాంతాన్ని తాకి అక్కడ భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో జిల్లా యంత్రాంగం అప్రమత్తమై అన్ని విభాగాలకు సూచనలు జారీ చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో పశుసంవర్ధక విభాగం శ్రీకాళహస్తి అసిస్టెంట్ డైరెక్టర్ పశుపోషకులకు క్రింది సూచనలు జారీ చేశారు. పశువులను లోతట్టు ప్రాంతాలలో నదీ పరీవాహక ప్రాంతాల్లో కాలువల ఒడ్డు ప్రాంతాల్లో మేపడానికి తీసుకెళ్లవద్దని కోరారు. గేదెలను, ఎద్దులను, ఆవులను ఇలాంటి ప్రమాదకర ప్రాంతాల్లో కట్టివేయకూడదని మరియు గొర్రెలు, మేకలను మేపుకు పంపకండని విజ్ఞప్తి చేశారు. పశువులను తక్కువ ఎత్తు ప్రాంతాల నుండి సురక్షితమైన ఎత్తైన ప్రదేశాలకు తరలించాలని కోరారు. తుఫాను కారణంగా ఏవైనా అనుకోని ఘటనలు చోటుచేసుకున్నా పశుసంవర్ధక శాఖ సిబ్బంది ప్రతి సచివాలయంలో 24 గంటలూ విధుల్లో ఉంటూ పాడి రైతులకు సేవలు అందిస్తారని మరియు తుఫాను ప్రభావం పూర్తిగా తగ్గే వరకు సిబ్బంది అందుబాటులో ఉంటారు అని తెలిపారు. పశువుల ప్రాణఘాతక పరిస్థితులను నివారించేందుకు పాడిరైతులు పై సూచనలను తప్పనిసరిగా పాటించాలని పశుసంవర్ధక శాఖ విజ్ఞప్తి చేశారు...

# దళితులంటే చిన్నచూపా?

- అధికారులు అధికార పార్టీ నేతల్లా వ్యవహరించడమా?
- కౌన్సిలర్‌కే ఈ పరిస్థితి ఉంటే.. సాధారణ ప్రజల పరిస్థితి ఏంటి
- మున్సిపల్ అధికారులపై ఆగ్రహం ప్రదర్శించిన కౌన్సిలర్లు
- మాకు అందిన ఆదేశాల మేరకే వ్యవహరిస్తున్నాం : మున్సిపల్ కమిషనర్

ప్రజాభూమి ప్రతినిధి – నగరి

పచ్చపార్టీ నేతలు ఫిర్యాదులు అందించడంపై అధికార పార్టీ ఒత్తిడి తెస్తే అధికారులు తోలు బొమ్మల్లా ఆడటం మంచి పద్ధతి కాదని మున్సిపల్ కౌన్సిలర్ హోదాలో ఉన్న దళిత మహిళను వేధింపులకు గురిచేయడం అధికారులు అధికార పార్టీ నేతల్లా వ్యవహరిస్తున్నారనడానికి అద్దం పడుతోందని మున్సిపల్ కౌన్సిలర్లు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం ఉదయం మున్సిపల్ చైర్మన్ పీజీ నీలమేఘం అధ్యక్షతన మున్సిపల్ సమావేశం నిర్వహించారు. అజెండాలోని అంశాల వివరణ అనంతరం కౌన్సిలర్లు మూకుమ్మడిగా అధికారులపై విరుచుకుపడ్డారు. 17వ వార్డు కరకంతాపురం వద్ద రోడ్డుకు ఆనుకొని ఆక్రమించుకున్నారంటూ మున్సిపల్ అధికారులు వాటిని కూల్చేందుకు వెళ్లి కౌన్సిలర్ చినపాపను, ఆమె కుటుంబ సభ్యులను ఎందుకు వేధింపులకు గురిచేసారో జవాబు చెప్పాలన్నారు. మున్సిపల్ సరిహద్దు సత్రవాడ నుంచి నగరి వరకు ఉన్న ఆక్రమణలను ఇలాగే తొలగించేందుకు అధికారులు సిద్ధమా అని





నిలదీశారు. దళిత మహిళకు చెందిన ఆస్థి అంటే ధైర్యంగా కూల్చేందుకు వెళ్లిపోతారా? కౌన్సిలర్‌కే ఈ పరిస్థితి అంటే సాధారణ ప్రజల పరిస్థితి ఏంటన్నారు. వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీలో ఉన్నందుకు అధికార పార్టీ చేపట్టే కక్షసాధింపు చర్యలకు మీరు వత్తాసు పలుకుతున్నారా అంటూ అధికారులను నిలదీశారు. దీనిపై కమిషనర్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ తహసీల్దార్, సర్వేయర్ పరిశీలించి తేల్చిన మేరకే మేము వ్యవహరించామన్నారు. అయితే పసుపులేట్ నగర్‌లో వీధికి అడ్డంగా ఆక్రమణలు జరుగుతుంటే చేసిన ఫిర్యాదులపై ఎందుకు చర్యలు చేపట్టలేదని దళితులకు ఒక న్యాయం? ఇతరులకు ఒక న్యాయం చేస్తున్నారా అంటూ కౌన్సిలర్ గోపాల్‌రెడ్డి ప్రశ్నించారు. అధికారులు వ్యవహరించిన తీరు తనను ఎంతో బాధించిందని ఎందుకు అధికారులు అలాచేశారో నాకు జవాబు చెప్పాలంటూ సమావేశంలో నేలపై కూర్చుని కౌన్సిలర్ చినపాప నిరసన వ్యక్తం చేశారు. దీంతో చైర్మన్, కౌన్సిలర్లు ఆమెకు నచ్చజెప్పారు. అధికార పార్టీ నేతల ఆజ్ఞలకు ఆగమేఘాలపై వెళ్లే అధికారులు కలుషిత రంగునీటి సమస్యను పరిష్కరించాలని గొంతుచించుకుంటున్నా ఎందుకు స్పందించరు అంటూ మున్సిపల్ కౌన్సిలర్లు బీడీ భాస్కర్, బిలాల్, ఇంద్రయ్య ప్రశ్నించారు. దీనిపై కమిషనర్ మాట్లాడుతూ డైయింగ్ యూనిట్ల విషయంలో తాము చేసేది ఏమీ లేదని పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారు అనుమతి ఇస్తే తాము ఏంచెయ్యాలన్నారు. అంటే మున్సిపల్ డ్రైనేజీ వ్యవస్థ కూడా పీసీబీ పరిధిలోనే ఉంటుందా? అందులో రసాయన నీరు వస్తే అడ్డుకునే హక్కు మున్సిపల్ అధికారులకు లేదా అంటూ కౌన్సిలర్లు ఎదురు ప్రశ్నలు వేయగా ఎక్కడ వస్తుందో సభ్యులు తెలిపితే అందరం కలిసి వెళ్లి పరిశీలిద్దాం అంటూ కమిషనర్ జవాబిచ్చారు. మున్సిపల్ కౌన్సిలర్లపైనే చర్యలు చేపట్టే విషయంలో చైర్మన్‌గా అధికారులకు విన్నవించుకున్నా ఏ మాత్రం లెక్కచేయలేదని మున్సిపల్ పాలక వర్గానికి ఏ విలువా లేదా? అంటూ మున్సిపల్ చైర్మన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశంలో వైస్ చైర్మన్లు బాలన్, వెంకటరత్నం రెడ్డి, మున్సిపల్ డీఈ రవీంద్ర, హౌసింగ్ డీఈ భాస్కర్, డిప్యూటీ తహసీల్దార్ మేఘవర్ణం, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ శంకరమ్మ, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# క్రీడలతోనే మానసిక ఉల్లాసం...

## - దివ్యాంగ పిల్లల్లో దాగున్న ప్రతిభకు వేదికగా జిల్లాస్థాయి పారా ఒలింపిక్స్

ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్ :



దివ్యాంగత అడ్డుకాదని, అవకాశాలు ఇస్తే వారు సాధించే విజయాలు అపారం అని ఆర్పీబీఎస్ జడ్.పి.హెచ్.ఎస్ బాయ్స్ క్రీడా ప్రాంగణంలో శుక్రవారం మరోసారి అద్భుతంగా రుజువైంది. జిల్లాస్థాయి పారా ఒలింపిక్స్ క్రీడా పోటీలు సందర్భంగా దివ్యాంగ బాలబాలికలు చూపిన ఉత్సాహం, పట్టుదల, క్రీడా స్ఫూర్తి లో ఉన్న వారందరినీ ఆకట్టుకుంది. క్రీడలు శారీరక దృఢతతో పాటు మానసిక ఉల్లాసాన్నీ అందిస్తాయని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు క్రీడలు ఒక కొత్త ప్రపంచాన్ని పరిచయం చేస్తాయని, తల్లిదండ్రులు వారిని మరింత ప్రోత్సహించాలని సూచించారు. జిల్లా సమగ్ర శిక్ష అదనపు ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ గౌరీ శంకర్ రావు ఆధ్వర్యంలో, సమ్మిళిత విద్య సమన్వయకర్త డి. చంద్రశేఖర్ రెడ్డి నిర్వహణలో 13 నుండి 20 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన దివ్యాంగ పిల్లలకు పోటీలు నిర్వహించారు. 34 మండలాల నుండి వచ్చిన సుమారు 200 మంది దివ్యాంగ విద్యార్థులు తమలోని ప్రతిభను వెలిబుచ్చేందుకు ఉత్సాహంగా పోటీల్లో పాల్గొన్నారు.



**పరుగుల నుంచి లాంగ్ జంప్ వరకు ....ప్రతిభా పోటీ...:** పరుగుపందెం, షాట్‌పుట్, జావెలిన్ త్రో, లాంగ్ జంప్, హై జంప్ తదితర విభిన్న క్రీడల్లో బాలబాలికలు పరస్పరం పోటీ పడ్డారు. పరుగుల ట్రాక్‌పై చిన్నారి కాళ్లు తాకిన ప్రతిసారీ ప్రేక్షకుల అభినందనలు వెల్లువెత్తాయి. లాంగ్‌జంప్ మైదానంలో పిల్లలు చూపిన ధైర్యం అందరినీ ఆశ్చర్యపరిచింది. విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలకు గాను ప్రత్యేక మెడల్స్, సర్టిఫికెట్లు అందజేయడం జరిగింది.

**రాష్ట్రస్థాయికి ప్రత్యేక శిక్షణ ప్రతిభావంతులపై ప్రత్యేక దృష్టి... :** జిల్లాస్థాయిలో రాణించిన విద్యార్థులను రాష్ట్రస్థాయి పారా ఒలింపిక్స్‌కు పంపేందుకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్టు సమ్మిళిత విద్య సమన్వయకర్త చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. దివ్యాంగ పిల్లలు ఏ రంగంలోనైనా రాణించగల సామర్థ్యం ఉన్నదని, ఈ పోటీలు వారికి వేదికగా నిలుస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా పారా ఒలింపిక్స్ సభ్యులు, పుత్తూరు డివైఈవో మహేశ్వరరావు, జిల్లా సెక్టోరియల్ అధికారులు సురేష్, సారధి, చంద్రశేఖర్ నాయుడు, మండల విద్యాశాఖ అధికారులు భువనేశ్వరి, బాలయ్య, రాష్ట్ర వ్యాయామ ఉపాధ్యాయులు, సహిత విద్య ఉపాధ్యాయులు, ఐ డి ఎస్ ఎస్ టీచర్స్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## దిత్వా తుఫాన్ నేపథ్యంలో మండల ప్రజలు, అధికారుల అప్రమత్తంగా ఉండాలి-తాహసిల్దార్ మధుసూదన్ రావు

ప్రజా భూమి ప్రతినిధి,రామచంద్రపురం



నవంబర్ 30, డిసెంబర్ 1వ తేదీలలో రామచంద్రాపురం మండలంలో భారీ నుండి అతిభారీ వర్షాలు, గాలులు తలెత్తే అవకాశాలు ఉన్న నేపథ్యంలో మండలంలో ప్రజలు తప్పనిసరిగా అప్రమత్తంగా ఉండాలని మండల తాహసిల్దార్ మధుసూదన్ రావు పేర్కొన్నారు. తుపాన్ కారణంగా ప్రాణ, ఆస్తి నష్టం సంభవించకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తీర ప్రాంతాలు, లోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజలు అవసరమైతే సురక్షిత ప్రాంతాలకు తరలించే ఏర్పాట్లు సిద్ధంగా ఉంచాలని సంబంధిత శాఖలకు ఆదేశాలు జారీ చేశారు. అవసరమైతే తాత్కాలిక పునరావాస శిబిరాలు ఏర్పాటు చేసి తాగునీరు, ఆహారం, వైద్య సౌకర్యాలు అందుబాటులో ఉంచాలని సూచించారు. గ్రామాల్లో పోలీసులు, రెవెన్యూ, కలిసి విస్తృత ప్రచారం చేపట్టాలని ఆదేశించారు. అలాగే, జలపాతాలు, వాగులు, కాలువలు, ప్రమాదకర పర్యాటక ప్రదేశాలు రాయల చెరువు కట్ట పరిసర ప్రాంతాలు అప్రమత్తంగా ఉండాలన్నారు. విద్యుత్ శాఖ అవసరమైన స్థంభాలు, ట్రాన్స్ఫార్మర్లు, వైర్లు, ముందుగానే సిద్ధంగా ఉంచాలని, విద్యుత్ అంతరాయం ఏర్పడితే వెంటనే పునరుద్ధరణ పనులు చేపట్టేందుకు ప్రత్యేక బృందాలు పనిచేయాలని సూచించారు. వ్యవసాయ, పశుసంవర్ధక, పంచాయతీ రాజ్, పోలీసులు, శాఖలతో పాటు అన్ని లైన్ డిపార్ట్మెంట్లు 24/7 అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. తుపాన్ సమయంలో వైద్య శాఖ అత్యవసర వైద్య సిబ్బంది. అంబులెన్సు పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉంచాలని, పశువుల కోసం కూడా తగిన వైద్య సాయం అందుబాటులో ఉండాలని అన్నారు. లోతట్టు ప్రాంతాల్లో వరద పరిస్థితులు తలెత్తే అవకాశాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖలకు సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు మండల కంట్రోల్ రూమ్ కి సమాచారం ఇవ్వాలని కోరారు. దక్షిణ కోస్తా తీరం వెంబడి గంటకి 50 నుంచి 70 కిలోమీటర్ల వేగంతో బలమైనవీదురు గాలులు వీస్తాయని తెలిపారు.

## థీమ్-5 క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్ పై ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం

ప్రజాభూమి ప్రతినిధి, వాకాడు



తిరుపతి జిల్లా వాకాడు మండల ప్రజా పరిషత్ కార్యాల యంలో ఏ.వో శ్రీనివాసులు అధ్యక్షతన స్థానిక సుస్థిరా భివృద్ధి లక్ష్యాలు, థీమ్ 5 క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్ పై ఒక్కరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో వి.వో.ఏలకి శిక్షణ అందించడం జరిగిం ది. మండల పరిషత్ కార్యాలయం ఏ.వో సి.శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ శ్రద్ధగా ఈ ట్రైనింగ్ కార్యక్రమాన్ని వినాలని తద్వారా సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను ఏ విధంగా చేరుకోవాలో ప్రణాళిక వేసుకొని క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్ గా గ్రామాన్ని తీర్చిదిద్దాలని తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల తాసిల్దార్ శ్రీ సయ్యద్ ఇక్బాల్ మాట్లాడుతూ హాజరైన వి.వో.ఏ లకి సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. శిక్షణ కార్యక్రమానికి ట్రైనర్ గా పంచాయతీ కార్యదర్శి శ్రీ హుస్సేన్ భాషా వ్యవహరించారు. అనంతరం హాజరైన ప్రతి ఒక్కరికి భోజన సదుపాయాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయం ఏ.వో సి.శ్రీనివాసులు, మండల తాసిల్దార్ సయ్యద్ ఇక్బాల్, పంచాయతీ కార్యదర్శి హుస్సేన్ భాష,ఏ.పీ.ఎం పోలమ్మ మరియు వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు క్రికెట్ కోచింగ్ క్యాంప్

ప్రజాభూమి ప్రతినిధి – నగరి



స్కూల్ గేమ్ ఫెడరేషన్ వారు నిర్వహించే 69వ అండర్ 14 క్రికెట్ పోటీలకు సంబందిత బాలుర కోచింగ్ క్యాంప్‌ను మండలంలోని నాగరాజకుప్పంలో ప్రారంభించారు. ఎస్ఏ పీఈ గోపి విద్యార్థులకు క్రికెట్ ఆటలో శిక్షణ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోచింగ్ క్యాంప్‌లో తర్ఫీదు పొందే విద్యార్థులకు గుంటూరు జిల్లా పేరిచర్లలో నిర్వహించే జిల్లా స్థాయి క్రికెట్ పోటీల్లో పాల్గొంటారన్నారు. ఈ శిక్షణా శిబిరంలో జిల్లా ఎస్‌జీఎఫ్ మాజీ కార్యదర్శి పి.సురేష్‌బాబు, తిరుపతి జిల్లా కార్యదర్శి కిషోర్, డివిజనల్ కోఆర్డినేటర్ లోకనాధం, కేవీకే కోచ్ బాబు, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## దశ సహస్ర సుహాసిని పూజ మహోత్సవానికి తుడా చైర్మన్ కు ఆహ్వానం

ప్రజా భూమి ప్రతినిధి, రామచంద్రపురం



దశ సహస్ర సువాసిని పూజ మహోత్సవ కార్యక్రమానికి తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డినీ ఆహ్వానించిన శ్రీ శక్తి పీఠం నిర్వాహకులు.రామచంద్రపురం మండలం రాయల చెరువు కట్ట దగ్గర వెలిసి ఉన్నశ్రీ శక్తి పీఠం శ్రీ రమ్యానంద భారతి స్వామి వారి అధ్వర్యంలో భారతదేశంలోనేమొట్టమొదటసారిగా జనవరి 06వ తేదీ 2026 10 వేల మందితో సువాసినల ప్రత్యక్ష పూజ మహోత్సవం తిరుపతి మహా క్షేత్రంలో ఏర్పాటు చేయడం



జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొనవలసినది గా తుడా చైర్మన్ తితిదే ఎక్స్ అఫిషియో మెంబర్ డాలర్స్ దివాకర్ రెడ్డి ని శ్రీ శక్తి పీఠం ప్రతినిధులు,అర్చకులతో కలిసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ సెక్రటరీ శ్రీకాంత్, రామచంద్రపురం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తిరుమలరెడ్డి సతీమణి, రాయలచెరువు మాజీ సర్పంచ్ మాధవి, శ్రీ శక్తి పీఠం ప్రధాన అర్చకులు పాల్గొన్నారు.



## శ్రీ శనీశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు

ప్రజా భూమి ప్రతినిధి, రామచంద్రపురం



రామచంద్రపురం మండలం రాయల చెరువు పంచాయతీ చాయాపురంలో వెలిసి ఉన్న శ్రీ ఛాయామార్తాండ శ్రీ శనీశ్వరాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. శనివారం సందర్భంగా ఆలయ అర్చకులు స్వామివారిని ప్రాతః కాలంలో సుప్రభాతం సేవతో మేల్కొల్పారు. అనంతరం ఉదయం ఏడు గంటలకు స్వామివారికి అత్యంత ప్రీతికరమైన తైలాభిషేకం చేశారు. తదుపరి పాలు పెరుగు నెయ్యి పంచామృతం సుగంధ ద్రవ్యాలతో ప్రత్యేక అభిషేకం చేశారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఆలయ ధర్మాధికారి ఉంగరాల సుబ్రహ్మణ్యం శర్మ శాస్త్రం ప్రకారం శని నివారణ, శాంతి హోమం, గణపతి హోమం, నివారణ చేయించారు. ఆలయ ప్రాంగణంలో వెలసి ఉన్న అభయ హస్త ఆంజనేయస్వామికి తమలపాకలతో ప్రత్యేక పూజలు చేసి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. భక్తులచే గోపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శని ప్రభావం కలిగి ఉన్న భక్తులు అష్టమ శని, అర్ధాష్టమ శని, ఏనాటి శని, శాంతి హోమం, నవగ్రహ దోష నివారణ హోమం, గణపతి హోమం, చండీ హోమం వారి వారి గ్రహ స్థితులను అనుసరించి ప్రతి శనివారం ప్రత్యేక పూజలు చేస్తామని తెలిపారు. అనంతరం వచ్చిన భక్తులకు స్వామివారి దర్శన భాగ్యం కల్పించి తీర్థప్రసాదాలు అందజేశారు. అన్నదాన వితరణ చేశారు.

## ఉపాధ్యాయులకు ఆటల పోటీలు

ప్రజాభూమి ప్రతినిధి – నగరి



రాష్ట్ర ప్రాజెక్టు అధికారి సమగ్ర శిక్ష వారి ఆదేశాల మేరకు ఉపాధ్యాయులకు శనివారం ఆటల పోటీలు నిర్వహించారు. పురుష ఉపాధ్యాయు లకు క్రికెట్ మహిళా ఉపా ధ్యాయులకు త్రోబాల్ ఆటను నిర్వహించారు. క్రికెట్ పోటీలను ఎంఈవో శ్రీదేవి, త్రోబాల్ పోటీలను ఎంఈవో నమశ్శివాయం ప్రారంభించారు. పాఠశాలలకు పరిమితమయ్యే ఉపాధ్యాయులు ఆటల పోటీల కారణంగా సరదాగా మైదానంలో చిందులు వేశారు. ఈ పోటీల్లో మండల స్థాయిలోని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పాఠశాల, కళాశాలల్లో బస్సుల నిర్వహణపై ప్రత్యేక డ్రైవ్

ప్రజాభూమి ప్రతినిధి – నగరి



కళాశాల, పాఠశాల బస్సుల నిర్వహణపై మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ వాసుదేవరెడ్డి శనివారం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. చెల్లుబాటు అయ్యే ఫిట్‌నెస్, బీమా సర్టిఫికెట్లు ఉన్న పాఠశాల, కళాశాలలు విద్యార్థుల భద్రతకు చేపట్టవలసిన చర్యలను యాజమాన్యానికి సూచించారు. ప్రతిరోజూ విద్యార్థుల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని బస్సు డ్రైవర్లకు సూచించారు. బస్సు డ్రైవర్లు తప్పకుండా లైసెన్సులు కలిగివుండాలన్నారు. రహదారి భద్రతపై విద్యార్థులకు అవగాహన ఏర్పరిచారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయ సిబ్బంది, పాఠశాల యాజమాన్యం, డ్రైవర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# దిత్వా తుఫాన్ హెచ్చరిక పై అప్రమత్తంగా ఉండండి

## వాకాడు తాసిల్దార్ సయ్యద్ ఇక్బాల్ ప్రకటన

ప్రజాభూమి ప్రతినిధి – వాకాడు



తిరుపతి జిల్లాలో తుఫాన్ ప్రభావం ఉన్నందున వాకాడు మండలంలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాకాడు తాసిల్దార్ సయ్యద్ ఇక్బాల్ తెలిపారు. నది, చెరువుల పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తాసిల్దార్ సూచించారు. వాకాడు మండల పరిధిలోని అన్ని గ్రామాల వీఆర్వోలు, గ్రామ సహాయకులు, తుఫాన్ ప్రభావాన్ని ప్రజలకు తెలియజేయవలసిందిగా ఆదేశించారు. నేటి నుండి ఒకటవ తేదీ వరకు చేపల వేటకు వెళ్లకూడదని మత్స్యకారులకు సూచించారు. గ్రామాలలో ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని తుఫాన్ ప్రభావానికి అనుగుణంగా ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అధికారులు అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ ఎటువంటి ఆస్తి నష్టం, ప్రాణ నష్టం కలగకుండా ముందస్తుగా చర్యలు చేపట్టాలని సూచించారు. ఏది ఏమైనా..తుఫాను ప్రభావం ఉన్నందువలన వాకాడు మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి సూచించారు...

# అధికారులు లేనప్పుడు కౌన్సిల్ సమావేశాలు అవసరమా..?






## కౌన్సిల్ సమావేశము మూడు రోజులు ముందుకు ఎందుకు ఇవ్వలేకపోతున్నారు.. అధికారులను ప్రశ్నించిన కౌన్సిలర్లు ప్రస్తుతమున్న అధికారులు మాకొద్దు. ప్రభుత్వానికి సరెండర్ చేస్తాం.. మున్సిపల్ చైర్మన్ కే .లక్ష్మి

ప్రజాభూమి, ధర్మవరం

ధర్మవరం మున్సిపల్ కార్యాలయంలో అధికారులు లేకున్నప్పుడు సమావేశాలు ఎందుకు అని??, కనీసం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం యొక్క సమాచారాన్ని మూడు రోజులకు ముందుగా అధికారులు ఎందుకు ఇవ్వలేకపోతున్నారు..? ప్రస్తుతమున్న అధికారులను అందరిని ప్రభుత్వానికి సరెండర్ చేసి తీరుతాము అని మున్సిపల్ చైర్మన్ కే.లక్ష్మి, పలువురు కౌన్సిలర్లు ఆగ్రహాన్ని వ్యక్తం చేసి వారి అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు. కౌన్సిల్ సమావేశానికి కౌన్సిలర్లు రాగానే మునిసిపల్ కమిషనర్, టిపిఓ, మున్సిపల్ మేనేజర్లు సెలవులో ఉన్నారన్న సమాచారం అందుకొని అవాక్కయ్యారు. అనంతరం ఉన్న అధికారులతో సమావేశాల విషయాన్ని, అజెండా అంశాన్ని కౌన్సిలర్లు సీరియస్గా తీసుకున్నారు. మున్సిపల్ కౌన్సిలర్ గా మేము ప్రజా సమస్యలు మాట్లాడితే దానికి సమాధానం ఉండదు, పరిష్కారం ఉండదు, తాము వార్డు ప్రజలకు ఏమి చెప్పుకోవాలో అయోమయ స్థితిలో ఉండడానికి కారణం ఈ అధికారులేనని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. అనంతరం వైస్ చైర్మన్ జయరామిరెడ్డి, మాజీ వైస్ చైర్మన్లు మాసపల్లి సాయి కృష్ణ చందమూరి నారాయణరెడ్డి, కౌన్సిలర్లు కేత లోకే ష్, గజ్జల శివ తదితర కౌన్సిలర్లు పట్టణ సమస్యలపై మాట్లాడుతూ గత రెండు సమావేశాల్లో 18 లక్షలను కుక్కల ఆపరేషన్లకు ఖర్చు పెట్టగలరని, ఆ వివరాలు మాకు ఎందుకు తెలియ చెప్పా లేకపోతున్నారని ఆవేశాన్ని వ్యక్తం చేశారు. అదేవిధంగా పట్టణంలో ఎటుచూచిన ఫ్లెక్సీలు ఉన్నాయని, అది ఏ రాజకీయ పార్టీ అయినా కావచ్చు, వాటికి చలానా తో పాటు అనుమతులు కమిషనర్ ఇచ్చాడా అని నేరుగా ప్రశ్నించారు. కానీ వాటికి అధికారులు లేకపోవడంతో సమాధానం రాకపోవడంతో కౌన్సిలర్లు నిరుత్సాహానికి గురయ్యారు.

అదేవిధంగా రాజకీయ పార్టీ నాయకుల విగ్రహాల చుట్టూ ఫ్లెక్సీలు పెట్టడం సమంజసమేనా?, ఫ్లెక్సీలు పెట్టిన తర్వాత దాని గడువు పూర్తి అయిన తర్వాత ఫ్లెక్సీలను అధికారులు ఎందుకు తీయించలేకపోతున్నారో మాకు స్పష్టంగా సమాధానం ఇవ్వాలని వారు మండిపడ్డారు. నేటి కౌన్సిల్ సమావేశానికి కొన్ని గంటల ముందు సమాచారం ఇవ్వడంలో మతలబు ఏముందో తెలియజెప్పాలని తెలిపారు. ఈనెల 26వ తేదీన రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా కళాజ్యోతిలో గల డాక్టర్ అంబేద్కర్ విగ్రహాన్ని చుట్టుపక్కల ఎందుకు శుభ్రపరచలేకపోయారో తెలియని, అదేవిధంగా రాజ్యాంగ నేత అంబేద్కర్ దినోత్సవం మున్సిపల్ కమిషనర్లు ఎందుకు జరపలేదు అని అధికారులను వారు నిలదీశారు. అంతే కాకుండా వాటిలోని సచివాలయాల్లో ఏదైనా సమాచారం అడగడానికి వెళితే సచివాలయ అధికారులు కూడా మాకు తెలియదు? అని సమాధానం చెప్పడం సమంజసమేనా? అధికారుల పర్యవేక్షణ లేదా అని మండిపడ్డారు. వాటిలో ఏదైనా అభివృద్ధి కార్యక్రమాలు జరిపితే వార్డు కౌన్సిలర్లకు కనీస సమాచారం ఇవ్వకపోవడం దారుణమని తెలిపారు. కౌన్సిలర్ల సమావేశాన్ని కనీసం కౌన్సిలర్లతో పాటు మీడియా కూడా ముందస్తు సమాచారం ఇవ్వకపోవడంలో అధికారులు విఫలమయ్యారని దయబెట్టారు. జగనన్న కాలనీలను మున్సిపాలిటీలో కలపాలని గత కొన్ని నెలలుగా మున్సిపల్



కమిషనర్ కు విన్నవించినా కూడా ఆ ప్రస్తావనను కౌన్సిల్ తీర్మానంలో ఎందుకు పెట్టలేదని తిరిగి కౌన్సిలర్లు మండిపడ్డారు. అనంతరం అజెండాలోని 26 అంశాలను చైర్మన్ తో పాటు కౌన్సిలర్లు అందరూ కూడా పూర్తిగా తిరస్కరించారు. కానీ అందులో మున్సిపల్ వర్కర్స్ కు సంబంధించిన జీతాల అంశాన్ని మాత్రమే ఆమోదిస్తున్నట్లు చైర్మన్ లక్ష్మి అధికార పూర్వకంగా తెలిపారు . మొత్తం మీద కౌన్సిల్ సమావేశం రసాభాసగా ముగిసింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, సంబంధిత మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# చిగిచెర్లలో ఘనంగా రాష్ట్రస్థాయి జూడో పోటీలు ప్రారంభం

## జూడో పోటీలకు హాజరైన క్రీడాకారులకు టీ షర్టులు అందించిన పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్

ప్రజాభూమి, ధర్మవరం

ధర్మవరం మండలం చిగిచెర్ల ప్రభుత్వ జెడ్పీ హై స్కూల్ నందు 69వ ఆంధ్రప్రదేశ్ ఎస్ జీ ఎఫ్ ఇంటర్ డిస్ట్రిక్ట్ జూడో ఛాంపియన్‌షిప్ (2025-26) నిర్వహిస్తున్నట్లు ధర్మవరం నియోజకవర్గం క్లస్టర్ ఇంచార్జ్ మహేష్ చౌదరి పేర్కొన్నారు. ఇక్కడ జరుగుతున్న అండర్-14 మరియు అండర్-19 విభాగాలకు చెందిన బాల, బాలికలకు పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ నుంచి క్రీడాకారులకు 600 టి షర్టులను ఉచితంగా అందజేసారు.ఈ సందర్భంగా పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ ప్రతినిధులు మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులను పరిటాల కుటుంబం ప్రోత్సహించడంలో ముందుంటుందన్నారు. క్రీడలతోనే విద్యార్థుల భవిష్యత్తు మెరుగుపడుతుందని వారికి చేయూతగా తమవంతుగా సహాయ సహకారాలు అందించేందుకు పరిటాల కుటుంబం ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని తెలిపారు. ముఖ్యంగా పరిటాల శ్రీరామ్ గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించడంలో ముందుంటారన్నారు.

# ఆల్ ఇండియా ఫుట్‌బాల్ టోర్నమెంట్ లో పాల్గొన్న: జిల్లా కలెక్టర్



ప్రజాభూమి, అనంతపురం ప్రతినిధి

ఆల్ ఇండియా ఫుట్‌బాల్ టోర్నమెంట్ లో శనివారం జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పాల్గొన్నారు. నగరంలోని ఆర్డీటీ స్టేడియంలో నిర్వహించిన డాక్టర్ తాలిమెరాన్ ఏ ఓ జూనియర్ బాలికల జాతీయ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్ 25-26లో భాగంగా శనివారం కేరళ - గోవా మధ్య జరిగిన ఫుట్‌బాల్ మ్యాచ్ లో పాల్గొని క్రీడాకారులను పరిచయం చేసుకొని, వారితో జిల్లా కలెక్టర్ గ్రూప్ ఫోటో దిగారు. ఈ సందర్భంగా ఆహ్లాదకరమైన వాతావరణంలో ఫుట్‌బాల్ టోర్నమెంట్ నిర్వహించడం సంతోషకరమని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ ఆల్ ఇండియా ఫుట్‌బాల్ టోర్నమెంట్ లో దేశంలోని 16 రాష్ట్రాలు పాల్గొంటున్నాయి. ఆంధ్రప్రదేశ్, మణిపూర్, తమిళనాడు, కర్ణాటక, జార్ఖండ్, బీహార్, కేరళ, ఒడిశా, గోవా, రాజస్థాన్, హర్యానా, ఢిల్లీ, మిజోరాం, పశ్చిమ బెంగాల్, ఛత్తీస్‌గఢ్, అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రాలు టోర్నమెంట్ లో పాల్గొంటున్నాయి. నవంబర్ 16 నుండి డిసెంబర్ 7వ తేదీ వరకు టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతోంది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఫుట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు, కోటగిరి శ్రీధర్, ఆంధ్రప్రదేశ్ ఫుట్‌బాల్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ డేనియల్ ప్రదీప్, ఆర్డీటీ స్పోర్ట్స్ డైరెక్టర్ సాయి కృష్ణ, క్రీడాకారులు పాల్గొన్నారు.



# ఏసీబీ అధికారుల దెబ్బకు కార్యాలయం ఖాళీ....!!



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పురపాలక సంఘంలో శనివారం రెవెన్యూ విభాగంలో ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించడంతో మిగిలిన అన్ని విభాగాలు అధికారులు సిబ్బంది లేక వెలవెలబోయాయి. నిత్యం మహిళామణులతో కళకళలాడే మెప్మా విభాగం లో కనీసం డేటా ఎంట్రీ ఆపరేటర్ సైతం లేకపోవడం గమనార్హం. అదే విధంగా ప్రధాన పరిపాలన విభాగంలో ఒక్క గుమస్తా సైతం లేరు. మేనేజర్ ఇతర అధికారులు సైతం సాయంత్రం వరకు అందుబాటులో లేరు. ఇంజనీరింగ్ విభాగంలో కనీసం గుమాస్తాలు సైతం కనిపించలేదు. ఇక పట్టణ పారిశుద్ధ్య విభాగం, జనన, మరణాల ధ్రువీకరణ పత్రాలు అందించే విభాగాలు నిత్యం పట్టణ ప్రజలతో కళకళలాడుతుంది. ఇక్కడ సైతం చిరుద్యోగి కూడా అందుబాటులో లేరు. దీంతో వివిధ పనుల నిమిత్తం వచ్చిన ప్రజలు బయట అధికారుల కోసం వేచి చూసి వెళ్ళిపోయారు. ఇలా పురపాలక సంఘంలో ఏ విభాగాన్ని చూసినా ఏ ఒక్క అధికారి సైతం అందుబాటులో లేకపోవడం చూస్తుంటే పురపాలక సంఘంలో ఎంత అవినీతి జరుగుతున్నదో అర్థమవుతుంది. అదే విధంగానే ఏసీబీ అధికారులు అన్ని విభాగాలపై ఆకస్మిక దాడులు నిర్వహిస్తే పూర్తిస్థాయిలో కాకపోయినా కాస్తయినా అవినీతిని అరికట్టడానికి అవకాశం ఉంది.

# గ్రామ సభ నిర్వహించిన సోషల్ ఆడిట్ టీం

ప్రజాభూమి, పుట్లూరు

పుట్లూరు మండలం సి వెంగన్నపల్లి గ్రామపంచాయతీ నారాయణ పల్లి ఆవాసానికి కమిషనర్ పంచాయతీ రాజ్ విజయవాడ నుండి సోషల్ ఆడిట్ రాష్ట్ర డైరెక్టర్ జి. శ్రీకాంత్ , ప్రోగ్రామ్ మేనేజర్ ఎం.ఎన్ సునీల్ కుమార్ ,ఎం. కోనయ్య ,ఎస్. టి. యం తాడిపత్రి ఏ.పీ.డి పుల్లారెడ్డి ,ఎంపీడీవో అలివేలమ్మ , ఏం తులసి ప్రసాద్ ఏ.పీ.ఓ, టెక్నికల్ అసిస్టెంట్లు ఈ పంచాయతీని పరిశీలించడం జరిగింది గత 3 మాసాల క్రితం ఈ గ్రామ పంచాయతీ నందు సోషల్ ఆడిట్ టీం వారు మరియు ఇతర శాఖల అధికారుల తో చర్చించిన అంశాల పైన పురోగతి ఏమైనా ఉందా అనే అంశాల పైన ఈరోజు డైరెక్టర్ మరొకసారి గ్రామ సభ ద్వారా చర్చించడం జరిగింది.ఉన్నత స్థాయి అధికారులకు పంపవలసినటువంటి సమస్యలను స్వీకరించడం జరిగింది ప్రధానంగా గ్రామానికి 1తారు రోడ్డు 2. స్ట్రీట్ లైట్స్ 3.డ్రైనేజ్ గురించి అడగడం జరిగింది ఇంకా ఈ సమావేశము నందు సాంకేతిక సహాయకు లుగంగాదేవి, ఆంజనేయులు రామాంజనేయులు శంకర్ బి ఎఫ్ టి లు ప్రసాద్ , రామానుజుల రెడ్డి, పంచాయతీ సెక్రెటరీ గంగాదేవి గ్రామంలో ఉన్నటువంటి ప్రజలు హాజరు కావడం జరిగింది.






# విజయవంతంగా ముగిసిన టీచర్స్ క్రీడా ఎంపికలు

ప్రజాభూమి, పుట్లూరు

పుట్లూరు మండల కేంద్రంలోని జడ్పీహెచ్ స్కూల్ క్రీడా మైదానం నందు ఏపీ ఎస్ జి ఎఫ్ టీచర్స్ క్రీడా ఎంపికలు విజయవంతంగా ముగిశాయి .క్రికెట్ పురుషుల విభాగంలో ఎంఈఓ ఎం.ప్రేమ్ కుమార్ గారి టీం జి.శంకర్ రెడ్డి గారు హెడ్మాస్టర్ జడ్పీహెచ్ఎస్ కడవకల్లు వారి టీం పై విజయం సాధించింది. త్రో బాల్ మహిళ ఉపాధ్యాయుల క్రీడలో జి .రిబ్కా గారి టీం కె. సులోచన గారి టీం పై విజయం సాధించారు. విజేతలకు డివిజనల్ లెవెల్ నందు ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయికి వెళ్లాలని మండల విద్యాశాఖ అధికారులు పి.శ్రీదేవి గారు, ఎమ్.ప్రేమ్ కుమార్ గారు మరియు జెడ్ పి హెచ్ స్కూల్ పుట్లూరు హెచ్.ఎం ప్రమీల గారు, మండల స్పోర్ట్స్ కోఆర్డినేటర్ జిశ్రీనివాస రావు గారు ఆకాంక్షించారు.

# రైతుల అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయం

## రైతన్న మీకోసం కార్యక్రమంలో జెడిఏ.

ప్రజాభూమి, లేపాక్షి :

రాష్ట్రంలో రైతుల అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయమని సంయుక్త వ్యవసాయ సంచాలకులు శ్రీరాములు నాయక్, సహాయ వ్యవసాయ సంచాలకులు కృష్ణయ్యలు పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రమైన లేపాక్షిలో మండల వ్యవసాయ అధికారి శ్రీలత ఆధ్వర్యంలో రైతన్న మీకోసం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జెడిఏ మాట్లాడుతూ, రైతులు కాలానుగుణంగా ఆదాయం వచ్చే పంటలను వేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. లేపాక్షి మండలానికి హంద్రీనీవా కాలువ ద్వారా వచ్చే నీటితో చెరువులను నింపడం జరుగుతుందన్నారు. రైతులు నీటిని పొదుపుగా వాడుతూ అధిక దిగుబడులు లాభాలను ఇచ్చే పంటలను వేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అందుకు రైతు సేవా కేంద్రం సిబ్బంది, వ్యవసాయాధికారులతో రైతులు సంప్రదించాలన్నారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులను వినియోగించి ఖర్చును తగ్గించుకోవాలన్నారు. సాంకేతికతను వినియోగించుకోవాలన్నారు. డ్రోన్, ట్రాక్టర్ల వంటి వాటిని వినియోగించుకోవాలని సూచించారు. వ్యవసాయ అధికారి శ్రీలత మాట్లాడుతూ, డిమాండ్ ఆధారిత పంటలను రైతులు విఐయాలని సూచించారు. బోరు బావులు ఉన్న రైతులకు సబ్సిడీతో ప్రభుత్వం డ్రిప్ సౌకర్యం కలిగిస్తోందన్నారు. కార్యక్రమంలో హిందూపురం వ్యవసాయ అధికారి సురేం ద్రనాయక్, మాజీ ఎంపీపీ ఆనంద్ కుమార్, పలువురు రైతులు, రైతు సేవా కేంద్రం సిబ్బంది వినయ్, హరి తదితరులు పాల్గొన్నారు.



# అధిక పన్నులపై ప్రత్యేక సర్వే నిర్వహించాలి





## -అభివృద్ధి అజెండాలో మాత్రమే.. క్షేత్రస్థాయిలో ఎక్కడా లేదు.. -నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్టులో పెట్టాలి -కౌన్సిల్ సమావేశంలో కౌన్సిలర్లు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

పురపాలక సంఘ వ్యాప్తంగా ఒక్కసారిగా పన్నులు పెంచితే ప్రజలు ఎలా చెల్లిస్తారని, పన్నుల పెంపుపై అధికారులు ప్రత్యేక సర్వే నిర్వహించాలని అధికార, ప్రతిపక్ష కౌన్సిలర్లు పేర్కొన్నారు. శనివారం మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ అధ్యక్షతన కౌన్సిల్ అత్యవసర సమావేశం జరిగింది. ఈ సందర్భంగాణ అధికారులు 52 అంశాలతో కూడిన అజెండాను కౌన్సిల్ సభ్యుల దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ బలరామిరెడ్డి, కౌన్సిలర్ నాగేంద్ర, జయప్ప లు మాట్లాడుతూ, భవన యజమానులకు ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా ఒక్కసారిగా పన్నులు పెంచుతూ డిమాండ్ నోటీసులు ఇస్తే వారు ఎలా చెల్లిస్తారన్నారు. రూ.400 పన్ను వచ్చే ఒక షెడ్డు కు ఒక్కసారిగా రూ.12,000 పన్నులు వేస్తే వారు ఎలా చెల్లిస్తారన్నారు. ముద్దిరెడ్డిపల్లి ప్రాంతంలో ఒకే రకమైన భవనాలు, పక్క పక్కనే ఉన్నప్పటికీ ఒక భవనానికి తక్కువ మరో భవనానికి ఎక్కువ పన్నులు ఎలా విధిస్తారన్నారు. ఈ అంశంపై మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున మాట్లాడుతూ, గతంలో పన్నులు విధించడంలో అధికారులు ఒత్తిళ్లకు, ఇతరాత్ర కారణాలతో కొంతమందికి తక్కువ పన్ను విధించడం జరిగిందని, దీంతో ప్రభుత్వం శాటిలైట్ ద్వారా జి.ఐ.ఎస్ సర్వే చేపట్టడం జరిగిందన్నారు. ఆ సర్వేలో ప్రభుత్వం సూచిం చిన భవనాలను పరిశీలన చేసి పన్నులను పెంచడం జరిగిందని తెలిపారు.

పురపాలక సంఘంలో ఎక్కడా పన్నులు పెంచలేదని, పన్నులను సక్రమం చేశామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మర మగ్గాల నిర్వాహకులకు విద్యు త్తు చార్జీలలో రాయితీ ఇస్తోందని, అదే విధం గానే పురపాలక సంఘం పన్నులు చెల్లిం పులు రాయితీ ఇవ్వకపోయినా మరమగ్గాలు నిర్వహి స్తున్న భవనాలను వాణిజ్య కింద కాకుండా నివాస గృహాల గానే గుర్తించి పన్నులు విధించా లని కౌన్సిలర్ జయప్ప కోరారు. అధిక పన్నులపై ప్రత్యేక సెల్ ఏర్పాటు చేసి సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని వైస్ చైర్మన్ బలరామిరెడ్డి, కౌన్సిలర్ నాగేంద్ర, రాఘవేంద్రలు కోరారు. దీనిపై కమిషనర్ మాట్లాడుతూ, పురపాలక సంఘ కార్యాల యంలో బుధవారం నుంచి ప్రత్యేక సెల్ ఏర్పాటు చేసి ఫిర్యాదులను స్వీకరించి, వాటిని పరిశీలన చేసి సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. అక్రమ కొళాయి కనెక్షన్లు అధికంగా ఉన్నాయని, వాటిని గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని కౌన్సిలర్ రామచంద్ర కోరారు. ఈ అంశంపై కమిషనర్ మల్లికార్జున మాట్లాడుతూ, ఇప్పటికే ఈ విషయంపై చర్చించ డం జరిగిందని, పురపాలక సంఘంలో దాదాపు 5వేల వరకు అక్రమ కొళాయి కనెక్షన్లు ఉండవచ్చని అంచనా వేశామన్నారు. ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ఇంటింటి సర్వే నిర్వహించి తగిన చర్యలు తీసుకుంటామన్నారు. దీంతోపాటు ఇప్పటికే అక్రమ కొళాయి కనెక్షన్లు తీసుకున్నవారు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పురపాలక సంఘానికి చెల్లించాల్సిన డిపాజిట్ చెల్లిస్తే అక్రమ కొళాయి కనెక్షన్ ను సక్రమం చేస్తామన్నారు. అదే పురపాలక సంఘం గుర్తిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు డిపాజిట్, జరిమానాలు సైతం వేస్తామన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి అక్రమ కొళాయి కనెక్షన్లు సక్రమం చేసుకోవాలని కోరారు.

ప్రతినెలా జరిగే కౌన్సిల్ సమావేశంలో పట్టణ అభివృద్ధి కోసం లక్షలాది రూపాయలు కేటాయిస్తూ అజెండాలో ఆమోదం తీసుకుంటున్నారని, అయితే క్షేత్రస్థాయిలో అభివృద్ధి ఎక్కడా కనిపించడం లేదని కౌన్సిలర్ రాఘవేంద్ర ఆవేదన వ్యక్తం చేశారు. దీంతోపాటు ప్రతి వార్డుకు రూ. 3 లక్షలు కేటాయించడం జరిగిందని, ఇంతవరకు ఆ నిధులతో ఎటువంటి అభివృద్ధికి పనులు చేపట్టలేదన్నారు. పనులను దక్కించుకున్న కాంట్రాక్టర్లు అభివృద్ధి పనులు చేపట్టడంలో పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారని, ఇలాంటి కాంట్రాక్టర్లను గుర్తించి వారిని బ్లాక్లిస్టులో పెట్టాలని కౌన్సిలర్ రాఘవేంద్ర తో పాటు మరికొంతమంది కోరారు. ఈ విషయంపై కమిషనర్ వివరణ ఇస్తూ పురపాలక సంఘంలో ఇప్పటివరకు పనులను దక్కించుకున్న కాంట్రాక్టర్లను పిలిపించి వెంటనే పనులు పూర్తి చేయాలని సూచిస్తామని, అప్పటికీ పనులు చేపట్టకపోతే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

పనుల నాణ్యత విషయంలో కోర్ పరీక్షలు నిర్వహించి, బిల్లులు చెల్లిస్తామన్నారు. పట్టణంలో ఖాళీ స్థలాల్లో పిచ్చి మొక్కలు పెరిగి దోమలకు, విష సర్పాలకు నిలయంగా మారిపోయాయని, వాటిని శుభ్రం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు కౌన్సిలర్ నాగేంద్ర కోరారు. దీనిపై కమిషనర్ తో పాటు చైర్మన్ రమేష్ కుమార్ మాట్లాడుతూ, పురపాలక సంఘ వ్యాప్తంగా ఖాళీ స్థలాలు అన్నింటిని గుర్తించి ప్రత్యేక జెసిబి లు ఏర్పాటు చేసి స్థలాలను శుభ్రం చేయిస్తని, , దానికి అయ్యే ఖర్చులు స్థల యజమానితో వసూలు చేస్తామని, చెల్లించకపోతే ఆ స్థలాలను పురపాలక సంఘం స్వాధీనం చేసుకోవడం జరుగుతుందన్నారు. అనంతరం అజెండాలోని అన్ని అంశాలపై చర్చించి 43, 46వ అంశం మినహాయించి మిగిలిన అంశాలు అన్నింటిని ఆమోదం తెలిపారు. ఈ సమావేశంలో అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.


Printed by Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at and published at DOOR NO. 19-4-378, S T V NAGAR, NEAR OLD TVS SHOW ROOM, OPPOSITE TIRUPATHI (URBAN) editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .PRGINo. "APTEL/25/A2316,Phone No. Cell : 9502116677

ప్రజాభూమి

జనరల్ 13

ఆదివారం 30, నవంబర్ 2025


# రైతాంగ సమస్యలపై పోరాటాలకు సిద్ధం కావాలి

ప్రజా భూమి ప్రతినిధి–కుక్కునూరు

పూర్వం కమ్యూనిస్టు ఉద్యమాలకు రైతులకు అండగా ఉండేవారని అటువంటి రైతుల సమస్యలపై రాజీలేని పోరాటం చేయడానికి కమ్యూనిస్టులు సిద్ధంగా ఉండాలని సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య పిలుపునిచ్చారు శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో మండల కార్యవర్గ సభ్యులు మడిపల్లి రమణయ్య అధ్యక్షతన మండల కౌన్సిల్ సమావేశం జరిగింది ముఖ్య అతిథిగా పాల్గొన్న కృష్ణ చైతన్య ఈ సందర్భంగా మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం సామాజిక న్యాయం కోసం అనగారిన వర్గాల ఆశయాల సాధనకు నిరంతరం పోరాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై అలుపెరగని పోరాటాలు నిర్వహిస్తూ 100 సంవత్సరంలోకి సిపిఐ అడుగు పెడుతోందని పేర్కొన్నారు బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాటాలు చేసి భారతదేశానికి




సంపూర్ణ స్వతంత్రం కావాలని తెలిపిన ఏకైక పార్టీ సిపిఐ స్వతంత్రం అనంతరం కూడా సిపిఐ కష్టజీవుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ఉద్యమాలు చేసిన పార్టీ అన్నారు కమ్యూనిస్టు పార్టీ నిర్బంధంలో పుట్టి పెరిగిన పార్టీ అని ఆయన తెలిపారు బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా భారతదేశంలో సంపూర్ణ స్వతంత్రం రావాలని పిలుపునిచ్చినటువంటి ఏకైక పార్టీ కమ్యూనిస్టు పార్టీ అన్నారు 100 సంవత్సరాల సిపిఐ ప్రస్థానంలో పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమం అనేక ఉద్యమాలు పోరాటాలు చేసినట్టు గుర్తు చేశారు 1925లో ఆవిర్భవించిన భారత కమ్యూనిస్టు పార్టీ పేద ప్రజల అభ్యున్నతి కోసం కార్మిక కర్షకులహక్కుల కోసం పోరాడి అనేకమంది నాయకులు తమ జీవితాలను త్యాగం చేశారన్నారు వారి స్ఫూర్తితో నేటి తరం సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలను నిర్వహించాలన్నారు రైతాంగ సమస్యల పట్ల ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరిస్తుందని గిట్టుబాటు ధర విషయంలో రైతును మోసం చేస్తుందని విమర్శించారు వ్యవసాయ కూలీలు ఇబ్బందులు పడుతున్నారు కాగా సిపిఐ పార్టీ వందేళ్ళ ముగింపు వేడుకలను కుక్కునూరు మండలంలో ఘనంగా నిర్వహించాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు అనంతరం ఆదివాసీలకు అండగా నిలిచి ఇటీవల పోలీసులు చేతిలో హతమైన మడ్డి హెడ్మాకి రెండు నిమిషాలు మౌనం ప్రకటించారు సమావేశంలో కుక్కునూరు మండల కార్యదర్శి కొన్నే లక్ష్మయ్య గిరిజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు సిపిఐ పోలవరం నియోజకవర్గ ఇన్చార్జ్ కారం ధారయ్య జిల్లా సమితి సభ్యులు ఐత సురేష్ బాబు మండల కార్యవర్గ సభ్యులు ఎం వెంకటాచారి కూరాకుల బాబురావు సోడే రమేష్, తదితరులు పాల్గొన్నారు

## " కోట" సొసైటీలో ఎరువుల అమ్మకాలు, ధాన్యం కొనుగోళ్లు ప్రారంభం

– ఛైర్మన్ ఘంటా మాధవరావు



ప్రజా భూమి ప్రతినిధి–కామవరపుకోట

మండల కేంద్రమైన కామవరపుకోట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో రైతులకు అవసరమైన ఎరువులు అందుబాటులో ఉన్నట్టు సొసైటీ ఛైర్మన్ ఘంటా మాధవరావు తెలిపారు. తాను ఛైర్మన్ అయ్యాక సొసైటీ ఆధ్వర్యంలో ఎరువుల అమ్మకాలు తిరిగి ప్రారంభించామన్నారు. రైతులకు అవసరం అయిన యూరియా, డీఏపీ, 14 – 35, 20–20 అందుబాటులో ఉన్నాయన్నారు. అలాగే సొసైటీ వద్ద,రావికంపాడు రైతు భరోసా కేంద్రం వద్ద ధాన్యం కొనుగోలు కేంద్రాలు కూడా ప్రారంభించామని.. రైతులు ఈ అవకాశం సద్వినియోగించుకోవాలని సూచించారు. సొసైటీ పరిధిలో ఉన్న ఏడు పంచాయతీల్లో మైక్ ద్వారా ఎరువుల అమ్మకాలపై ఎనౌన్స్‌మెంట్ చేయిస్తామని చెప్పారు.

## పేరా భక్తుల వివాహ వేడుకల్లో పాల్గొన్న బాలరాజు



ప్రజాభూమి ప్రతినిధి–జీలుగుమిల్లి

జీలుగుమిల్లి మండలం బర్రింకలపాడు గ్రామంలో పేరాబత్తుల వీర్రాజు కుమారుడి వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి గడ్డమనగు రవి కుమార్, మండల అధ్యక్షులు పసుపులేటి రాము, కూటమి నాయకులు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## సమన్వయంతో విధులు నిర్వహించాలి

ఫీల్డ్‌అసిస్టెంట్లకు ఎంపీడీవో వర ప్రతాప్ సూచన



ప్రజాభూమి ప్రతినిధి– దెందులూరు

ఉపాధి హామీ పథకం పనులు నిర్వహణలో టెక్నికల్ అసిస్టెంట్లు ఫీల్డ్ అసిస్టెంట్లు కార్మికుల జీవన విధానం హక్కుల పరిరక్షణ కాపాడే విధంగా సమన్వయంతో విధులు నిర్వహించాలని దెందులూరు ఎంపీడీవో వీర ప్రతాప్ అన్నారు. శనివారం ఉపాధి హామీ పథకం దెందులూరు మండలం ఏపీవో ఫాతిమా ప్రసన్న ఆధ్వర్యంలో టెక్నికల్ అసిస్టెంట్లు ఫీల్డ్ అసిస్టెంట్లు నూతన ఎంపీడీవో ను ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పరిచయం చేసుకున్నారు. మండలంలో జరుగుతున్న ఉపాధి పనులు మంజూరైన జాబ్ కార్డులు మెట్ట గ్రామాల్లో మొక్కల పెంపకం ఆన్లైన్ ప్రక్రియ పెండింగ్ పనులపై గ్రామాల వారీగా పనులు వారీగా ఎంపీడీవో వివరాలు అడిగి తెలుసుకున్నారు.

# లబ్ధిదారులు ఎంపిక ప్రక్రియ పూర్తి పారదర్శకంగా జరగాలి

- అవకతవకలకు పాల్పడితే ఉపేక్షించం
- గృహ నిర్మాణ శాఖ అధికారులు, సిబ్బందితో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సమీక్ష

ప్రజాభూమి ప్రతినిధి–దెందులూరు

"రాష్ట్రంలోని పేదల సొంత ఇంటి కలను సాకారం చేసేందుకు కూటమి ప్రభుత్వం అన్ని విధాల అండగా నిలుస్తుందని, గత ఐదేళ్ల వైసిపి ప్రభుత్వంలో, పేదలకు రావాల్సిన ఇంటి బిల్లులు చెల్లింపులు జరగక ఎంతోమంది పేదలు తీవ్ర ఇబ్బందులు పాలయ్యారని, మరోవైపు అనర్హులను లబ్ధిదారులుగా చూపించి పేదలకు చెందాల్సిన ప్రభుత్వ సొమ్మును వైసీపీ నాయకులు దోచుకున్నారని, అయితే కూటం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మరోసారి పేదల సొంతింటి కలం సహకారం చేయడానికి కృషి చేస్తుందని, తాజాగా జరుగుతున్న పేదల సొంత ఇంటి నిర్మాణానికి ప్రభుత్వ రుణాల లబ్ధిదారుల



ఎంపిక ప్రక్రియలో విమర్శలకు తావు లేకుండా, ఎలాంటి వత్తిడిలకు, ప్రలోభాలకు గురి కాకుండా అత్యంత పారదర్శకంగా అర్హుల జాబితా నివేదికను సిద్ధం చేసేలా అధికారులు, సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు బాధ్యతాయుతమైన చొరవ చూపాలని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు. దుగ్గిరాలలోని క్యాంపు కార్యాలయంలో శనివారం వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు స్వీకరించిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సత్వరమే వాటిని పరిష్కరించేల సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అర్హులైన లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను వేగవంతం చేయాలని నియోజకవర్గ పరిధిలోని కూటమి నాయకులతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్ ఎమ్మెల్యే సూచించారు. అనంతరం క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని గృహనిర్మాణ శాఖ, సచివాలయ ఇంజనీరింగ్ అధికారులు సిబ్బందితో చింతమనేని ప్రభాకర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, గృహ నిర్మాణ శాఖ అధికారులు, సచివాలయాల ఇంజనీరింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ రంబాల రమేష్ ఆధ్వర్యంలో ఉప్పూడి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం

ప్రజా భూమి ప్రతినిధి–కాట్రేనికోన

శనివారం ఉప్పూడి గ్రామంలో అమలాపురం రోహిణి తల్లీ పిల్లల ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ రంబాల రమేష్ సారధ్యం లో, ఉచిత వైద్య శిభిరం నిర్వహించడం జరిగింది, ఈ శిబిరం లో ప్రముఖ పిల్లలు వైద్య నిపుణులు డాక్టర్ వి ఎస్ ఎస్ ఎన్. మూర్తి మరియు ప్రముఖ స్త్రీల వైద్య నిపుణులు డాక్టర్. వి. శారద .సేవ దృక్పధం తో



పిల్లలు ను, స్త్రీలను పరక్షించి ఉచితం గా మందులు ను కూడా ఇవ్వడం జరిగింది.. ఈ కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభించింది... ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ రంబాల రమేష్, రంబాల దొర బాబు,రంబాల చౌదరిబాబు మాగపు పట్టాభి, బండారు యేసు, జొన్నాడ రాజారావు, పోలిశెట్టి పెద్ద మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు... కార్యక్రమ నంతరం వీరందరు రోహిణి ఆసుపత్రి వారికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

## బాధితునికి రూ.30 వేలు అందచేసిన రమణారావు

ప్రజాభూమి ప్రతినిధి–అమలాపురం

అమలాపురం దీపావళి బాణాసంచా పేలి గాయాలు పాలై ఆసుపత్రిలో చికిత్స అనంతరం ఇంటి వద్ద కోలుకుంటున్న అమలాపురం తొమ్మిదవ వార్డుకు చెందిన కుంచే రమేష్ కుమారుడు రణదీప్ దాస్ ను శనివారం అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ సీనియర్ వైసిపి నాయకుడు,గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణారావు పరామర్శించారు. బాధితుడు రమేష్ కు



వైద్యం నిమిత్తం రూ.30 ఆర్థిక సహాయాన్ని రమణారావు అందచేసి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సాయం అందించిన రమణారావు కు రమేష్ అతని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నక్కా సంపత్ కుమార్,మాకే సిద్దు,గూటం సాయి,గంటి చిరంజీవి,కంచర్ల జాన్సన్,గంటా లక్ష్మీ ప్రసాద్,నేరేడుమిల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు ,

## అన్నదాత సుఖీభవ... రైతు కోసం



ప్రజాభూమి ప్రతినిధి–పెదపాడు

"రైతన్నలకు పెట్టుబడి సాయం కింద అన్నదాత సుఖీభవ పథకం ద్వారా పెట్టుబడి సాయం అందించడమే కాకుండా, పండించిన ధాన్యాన్ని రైతు సేవా కేంద్రాల ద్వారా కొనుగోలు చేసి గంటల వ్యవధిలోనే ఎలాంటి మధ్యవర్తులు దళారీలు లేకుండా రైతుల ఎకౌంట్లో ధాన్యం సొమ్మును జమ చేస్తూ కూటమి ప్రభుత్వం రైతన్నలకు అండగా నిలుస్తుందని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. "అన్నదాత సుఖీభవ– రైతన్న కోసం" కార్యక్రమంలో భాగంగా పెదపాడు మండలం వట్లూరు గ్రామంలో పర్యటించిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకం ద్వారా లబ్ధి పొందిన రైతులకు కూటమి ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నుంచి వచ్చిన అభినందన లేఖలను స్వయంగా రైతన్నలకు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ ఒకటి నుండి ఏ ఐ టి ఈ సర్వే

ప్రజా భూమి ప్రతినిధి–కుకునూరు

ఆల్ ఇండియా టైగర్ ఎస్టిమేషన్ ఏఐటిఈ 2026 కోసం ఆంధ్రప్రదేశ్ అటవీశాఖ డిసెంబర్ 1 నుం డి సర్వేకి సన్నద్ధమవుతుందని కుక్కునూరు రేంజ్ పరిధిలో కూడా ఈ కార్యక్రమం కు సంసిద్ధంగా ఉన్నట్లు కుక్కునూరు రేంజ్ అధికారి తెలిపారు దేశవ్యాప్తంగా పులల సంఖ్య అంచనా మరియు అటవీ ఆరోగ్యాన్ని విశ్లేషించడానికి నిర్వహించే అతి పెద్ద వన్యప్రాణుల సర్వే అటవీ పరిరక్షణకు సూచిక జాతులుగా ఉండి పర్యావరణ సమతుల్యత కొనసాగడానికి అత్యంత అవసరం అని అన్నారు పాపికొండ నేషనల్ పార్క్ నాథ్ ఈస్టన్ గార్డ్స్ లో పులుల సంరక్షణకు చివర ప్రధాన ఆశగా ఉండటంతో పాటు తెలంగాణ చతిస్గడ్ ఒడిస్సా రాష్ట్రాల పులుల నివాసాలను కలిపే ముఖ్యమైన కారిడా పనిచేస్తుంది గత కొన్నేళ్లలో ఏలూరు విభాగంలోని పాపికొండ నేషనల్ పార్క్ ప్రాంతంలో ఉన్న ఉడతపల్లి కొవ్వాడ గడ్డపల్లి పరిసరాల్లో పులుల సంచారం గుర్తించబడినట్లు తెలిపారు ఏఐటిఏ2026 విజయవంతంగా నిర్వహించేందుకు ఏలూరు విభాగం పూర్తిగా సిద్ధంగా ఉందని డిసెంబర్ 1 నుండి ప్రారంభమయ్యే సూచి సర్వేను నిన్నటి షెడ్యూల్ ప్రకారం చేపట్టేందుకు సిబ్బందిని సమీక్షించి తగు సూచనలు జారీ చేసినట్లు మరియు ఫ్రంట్ లైన్ సిబ్బందికి శిక్షణ అందించడంలో డబ్ల్యూ డబ్ల్యూ ఎఫ్ కూడా అటవీశాఖ సహకరిస్తుందని అటవీ శాఖ అధికారి తెలిపారు

# పుష్కరాలకు ముందే అభివృద్ధి పనులను పూర్తి చెయ్యాలి

- శాఖల మధ్య సమన్వయంతో పని చేయడం ముఖ్యం
- మంత్రి కందుల దుర్గేష్
- ఎంపీ దగ్గుబాటి పురంధరేశ్వరి

ప్రజా భూమి ప్రతినిధి–రాజమహేంద్రవరం

కలెక్టరేట్‌లోని పీజీ ఆర్ ఎస్ సమావేశ మందిరంలో గోదావరి పుష్కరాలు – 2027 ఏర్పాట్ల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి అధ్యక్షతన ప్రజా ప్రతినిధులు, సమన్వయ శాఖల అధికారులు పాల్గొన్న విస్తృత సమీక్షా సమావేశం నిర్వహించబడింది. పుష్కరాల ఏర్పాట్లకు సంబంధించిన అన్ని శాఖల నుంచీ పూర్తి స్థాయి హేతుబద్ధ నివేదికలు సిద్ధం చేస్తున్నట్లు కలెక్టర్ కీర్తి చేకూరి ఈ సందర్భంగా వెల్లడించారు. రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ, గోదావరి పుష్కరాలు – 2027 కోసం ముందస్తు ఏర్పాట్లు, భక్తులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనపై సమగ్ర సమీక్ష జరిపామని తెలిపారు. ఈ సమావేశం రాబోయే పుష్కరాలకు ఒక శుభారంభం అని పేర్కొన్నారు. ఉభయ గోదావరి జల్లాల్లో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరిసేలా పుష్కరాలకు భారీ స్థాయిలో సన్నద్ధమవుతున్నట్టు తెలిపారు. శాఖల మధ్య సమన్వయం అత్యంత కీలకమని, ఇప్పటికే అన్ని శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి అంచనాలతో ముందుకొచ్చారని వివరించారు. పుష్కరాల నిర్వహణ కోసం రాష్ట్ర ప్రభుత్వం సీనియర్ ఐఏఎస్ అధికారి వీరపాండియన్ ను స్పెషల్ ఆఫీసర్ గా నియమించిందని, కేబినెట్ సబ్ కమిటీ కూడా ఏర్పాటుచేసినట్టు గుర్తుచేశారు. ఈసారి పుష్కరాలు గతం కన్నా మరింత ప్రత్యేకంగా ఉండబోతున్నందున ఎలాంటి పొరపాటుకు అవకాశం లేకుండా సమర్థవంతమైన ఏర్పాట్లు చేస్తామని మంత్రి తెలిపారు. భారీ రద్దీని దృష్టిలో ఉంచుకుని రవాణా, మౌలిక సదుపాయాల బలోపేతంపై దృష్టి సారిస్తున్నట్టు తెలిపారు.

అలాగే ప్రతిష్టాత్మక అఖండ గోదావరి ప్రాజెక్టును పుష్కరాల నాటికి పూర్తి చేసి, భక్తులకు పర్యాటక అవకాశాలు పెంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు.



జిల్లాలో ప్రజా ప్రతినిధుల నుంచి సంబంధిత ప్రాంతాల పనుల వివరాలు సేకరించి, అన్ని ప్రతిపాదనల్లో చేర్చాలని కూడా మంత్రి సూచించారు. పుష్కరాలు నేపథ్యంలో రద్దీని సమర్ధవంతంగా ఎదుర్కునే క్రమంలో నిడదవోలు రైల్వే స్టేషన్ అభివృద్ధి చెయ్యాలని, స్పెషల్ ట్రైన్స్ ఆగేలా చూడాలని రైల్వే అధికారులు సూచన చేశారు. ఈ అంశంపై ఎంపీ దగ్గుబాటి పురంధరేశ్వరి మాట్లాడుతూ అందుకు అనుసరించి ప్రతిపాదనలు సిద్ధం చెయ్యాలనీ ఆదేశించారు. ఎంపీ దగ్గుబాటి పురంధరేశ్వరి మాట్లాడుతూ, గోదావరి పుష్కరాల నేపథ్యంలో శాఖలవారీగా ప్రతి అంశంపై కూలంకషంగా చర్చించినట్టు తెలిపారు. 2015 పుష్కరాలకు దాదాపు 5 కోట్ల మంది భక్తులు హాజరుకాగా, ఈసారి 7–8 కోట్ల మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు. దీనికి అనుగుణంగా రవాణా సదుపాయాలు, భోజనం, త్రాగునీరు, శానిటేషన్, భద్రత వంటి అంశాలలో ముందుగానే ప్రత్యేక వ్యూహాలు సిద్ధం చేయాల్సిన అవసరం ఉందన్నారు. శాఖల వారీగా అంచనా నివేదికలు సిద్ధమైన వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కేంద్రానికి పంపించి, అవసరమైన నిధులు పొందేందుకు కృషి చేస్తామని తెలిపారు. భక్తుల రద్దీ పెరుగుతున్న నేపథ్యంలో, ఘాట్ల అభివృద్ధి, రద్దీ నిర్వహణ, తాత్కాలిక సదుపాయాల ఏర్పాటు వంటి అంశాలకు అత్యున్నత ప్రాధాన్యతనిస్తామని స్పష్టం చేశారు. విభాగాల వారీగా ప్రతిపాదనలు, అంచనా ఖర్చులు, ఫేజ్–1 / ఫేజ్–2 అమలు ప్రణాళికలను వెంటనే సమర్పించాలని కలెక్టర్ సూచించారు. భక్తులకు ఎటువంటి ఆటంకం లేకుండా ట్రాఫిక్ మేనేజ్మెంట్ పార్కింగ్ వ్యవస్థ ఉండాలన్నారు. ప్రజా ప్రతినిధులు సూచనలు అనుసరించి ఘాట్‌ల అభివృద్ధి, మురుగునీటి పారుదల, శానిటేషన్ సిబ్బంది బలోపేతంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని చెప్పారు. ఎమ్మెల్సీ సోము వీర్రాజు –శానిటేషన్ సిబ్బందికి గౌరవభత్యం ఇవ్వాలని, మురుగునీటి పారుదల వ్యవస్థను సజావుగా నిర్వహించాలని పేర్కొన్నారు. నిధులు కేటాయింపు పై 2026–27 రాష్ట్ర కేంద్ర బడ్జెట్ లో తగిన నిధులు ప్రతిపాదనకు మంత్రి కందుల దుర్గేష్, ఎంపీ దగ్గుబాటి పురంధరేశ్వరి ద్వారా చొరవ చూపాలని పేర్కొన్నారు.

అనంతరం మంత్రి కందుల దుర్గేష్, ఎంపీ దగ్గుబాటి పురంధరేశ్వరి మీడియాతో మాట్లాడుతూ పుష్కరాల ఏర్పాట్లను అత్యంత ఉన్నత స్థాయిలో నిర్వహించేందుకు అధికారులు, ప్రజా ప్రతినిధులు కలిసి సమన్వయం చేసుకుంటున్నారని తెలిపారు. అధికారులకు రోడ్డు రవాణా, రైలు సేవలు, పారిశుద్ధ్యం, నీటి నాణ్యత, రద్దీ నియంత్రణ, పర్యాటక సదుపాయాల , రవాణా సదుపాయాలు, దేవాలయాలు అభివృద్ధి, మౌలిక వసతులు కల్పన, వంటి అంశాల్లో స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్టు వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా తగిన నిధులు విడుదల చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎంపీ దగ్గుబాటి పురంధరేశ్వరి తెలియ చేశారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్, డి ఆర్వో టి సీతారామ మూర్తి, అదనపు ఎస్పీ మురళీ కృష్ణ, ఆర్డీవో లు రాణి సుస్మిత, ఆర్ కృష్ణ నాయక్, జిల్లా అధికారులు కె గోపినాథ్, ఎస్బివి రెడ్డి, వి శాంతామణి, కె బాలకృష్ణ, టి తిలక్ కుమార్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఏ ఎం సి చైర్మన్ భాగ్య శ్రీ కి శుభాకాంక్షలు తెలిపిన గ్రామాల పెద్దలు



ప్రజా భూమి ప్రతినిధి–కాట్రేనికోన

మార్కెట్ యార్డ్ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన ఓగూరి భాగ్యశ్రీ ని మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపిన బూలావారి పేట, జిల్లెళ్ల వారి పేట,తలారివారిపేట,జైభీం నగర్, ధోనిపాటి వారి పేట ఎస్సీ పేటలా గ్రామ పెద్దలు కాట్రూ ఏసుబాబు,నేలపాటి చంచలరావు, దోనిపాటి సత్యనారాయణ,జనిపల్లి శ్రీనివాసరావు,వస్క అంబేడ్కర్ వాకపల్లి యేసుబాబు,రాగుర్తి రామాంజనేయులు, పెయ్యిలు శ్రీనివాసరావు తదితరులు. వారితోపాటు కుచ్చర్లపాటి వెంకట రాజు ,కాట్రేనికోన సొసైటీ డైరెక్టర్ మోకా అప్పాజీ వారిని కలసి శుభాకాంక్షలు తెలిపారు.

## "శ్రీ చైతన్య స్కూల్లో గ్రాండ్‌గా జరిగిన గ్రాండ్ పేరెంట్స్ హార్మోని డే"




ప్రజా భూమిప్రతినిధి–కొత్తపేట

రావులపాలెం – శ్రీ చైతన్య పాఠశాలలో సోషల్ వీక్ లో భాగంగా శనివారం రోజున గ్రాండ్ పేరెంట్స్ హార్మోని కార్యక్రమాన్ని అధ్యక్షులుగా స్కూల్ ప్రిన్సిపాల్ జగదీష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రీజనల్ ఇన్చార్జ్ ఎంవిఎల్ నరేష్ మాట్లాడుతూ కుటుంబ బాంధవ్యాల ప్రాముఖ్యతను, పెద్దలపట్ల గౌరవ భావనలు పెంపొందించడానికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహద పడతాయన్నారు. అదేవిధంగా ప్రధానోపాధ్యాయులు జగదీష్ సభను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రాథమిక స్థాయి నుంచి పిల్లలకు కుటుంబంలో ఎలా మెలగాలి పెద్దల పట్ల బాధ్యతగా ఉండాలని, క్రమశిక్షణతో చదువుల్లో రాణించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అతిథిగా విచ్చేసిన విద్యార్థుల తాతయ్య, అమ్మమ్మ, నాన్నమ్మలతో ఈ కార్యక్రమం ఎంతో సందడిగా ఉత్సాహంగా జరిగింది. తమ చిన్నారులను ఉద్దేశించి గ్రాండ్ పేరెంట్స్ ఎంతో క్రమశిక్షణగా కుటుంబం, సమాజం పట్ల ఎంతో బాధ్యతగా వ్యవహరిస్తూ, పెద్దలను, గురువులను గౌరవిస్తూ చదువుల్లో రాణిస్తూ స్కూలుకు, సమాజానికి మంచి పేరు తీసుకువచ్చి, ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఉపన్యసించారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ ఇన్చార్జి జి కుమారి, అకాడమిక్ డీన్ నాగేంద్ర, సి బ్యాచ్ ఇంచార్జి వైఎస్ఎన్ మూర్తి, ప్రీ ప్రైమరీ ఇన్చార్జి రాజేశ్వరి, ఏవో రాజు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. విద్యార్థులు ప్రత్యేక నృత్యాలు, పాటలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమం లో స్కూల్లో పని చేసే ఆయాలకు విద్యార్థులకు వారు చేసే సేవలను అభినందిస్తూ బహుమతులను అందజేశారు.ం

## ఉపాధ్యాయుల ఆటల పోటీలు ప్రారంభం

ప్రజా భూమి ప్రతినిధి–కాట్రేనికోన



ఆంధ్రప్రదేశ్ స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ ఉపాధ్యాయుల కోసం మండల స్థాయి ఆటల పోటీలు ఏర్పాటు చేసినట్లు ఎంఈఓ కృష్ణమోహన్ తెలిపారు ఈ పోటీలను శనివారం కాట్రేని కోన జిల్లా పరిషత్ హై స్కూల్ నందు ఆయన ప్రారంభించారు. పురుష టీచర్ల కోసం క్రికెట్ మహిళా టీచర్ల కోసం త్రో బాల్ ఆటల పోటీలు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. డిసెంబర్ 13, 14 తేదీల్లో డివిజన్ స్థాయిలోను డిసెంబర్ 20 నుండి మూడు రోజులపాటు జిల్లా స్థాయిలోనూ జనవరి 2 నుండి రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించడానికి ఏపీ విద్యాశాఖ ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రేకపల్లి అంబ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి ముద్దు -ఆ అధికారి మాకు వద్దు.

- మున్సిపల్ సమావేశంలో కౌన్సిలర్లు గరం గరం.
- డిఇ శ్రీకాంత్ వైఖరిని తప్పుపట్టిన కౌన్సిలర్లు.
- డిఈ ని రీకాల్ చేయాలని ఏకగ్రీవంగా కోరిన కౌన్సిలర్లు.
- పట్టణాభివృద్ధి జరగడం లేదంటూ ఆరోపణలు.




ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం

రామచంద్రపురం పట్టణంలో మున్సిపల్ డిఈ శ్రీకాంత్ వైఖరిని నిరసిస్తూ కౌన్సిలర్లలంతా మూకుమ్మడిగా పట్టణ అభివృద్ధే మాకు ముద్దు–ఆ అధికారి మాత్రం మాకొద్దు అంటూ నిరసన గళం విప్పారు. ఈ మేరకు శనివారం రామచంద్రపురం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం చైర్ పర్సన్ గారంశెట్టి శ్రీదేవి అధ్యక్షతన జరిగింది. సమావేశంలో ఆ జెండాలో ఉన్న అంశాలతో పాటు పట్టణానికి చెందిన పలు అంశాలు చర్చించారు. ప్రధానంగా పట్టణంలో కుక్కలు బెడద ఎక్కువగా ఉందని సభ దృష్టికి తీసుకెళ్లి చర్చించారు. దీనిపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి కుక్కలు బెడద లేకుండా నిర్మూలన బాధ్యత తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా జనసేన కౌన్సిలర్ అంకం శ్రీనివాసు మాట్లాడుతూ గతంలో పట్టణాభివృద్ధి దిశగా కౌన్సిల్ మీటింగ్లో పలు అభివృద్ధి పనులకు ఆమోదం జరిగిందని, వాటిని టెండర్ లేదా నామినేషన్ పద్ధతిలో పూర్తి చేయించాలని కోరారు. అయితే మున్సిపల్ డిఈ శ్రీకాంత్ ప్రవర్తన బాగోలేదని గతంలో చేసిన అభివృద్ధి పనులకు సైతం బిల్లులు పెట్టకపోవడంతో కాంట్రాక్టర్లు ఇబ్బందులకు గురవుతున్నట్లు సభ దృష్టికి తీసుకువచ్చారు. అంతేకాకుండా వారంతా మానసికంగా,ఆర్థికంగా నష్టపోతున్నామని ఆవేద చెందుతున్నట్లు పేర్కొన్నారు. ఆయన ఉంటే తాము కాంట్రాక్టర్ పనులు చేయలేమని కరాకండిగా చెబుతున్నారని పేర్కన్నారు. దీంతో కౌన్సిలర్ అంతా మూకుమ్మడిగా డి ఈ ని మారుస్తారా? లేక అభివృద్ధిని ఆపుతారంటూ సమావేశంలో డి ఈ వైఖరి నిరసిస్తూ ముక్తకంఠంతో సభలో లేచి నినాదాలు చేసారు. ఇప్పటికే పట్టణాభివృద్ధి కుంటుపడిందని ఉన్న కొద్ది రోజులు మాకు విలువైనవేనని వెంటనే డిఈని రీకాల్ చేయాలని పట్టుకుంటారు. 23వ వార్డు కౌన్సిలర్, మున్సిపల్ సీఫ్ విప్ ఫ్లోర్ లీడర్ వాద్రేవు సాయి ప్రసాద్ మాట్లాడుతూ డి ఈ శ్రీకాంత్ పట్టణాభివృద్ధి ఆటంకం విషయంలో సందేహాలు ఆరోపణలు కాంట్రాక్టర్లు చేయడం, ఏళ్ల తరబడి బిల్లులు పెండింగ్లో ఉండడం, పలు అంశాలు కాంట్రాక్టర్లు కౌన్సిలర్ దృష్టికి తీసుకురావడంతో చేసిన తప్పులు సరిదిద్దుకుంటారా లేని పక్షంలో ఆయన్ని రీకాల్ చేయాలని ఏకగ్రీవంగా తామంతా ఒక వినతిపత్రం సైతం తయారు చేసి ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు.

**పట్టణ అభివృద్ధికి ఆటంకం లేకుండా చర్యలు: కమిషనర్ రాజు**

మున్సిపల్ సమావేశంలో డిఈ శ్రీకాంత్ పై కౌన్సిలర్లు చేసిన ఆరోపణలు , డిమాండ్లను, ప్రత్యక్షంగా విన్న మున్సిపల్ కమిషనర్ రాజు మాట్లాడుతూ పట్టణాభివృద్ధిలో ఏమాత్రం రాజీ పడమని అధికారులు నిర్లక్ష్యం ఉంటే విచారణ జరిపి తగు చర్యలు తీసుకుంటామని అన్నారు. అలాగే ఆరోపణ చేస్తున్న కాంట్రాక్టర్లను పిలిపించి సమావేశం ఏర్పాటు చేసి లోటుపాట్లు ఉంటే సరిదిద్ది పట్టణాభివృద్ధికి ఏ విధమైన ఆటంకాలు లేకుండా చేస్తామని పేర్కొన్నారు.

### కాకినాడ నగరం ప్రజలు పురమిత్ర యాప్‌తో

# మరిన్ని సేవలు సులభతరం అవుతాయి

**ఇంచార్జ్ కమిషనర్ ఎన్ వి ఎస్ సత్యనారాయణ**

ప్రజా భూమి ప్రతినిధి–కాకినాడ



స్వచ్ఛమైన ఆరోగ్యవంతమైన కాకినాడ నిర్మాణంలో ప్రజల సహకారమే కీలకమని మున్సిపల్ కార్పొరేషన్ ఇంచార్జ్ కమిషనర్ ఎన్ వివి సత్యనారాయణ పేర్కొన్నారు. శనివారం బాహ్య పర్యటనలో భాగంగా రేచర్ల పేట మెయిన్ రోడ్డు ఆనంద్ థియేటర్ పరిధిలో పలు వాటిలో పారిశుద్ధ్య పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించి స్థానికులకు పారిశుధ్య, పురమిత్ర యాప్ పైఅవగాహన నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురమిత్ర యాప్ పై ప్రజలందరూ అవగాహన కలిగి ఉండి స్మార్ట్ ఫోన్ కలిగిన ప్రతి ఒక్కరూ పురమిత్ర యాప్ను డౌన్లోడ్ చేసుకోవాలని సత్యనారాయణ పేర్కొన్నారు. ఈ యాప్ ద్వారా ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలను పారిశుధ్యం, మంచి నీరు, కరెంట్ సమస్యలు అధికారులకు తెలియజేసిపరిష్కరించుకోవడానికి సులువుగా ఉంటుందని సత్యనారాయణ తెలిపారు. అంతేకాక వార్డులో పారిశుధ్య సమస్యలను గుర్తించి ప్రజలు పరిశుభ్రతగా ఉంచుకోవాలని సూచించారు. అంతేకాక రైతు బజార్లో పారిశుధ్యం సమస్య ఎక్కువగా ఉండటంతో రైతులతో మాట్లాడి తమ మిగిలిపోయిన వ్యర్థాలను డస్ట్ బిన్ లోనే వేయాలని వారికి అవగాహన కల్పించారు అంతేకాక అక్కడ ఎక్కువగా పార్కింగ్ సమస్య ఉండడంతో ఆ సమస్యకు పరిష్కారం చూపే దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ కమిషనర్ వెంట అడిషనల్ కమిషనర్ కేటీ సుధాకర్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృద్వి చరణ్ శానిటరీ ఇన్స్పెక్టర్లు సత్తప్ప నాయుడు సుదర్శన్ టౌన్ ప్లానింగ్ సిబ్బంది సచివాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాజులూరు డిప్యూటీ ఎంపీడీవో గా ముద్రగడ.



ప్రజాభూమి ప్రతినిధి–కాజులూరు

కాజులూరు డిప్యూటీ ఎంపీడీవోగా ముద్రగడ సత్యనారాయణమూర్తి (చంటి)ని నియమిస్తూ కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు శనివారం ఆయన విడుదల చేసిన ప్రకటనలో కే .గంగవరం మండలం కూళ్ల పంచాయతీకి గ్రేడ్ వన్ సెక్రటరీగా ఇప్పటివరకు విధులు నిర్వహించిన సత్యనారాయణ మూర్తి కాజులూరు మండలంలో గ్రామ వార్డు సచివాలయాలకు డిప్యూటీ ఎంపీడీవో గా కొనసాగునున్నారు. చంటి కే. గంగవరం మండలంలో గంగవరం, కూళ్ల ,ఊడిమూడి ,తామరపల్లి, కోటిపల్లి గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శిగా పనిచేశారు.అలాగే కే. గంగవరం మండలంలో పంచాయతీ కార్యదర్శులకు అధ్యక్షునిగా పనిచేసి, ప్రస్తుతం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పంచాయతీ కార్యదర్శుల సంఘం ఉపాధ్యక్షులుగా కొనసాగుతున్నారు.

## సఖినేటిపల్లి గ్రామంలో పర్యటించిన ఎమ్మెల్యే దేవ వరప్రసాద్

ప్రజాభూమి ప్రతినిధి–సఖినేటిపల్లి




సఖినేటిపల్లి మండలం సఖినేటిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని సువర్ణపేట, రత్నాలపేట, సఖినేటిపల్లిపాలెం మరియు సంజీవయ్య కాలనీలలో పర్యటించి అనంతరం సమతా కళ్యాణమండపం ఆవరణలో ఏర్పాటు చేసిన 16 గ్రామాల ఎస్సీ గ్రామస్తులతో ఎస్సీల ఆత్మీయ సమ్మేళనం అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. సఖినేటిపల్లి మండలంలోని 16 గ్రామాల పరిధిలోని 75 ఎస్సీ పేటల ప్రజలతో సమావేశం నిర్వహించారు. గ్రామాల వారీగా వారి యొక్క సమస్యలను దరఖాస్తు రూపంలో స్వీకరించారు. స్వతంత్రం వచ్చి 78 సంవత్సరాలు గడుస్తున్న ఎస్సీ పేటలో ఇంకా మౌలిక వసతులు మెరుగుపడలేదు అని అన్నారు. ఈ సమావేశంలో ముఖ్యంగా ఎస్సి పేటలో సిసి రోడ్లు, కమ్యూనిటీ హాల్ నిర్మాణం, స్మశాన వాటికలు వాటి అభివృద్ధి, విద్యుత్ సమస్యలు మరియు డ్రైనేజీ సమస్యల పై శాసన సభ్యులు స్పందిస్తూ ఎన్నో ఏళ్ల నుండి తిష్ట వేసిన సమస్యలు ఇవి వీటన్నింటినీ ఒక ప్రణాళిక ప్రకారం రూపుమాపాలని అన్నారు.సఖినేటిపల్లి ప్రాంతాన్ని పూర్తిగా అభివృద్ధి చేయాలని అన్నారు. సఖినేటిపల్లి మండలలోని 16 గ్రామపంచాయతీల ఎస్సీ కాలనీలలో పూర్తి స్థాయి మౌలికవసతుల కల్పన చేయాలన్నారు. ఈ ప్రాంతం లోతట్టు ప్రాంతం కావుట వలన ముంపు ఎక్కువ ఉంటుందని అన్నారు. అదే విధముగా వరి, కొబ్బరి పంటలు తగ్గాయి అని అన్నారు. పరిశ్రమలు, ప్రభుత్వ ఆఫీస్ లు,విద్య, వైద్య సదుపాయాలు తక్కువగా ఉన్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాజోలు నియోజకవర్గంనకు చెందిన సి. వి. ఏ. పి. (విజన్ 2047) యూనిట్ మెంబెర్స్ పాల్గొన్నా రు. మరియు 16 గ్రామాల పరిధిలోని 75 ఎస్సీ పేటల నాయకులు, ప్రజలు, ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 5 న మెగా పేరెంట్-టీచర్ మీటింగ్ కు ఘనంగా ఏర్పాట్లు

**– మంత్రి కందుల దుర్గేష్**

ప్రజా భూమి ప్రతినిధి–రాజమహేంద్రవరం



తూర్పు గోదావరి జిల్లాలో డిసెంబర్ 5న విద్యాశాఖ ఆధ్వర్యంలో 956 పాఠశాలల్లో "మెగా పేరెంట్–టీచర్ మీటింగ్" నిర్వహిస్తున్నట్లు , అందుకు సంబంధించి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, జిల్లా పాఠశాల విద్యా శాఖ ఆధ్వర్యంలో చర్యలు తీసుకోవడం జరుగుతోందని జిల్లా మంత్రి, రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు.శనివారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తో కలిసి విలేఖరుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మెగా పేరెంట్ టీచర్స్ సమావేశం కార్యక్రమంలో జిల్లా మొత్తం 93,399 మంది విద్యార్థులు, 2,00,000 మందికి పైగా తల్లిదండ్రులు, పాఠశాల నిర్వహణ కమిటీ సభ్యులు మరియు పూర్వ విద్యార్థులు పాల్గొననున్నట్లు తెలిపారు. , "డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం" ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంలో తల్లిదండ్రులు, విద్యార్థులు, పూర్వ విద్యార్థులు, పాఠశాల మేనేజ్మెంట్ కమిటీ సభ్యులను ఒక వేదికపైకి తీసుకువచ్చి, పాఠశాల– సమాజ అనుసంధానాన్ని మరింత బలపరిచేలా కార్యక్రమాలు రూపొందించడం జరుగుతోందని తెలిపారు.

రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమాలను రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ సమక్షంలో విశాఖపట్నంలో మెగా పేరెంట్–టీచర్స్ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అదే సమయంలో తూర్పు గోదావరి జిల్లాలో కూడా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు జరుగుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపరచడం, విద్యార్థుల వ్యక్తిగత వికాసం, తల్లిదండ్రుల భాగస్వామ్యం పెంపు లక్ష్యంగా ఉందని మంత్రి చెప్పారు. తూర్పు గోదావరిలో డిసెంబర్ 5న జరగబోయే మెగా పేరెంట్–టీచర్ మీటింగ్ ను ప్రతి పాఠశాలకు చెందిన తల్లిదండ్రులు, విద్యార్థులు విజయవంతం చేయాలని మంత్రి కందుల దుర్గేష్ పిలుపు ఇచ్చారు. కార్పొరేట్ స్కూల్‌లకు పరిమితమైన పేరెంట్–టీచర్ సమావేశాన్ని ప్రభుత్వ పాఠశాలల్లోనూ అందుబాటులో ఉంచడం, విద్యార్థుల వ్యక్తిగత వికాసం, పాఠశాలల అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం పెంపు వంటి లక్ష్యాలను సాధించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని మంత్రి వివరించారు. ప్రస్తుతం జిల్లాలో దాదాపు 93,300 మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్నట్లు మంత్రి తెలిపారు. పాఠశాలల మౌలిక సదుపాయాలు, బోధన నాణ్యతపై తల్లిదండ్రులు తమ అభిప్రాయాలు, సూచనలు ప్రభుత్వానికి తెలియ జేయడానికి ఈ కార్యక్రమం ఉత్తమ వేదికగా ఉపయోగ పడుతుందనీ పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ, మెగా పేరెంట్–టీచర్ మీటింగ్ ద్వారా విద్యార్థుల సమగ్ర అభివృద్ధి, పాఠశాలల విద్యా ప్రమాణాల పెంపు, తల్లిదండ్రుల భాగస్వామ్యం మరింత విస్తరించడం సాధ్యమని పేర్కొన్నారు. ప్రతి పాఠశాలలో ఏర్పాటు చేస్తున్న హెూలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులు, ప్రాజెక్టుల ప్రదర్శనలు, ప్రత్యేక ఆహార కార్యక్రమాలు విద్యార్థుల అభ్యసనాన్ని బలపరిస్తాయని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి పాఠశాల ఈ కార్యక్రమాన్ని అత్యంత సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులు, ఉపాధ్యాయులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో హెూలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డుల పంపిణీ, తరగతి ఉపాధ్యాయులతో వ్యక్తిగత అంచనా చర్చలు, విద్యార్థుల క్రీడా కిట్లు, జాదూ పితారా కిట్లు, సైన్స్ ప్రాజెక్టులు, ఇన్‌స్పైర్ ప్రాజెక్టుల ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి విద్యార్థులు, తల్లిదండ్రులు, సభ్యులు మరియు పూర్వ విద్యార్థులు ప్రతిభావంతమైన పాల్గొనవలసిం దిగా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్, ఎమ్మెల్సీ రాజశేఖర్, ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## వాడపల్లి వెంకన్న ఆలయానికి పోటెత్తిన భక్తులు

**–భక్తులతో కిటకిటలాడిన క్యూ లైన్లు.**



ప్రజా భూమి ప్రతినిధి–కొత్తపేట

ఆత్రేయపురం – కోనసీమ తిరుమలగా పేరొందిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ పరిసరాలు శనివారం భక్తుల రద్దీతో కిటకిటలాడాయి. తెల్లవారుజామున స్వామివారి సుప్రభాత సేమమేలకొలుపు సేవతో కార్యక్రమాలు భక్తి శ్రద్ధల నడుమ ప్రారంభమయ్యాయి. అనంతరం వైకుంఠం లాంటి ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తులకు స్వామివారి దర్శనం కల్పించారు. భక్తుల రద్దీ దృష్ట్యా ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. క్యూలైన్లను సక్రమంగా ఏర్పాటు చేసి, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా దర్శనం కల్పించారు. చిన్నపిల్లల తల్లులు, వృద్ధులు, వికలాంగులకు ప్రత్యేకంగా ప్రవేశ సౌకర్యాలను కల్పించి, ఇబ్బందులు కలగకుండా చూశారు. చిన్నపిల్లలకు పాలు, బిస్కెట్లను పంపిణీ చేశారు. అలాగే దర్శనానికి ఉపవాసాలతో వచ్చే భక్తులలో చిన్నపాటి అనారోగ్య సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు. 104 సిబ్బంది, కిమ్స్ రాజమండ్రి వైద్య బృందం ఆధ్వర్యంలో ప్రత్యేక మెడికల్ క్యాంపులు నిర్వహించగా, అనారోగ్యానికి గురైన వారికి తక్షణ వైద్యం అందించారు. భక్తులందరికీ అన్న ప్రాసాద వితరణ చేశారు.కాలి నడకన చేరుకునే భక్తుల సౌకర్యార్థం కొత్త వంతెన నుండి ఆలయం వరకు దాతలు బహుకరించిన బ్యాటరీ కార్ల ద్వారా భక్తులను తరలించారు. ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా భద్రత ఏర్పాట్లు పోలీస్ సిబ్బంది ప్రతి ప్రాంతంలో పర్యవేక్షణ చేపట్టి కట్టుదిట్టమైన నిర్వహణ చేశారు. ఈ మొత్తం ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ భక్తులందరికీ సౌకర్యాలు అందేలా డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు పర్యవేక్షించారు.

# సిరిపురం పేరవరం గ్రామాలలో రైతన్న మీకోసం వారోత్సవాలు

- ఐదు సంవత్సరాలలో రైతునే రాజు చేయండం కూటమి ప్రభుత్వ సంకల్పం.....
- ఏలేశ్వరం ఎంపీపీ గొల్లపల్లి నరసింహమూర్తి ( బుజ్జి)



ప్రజా భూమి ప్రతినిధి-ఏలేశ్వరం

కూటమి ప్రభుత్వం రైతును రాజుగా చేయడమే ప్రధాన అంశంగా ఎంచుకుందని దీని నిమిత్తం రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించబడుతుందని ఏలేశ్వరం మండల ప్రజాపరిషత్ అధ్యక్షుడు గొల్లపల్లి నరసింహ మూర్తి (బుజ్జి) అన్నారు. శనివారం ఏలేశ్వరం మండలంలో సిరిపురం, పేరవరం గ్రామాల లో జరిగిన రైతన్న మీకోసం కార్యక్రమంలో ఏలేశ్వరం మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు గొల్లపల్లి బుజ్జి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో రైతునే రాజుగా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆకాంక్షించారని తెలిపారు. అందుకే రైతన్న మీకోసం వారోత్సవాలను నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు. ఏలేశ్వరం మండల వ్యవసాయ అధికారి ఏ.వి రాజేష్ మండల ఉద్యానవన శాఖ అధికారి కే.దివ్య శ్రీ ఆధ్వర్యంలో రైతన్నా మీకోసం వారోత్సవాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రామ నాయకులతో కలిసి గ్రామ రైతుల ఇంటి వద్దకు వెళ్లి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతులను రాబోయే ఐదు సంవత్సరాలలో రైతునే రాజుగా చేయడానికి సంకల్పం చేసుకున్నారని దానిలో భాగంగా ఐదు ప్రధాన అంశాలను గూర్చి ఈ రైతన్న మీకోసం కార్యక్రమం ద్వారా రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. పంచ సూత్రాలు అయిన నీటి భద్రత,.డిమాండ్ ఆధారిత పంటలు,అగ్రిటెక్, ఫుడ్ ప్రోసెసింగ్, ప్రభుత్వం నుంచి మద్దతు వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించడం జరిగింది.వ్యవసాయ అనుబంధ రంగాల ద్వారా రైతులకు సబ్సిడీపై విత్తనాలు, యంత్ర పరికరాలు, డ్రోన్స్, సూక్ష్మ నీటి పారుదలకు సంబంధించి డ్రిప్, స్ప్రింకర్ పైపులను అందజేయడం జరుగుతుందని అదేవిధంగా రైతుల కోసం ఏపీ ఎయిమ్స్ రైతు యాప్ ను రైతులకు అందుబాటులో ఉంచడం జరిగిందని రైతులు ఈ యాప్ నందు రిజిస్ట్రేషన్ అవ్వడం ద్వారా ప్రస్తుత వాతావరణ పరిస్థితి, మార్కెట్ కి సంబంధించిన ధరలు, ముందస్తు చీడపీడల పరిస్థితి, పంటనమోదు వివరాలు, పంట నష్టం వివరాలు రియల్ టైంలో తెలుసుకోవచ్చని మరియుఇతర వ్యవసాయ ఆధారిత వీడియోలు వీక్షించవచ్చని తెలిపారు. ప్రకృతి వ్యవసాయం వైపు రైతులు దృష్టి పెట్టాలని తద్వారా తమ పంటలకు నాణ్యమైన దిగుబడితో పాటుగా ఇంటర్నేషనల్ స్థాయి గుర్తింపు రావడంతో ఆర్థికంగా మరింత బలపడవచ్చని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు టి డి పి మండల అధ్యక్షలు జోతుల పెద్దబాబు ,ధనేకుల రామకృష్ణ సంగన ప్రభుజీ ధనేకుల అదృష్ట దీపుడు కాళ్ల శ్రీను.జార్జ్ హోరేరం. లింగంపర్తి సొసైటీ చైర్మన్ పెంట కోట మోహన్ ఓనం శ్రీనివాసరావు పెంట కోట శ్రీధర్ సాగి వెంకటరమణ కోళ్ల శ్రీనివాస్ ఆచ్చే వీరబాబు ధనేకుల రామకృష్ణ చిలకమర్తి ఆదినారాయణ ఓనం మంగ బచ్చుల శివ ,కర్రీ ప్రకాష్ రావు ,కర్రీ సుబ్బారావు వేమగిరి ధర్మరత్నం ఏలూరి రాంబాబు దేగల సత్యనారాయణ పంచాయతీ సెక్రెటరీస్ బి.పరమానంద ,వై మంజు భార్గవి , వి వి ఎస్.డి.శ్రీనివాస్, కె. సింహాద్రి, బి. దొరబాబు పకృతి వ్యవసాయ సిబ్బంది గ్రామ కూటమి నాయకులు, అధిక సంఖ్యలో రైతులు పాల్గొనడం జరిగింది

# గొల్లపాలెంలో హుండాయ్ వెన్యూ కారు చోరీ



ప్రజాభూమి ప్రతినిధి-కాజులూరు

గొల్లపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం తెల్లవారుజామున గొల్లపాలెం గ్రామంలో యు్యాందా వెన్యూ కారు చోరికి గురైంది. ఈ మేరకు శనివారం గొల్లపాలెం ఎస్సై మోహన్ కుమార్ తెలియజేశారు. గొల్లపాలెం గ్రామంలో పెద్ద వీధిలో ఉన్న నేతి భగవాన్ ఇంట్లో శుక్రవారం ఉదయం 12.00 శనివారం 4.45 సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు గేటు తాళం పగలగొట్టి ఇంటి లోపలి ప్రవేశించి డెల్ కంపెనీకి చెందిన యు్యాందా వెన్యూ ఎపి 39 కేబి 3736 నెంబర్ గల నీలి రంగు కారు దొంగిలించుకొని పోయినట్లు తెలియజేశారు. వచ్చిన ఫిర్యాదు మేరకు గొల్లపాలెం పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మోహన్ కుమార్ పేర్కొన్నారు. దర్యాప్తు లో భాగంగా క్లూస్ టీమ్ కారు చోరికి గురైన స్థలాన్ని సందర్శించి ఆధారాలు సేకరించారని ఎస్ ఐ పేర్కొన్నారు.

# విద్యార్థి దశ నుంచి ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకొంటే.... జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోగలం....

- విద్యార్థులకు సూచనలు చేసిన...
- కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్ముహన్ సగిలి



ప్రజాభూమి ప్రతినిధి-కాకినాడ

విద్యార్థి దశ నుంచి వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ విజయాన్ని ఒక అలవాటుగా మార్చుకుంటే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోగలరని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అన్నారు. జిల్లా నుంచి మాక్ అసెంబ్లీలో పాల్గొన్న విద్యార్థులతో జిల్లా కలెక్టర్ కలసి అభినందనలు తెలిపారు.

ఈనెల 26 తేది న అమరావతిలో రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యార్థులతో నిర్వహించిన మాక్ అసెంబ్లీలో కాకినాడ జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహించిన 8 మంది విద్యార్థులు, గైడ్ ఉపాధ్యాయులతో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో కాకినాడ కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ కలసి జిల్లా విద్యాశాఖాధికారి పి. రమేష్ తో కలిసి సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాక్ అసెంబ్లీలో పాల్గొన్న ప్రతి విద్యార్థితోను మాట్లాడి వారు పొందిన అనుభూతిని తెలుసుకున్నారు. విజయవాడ, అమరావతిలో చూసిన ప్రదేశాలు, కలిసిన వ్యక్తులు వివరాలను అడిగి తెలుసుకున్నారు. మారుమూల గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న మాకు మాక్ అసెంబ్లీలో తమ నియోజకవర్గాల నుంచి ప్రాతినిధ్యం వహించడం చాలా సంతోషం ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఇతర మంత్రులను స్వయంగా కలవడం, అసెంబ్లీలో ప్రజా ప్రతినిధులు వ్యవహరించే తీరు, ఒక బిల్లు సభలో ప్రవేశ పెట్టడం దగ్గర నుంచి గవర్నర్ ఆమోదం పొందే అంతవరకు ఉన్న ఆయా దశలను తెలుసుకోవడం మంచి అనుభూతిని ఇచ్చిందని విద్యార్థులు అయన కి తెలిపారు. రాష్ట్రంలో 175 మంది ఎమ్మెల్యేలలో తమకు అవకాశం రావడం తమకు దక్కిన అదృష్టంగా భావిస్తున్నామని విద్యార్థులు తమ అభిప్రాయాన్ని జిల్లా కలెక్టర్ తో పంచుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే పిల్లలకు నాణ్యమైన విద్య ఇతర నైపుణ్యాలు అందించడంతోపాటు సమాజం పట్ల అవగాహన కల్పించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి అధికప్రాధాన్యతను ఇస్తుందన్నారు. ఈనెల 26న రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో అమరావతిలో నిర్వహించిన మాక్ అసెంబ్లీలో జిల్లా నుంచి 8 విద్యార్థులు పాల్గొనడం శుభ పరిణామని ఆయన తెలిపారు. విద్యార్థి దశ నుంచే వచ్చిన ప్రతి చిన్న చిన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుంటు విజయాన్ని ఒక అలవాటుగా మార్చుకుంటే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని జిల్లా కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు చదువుతోపాటు తమ చుట్టుపక్కల సమాజం, వ్యక్తులు, పరిసరాలపై అవగాహన పెంపొందించుకోవాలన్నారు. మాక్ అసెంబ్లీలో కాకినాడ జిల్లా నుంచి ఎనిమిది మంది విద్యార్థులు చక్కటి ప్రదర్శన చేశారని విద్యార్థులను, గైడ్ టీచర్లను జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా ప్రత్యేకంగా సన్మానించి, అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాక్ అసెంబ్లీలో పాల్గొన్న విద్యార్థులు ఎస్. స్వాతి (స్పీకర్, ప్రత్తిపాడు నియోజకవర్గ, ఏపీ మోడల్ స్కూల్ శంకవరం), పి. సత్యవెంకట్ (తుని ఎమ్మెల్యే జడ్పిహెచ్ఎస్ (బెండపూడి), బి.మానస(పిఠాపురం ఎమ్మెల్యే, జడ్పిహెచ్ఎస్ నాగులపల్లి), ఐ.అవినాష్(కాకినాడ రూరల్ ఎమ్మెల్యే, జడ్పిహెచ్ఎస్ (గొల్లప్రోలు)బీ జి.శివ రాజేష్ (పెద్దాపురం ఎమ్మెల్యే, జడ్పిహెచ్ఎస్( ఉండూరు), ఎం. జాహ్నవి(కాకినాడ) అర్బన్ ఎమ్మెల్యే మున్సిపల్ గర్ల్స్ హై స్కూల్ చర్చి (స్వేర్), బి.సత్య రామాంజనేయులు (జగ్గంపేట )ఎమ్మెల్యే, జడ్పిహెచ్ఎస్ తామరాడ. పి. శివ,(జడ్పిహెచ్ఎస్ చిత్రాడ) గైడ్ టీచర్ డీవీవీ.అశోక్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# 2వ రోజు మెగా దంత వైద్య శిబిరంలో 1500 మందికి వైద్యం మరియు విద్యార్థులకు డెంటల్ కిట్లు అందజేత



ప్రజాభూమి ప్రతినిధి-పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణం రెడ్డి రాజా కళ్యాణ మండప నందు 2వ రోజు జిఎస్ఎల్ హాస్పిటల్ మరియు నియో ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో జరిగిన మెగా దంత వైద్య శిబిరంలో సుమారు 1500 మంది విద్యార్థులకు చికిత్స అందజేయడం జరిగింది.ఈ రోజు ఇ శిభిరనికి రెడ్ క్రాస్ సొసైటీ ఏపీ చైర్మన్ వై.డి.రామారావు ఈస్ట్ గోదావరి చైర్మన్ డాక్టర్ గోగినేని తరుణ్, చైల్డ్ లేబర్ కమీషనర్ వేటుకూరి సూర్యనారాయణ ముఖ్య అతిథులుగా విచ్చేశారు.అనంతరం స్కూల్ పిల్లలకి ఉచిత డెంటల్ కిట్లు అందించడం జరిగింది.శిభిర నిర్వాహకురాలు డా బుర్ర దివ్య రాజ్ మాట్లాడుతూ పిల్లలకి పళ్ళను శుభ్రం చేసుకోవడంలో ఎటువంటి ఆహారం తీసుకుంటే పళ్ళు జాగ్రత్తగా ఉంటాయి అనేదానిమీద వారికి అవగాహన కల్పించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిఎస్ఎల్ డెంటల్ హాస్పిటల్ సిబ్బంది అధిక సంఖ్యలో పేషెంట్లు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడ పోలీసుల ఆధ్వర్యంలో వివిధ పోలీస్ స్టేషన్లో నమోదైన కేసులలో 350 గ్రాములు బంగారం

- 12 కిలోల 400 గ్రాములు వెండి ఆభరణాలు స్వాధీనం..
- ఆరు కేసుల్లో 12 మంది ముద్దాయిలు అరెస్టు...
- వెండి ధర 59 లక్షల అరవై వేలు చోరీ సొత్తు స్వాధీనం...
- 40 లక్షలు విలువైన బంగారం స్వాధీనం..
- 1960 వేల విలువైన వెండి ఆభరణాలు స్వాధీనం
- వివరాలు వెల్లడించిన.. కాకినాడ జిల్లా ఎస్. పి జి. బిందు మాధవ్





ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

కాకినాడ జిల్లా పోలీసు శాఖఆధ్వర్యంలో వివిధ పోలీస్ స్టేషన్లో నమోదైన కేసులలో సుమారు 350 గ్రాముల బంగారం, 12 కిలోల 400 గ్రాముల వెండి ఆభరణాలు మొత్తంగా రూ. 59,60000రూపాయలు విలువైన చోరీ సొత్తును స్వాధీనం చేసుకుని మొత్తం 6 కేసులలో 12 మంది ముద్దాయిలను అరెస్ట్ చేయడం జరిగినదని,ఇందులో బంగారం రూ 40 లక్షలు, వెండి రూ 19,60,000 విలువ గలవని కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్ శనివారం వెల్లడించారు . ఈ చోరీ కేసులకు సంబంధించిన పూర్వపరాలు ఎలా ఉన్నాయి. అన్నవరం ఇంటి దొంగతనం కేసు నమోదైంది. దీనిలో 172 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసున్నామని చెప్పారు. ఒక ముద్దాయి సిహెచ్ ఎల్లాజీ (పాత ముద్దాయి) అరెస్ట్ చేశామనిఆయన తెలిపారు. ఇతనిపై గతంలో 20 బైక్ దొంగతనాలు, రెండు హెచ్ పి కేసులు కలవు. ప్రత్తిపాడు గోల్డ్ షాప్ చోరీ కేసు మొత్తం 11 కేజీల వెండి ఆభరణాలు దొంగతనం.నిందితులు 11 మంది (7 మంది కార్ గ్యాంగ్ ం 4 మంది (లోకల్ గ్యాంగ్)వీరిలో 9 మంది నిందితులను అరెస్ట్, ఇద్దరు కార్ గ్యాంగ్ సభ్యులు పరారీలో ఉన్నారు. వీరిపై కావలి, నల్లజర్ల పీ.ఎస్ లలో కూడా కేసులు ఉన్నాయి.జగ్గంపేట తుని విజయవాడ పరిధిలో జరిగిన బ్యాగ్ లిఫ్టింగ్ కేసులు నమోదు కాగా జగ్గంపేట పోలీసులు మొత్తం 176 గ్రాముల బంగారు ఆభరణాలు (విలువ సుమారు రూ. 20 లక్షలు) స్వాధీనం చేశారు. కేసులు నమోదయి ఉన్నాయని చెప్పారు.(ఏ ) జగ్గంపేట పోలీస్ స్టేషన్ లో బాధితురాలు రమాదేవి అన్నవరం నుంచి జె వి ఆర్ వరకు ప్రయాణంలో బ్యాగ్ లోని హారం ం 2 నెక్లెస్‌లు వెరసి 95 గ్రాములు చోరీ కేసు(బి ) జగ్గంపేటబాధితురాలు: ఆర్ . కుమారి ఆర్ టీ సి కాంప్లెక్స్ వద్ద జత ముత్యాలు, జత చెవిదిద్దులు, రింగ్ మొత్తం 11 గ్రాములు చోరీ.( సి ) ఎన్టీఆర్ జిల్లా గవర్నర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని లెనిన్ సెంటర్ బస్ స్టాప్ వద్ద జరిగిన చోరీ 55 గ్రాములు బంగారం మాయం.(డి (తుని పట్టణం లో గొల్ల అప్పారావు సెంటర్ వద్ద జరిగిన ఘటన జరిగింది. ఈ చోరీ కేసుల15 గ్రాములు చోరీ జరిగింది.అంతర్‌జిల్లా మహిళా దొంగల గ్యాంగ్ అరెస్ట్ నవంబర్ 28వ తేదీన పెద్దాపురం ఎస్డిపిఓ శ్రీహరి రాజు ఆధ్వర్యంలో, జగ్గంపేట సీఐ వై ఆర్ కే , ఎస్ ఐ లు టీ రఘునాథరావు, జి . సతీష్ తదితరుల బృందంఅరెస్టు చేసిన వారిలో గేరక వరలక్ష్మి, యాగరిపల్లి కాల్వగట్టు, తాడేపల్లిగూడెం గతంలో 6 కేసులు కలవు సఖినేటిపల్లిలో రెండు నూజివీడులో రెండు , ఏలూరు మూడు టౌన్ లోఒకటి తల్లపూడిఒకటి రెండవ నిందితురాలు మరసాని సత్యవేణి ఏ ఎర్ర సాని సత్యవేణి వద్ద నుండి స్వాధీనం జగ్గంపేట, తుని, గవర్నర్‌పేట తదితర 4 కేసులకు సంబంధించిన మొత్తం 176 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం. అభినందనలు తెలిపారు.ఈ కేసుల విజయవంతమైన విచారణ, నిందితుల అరెస్టులో ప్రత్యేక పాత్ర పోషించిన జగ్గంపేట సి ఐ వై ఆర్ కే శ్రీనివాస్ రావు తోపాటు జగ్గంపేట ఎస్సై రఘునాధరావు, కిర్లంపూడి ఎస్సై జి . సతీష్, పోలీస్ కానిస్టేబుల్ జై రామ్, జగ్గంపేట, కిర్లంపూడి పోలీసుల బృందాన్నికాకినాడ జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ అభినందించారు.మీరు చెబితే ఈ నోట్‌ను పత్రికా శీర్షిక, బుల్లెట్ పాయింట్లు, సోషల్ మీడియా కోసం చిన్న వర్షన్, లేదా ఇంగ్లీష్ ప్రెస్ నోట్ రూపంలో కూడా సిద్ధం చేసి ఇస్తాను.ప్రత్తిపాడు జువెలరీ షాప్ దొంగతనం కేసు రికవర్డ్ ప్రాపర్టీ 11 కేజీల వెండి వస్తువులు ఉన్నాయి. కేసు వివరాలు ఇలా ఉన్నాయి. గత సెప్టెంబర్ 24వ తేదీ అర్ధరాత్రి సమయంలో ప్రత్తిపాడు మెయిన్ రోడ్డులో గల శ్రీ సురేష్ జువెలరీ షాప్ షట్టర్ పగులగొట్టి గుర్తు తెలియని దొంగలు సుమారు 11 కేజీల వెండి ఆభరణాలు దొంగిలించారు. దుకాణ యజమాని గొంతిన సురేష్ ఫిర్యాదు మేరకు ప్రత్తిపాడు పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయబడింది.దర్యాప్తు వివరాలు ఇలా ఉన్నాయి. ప్రత్తిపాడు సీఐ బి.సూర్య అప్పారావు, ప్రత్తిపాడు ఎస్ ఐ ఎస్. లక్ష్మీకాంతం ప్రత్యేక బృందాలతో చేపట్టిన దర్యాప్తులో నెల్లూరుకు చెందిన ప్రధాన నిందితుడు షేక్ ఫక్రుద్దీన్ బిషనై, అతని సహచరులు,మధ్యప్రదేశ్ డకాయిటీ గ్యాంగ్ సభ్యులతో కలిసిమొత్తం 10 మంది ఈ దొంగతనంలో పాల్గొన్నట్లు నిర్ధారించారు.అరెస్టయిన 6 మంది నిందితులుషేక్ ఫక్రుద్దీన్ బిషనై ప్రధాన నిందితుడు కాగా రెండవ నిందితుడు కేషు మెహదా ( మధ్యప్రదేశ్) మూడవ నిందితుడు బారిక్ సింగ్ నల్గొవ నిందితుడు రఘాన్ హాటియా ( మధ్యప్రదేశ్ ) ఐదవ నిందితుడు హీరు ( మధ్యప్రదేశ్ ) ఆరవ నిందితుడు వెం వా రం కల్లు మెహదా ( మధ్యప్రదేశ్ )గా ఉన్నారు. ఈ ఆరుగురిని నల్లజర్ల పోలీస్ స్టేషన్ లో పరిధిలో దొంగతనం కేసులో అరెస్ట్ చేసి రిమాండ్ చేశారు.ప్రధాన నిందితుడు ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా, దొంగిలించిన వెండి వస్తువులను తాడేపల్లిగూడెం మండలం, తాడేపల్లిలోని కర్రీ సాయి చంద్రారెడ్డికి అమ్మడానికి ఇచ్చినట్లు తేలింది.తణుకు జైలులో ఉన్న అతన్ని పి టీ వారెంట్ పై తీసుకువచ్చి విచారించగా, అతని ఇంటి వద్ద నుండి మొత్తం 11 కేజీల వెండి ఆభరణాలు స్వాధీనం చేయడం జరిగింది.ఇంకా మధ్యప్రదేశ్‌కు చెందిన ఇద్దరు , నెల్లూరుకు చెందిన ఇద్దరు ముద్దాయిలు అరెస్ట్ కావాల్సి ఉంది.అన్నవరం ఇంటి దొంగతనం కేసు అన్నవరం పోలీస్ స్టేషన్ పరిధి లో 16 తులాలు బంగారు ఆభరణాలు, 1కే జి 40 గ్రాముల వెండి వస్తువులు రికవరీ చేసి కేసు నమోదు చేశారు. ఈ దొంగతనం గత సెప్టెంబర్ నెల 4వ తేది రాత్రి 10.30 గంటలకు గాయత్రి కాలనీ మెట్ట అన్నవరం గ్రామానికి చెందినగుత్తిన పవన్ హరిప్రసాద్ ఇంటికి దొంగలు వెనుక తలుపు పగులగొట్టి ప్రవేశించి దొంగతనం చేశారు.దర్యాప్తు అనంతరం అరెస్టు చేసి ముద్దాయి చినమాన ఎల్లాజీ ఏ రాజు చేపల ఉప్పాడ, (భీమిలి మండలం ), విశాఖపట్నం జిల్లా అనేవాడిని నిందితుడిగా గుర్తించి అరెస్ట్ చేసి అతని వద్ద నుండి మొత్తం ప్రాపర్టీ పూర్తిగా రికవరీ చేశారు.ఈ రెండు కేసులను విజయవంతంగా ఛేదించినందుకు కాకినాడ జిల్లా ఎస్ పి జి.బిందు మాధవ్ అభినందించిన అధికారులు సిబ్బంది పెద్దాపురం ఎస్ డి పి ఓ డి శ్రీహరి రాజు ప్రత్తిపాడు సీఐ బి సూర్య అప్పారావు, ప్రత్తిపాడు ఎస్ ఐ ఎస్ లక్ష్మీకాంతం అన్నవరం ఎస్ ఐ జె.శ్రీహరి బాబు , అదనపు ఎస్ ఐ ఎల్.ప్రసాద్ , ప్రత్తిపాడు, అన్నవరం పోలీస్ స్టేషన్ల సిబ్బంది.

# రైతులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంది

**ప్రతి వరి గింజ,బస్తా ను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది**
**వరి ధాన్యం కొనుగోలు లో రాష్ట్ర ప్రభుత్వం ఒక చరిత్ర సృష్టిస్తున్నాము**
**రాష్ట్రంలో 51 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు**
**ఇప్పటికే 11 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేసాము**
**2300 కోట్లు రైతుల కు ఖాతాకు జమచేసాము**
**24 గంటలలోనే రైతుల బ్యాంక్ ఖాతాలకు జమ చేస్తున్నాము**
**రైతుల పడ్డ కష్టానికి ప్రభుత్వం గుర్తింపు ఇస్తున్నాము**
**సాంకేతికంగా కొన్ని చిన్న చిన్న సమస్యలు ఉన్నాయి,సరిచేసుకుంటున్నాము**
**బాపట్ల జిల్లాలో రెండు లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది**
**జిల్లాలో వ్యవసాయ శాఖ అధికారుల అంచనాలు 3 లక్షల మెట్రిక్ టన్నులు సంక్రాంతి, లేదా మార్చి వరకు కొనుగోలు చేస్తాము**
**ఖరీఫ్ సాగులో రైతు పండించిన ప్రతి బస్తాను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది**
**రాష్ట్ర పౌరసరఫరాలు మరియు వినియోగదారుల వ్యవహారాల శాఖామంత్రి నాదెండ్ల మనోహర్**

రేపల్లె ప్రజాభూమి ప్రతినిధి

వరి పండించిన రైతులకు ఎలాంటి చిన్న ఇబ్బందులు లేకుండా రైతులు నుండి వరి ధాన్యం ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రాష్ట్ర పౌరసరఫరాలు మరియు వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్



పేర్కొన్నారు.శనివారం మధ్యాహ్నం రేపల్లె నియోజకవర్గం,చెరుకుపల్లె మండలం, నడింపల్లి గ్రామం,రైతు సేవ కేంద్రం వద్ద వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తో కలిసి మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లు ఇచ్చే సూచనలు, ప్రోత్సాహం వల్లే కేంద్ర ప్రభుత్వం నిబంధనల మేరకు రాష్ట్రంలో 51 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేయడానికి సిద్దంగా ఉన్నామన్నారు. రాష్ట్రంలో వరి ధాన్యం పండించిన ప్రతి రైతుకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రతి గింజ ప్రతి బస్తా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు. రైతుల పడ్డ కష్టానికి తగిన గుర్తింపు భరోసాను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందన్నారు. రాష్ట్రంలో ఈ సంవత్సరం వరి ధాన్యం కొనుగోలులో ఒక చరిత్ర సృష్టిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలోనే ప్రతి రైతుకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. రాష్ట్రంలో 51 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు ఇప్పటికే 11 లక్షల మెట్రిక్ టన్నులు వరి ధాన్యాన్ని కొనుగోలు చేసిందని,రూ.2300 కోట్లు రైతులకు బ్యాంక్ ఖాతాలకు జమ చేయడం జరిగిందని తెలిపారు. 24 గంటల్లోనే రైతుల బ్యాంక్ ఖాతా డబ్బులు జమ చేస్తున్నామని తెలిపారు.రైతులు దళారులను నమ్మకుండా రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన మద్దతు ధరకు ధాన్యం అమ్మకాలు చేసుకోవాలని, కొద్దిమంది నేతలు అన్యాయంగా అబద్దాలు ప్రచారం చేస్తున్నారని, రైతులు అలాంటి వారి ఆటలు పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు, మూడు నెలల్లో జరగాల్సిన ప్రక్రియ వాతవరణంలో వచ్చిన మార్పులతో రైతుల ఆందోళనను గుర్తించి ముందే ధాన్యం సేకరిస్తున్నామన్నారు..ప్రభుత్వం చాలా వేగంగా స్పందించి చర్యలు తీసుకుంటున్న విషయం రైతులు కూడా అర్థం చేసుకోవాలన్నారు.. దళారులు రైతులను మాయ మాటలతో మోసం చేసేలా వ్యవహరిస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం 75 కిలోల బస్తాకు రూ. 1792 రూపాయలు మద్దతు ధర చెల్లిస్తుందన్నారు. వర్షాల నుంచి రైతులను ఆదుకునేందుకు టార్పాలిన్ పట్టాలు రైతు సేవ కేంద్రాల ద్వారా అందజేస్తున్నామని తెలిపారు. దళారీల అబద్దాలు నమ్మి రైతులు తక్కువ రేటుకు ధాన్యం అమ్ముకోవద్దని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

రైతులను తప్పుదోవ పట్టించేలా కొంతమంది అబద్దాలు ప్రచారం చేస్తున్నారన్నారు రైతులు జాగ్రత్త ఉండాల న్నారు.రాజకీయంగా అసత్యాలు ప్రచారం చేస్తున్న వారికి రైతులే సమాధానం చెప్పాల న్నారు. సివిల్ సప్లయిస్ శాఖ అధికారులు రైతుల కోసం ఎంతో చిత్తశుద్ధితో పని చేస్తుం దన్నారు. ఈ సందర్భంగా కొంత మంది రైతు లకు మంత్రి జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ చేతులమీదుగా టార్పాల్స్ పట్టాలను రైతులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో రేపల్లె ఆర్ డి ఓ.యన్. రామలక్ష్మి, జిల్లా పౌర సరఫరాల శాఖ, డి యం.వి.శ్రీలక్ష్మి, డి ఎస్ ఓ.బాషా, ఇంచార్జి వ్యవసాయ అధికారిణి అన్నపూర్ణ, మండల తహాశీల్దార్ చి. హెచ్. పద్మావతి, యం పి డి ఓ.మహబూబ్ సుబాని,ప్రజాప్రతినిధులు, గ్రామ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కాటసాని వెంకటరెడ్డికి కృష్ణ శారద డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ నాగార్జునరెడ్డి

# ఘనంగా సన్మానం

ప్రజాభూమి పోరుమామిళ్ల :

పోరుమామిళ్ల శ్రీకృష్ణ శారద డిగ్రీ కళాశాల నందు . పోరుమామిళ్ల మండలం. తిమ్మారెడ్డిపల్లి పంచాయతీ.తోకలపల్లి గ్రామానికి చెందిన కాటసాని వెంకటరెడ్డికి . వారు చేస్తున్న సామాజిక సేవ. కార్యక్రమాలను గుర్తించి హైదరాబాదు రవీంద్ర భారతిలో డాక్టర్ రేటు పట్టా ఇచ్చినందులకు గాను. మాజీ పంచాయతీరాజ్ అండ్ రూరల్ డెవలప్మెంట్ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి. ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా నాగార్జునరెడ్డి మాట్లాడుతూ. కాటసాని వెంకట్ రెడ్డి సామాన్య రైతు కుటుంబంలో పుట్టి 21. సంవత్సరాలు ఆర్మీలో పని చేయడం జరిగింది. గత 12. సంవత్సరాలుగా శ్రీరామ సేవా సమితి నీ స్థాపించి సామాజిక కార్యక్రమాల్లో పాల్గొంటూ. బీద విద్యార్థిని. విద్యార్థులకు .పుస్తకాలు బ్యాగులు. పెడ్స్. పెన్సిల్లు. ఇవ్వడం. దేవాలయ నిర్మాణాలకు సహాయం చేయడం. కరోనా టైంలో మందులు. నిత్యావసర వస్తువులు.కూరగాయలు. పంపిణీ చేయడం. అన్నదాన కార్యక్రమాలు. చేయడం. అలాగే. బెంగళూరులో కూడా అనేక సేవా కార్యక్రమాలు చేయడం.కరోనా టైం లో కూడా నిత్యవసర వస్తువులు పంచిపెట్టడం జరిగింది. తనకున్నంతలో పదిమందికి సహాయం చేయాలన్న తపనతో ఆయన సేవలను గుర్తించి. వెంకట్ రెడ్డిని సన్మానించడం జరిగిందని. ఇటువంటి వారు .ప్రజలకు నిస్వార్థంగా పనిచేయడం చాలా అరుదుగా ఉంటారని. ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో. కృష్ణ శారద డిగ్రీ కళాశాల అధ్యాపకులు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ హైదర్ వలీ సంతాప సభ

ప్రజాభూమి, ధర్మవరం

ధర్మవరం పట్టణంలోని ఎంజి హోమ్ నందు శనివారం కామ్రేడ్ హైదర్ వలీ సంతాప సభను సిపిఎం పార్టీ సిఐటియు నాయకులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి,ఓబులు , జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు(జెవివి) డాక్టర్ ఆది శేషు, శ్రామిక మహిళ కన్వీనర్ డి,దిల్షాద్ పాల్గొన్నారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి జంగాలపల్లి పెద్దన్న, (సిఐటియు సీనియర్ నాయకులు)ఎస్హెచ్ బాష, సిపిఐ ధర్మవరం నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అయూబ్ ఖాన్, సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి శేషంపల్లి మారుతి, సిపిఐ పట్టణ కార్యదర్శి పూలశెట్టి రవికుమార్, ట్రాన్స్పోర్ట్ రంగం జిల్లా కార్యదర్శి పెదబల్లి బాబా, ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కామ్రేడ్ హైదర్ వలి గత 16 సంవత్సరాల కాలంగా ఆటో కార్మికుడిగా, స్థానిక సిఐటియు నాయకుడిగా, ఉమ్మడి జిల్లా ట్రాన్స్పోర్ట్ రంగం అధ్యక్షుడిగా ఎన్నో సేవలు అందించారని, ఆటో కార్మికుల హక్కులకై ఎన్నో పోరాటాలలో పాల్గొన్నారని, ఆయన లేని లోటు పార్టీకి, సంఘానికి, తీర్చలేనిదన్నారు. కార్మికుల సమస్యలే కాకుండా, స్థానికంగా ఎవరికి ఏ సమస్య వచ్చినా వారి సమస్య తీర్చడానికి కృషిచేసేవారన్నారు.ఇలాంటి వ్యక్తి మామధ్య భౌతికంగా లేకున్నా, ఆయన ఆశయాలు మా వెంటే ఉంటాయన్నారు. ఈ సందర్భంగా కామ్రేడ్ హైదర్ వలి సంతాపంతెలియజేస్తు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు జెవి రమణ, ఎల్ ఆదినారాయణ,చేనేత రంగం నాయకులు గుంపు హరి, ఖాదర్ బాషా, వెంకటనారాయణ, వెంకటస్వామి, ట్రాన్స్పోర్ట్ రంగం నాయకులు, ఎస్. రఫీ, అబ్బాస్,ఖలీల్,అంగన్వాడి యూనియన్ నాయకులు దీన, విజయలక్ష్మి, అరుణ, ఆశ వర్కర్స్ నాయకురాలు ఇర్ఫాన, మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు ఏం,బాబు, ముకుంద, లక్ష్మీ ఓబులేసు, వెంకటేష్, శ్రీ సత్య సాయి వాటర్ వర్కర్స్, నాయకులు ఈశ్వరయ్య. తదితర కార్మికులు పాల్గొన్నారు.




## స్థానిక సంస్థల ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉండాలి

సంస్థగత నిర్మాణ కార్యకర్తల సమావేశం
కన్యాకుమారి ఎంపీ విజయ్ వసంత్




ప్రజాభూమి,పులివెందుల

పులివెందులలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం పులివెందుల నియోజకవర్గంలో మండలాల నాయ కులతో , కార్యకర్తలతో సంస్థాగత నిర్మాణ కార్యక్ర మం పులివెందుల నియోజకవర్గం ఇంచార్జ్ ధ్రువ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్య క్రమానికి కన్యాకుమారి ఎంపీ విజయ్ వసంత్, ఏఐసిసి సెక్రటరీ గణేష్ యాదవ్, డిసిసి అధ్యక్షు రాలు విజయ జ్యోతి, ఏపీ పీసీసీ ప్రధాన కార్యదర్శి తమ్మటం నరసింహులు, రాష్ట్ర లీగల్ సెల్ చైర్మన్ సోమశేఖర్, డిసిసి ఉపాధ్యక్షుడు డాక్టర్ సుబ్రహ్మ ణ్యం, మదనపల్లి ఇంచార్జ మల్లెల పవన్ కుమార్ రెడ్డి, లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసేందుకు సిద్ధంగా ఉండాల న్నారు. ఇప్పటినుండే కార్యాచరణలు పూర్తి చేయాలన్నారు. ఓటర్ లిస్టులో పేర్లు మార్పులు చేర్పులు ఉంటే సరిచూసుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల పార్టీ అన్నారు.



నాయకులు ప్రజలకు ఎప్పటికీ అందుబాటులో ఉండి వారి సమస్యలను తెలుసుకుంటూ ముందుకు వెళ్లాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల కోసం నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామాల లో పర్యటించాలన్నారు.అధ్యక్షురాలు వైయస్ షర్మిల ఆదేశాల మేరకు స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగావాలన్నారు. ఈ కార్యక్రమంలో పులివెందుల మండలాధ్యక్షులు శివ కళ్యాణ్ రెడ్డి, పులివెందుల నగర్ అధ్యక్షులు భోనాల ఖాదర్ వల్లి, లింగాల మండలఅధ్యక్షులు శంకర్ రెడ్డి, పులి వెందుల నియోజకవర్గ కాంగ్రెస్ మహిళా అధ్యక్షు లు విజయ, పులివెందుల మైనారిటీ నియోజకవర్గ అధ్యక్షులు అబ్దుల్, జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుమల శెట్టి వేమయ్య,జిల్లా కార్యదర్శి సాయి కుమార్ రెడ్డి, వేంపల్లి మండల అధ్యక్షులు రామకృ ష్ణ, కిసాన్ చల్ అధ్యక్షుడు పసుపులేటి బద్రీనాథ్, చక్రాయపేట మండల అధ్యక్షుడు రామాంజనేయ రెడ్డి, వైస్ చైర్మన్ అంజి నాయక్, జిలాన్ తదితరు లు పాల్గొన్నారు.

## సైన్స్ ఫేర్ లో ప్రత్యేక ఆకర్షణగా నిర్మలా విద్యార్థుల ప్రతిభ

విజయవాడ ప్రజాభూమి ప్రతినిధి



విజయవాడలోని నిర్మల హైస్కూల్‌లో శనివారం నిర్వహించిన సైన్స్ ఫేర్ అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమానికి పటమట సీఐ పావన కిషోర్ ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. ముఖ్య అతిథిగా రెవరెండ్ సిస్టర్ బ్లాంచ్ డి'మెల్లో పాల్గొనగా, ప్రిన్సిపాల్ సిస్టర్ గిబి ఆంటోని విద్యార్థుల సృజనాత్మకత, విమర్శనాత్మక ఆలోచనా శక్తిని అభినందించారు. సైన్స్, గణితం, సోషల్ స్టడీస్, కంప్యూటర్, ఆర్ట్ , క్రాఫ్ట్ విభాగాల ఉపాధ్యాయులు చురుకుగా పాల్గొని, ప్రతి విభాగం నుంచి విద్యార్థులు అనేక వర్కింగ్ మోడల్స్‌ను సిద్ధం చేశారు. ఆర్ట్ గ్యాలరీలో విద్యార్థుల కళాత్మక ప్రతిభ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విద్యార్థులు, ఉపాధ్యాయుల సమిష్టి కృషితో ఫేర్‌ను విజయవంతంగా నిర్వహించినందుకు కరస్పాండెంట్ సిస్టర్ రోబిల్ మాథ్యూ అభినందించారు. విద్యార్థుల తల్లి దండ్రులు పెద్దయెత్తున కార్యక్రమానికి హాజరయ్యారు.



## భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు

ప్రజాభూమి, పుట్లూరు



పుట్లూరు మండలంలోని కొండు గారి కుంటగ్రామానికి చెందిన వల్లెపు వెంకటరమణ వయసు 35 సంవత్సరాలు తండ్రి వల్లపు వెంకటస్వామి అను అతను ఈనెల 26వ తేదీన మధ్యాహ్నం 3. 20 గంటల సమయంలో ఇంటి నుండి బహిర్భూమికి వెళ్తున్నానని తన భార్యకు చెప్పి ఇంటి నుండి వెళ్లి తిరిగి ఇంటికి రాలేదని వల్లెపు వెంకటరమణ భార్య వల్లపు గీతాంజలి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీస్ సిబ్బంది తెలిపారు.

## విశ్వనాథ పై కేసు నమోదు చేసిన పోలీసులు

ప్రజాభూమి, పుట్లూరు

పుట్లూరు మండలం, కోమటికుంట్ల గ్రామానికి చెందిన జిల్లా చిన్న రామాంజినేయులు( సర్పంచు) తన తోట వద్దకు మోటార్ సైకిల్ నందు వెళ్లి తిరిగి ఇంటికి వస్తుండగా కోమటికుంట్ల గ్రామం శివారులో గల చెరువు వద్ద రాగానే కోమటికుంట్ల గ్రామానికి చెందిన దాదిని శేఖర్ కుమారుడు దాదిని విశ్వనాధ్ @పులికేసి అను అతను అడ్డగించి ఏలాంటి కారణం లేకుండా దాడి చేసి ఎడమ చేయి చిటికిన వెలును విరచి, నానా దుర్భాషలు తిట్టినందులకు గాను జిల్లా చిన్న రామాంజనేయులు (సర్పంచ్) ఇవ్వబడిన ఫిర్యాదు మేరకు పుట్లూరు పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసినట్లు పోలీస్ సిబ్బంది తెలిపారు.

## అరటికి 15 రోజుల్లో గిట్టుబాటు ధర

**భారతీయ జనతా పార్టీ సింగనమల నియోజకవర్గం అసెంబ్లీ కో కన్వీనర్ కుందూ శ్రీనివాసుల రెడ్డి**

ప్రజాభూమి, పుట్లూరు




భారతీయ జనతా పార్టీ సింగనమల నియోజకవర్గం అసెంబ్లీ కో కన్వీనర్ కుంద శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశంనిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశంలో 70% మంది ప్రజలు వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్నారు. అలాగే మన అనం తపురం జిల్లాలోని చాలామంది రైతు లు అట్టిపంట వేయడం జరిగినది. ఆ అరటికి 15 రోజుల్లో గిట్టుబాటు ధర వస్తుందని ఢిల్లీ మార్కెట్ దారులు మరియు ఎక్స్పోర్ట్ చేస్తున్న వ్యాపారులు చెప్తున్నారు. కావున రైతులు ఈ 15,20 రోజులు పంటను నిలబెట్టుకోవాల్సిందిగా మరియు మహారాష్ట్ర,ఉత్తరప్రదేశ్ ,నాగపూర్ లో అరటి పంటలు పూర్తిగా క్రాప్ అయింది కావున అరటి పంటకు రేటు వచ్చే అవకాశం ఉందని పలువురు వ్యాపారస్తులు చెబుతున్నారు. కావున రైతులు 15 ,20 రోజులు పంటను నిలబెట్టుకోవాల్సిందిగా మరియు 15 ,20 రోజుల్లో క్రాప్ చేసిన పంటకు గిట్టుబాటు ధర రైతులకు కల్పించేందుకు, మరియు 2025 సంవత్సరంలో సింగనమల నియోజకవర్గం లోని రైతులకు,ఖరీఫ్ సీజన్ లో వర్షాభావ పరిస్థితి వలన రైతులకు పంట నష్టం జరిగింది. ఈ పంటలకు ఇన్పుట్ సబ్సిడీ మరియు ఇన్సూరెన్స్ వచ్చేలా కృషి చేయాలని ,స్థానిక కూటమి ఎమ్మెల్యే గారికి విన్నపము చేస్తున్నాము.అలాగే సుబ్బరాయుడు సాగర్ నీటిని విడుదల చేయు గేట్లు త్వరగా మరమ్మతులు చేయించి, త్వరగా నీటిని పుట్లూరు మండలానికి విడుదల చేయవలసిందిగా, చెరువులను నీటితో నింపవలసిందిగా కోరుతున్నాము. కూటమి ప్రభుత్వం హార్టీ కల్చర్ టిం తో రైతు అవగాహన సదస్సు నిర్వహించడం జరుగుతున్నది. .ఈ కార్యక్రమములో బిజెపి నాయకులు రామ్మోహన్ ,రామ్ రెడ్డి నరసింహారెడ్డి, మధుసూదన్ రెడ్డి, ఆంజనేయులు పాల్గొనడం జరిగినది.

## ప్రమాదకర అగర్బత్తీలు వాడకండి

### ఒంటిమిట్టలో వ్యవసాయ శాఖ హెచ్చరిక

**మెపర్ పూత్రిన్ కల్తీతో ఆరోగ్యానికి తీవ్ర ముప్పు ..**
**దుకాణాలపై తనిఖీలు**




ప్రజాభూమి, ఒంటిమిట్ట:

దోమల నివారణ పేరిట మార్కెట్లో విక్రయిస్తున్న ఆషికాష్ స్లీప్‌వెల్ బ్రాండ్ అగర్బత్తీలను వినియోగించవద్దని ఒంటిమిట్ట మండల వ్యవసాయ అధికారి ఎన్. మంజులరాణి ప్రజలను అప్రమత్తం చేశారు. శనివారం పట్టణంలోని పలు ఏజెన్సీలు, రిటైల్ దుకాణాలు, నిల్వ గదులపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించిన తర్వాత ఆమె ఈ హెచ్చరిక జారీ చేశారు వ్యవసాయ అధికారి తెలిపారు ఈ బ్రాండ్ అగర్బత్తీలలో మెపర్ పూత్రిన్ అనే అత్యంత ప్రమాదకర పురుగుమందు అవశేషాలు ఉన్నట్లు ప్రయోగశాల పరీక్షల్లో తేలిందని చెప్పారు. ఈ రసాయనం శ్వాసకోశాన్ని తీవ్రంగా దెబ్బతీసే లక్షణం కలిగిఉందని, దీర్ఘకాలికంగా ఈ వాసనను పీల్చడం వల్ల ఆస్తమా, అలర్జీలు, శ్వాసలో ఇబ్బందులు, ఊపిరితిత్తుల సంబంధిత వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని ఆమె హెచ్చరించారు తనిఖీల్లో అటువంటి బ్రాండ్‌కు చెందిన భారీగా నిల్వలు, విక్రయాలు కొనసాగుతున్నట్లు గుర్తించినట్లు ఆమె వెల్లడించారు. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా తక్షణమే ఇలాంటి ఉత్పత్తుల వినియోగాన్ని మానుకోవాలని సూచించారు ప్రమాదకర రసాయనాలు కలిగిన అగర్బత్తీలను విక్రయించే వ్యాపారులపై క్రిమిసంహారక చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం" అని హెచ్చరించారు. వినియోగదారులు కూడా ఈ ఉత్పత్తులను గుర్తించిన వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని కోరారు ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడం కోసం నియంత్రణ చర్యలను మరింత బలోపేతం చేస్తామని వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు.

## మంచి ఫలితాలతో, ఉన్నత స్థాయికి చేరుకోవాలి

- ఘనంగా హెచ్ఎం పదవి విరమణ విడ్కోలు

ప్రజాభూమి, వేంపల్లె



వచ్చే పదోతరగతి పరీక్షల్లో విధ్యార్థులు మంచి ఫలితాలు సాధించి, ఉన్నత స్థాయికి చేరుకోవాలని హెచ్ఎం శివమునెమ్మ ఆకాంక్షించారు. శనివారం స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో హెచ్ఎం శివమునెమ్మ పదవి విరమణ విడ్కోలు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం ఇంఛార్జీ హెచ్ఎం శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికీ పదవి విరమణ తప్పదని, శివమునెమ్మ తన 43 ఏళ్ల సుదీర్ఘ కాలంలో ఉపాధ్యాయ సేవలు ఎంతో గొప్ప కార్యమన్నారు. ఆమె సేవలు ఎన్నటికీ మరవలేనివని కొనియాడారు. అలాగే శివమునెమ్మ మాట్లాడుతూ దాదాపు మూడేళ్ల పాటు ఈ పాఠశాలలో హెచ్ఎం గా సేవలు అందించే భాగ్యం కలిగిందని, చాలా సంతోషంగా ఉందన్నారు. సిబ్బంది, విద్యార్థులు పరస్పర చక్కని సహకారం అందించారని, పేరు పేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల సిబ్బంది ఇదే స్ఫూర్తితో పనిచేస్తూ ఉత్తమ విద్యార్థులను సమాజానికి అందించాలని ఆకాంక్షించారు. పదవి విరమణ సందర్భంగా ఎన్సిసి, స్కౌట్ విధ్యార్థులు, సిబ్బంది పూల జల్లులతో ర్యాలీ నిర్వహించారు. అలాగే శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ దత్తాత్రేయ స్వామివారికి శ్రీదత్త జయంతి సప్తాహ మహోత్సవం



ప్రజా ప్రతినిధి–పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో ప్రసిద్ధి గాంచిన శ్రీ రాజరాజేశ్వరి ఉమాకుకేశ్వర స్వామి పాదగయా క్షేత్రంలో స్వయంభూ గా వెలసినటువంటి శ్రీ దత్తాత్రేయ స్వామి వారికి శ్రీ దత్త జయంతి సప్తాహ మహోత్సవములు ది.28.11.2025 నుండి ది.04.12.2025 వరకు జరుగును. అందులో భాగంగా రెండవ రోజు అనగా స్వామి వారికి ఏకాదశ రుద్రాభిషేకం, దత్త ఆవాహనం మరియు సహస్ర పుష్పార్చన పాదగయా క్షేత్ర వంశపారంపర్య అర్చకులచే నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఆలయ సహాయ కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి శ్రీ కాట్నం జగన్మోహన్ శ్రీనివాస్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడలు విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి తోడ్పడుతాయి

- శ్రీ చైతన్యలో అటాహసంగా ప్రారంభమైన స్పోర్ట్స్ మీట్.
- ప్రధానోపాధ్యాయులు నాగమణి....



ప్రజా భూమి ప్రతినిధి–కాకినాడ

కాకినాడలోని శాంతినగర్ లో ఉన్న శ్రీ చైతన్య ప్రైమరీ విభాగంలో శనివారం అట్టహాసంగా స్పోర్ట్స్ మీట్ ప్రారంభమైంది. పాఠశాలల ఏ.జీ.ఎం సురేష్ నిర్వహణలో పాఠశాలల ఆర్.ఐ గోపీనాథ్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వేలంగి హై స్కూల్ పి.డి, కాకినాడ జిల్లా స్కూల్ గేమ్స్ సెక్రటరీ కే. శ్రీనివాస్ లు స్పోర్ట్స్ మీట్లో పాల్గొని శాంతికేతనాన్ని ఎగురవేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ క్రీడలలో గెలుపు, ఓటములు సహజమని, క్రీడలతో మనకు మంచి ఆరోగ్యం లభిస్తుందని చదువుతో పాటుగా సంస్కృతి, సంప్రదాయాలు నేర్చుకోవాలన్నారు. ప్రతి విద్యార్థికి ఏకాగ్రత అకుంఠిత దీక్ష ఉండాలని ఆటల్లో గెలుపొందిన ప్రతిసారి గెలుపు విలువ తెలుస్తుందన్నారు. ఆటలు ఆడడం వల్ల మనోవికాసం కలుగుతుందని ఇవి విద్యాపరంగానూ, ఉద్యోగ పరంగాను క్రీడలు ఎంతో ప్రయోజనం కల్గుతుందని ఆయన సూచించారు. విద్యార్థులు మొబైల్ ఫోన్స్ వల్ల శారీరక శ్రమను చేయలేకపోతున్నారని తద్వారా వారు అనుకున్న స్థానానికి వెళ్లలేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు.

అనంతరం క్రీడలలో గెలుపొందిన చిన్నారులకు మెడల్స్ ప్రశంసా పత్రాలను అందజేశారు. తదుపరి పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు నాగమణి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయని జట్టుకృత్యం అలవడుతుందని తెలిపారు . ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు మార్చ్ ఫాస్ట్ నిర్వహించారు. అనంతరంజరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కాకినాడ -2 ప్రిన్సిపాల్ సుల్తానా కాకినాడ -7 ఐ.పీ.ఎల్ ప్రిన్సిపల్ రాఘవేంద్ర జోనల్ ఇంచార్జ్ శేషశ్రీ ప్రైమరీ ఇంచార్జ్ విశ్వప్రియ, ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ శైలజ, పి. ఈ. టి భీమన్న స్వామి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## ప్రథమ చికిత్స పై సర్టిఫికేట్ కోర్స్ ఆరు రోజుల శిక్షణ శిభిరం ముగింపు

-ఇంచార్జ్ ప్రిన్సిపల్ కె. వెంకటేశ్వర రావు



ప్రజా భూమి ప్రతినిధి–ఏలేశ్వరం

ఏలేశ్వరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు ప్రథమ చికిత్స (ఫస్ట్ ఎయిడ్ ) పై శనివారం నాడు శిక్షణ శిభిరం ముగింపు కార్యక్రమాన్ని ఘనంగా చేసారు. ఈ కళాశాల చెందిన విద్యార్థులకు నవంబర్ 24 వ తేది సోమవారం శిక్షణా తరగతులను ప్రారంభించగా 29 తేది వరకు 6 రోజుల పాటు కొనసాగింది.సర్టిఫికేట్ కోర్స్ శిక్షణ శిభిరాన్ని కళాశాల ప్రిన్సిపల్ డా. డి సునీత 24 తేదిన ప్రారంభించగా 6 రోజుల పాటు కొనసాగి శనివారం నాటితో ఇన్చార్జ్ ప్రిన్సిపల్ కె. వేంకటేశ్వరరావు ముగించారు. డా. యన్ . సి పరాశ రామ్ స్టేట్ లెవెల్ మెడికల్ ఆఫీసర్ కాకినాడ శిక్షకులుగ వ్యవహరించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో కట్లు కట్టడము రక్తము పోకుండా ఆపడము ఊపిరి ఆడడము కష్టముగా ఉన్నప్పుడు కుత్రిమ శ్వాస ఇవ్వడము ప్రాణాన్ని నిలపెట్టడము, ఉన్న గాయాన్ని ఎక్కువ కాకుండా చూడడము, బాధ నుండి బయట పడడానికి సహాయము చేయడము, రోడ్డు ప్రమాదములో గాయపడ్డ సమయమందు ఎటువంటి సహాయం అందించాలి అనే అంశాలు శిక్షణ కాలంలో నేర్పించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి డా . ప్రయాగ మూర్తి ప్రగడ. కె . సురేశ్ డా. మదీనా కన్వెనర్స్ గా వ్యవహరించారు. 60 మంది విద్యార్థులకు రెడ్ క్రాస్ సొసైటి నుంచి సర్టిఫికెట్స్ అందించారు. ఈ కార్యక్రమంలో అద్యాపకులు వి.రామా రావు డా. శివ ప్రసాద్ శ్రీలక్ష్మి వీరభద్ర రావు డా. బంగార్రాజు సతీశ్ మేరీ రోజలీనా పుష్పా రాజేష్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి నుంచి చైతన్య అధ్యాపకేత సిబ్బంది సత్యనారాయణ ధర్మ రాజు దివ్య రామలక్ష్మి కమల కళావతి పెద్ద సంఖ్యలో విద్యార్ధిని విద్యార్దులు పాల్గొన్నారు.

## ఆమరణ నిరాహారదీక్ష కు కూచుంటా..

### మాజీ మంత్రి, వైస్సార్సీపీ పి.ఏ.సీ సభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్

ప్రజాభూమి ఆర్సి ఇంచార్జ్ – కట్టా జనార్దన్ – గూడూరు

తిరుపతి జిల్లా గూడూరు నియోజకవర్గంను నెల్లూరు జిల్లాలో కలపకపోతే నేను ఆమరణ నిరాహారదీక్ష కు దిగుతానని మాజీ మంత్రి, వైస్సార్సీపీ రాష్ట్ర పి.ఏ.సి సభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి శనివారం ఇందుకూరుపేట మండలం కుడితిపాలెంలో జరిగిన కోటి సంతకాల కార్యక్రమంలో బాగంగా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ..గత ఎన్నికల ప్రచారంలో గూడూరులో సాక్షాత్తు నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ..మీ గూడూరు నియోజకవర్గ ప్రజల కోరిక ప్రకారం గూడూరు నియోజకవర్గాన్ని నేను అధికారంలోకి రాగానే నెల్లూరు జిల్లాలోకి కలుపుతాను అని గంటా పదంగా నొక్కి వాక్కాణించిన చంద్రబాబు నాయుడు అధికారం లోకి రాగానే ఇచ్చిన వాగ్దనాన్ని తుంగలో తోక్కి తన సామాజికవర్గ నాయకుని కోరిక మేరకు గూడూరు ను తిరుపతి జిల్లాలోనే కొనసాగాలని చెప్పడం సిగ్గుచేటని ఆ నిర్ణయం చంద్రబాబు మార్చుకోకపోతే నేను గూడూరు సెంటర్ లోనే ఆమరణ నిరాహారదీక్షకు కూర్చుంటానని హెచ్చరించాడు. గూడూరును నెల్లూరు జిల్లాలో చేర్చే బాధ్యత మాది అని చంద్రబాబు చెప్పిన వాయిస్ వినిపించి మీడియా సమావేశం ప్రారంభించిన మాజీ మంత్రి ప్రసన్న. కమ్మ కులానికి చెందిన ఓ వ్యక్తి చంద్రబాబు వద్ద ఒత్తిడి తెచ్చారు. ఎన్నికల ప్రచారంలో పచ్చి అబద్ధాలు చెప్పారు. నీకు ప్రజల కన్నా.. ఎమ్మెల్యే కన్నా నీ కులం వాళ్ళ మీద ప్రేమ ఎక్కువైంది. నిన్న గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ గూడూరు గురించి చాలా చక్కగా మాట్లాడారు. అదే మాట మీద నిలబడి చంద్రబాబు. లొకేషల చొక్కా పట్టుకుని నిలదీయమని సునీలుకు హితవు పలికాడు వైస్ జగన్మోహనరెడ్డి తోనా మా పార్టీ నాయకులు కాకాని గోవర్ధన్ రెడ్డి, మేరుగ. మురళిలతో మాట్లాడి గూడూరులో నేను..నిరాహారదీక్ష చేస్తాను..గూడూరు నెల్లూరులో కలిపేవరకు నిద్ర పోను..అని గట్టిగా మాట్లాడారు. చంద్రబాబు రాగాలు బాగా తీస్తాడు..గూడూరును నెల్లూరులో కలిపి తీరాల్సిందే. చంద్రబాబు కులం ముఖ్యం కాదు..ప్రజలు ముఖ్యం..నీవు మహా మాయగాడివి ఆ విషయం అందరికీ తెలిసిందే..కమ్మ వాళ్ళ కోసం గూడూరును తిరుపతిలో కలిపి వుంచుతానంటున్నావ్.సునీల్ కుమార్ మనకు పదవులు శాశ్వితం కాదు..ప్రజల కోసం పోరాడు..సునీల్ నీవు మాట్లాడిన మాటలకు కట్టుబడి ఉండు..రోడ్ల పైకి రండి..మేము కూడా భారీ స్థాయిలో ఆందోళన చేస్తాము.. ఎన్.టి.ఆర్ కే వెన్నుపోటు పొడిచాడు.. చంద్రబాబు మిగతా వాళ్ళు నీకు ఒక లెక్కా...ఆ లెక్కలోనే గూడూరు నియోజకవర్గ ప్రజలకు వెన్నుపోటు పొడవాలని చూస్తే మాత్రం మేము ఊరుకునే ప్రసక్తేలేదు. గూడూరును నెల్లూరు జిల్లాలో కలిపే వరకు ఒప్పుకోము..గూడూరులో నడి రోడ్డు పై కూర్చొని ఆమరణ నిరాహార దీక్ష చేస్తా..అని తీవ్రంగా చంద్రబాబు నాయుడుని హెచ్చరించాడు...



## దిత్వా తుఫాన్ నేపథ్యంలో నియోజకవర్గం ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

-ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ

ప్రజాభూమిప్రతినిధి – సూళ్లూరుపేట



దిత్వా తుఫాన్ ప్రభావం దృష్ట్యా, నేడు డిసెంబర్ 1వ తేదీలలో సూళ్లూరుపేట నియోజకవర్గంలో గాలులతో కూడిన భారీ నుండి అతిభారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నట్లు వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ సూచించారు. ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ మాట్లాడుతూ ప్రతి ఇంటి భద్రత మా ప్రభుత్వానికి అత్యున్నత ప్రాధాన్యత. తుఫాన్ ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలి. నీటిమునగు ప్రాంతాలు, బీచ్ ప్రాంతాలు, చెట్ల కింద, పాత ఇళ్ల దగ్గర అవసరమైతే మాత్రమే బయటకు రావాలి," అని పేర్కొన్నారు. అదే విధంగా, నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలుప్రజలకు అందుబాటులో ఉండాలని ఎమ్మెల్యే సూచించారు. తుఫాన్ సమయంలో అత్యవసర పరిస్థితుల్లో వెంటనే సమాచారం అందించేలా ఇప్పటికే ప్రభుత్వ యంత్రాంగాన్ని అప్రమత్తం చేసినట్లు తెలిపారు.

## మండల వైసీపీ నాయకుడి పెళ్లి వేడుకలో నూకతోటి.రాజేష్




ప్రజాభూమి ప్రతినిధి – వరదయ్యపాలెం

వైస్సార్సీపీ నియోజకవర్గ ఎస్సి విభాగ అధ్యక్షులు దుద్దు.వేణు ఇంట పెళ్లి వేడుకలో వైసీపీ నియోజకవర్గ సమన్యాయ కర్త రాజేష్ సత్యవేడు నియోజకవర్గం వరదయ్యపాలెం మండలం సి.ఎన్.ఎల్ పల్లి పంచాయతీ వైస్సార్సీపీ సీనియర్ నాయకుడు సిద్ధేశ్వర్ సోదరుడు వివాహం మహోత్సవ కార్యక్రమంకు వైసీపీ నియోజకవర్గం సమన్యాయకర్త నూకతోటి రాజేష్ వివాహమహోత్సవానికి హాజరై వదువరులను ఆశీర్వాడిచారు. ఈ కార్యక్రమంలో మండలం వైసీపీ నాయకులు మండల అధ్యక్షులు దయాకర్ రెడ్డి, తిలక్ బాబు, మరదవాడ.శివ, కాడూరు.నాని, రెడ్డి, మురళి రెడ్డి, వేణు, వెంకటేష్, చిన్న కృష్ణయ్య, తతిదారులు పాల్గొని నవ వదువరులను ఆశిద్వారించారు...

### పౌర హక్కుల దినోత్సవం

## ప్రజా సమస్యల పరిష్కారానికి తహసిల్దార్ శ్రీదేవి హామీ

ప్రజాభూమి ప్రతినిధి – బుచ్చినాయుడు కండ్రిగ




తిరుపతి జిల్లా బి.ఎన్ కండ్రిగ మండలంలోని కాటూరు రెవెన్యూ పరిధిలోని అరిగిళ కండ్రిగ వైసీ కాలనీలో సివిల్ రైట్స్ పౌర హక్కుల సమావేశం శనివారం స్థానిక తహసిల్దార్ శ్రీదేవి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజలు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై హక్కుల పరిరక్షణ, ప్రభుత్వ పథకాల అందుబాటు, సామాజిక న్యాయం, సమాన అవకాశాల పై చర్చించారు. ఈ సమావేశంలో ప్రజాప్రతినిధులు, సామాజిక సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ..పేదలు, వెనుకబడిన వర్గాలు తమ హక్కుల గురించి అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరాన్ని వివరించారు. సమస్యలను ధైర్యంగా వెలుగులోకి తీసుకువచ్చి సంబంధిత అధికారులకు తెలియజేయడానికి ప్రజలు ముందుకు రావాలని తహసిల్దార్ శ్రీదేవి పిలుపునిచ్చారు.ఇళ్ల నిర్మాణం, రహదారి మరమ్మతులు, తాగునీటి వంటి ప్రాథమిక సౌకర్యాల పై ప్రజలు తమ సమస్యలను సమావేశంలో వెల్లడించగా..వాటి పరిష్కారానికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఉన్నత అధికారులు తదితరులు పాల్గొన్నారు...

## 50 మంది పేద మహిళలకు రగ్గుల పంపిణి



ప్రజాభూమి ప్రతినిధి–వాకాడు

వాకాడు,కోట మండల కేంద్రంగా నడపబడుతున్న శ్రీ షిరిడీ సాయి అక్షయ సేవా సమితి ఆధ్వర్యంలో ప్రవాస భారతీయులు అల్లం సాయిరాం నరేష్,సాయి వాణి,వేదాంష్,శ్రేయాన్ష్ ల ఆర్థిక సౌజన్యంతో వాకాడు మండలం బాలిరెడ్డిపాళెం గ్రామంలోని శ్రీ పట్టాభిరామాలయంలో శనివారం 50 మంది నిరుపేద మహిళలకు 20వేల రూపాయలు విలువచేసే రగ్గులను ఆలయ ధర్మకర్త,మాజీ సొసైటీ చైర్మన్ కొడవలూరు దామోదర్ రెడ్డి,శ్రీ షిరిడీ సాయి అక్షయ సేవా సమితి చైర్మన్ అల్లం రమణయ్య చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా దామోదరరెడ్డి మాట్లాడుతూ ప్రవాస భారతీయులైన సాయిరాం నరేష్,సాయివాణి ల వివాహ వార్షికోత్సవ వేడుకలను చిన్న కుగ్రామంలోని పేద మహిళలకు చలికి ఎంతగానో ఉపయోగపడే రగ్గులను పంపిణీ చేయడం వారి దాతృత్వానికి నిదర్శనం అన్నారు.వారి దంపతులకు శుభాశీస్సులను,అభినందనలు తెలియజేశారు.విశ్రాంత ఉపాధ్యాయులు ఆవుల సుబ్బయ్య మాట్లాడుతూ జన్మించిన ప్రతి ఒక్కరు జన్మను సార్ధకం చేసుకోలేరని విదేశాలలో ఉంటున్నప్పటికీ స్వదేశంపై మమకారంతో పేదల పట్ల ఆర్తితో ఇటువంటి సత్కార్యం చేయడం ద్వారా జన్మను సార్ధకం చేసుకోవడం చాలా సంతోషకరమని అన్నారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు దీవి అనంతబాబు,శ్రీ షిరిడీ సాయి అక్షయ సేవా సమితి సభ్యులు పన్నగ సాయి,వెంపలూరు బాబురావు తదితరులు పాల్గొన్నారు.


## తహసీల్దార్ కార్యాలయంలో రేషన్ డీలర్ల సమావేశం

ప్రజాభూమి ప్రతినిధి–వాకాడు



వాకాడు మండల తహసీల్దార్ కార్యాలయము నందు శనివారం రోజు వాకాడు తహసీల్దార్ సయ్యద్ ఇక్బాల్,ఆర్ ఐ అఖిల్ యాదవ్ ఆధ్వర్యంలో మండలం లోని రేషన్ షాపు డీలర్లతో సమావేశం నిర్వహించడం జరిగినది.తుఫాను హెచ్చరిక కారణం గా వృద్దులకు ముందుగా రేషన్ సరుకులు ఇంటింటికి అందించాలి.ఈ సమావేశం లో డీలర్లు అందరూ రేషన్ సరుకులు పంపిణీ సంబంధించి ఏటువంటి అలసత్వం చూపకుండా సకాలములో లబ్ధి దారులకు అందించాలని అన్నారు. కేటాయించబడిన అన్ని స్మార్ట్ రైస్ కార్డులు డీలర్లు,వీఆర్వోలు సమన్వయంతో పర్యవేక్షించి లబ్ధి దారులకి అందించాలని కోరారు స్మార్ట్ రైస్ కార్డులు ఇంకను రాని కార్డు హెూల్డర్స్ జాబితా రేషన్ షాపు వారీగా తయారు చేయాలని అన్నా రేషన్ డీలర్లు కి సంబంధించి పెండింగ్ ఉన్న సమస్యల గురించి చర్చించడం జరిగినది. ప్రస్తుతం రేషన్ షాప్ డీలర్ నుండి స్మార్ట్ రైస్ కార్డ్స్ తీసుకొన్న కార్డు దారులు ఈ కేవైసీ వేయించుకోకపోతే రాబోయే నెల నుండి నిత్యవసర సరుకులను నిలిపివేయడం జరుగుతుంది అన్నారు.ఇంకా ఎవరైతే కొత్త రేషన్ కార్డు తీసుకోవాల్సిన వారు ఉన్నారో ప్రింట్ అయి వచ్చిన రేషన్ కార్డులను ప్రస్తుత డీలర్ వద్ద లభ్యం లో ఉన్నవి గమనించగలరు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సయ్యద్ ఇక్బాల్, ఆర్ ఐ అఖిల్ కుమార్ యాదవ్,రేషన్ షాప్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

### తిరుపతి జిల్లా అటవీశాఖ అధికారి సాయిబాబాని కలిసిన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని.



ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి – తిరుపతి

ఉమ్మడి మంగళం పంచాయతీ పరిధిలోని బిటిఆర్ కాలనీ 5వ లైనులో ఉన్న కట్ట పుట్టాలమ్మ దేవాలయ విషయం పై డిఎఫ్ఓ తో చర్చించిన ఎమ్మెల్యే. అమ్మవారు స్వయంభుగా వెలుగులోకి రావడంతో 5వ లైనులో ఉన్న ప్రజలందరూ కలిసి గుడి నిర్మాణం చేపట్టినట్లు డిఎఫ్ఓ కి వివరించిన ఎమ్మెల్యే. ఎలాంటి హెచ్చరికలు లేకుండా అటవీ శాఖ అధికారులు వచ్చి అమ్మవారి గుడిని కూల్చివేయడంతో వారి మనోభావాలు దెబ్బతిన్నట్లు డీఎఫ్ఓకి తెలిపిన ఎమ్మెల్యే.దేవాలయ పునర్నిర్మాణం కోసం సహకరించాలని కాలనీ ప్రజల తరపున డిఎఫ్ఓ కి అర్జీ ఇచ్చిన ఎమ్మెల్యే. సానుకూలంగా స్పందించిన డిఎఫ్ఓ ఆ ప్రాంతాన్ని సందర్శించి తగిన న్యాయం చేస్తానని హామీ ఇచ్చిన డి ఎఫ్ ఓ. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వ నాయకులు, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## నాదెండ్ల మనోహర్‌ని కలిసిన శ్రీకాళహస్తి దేవస్థానం చైర్మన్ కొట్టే సాయి

ప్రజాభూమిప్రతినిధి – శ్రీకాళహస్తిటౌన్

శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం చైర్మన్ జనసేన పార్టీ నాయకులు కొట్టే సాయి ప్రసాద్ అమరావతిలోని జనసేన పార్టీ పీఏసీ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా, స్థానికంగా జనసేన పార్టీ యొక్క నిర్మాణం, సంస్థాగత వ్యవహారాలు, స్థానికంగా ఉన్న సమస్యలు,



వివిధ పార్టీ కమిటీల ఏర్పాటు వంటి అంశాల పై సాయి ప్రసాద్ మంత్రి కి వివరించారు. క్షేత్ర స్థాయిలో పార్టీ పటిష్టతకు తీసుకుంటున్న చర్యలను ఆయన తెలియజేశారు.అనంతరం, మంత్రి నాదెండ్ల మనోహర్ , రాబోయే స్థానిక ఎన్నికలకు పార్టీని సమాయత్తం చేసే వ్యూహాల గురించి, పార్టీ ఆశయాలను, ఉద్దేశాలను ప్రజల్లోకి ఎలా సమర్థవంతంగా తీసుకుపోవాలి అనే దిశగా సాయి ప్రసాద్ కి దిశానిర్దేశం చేశారు. బూత్ స్థాయి నుండి పార్టీని బలోపేతం చేయడం, ప్రజా సమస్యల పై నిరంతరం పోరాటం కొనసాగించడం వంటి అంశాలపై వారు చర్చించారు.

## ఆర్ సి పురం ఎస్టీ కాలనీలో "భేటీ బచావో బేటి పడావో " అవగాహన ర్యాలీ.

ప్రజా భూమి ప్రతినిధి–రామచంద్రాపురం



రామచంద్రపురంమండలంలోని ఆర్ సి పురం ఎస్టీ కాలనీలో మిషన్ శక్తి - సంబల్ కార్యక్రమంలో భాగంగా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో భేటీ బచావో... బేటి పడా వో చేపట్టారు. శనివారం అంగన్వాడీ కేంద్ర పరిధిలో ఐసిడిఎస్ సూపర్వైజర్కే మనీలా ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల బాలికలకు, పిల్లల అక్రమ రవాణా, బాల కార్మిక వ్యవస్థ, బాల్య వివాహాల నిషేధం పై ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ అమృత, వీఆర్వో ఝాన్సీ అంగన్వాడీ కార్యకర్తలు సిబ్బంది, తల్లులు, బాల బాలికలు పాల్గొన్నారు.